


సరిత శారీస్‌లో అందాల తార భానుప్రియ

H.K.INTERNATIONA

భవిష్యత్తుని నిర్ణయించే బోఫోర్స్!

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి


మోసగాళ్ళందరూ ఒక రకమైనటువంటి వాళ్ళే మీ జేబు కొట్టేసే మనిషికీ, ఎన్నికయినా కాకపోయినా మీ ఖజానాను దోచుకునే రాజకీయవేత్తకూ మధ్య తేడా ఏమీ లేదు కాంగ్రెస్ (ఐ)కీ, భారత ప్రభుత్వానికీ చెందినటువంటి ప్రముఖులు విదేశీ ఆయుధ కంపెనీల నుంచి లంచాలు పొందారనే అభిప్రాయాన్ని పత్రికలలో వార్తలు కలిగించాయి ఈ కంపెనీల నుంచి డబ్బు భారత దేశానికి రావడం గానీ, లేదా పోవడం గానీ జరగలేదు గనుక సాంకేతికమైన అర్థంలో మాత్రమే పత్రికల వార్తలలో వాస్తవం ఉంది కాని నిజానికి, ఈ డబ్బు భారతీయ సంపద భారతదేశంలోని పన్ను చెల్లింపుదార్లకు చెందిన ధనం అది స్విట్జర్లాండ్ ద్వారా విదేశాలలోనే చేతులు మారింది కాంగ్రెస్ (ఐ)కి చెందిన పెద్దమనుషులు మిమ్మల్నీ, నన్నూ, దేశాన్నీ దోపిడీ చేస్తున్నారు ఎందుకంటే, ఈ లంచాలు మనం కొనే పరికరాల ఖరీదులోనే కలిసి ఉంటాయి ఈ విషయం జర్మన్ జలాంతర్గాముల ఉత్పత్తిదారులు న్యూఢిల్లీకి పంపిన సమాచారంలో కూడా వెల్లడైంది బోఫోర్స్, హెచ్ డి డబ్ల్యు ఉదంతాలలో జరిగినది బందిపోటు దోపిడీ ఎందుకంటే ఈ లంచాలు తీసుకున్నటువంటి పురుషులకూ, స్త్రీలకూ కూడ – తాము తీసుకున్న డబ్బు భారతదేశపు ఖజానా నుంచి వచ్చిందని ఖచ్చితంగా తెలుసు వాళ్ళు బోఫోర్స్‌నో, హెచ్ డి డబ్ల్యు నో దోపిడీ చేయడం లేదు, మిమ్మల్నీ, నన్నూ దోపిడీ చేస్తున్నారు నిజానికి ఆ కంపెనీలు న్యూఢిల్లీ జారీ చేసిన చెక్కులను పట్టుకుని పరమానందంగా తమ బ్యాంకు వేపు సాగిపోయారు

తాము గొంతెత్తి వ్యతిరేకిస్తున్నది ఒక బందిపోటు దొంగతనాన్ని అని చాలా మంది ప్రతిపక్ష రాజకీయవేత్తలు కూడా గుర్తించలేక పోయారని చెప్పడానికి నాకు విచారంగా ఉన్నది కాంగ్రెస్ వాళ్ళు తాము ఏ ప్రభుత్వాన్ని నడపవలసి ఉందో ఆ ప్రభుత్వాన్నే మోసగించారు ఈ విషయాలన్నిటికీ అర్థ మేమిటో ఒకే ఒక్క వ్యక్తికి తెలుసు ఆయన శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ అలహాబాద్‌లో ఉపన్యాసాలలో, ఇంటర్వ్యూలలో ఆయన ఈ విషయాన్ని లేవనెత్తారు ఆయన సరిగ్గా ఈ దొంగల్ని బ్రిటిష్ వాళ్ళతో పోల్చారు బ్రిటిష్ వాళ్ళు కూడా ఒక శతాబ్దంపైగా మన సంపదను ఎత్తుకుపోయి ప్రపంచాధిపత్యం వహించారు కాని మన ప్రతిపక్ష నాయకులు ఫెయిర్‌ఫాక్స్, హెర్ష్‌మన్‌లలో పడి కొట్టుకుపోయి ఆ గొడవలో అసలు విషయాన్ని విస్మరించడం విచారకరమైన విషయం

బోఫోర్స్‌లో ఇమిడిఉన్న వ్యవహారాల గురించి కంటే రాష్ట్రపతి ఎన్నిక గురించే ఎక్కువ ఆసక్తి ఉన్నట్టు కనబడుతున్న ప్రతిపక్షం పార్లమెంటులో కొన్ని ఉపన్యాసా లివ్వడం మినహా మరేమీ చేయలేదు నాకు తెలిసినంతవరకు ప్రతిపక్షం సమాచారాన్ని సేకరించడానికి గానీ, సంబంధాలు ఏర్పరచుకోవడానికిగానీ తన ప్రతినిధిని స్టాక్‌హోమ్‌కు, తదితర చోట్లకు పంపలేదు స్టాక్‌హోమ్‌లో బోఫోర్స్‌కు వ్యతిరేకంగా ఒక కోర్టు కేసులో భారత దేశంతో సంబంధం విషయం బైటపడింది ఆ కేసు ఇంకా నడుస్తూనే ఉంది ఆ కేసే చిట్టచివరికి లంచం ఇచ్చిన వాళ్ళ, పుచ్చుకున్న వాళ్ళ సంగతి తేలుస్తుంది కాని, నాకు తెలిసినంత వరకు ఆ స్వీడిష్ న్యాయస్థానాలలో చట్టపరంగా గాని, మరొక రకంగాగాని భారత దేశం తరఫున జోక్యం లేనే లేదు ఏది ఏమైనా మనం ఒక సంబంధిత పక్షానికి చెందినటువంటి వాళ్ళం దానిలో మన డబ్బు చిక్కుకుని ఉంది కనుక మన వైపు నుంచి ప్రాతినిధ్యం వహించడానికి మనకి స్టాక్‌హోమ్‌లో ఒక ప్రతినిధి ఉండాలి మనం హాజరు కాకుండానే మన మీద కేసు తేలబోతున్నదని చెప్పడానికి నాకు విచారంగా ఉన్నది మన దేశంలో న్యాయస్థానాల లాగనే ఎక్కడైనా న్యాయస్థానాలు ఉండే అవకాశం ఉంది గనుక, ప్రభుత్వం నిర్దోషిగా బైటపడే అవకాశం ఉన్నది అప్పుడు మన వైపు నుంచి కేసు ఉండనే ఉండదు

ఇటువంటి సమస్యతే ఉన్న ఇతర దేశాలు ఎటువంటి చర్యలు చేపట్టి ముందుకు సాగుతున్నాయో చూడండి హైతీకి చెందిన నియంత బేబీడాక్ తన స్వంత వాడకం కోసం హైతియన్ కోశాగారం నుంచి 120 మిలియన్‌ల అమెరికన్ డాలర్లు (దాదాపు 150 కోట్ల రూపాయలు) దోపిడీ చేశాడని ఆరోపణ ఉంది ఈ దోపిడీ సొమ్ము ఎక్కడుంది? ఇంకెక్కడ, స్విస్ బ్యాంకుల్లోనే! ఈ దోపిడీ సొమ్మునంతా తమకు తిరిగి ఇవ్వాలని కోరుతూ హైతియన్ ప్రభుత్వం ఫ్రెంచి న్యాయస్థానాలలో కేసు వేసింది ప్రభుత్వం తరఫు న్యాయవాదులు ఇటువంటి కేసులలో అమెరికన్ కోర్టులకు విచారణాదికారం ఉన్నదని చెపుతూ అమెరికాలో ఈ మధ్య వచ్చిన రెండు తీర్పులను ఉదహరించారు ఆ కేసులు మరొక నియంత మీద పెట్టినటు వంటివి ఆయన మన దేశానికి మరింత దగ్గరి వాడే, ఫెర్డినాండ్ మార్కోస్ తన దేశపు ఖజానా నుంచి డబ్బు దొంగతనం చేశాడనేది ఆయన మీద ఆరోపణ మార్కోస్ లూటీ చేసిన డబ్బు ఎక్కడుంది? స్విస్ బ్యాంకుల్లోనే! భారత దేశం, పాకిస్తాన్, జింబాబ్వే, హైతీ వంటి వివిద దేశాల నియంతలు, మోసగాళ్ళు దోచుకున్న సొమ్ముకు సహజ స్థావరాలు స్విస్ బ్యాంకులే. ఆయూబ్ ఖాన్‌కు కూడా అక్కడ నిధులుండేవని అంటారు

నేను ముందే చెప్పినట్టు స్వీడిష్



న్యాయస్థానాలలో ప్రస్తుతం ఒక కేసు ఉన్నది బోఫోర్స్ వ్యవహారంలో భారతదేశం వైపు వాదనను కూడా వినమని ఈ కోర్టులను అడగాలి బేబీడాక్, మార్కోస్‌లకు వ్యతిరేకంగా ఉన్నటు వంటి కేసుల కంటే మన కేసు వేరయిన దేమీకాదు మన కోశాగారాన్ని దోపిడీ చేసి ఆ డబ్బును విదేశీ బ్యాంకులకు తరలించుకు పోయారు ఆ డబ్బు బేబీ డాక్ కేసులో లాగ 150 కోట్ల రూపాయలు మాత్రమే కాదు, బహుశా అంతకు పది రెట్లు ఉండి ఉంటుంది స్టాక్‌హోమ్ రేడియో ఈ చెల్లింపులకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియ జేసింది తేదీలు, చెక్కుల నంబర్లు, ఇతర వివరాలు తమ దగ్గరున్నాయని ఆ రేడియో ప్రకటించింది నాకు దాన్ని నమ్మకుండా ఉండడానికి కారణం కనబడడం లేదు స్టాక్‌హోమ్ రేడియో ఒక బాధ్యతాయుతమైన సంస్థ మన రేడియోలాగా కాక దానికి చాలా సాదికారత ఉంది కనుక ప్రతి పక్షం ఇప్పటివరకు ప్రవర్తించిన దానికంటే కొంచెం ఎక్కువ ఆచరణాత్మకంగా ప్రవర్తించ వలసిన సమయం ఇది నిజానికి ఇన్నాళ్ళూ ప్రతిపక్షం పత్రికలలో వచ్చిన కథనాలనే రెండు సభలలోనూ పునరుక్తిగా చెప్పడం కన్నా ఎక్కువగా చేసిందేమీ లేదు ఇప్పటికైనా రంగంలోకి దిగక తప్పదు


ప్రతిపక్షంలోని కొందరు అసలు ఈ వ్యవహార మంతా ఏమిటో కూడా గ్రహించలేక పోయారు కనుక, ప్రతిపక్షం ఏమీ చెయ్యజాలక పోతే, ఈ విషయాన్ని శ్రీ



విశ్వనాద ప్రతాప్‌సింగ్ పట్టించుకోవాలని నా సూచన మొత్తానికి అయన తమ నాయకుడు చెయ్యమన్న దానికంటే ఎక్కువగా ఏమీ చేయ, వలసిన అవసరం లేదు ఎందుకంటే, సత్యాన్ని కనిపెట్టడానికి తమ శక్తి మేరకు ప్రతి ప్రయత్నమూ చేస్తామని ప్రభుత్వమే స్పష్టంగా ప్రకటించి ఉంది

శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ మొట్టమొదటి విమానం అందుకుని స్టాక్‌హోమ్ వెళ్ళాలని, అక్కడి కోర్టులలో న్యాయం కోసం వాదించాలని నేను కోరుతున్నాను ఆయన రక్షణ శాఖ మంత్రిగానూ, ఆర్థికశాఖ మంత్రిగానూ పని చేశారు గనుక స్విస్ ఖాతాల గురించి పూర్తిగా తెలిసి ఉంటుంది, ఆయనకు ఖాతా లేకపోయినప్పటికీ ఇతరులకు కూడా జూరిచ్‌లోని బ్యాంకులతో మంచి పరిచయమే ఉంది గాని వాళ్ళు వాటితో వ్యక్తిగతంగా ఎంతో సంబందం కలిగి ఉన్నారు కాబట్టి వారి వాంగ్మూలం ఎందుకూ పనికి రాదు

ఒక్క విషయం స్పష్టం కానివ్వండి ఎటువంటి ఫలితం వచ్చినా హర్యానా గాని, రాష్ట్రపతి ఎన్నిక గాని, న్యూఢిల్లీలో రాజీవ్ గాంధీ సింహాసనాన్ని కదిలించ జాలదు లోక్‌సభలో ఆయన పార్టీకి ఇప్పుడున్నంత మెజారిటీ కొనసాగినంత కాలం అంతే ఈ రెండు రంగాలలోనూ ప్రతిపక్షం అనవసరంగా కాలం వృధా చేస్తున్నది శ్రీమతి ఇందిరా గాంధీ విషయంలో జరిగినట్టుగానే, ఒక్క న్యాయ విచారణ మాత్రమే చివరి దెబ్బ కొట్టగలదు అలహాబాదు కేసు తల్లి విషయంలో ఏమి చేసిందో, బోఫోర్స్ కేసు కొడుకు విషయంలో అదే చేయగలదు కాని ఆ కేసులో సక్రమంగా పోరాడాలి దాన్ని స్వీడిష్ రేడియోకు వదిలెయ్య గూడదు ఎందుకంటే స్వీడిష్ రేడియోకు వార్తల పట్లనే ఆసక్తి ఉంటుంది గాని న్యాయం పట్ల ఉండదు □



ఆంధ్రపత్రిక ప్రచురణ

బాలరంజని

చిన్నపిల్లల మాసపత్రిక

(పెద్దవారు కూడా చదవవచ్చు!)



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు (1938-1972)

12-18 జూన్, '87

శ్రీ ప్రభవ నామ సం జ్యేష్ఠ బ. పాడ్యమి

సంపుటము 79 : సంచిక 41

ముఖ్య సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక(యాక్టింగ్) సంపాదకుడు:

మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు	2 75
పోస్టులో 6నెలల చందా	రు	80 60
పోస్టులో 12నెలల చందా	రు	161.20

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

నటి • అంబిక

(ఫొటో ఎం. కె రామమూర్తి)

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :



ఉత్తరాలు

ముఖచిత్రం

15-21 మే నాటి ఆంధ్రసచిత్రవారపత్రిక రాధ ముఖచిత్రం చూడ ముచ్చటగావుంది

– పి చంద్రశేఖర్, దూపాడు

వేయిపడగలు

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి కలం నుండి వెలువడుతున్న సీరియల్ 'వేయిపడగలు సత్యనారాయణగారి కలం కోరల నుండి మృదుమధురమైనటువంటి శైలి కక్కించి ఈ సీరియల్ చదివే ప్రతిపాఠకుని నరనరమున కెక్కించేదిగావుంది "వేయిపడగలు" సీరియల్ "లక్షగడపలు పైగా మళ్ళీమళ్ళీ చదువుతున్నాయి . 'ఇది నిజంగా నిజం'

– బి కేశవ్ నాయుడు, తాడేపల్లిగూడెం

★ ★ ★

సంస్కృత భారతానికి వేదవ్యాసుడు ఆద్యుడు తెలుగు గ్రాంథిక రచనకు వరవడిదిద్దినవారు తిరుపతి వేంకటకవులైతే వారి బాటలోనే నడిచిన విశ్వనాథవారి "వేయిపడగలు" ఓ గొప్ప నవల ఎన్నిమార్లు చదివినా చదివించే నవల అంత గొప్ప నవలను మరలా ప్రచురించిన ఆంధ్రపత్రిక సంస్థవారు అభినందనీయులు

రామేశ్వరశాస్త్రి పాత్రను వర్ణాశ్రమ ధర్మాలన్నీ ముద్దకట్టిన మూర్తిలా మూర్తీభవింపచేశారు ఆ పాత్ర భారతదేశం యొక్క ఆత్మ ఆయనత్రయీవిద్యకొక వ్యాఖ్యానం

తాతపూడి బ్రహ్మానందశాస్త్రి, హైదరాబాద్

★ ★ ★

వార పత్రికలో కవిబ్రహ్మ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి వేయిపడగలు ప్రచురిస్తున్నందులకు చాలా ఆనందం కలిగినది వేయి కథలు చదివేదానికంటే, వేయిపడగలు ఒక్క నవల చదివితే ఎన్నో విషయాలు తెలుస్తవి ఈనాటి యువత ఈ నవలను చదివి విషయపరిజ్ఞానాన్ని పొందాలి

ఇంత ఉత్తమ నవలను సీరియల్‌గా ప్రచురిస్తున్నందులకు అభినందనలు

టి ఇందిరాచిరంజీవి, తెనాలి

★ ★ ★

కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి కలం నుంచి వెలువడిన "వేయిపడగలు నవలను ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా ప్రచురించుచున్నందులకు చాలా సంతోషం ఎన్నిసార్లు చదివినా మళ్ళీమళ్ళీ చదవాలనిపించే వేయిపడగలు" తెలుగు సాహిత్యంలో మరువరానిదని గతంలో విన్నాను ఇప్పుడు ఎంత గొప్పదో తెలుస్తోంది

వారం వారం వారపత్రిక ఎప్పుడు వస్తుందా? అని ఇంటిల్లపాది ఎదురుచూడవలసి వస్తోంది

పెమ్మరాజు శ్రీనివాస్, అత్తిలి

★ ★ ★

శ్రీ కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి 'వేయిపడగలు" తెలుగు సాహితీపథంలో మణిపూస, అలాంటి మహోన్నతమైన కావ్యమును తిరిగి ఆంధ్రపత్రిక పాఠకులకు, తద్వారా తెలుగు ప్రజానీకమునకు అందించడం హర్షింపదగినది

రాళ్ళపల్లి భాస్కరరావు, విశాఖపట్నం

సీరియల్స్

నాకు నచ్చిన ప్రతి ఆడపిల్లనూ ప్రేమిస్తాను అయితే ఎవర్నీ పెళ్ళిచేసుకోను అలా జరగాలంటే నేను ఎంతోమంది అర్ధాంగులకు భర్తను అయ్యేవాణ్ని దీన్నిబట్టి మగాడి మనస్తత్వం అర్థం అవుతుంది ప్రతిస్పందన ద్వారా రచయిత్రి అన్నపూర్ణగారు ఓ మంచి సీరియల్‌ని అందిస్తున్నందులకు ఆనందంగావుంది ధన్యవాదాలు

– పోలోజు వెంకటాచారి, హైదరాబాద్

★ ★ ★

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి వేయిపడగలు చాల బాగుంది భవానీ కృష్ణమూర్తిగారి "ప్రత్యూషపవనాలు ఇంట్రస్టింగ్‌గావుంది అన్నపూర్ణగారి ప్రతిస్పందన వెరైటీగావుంది

– జి ఉమారాణి, జి వెంకటేశ్వర్లు, దోర్నకల్

కథలు

రాధ ముఖచిత్రంతో వెలువడిన సంచికలో కేవస్వీగారు వ్రాసిన 'భారం' కథ సింప్లీ సూపర్బ్

ముఖ్యంగా ఈ కథలో కొందరు మనుషుల్లో దేవుణ్ని చూశాను. అతి కొద్ది మనుషుల్లో–మనుషుల్ని చూశాను చాలామంది మనుషుల్లో జంతువుల్ని చూస్తూనే ఉన్నాను అన్న వాక్యాలు చిరకాలం గుర్తుంచుకోతగ్గవి

– వక్కలంక రామారావు, మానేపల్లి

శీర్షికలు

15-21 మే, 87 నటి రాధ ముఖచిత్రంతో వెలువడిన వారపత్రికలో అనేక శీర్షికలు నాకు నచ్చినవి ముఖ్యముగా "చిన్నారి బాలల దీనగాథలు" శీర్షికలో 'నిరాశకలుగుతున్నది' ఎన్ వనజాగుప్తగారి రచన చాలా బాగావున్నది ఇంకా ప్రశ్నావళి, వ్యక్తిగతం, భానుప్రియ సమాధానాలు మొదలగు శీర్షికలు చాలా ఆహ్లాదముగావున్నవి


– చీమకుర్తి నాగేశ్వరరావు, సత్తెనపల్లి ☐

గమనిక

గతవారం (5-11 జూన్, '87) సంచికలోని ధర్మపథం శీర్షిక బొమ్మలో "పశ్చాత్తాపం"కి బదులు పశ్తాత్తాపం అని పడింది పాఠకులు గమనించ కోరుతున్నాము పొరపాటుకి చింతిస్తున్నాము –సం

నిత్యనూతన సీరియల్

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ



వేయిపడగలు

(గత సంచిక తరువాయి)

ఈ మాటలకరుంధతికి కోపము వచ్చెను. కాని చాల కొత్త విషయములుగా ఉండెను. తన తల్లిదండ్రులు బాగుపడినది తన మామగారి వలననా? ధర్మారావు మరల ఆరంభించెను, "మా అమ్మ తండ్రి సోమన్నగారు బతిమాలి పసి పిల్లవయిన నిన్ను నాకు కట్టపెట్టిరి. లేకపోయిన నాకెక్కడయిన మంచి సంబంధము వచ్చెడిది. నాకు కష్టములు వచ్చిన ఆదుకొనువారేమో, యింకెవరైన అయినచో! ఇప్పుడు సర్వథా చెడినాము. ఏది ఎట్లయినను సరే అనుకొన్నచో మొదటికే మోసము వచ్చినది. నేను కొఱికిన తమలపాకు నీవు కొరుకరాదేమి? పూలచెండు నా చేతికి విసర రాదేమి? గంధము పూయరాదేమి? నేను నీకు చేసినవే కదా యివి! సామాన్యమయిన మర్యాద ఎరిగినను చేసిన మర్యాద మరల చేయుదురు మర్యాద లెచటినుండి వచ్చును? రక్తమునందుండవలయును పలనాటి మోటు మనుషులకు, సంభావనలకు తిరుగు వారికి గౌరవము తెలియునా?"

అరుంధతి కొక సంగతి తెలిసినది ఆ ఊరికి ఈ ఊరెంతయో యీ ఊరికి ఆ ఊరంత అని. కాని రోషముగల పిల్ల అగుటచే తల్లిదండ్రులను గూర్చిన యీ ప్రసంగ మామెకు రుచించలేదు. కోపము వచ్చినది. ధర్మారావు మఱల అనెను, "నే నిట్లనుచున్నానని నీకు కోపము కాబోలు! ఇన్నాళ్ళుగా నీ భర్తనైన నన్ను నీ ఎదుట నీ తల్లి దండ్రులెన్నో అని ఉందురు. వారి మీద కోపము లేదుగాని నా మీద ఈ రెండుమాట లన్నందుకే యింతా! స్త్రీకి భర్త శాశ్వతమా, తలిదండ్రులు శాశ్వతమా? నీ జీవితము నా జీవితము ముడివడి సుఖ దుఃఖములు మన యిద్దరివి ఒకటిగాని నీ తల్లికి గాని, నీ తండ్రికిగాని ఏమియు సంబంధము లేదే! లోకములో ఎవరయినను శాశ్వతముగా పుట్టినింట ఉండె దివారు కలరా? చూడుము!"

మఱల బతిమాలెను, "అన్ని ప్రాణములు నీ మీద పెట్టుకొన్న నన్ను మన్నించవా? సరే! నేను బ్రతికి ఎందుకు? తండ్రియా! ఆస్తి అంతయు పాడు చేసెను. నాయం దభిమానము గల రాజా! చనిపోయెను. ఏ భార్య వచ్చి నా యింట కలకలలాడి నన్ను స్వర్గ వీథులలో త్రిప్పుననుకొంటినో ఆమె యిట్లయినది. ఛీ! నేను బ్రతికి ఎందుకు?" తన భర్తకు తన మీద ఇంత ప్రేమ ఉండగా అతడు చెడ్డవాడని చెప్పిరేమో! కాని పెంకెతనము సడలలేదు. ధర్మారావు "ఇంక రాక తప్పదు రా! సరే, ఊరక వచ్చి మంచము మీద పండుకొనుము" అని చేయి పట్టుకొని లాగెను. అరుంధతి చేయి లాగుకొనెను. లాగుకొనుటలో క్రింద పడెను. ఆమె లేవలేదు. ధర్మారావు లేవదీయలేదు. అతడు పోయి పండుకొనెను. తెల్లవాఱ వచ్చినట్లున్నది. అతడేదో ఆలోచించుచుండగనే నిదుర పట్టెను అరుంధతి అట్లే నేల పరుండి కునుకుపట్టినదో లేదో తెల్లవారుచుండగా తల్లి తలుపు తట్టినది లేచి తలుపు తీసి పోయెను

మఱునాడు మధ్యాహ్న మూరిలో పేరిగింటికి వచ్చిన ఎవరో ముసలమ్మ వీరి ఇంటికి వచ్చెను సోమిదేవమ్మగారు తన కూతునకత వారేమియు

పెట్టలేదనియు, అట్టనియు, ఇట్టనియు లక్ష 'చెప్పి, నిన్న పెట్టిన చీర చూపి- ఆమె, "బాగున్నదమ్మా" అనగా, "ఏమి బాగమ్మా? ఆరు రూపాయలట!" అని "రాత్రి కొంగున కూడ ఏమియు కట్టించుటకు మా ఆడబిడ్డకు చేతులు రాలే"దని చెప్పి "నాకెందుకమ్మా! వారును వారు ఒకటే నేనే పరాయిదానను నిన్న చీర బాగులేదని ఏమో సామాన్యముగా అన్నందుకు మీద పడి కఱచినది" అని- తన ఔదార్యము, వియ్యపురాలి రాగతనము ఉపన్యసించెను కొంగునకేమియు కట్టలేదన్న కబురు సావిత్రమ్మగారి వద్దకు వచ్చెను ఆమె కుమారునడిగెను అతడు "కట్టితిని. జాఱిపోయెనేమో, లేక పోయినచో వారు కాజేసి బొంకుచున్నారేమో" అని తన కోపము ప్రకటించెను తల్లి నిజమే అనుకొనెను కొంగునకు నవరసు

కట్టితిమని వీరును, కట్టలేదని వారును మఱల "రవధ" బయలుదేఱెను, కాని మిక్కిలిగా ప్రజ్వలించక కొద్దిలోనే తేలిపోయెను. సూర్య



వేయిపడగలు

నారాయణగారు ధర్మారావుతో "ఏమిరా! నిజముగా కట్టితివా?" అనెను ధర్మారావు "నిజమే" అని మఱల ఆ అబద్ధమే గట్టిగా చెప్పెను ధర్మారావబద్ధమాడడని సూర్యనారాయణగారి నమ్మకము. అందుచే ఆయనయు అత్తగారి వైపే వాదించెను సూర్యనారాయణగారు కలిపించుకొన్న తరువాత నాగ సోమిదేవమ్మగారు వెనుకకు తగ్గి "ఏమో నాయనా! కావచ్చును జాఱిపోయినదేమో!" అని యిల్లంతయు వెదకెను

ఆ రాత్రి మఱల పానుపు వేసిరి ముత్తయిదువలు వచ్చిరి పాటలు పాడిరి కాసుల పేరు తీసి బంతులాడు మనిరి ధర్మారావు మొగము గంటు పెట్టుకొని కూర్చుండెను. ఇద్దఱిలో ఎవరును విసరరు గంధము పూయుమనిరి ధర్మారావు మౌనమే వహించెను అరుంధతి మాత్రము చివరకు మగని చేతులకు గంధము పూసినట్లే పూసెను తమలపాకులు భర్త కొరుకనే లేదు ఎవరి వేడుక వారిది ముత్తయిదువలు మాత్రము వారి నవ్వులు వారి పాటలు వారు కాని చ్చిరి కొంతసేపటికి ఎవరి దారిన వారు పోయిరి ధర్మారావు ప్రక్క మీద ఒదిగి పరుండెను అరుంధతి మరల తలుపు దగ్గర చేరెను. ధర్మారావు నిద్ర పోయెను అరుంధతి అట్లే నిలుచుండి నిలుచుండి, కొంతసేపు దుఃఖించి, ఓదార్చువారు లేక, బతిమాలు వారు లేక, తలుపు తీసికొని బయటకు పోవుదమని పోబోయెను బయట గొళ్ళెము వేసి ఉండెను అనగా తనకు తగిన స్థానము లోన ఉన్నది కాని బయట లేదని కాబోలు! క్రింద పండుకొన వలయునని ఊహించెను ఒకసారి ధర్మారావునకు మెలకువ వచ్చి చూచెను అరుంధతి అట్లే నిలుచుండెను మఱల అతనికి నిద్ర పట్టెను కొంత ప్రొద్దు వేళ అరుంధతి పోయి అతని శరీరము తాకకుండ నొడ్డిగిలి ఆ సెజ్జ మీదనే పరున్నది కాబోలు! తెల్లవారు వేళ ధర్మారావునకు మెలకువ వచ్చి చూడగా ఆమె అంటున్నది అతని ఎదలో మఱల కామము రేకెత్తెను కాని బహు ప్రయత్నము మీద దానిని జయించి అటు తిరిగి పండుకొనెను ఎంతసేపటికి నిద్ర పట్టలేదు తెల్లవార వచ్చినది కాబోలు! తల్లి వచ్చి తలుపు తట్టగా అరుంధతి మేల్కొని తలుపు తీసి వెడలిపోయెను ధర్మారావునకు తరువాత నిద్దుర పట్టెను

అనాడెల్ల అరుంధతి ఉత్సాహముగ లేదు తల్లి గ్రుచ్చి గ్రుచ్చి అడిగెను ఆమె ఏమియు బదులు చెప్పలేదు తండ్రి జ్ఞాతులై వరుసకు తనకు పిన తండ్రులైన వారి భార్యలు వచ్చి "ఏమమ్మా అట్లున్నావు? అతడు నిన్నేమయిన కోపపడెనా? కొట్టినా? పలుకరించలేదా?" అని ప్రశ్నించిరి మారు మాటలేదు "అమ్మా! మగ వాండ్రొకవేళ కోప పడినను మనమే సర్దుకొని పోవలయును భర్త తన మాట వినునట్లు భార్యయే చేయవలయును అతడు నిన్ను కోపించినచో అతనిని బతిమాలుము, పలుకరించనిచో నీవే పలుకరించుము అమ్మా! అన్నియు మగని తరువాతనే కదా" అని వారు చెప్పిరి

సావిత్రమ్మగారా దారిన పోవుచు "అట్లా చెప్పండమ్మా! తల్లి చెప్పకపోయినను మీరైనను చెప్పవచ్చును పిల్లలేమున్నది, పెద్ద వాండ్రేది చెప్పిన అదియే నిజమనుకొందురు మగని మీద తలిదండ్రులేమి కొండెములు చెప్పిరో! ఇది వాడు చెప్పిన మాట వినలేదో! లేకపోయిన వానికేల కోపము వచ్చును? మా తండ్రి గంగిగోవు వంటి బిడ్డ" అనెను

అరుంధతికి వారనిన ప్రతి మాటయు క్రొత్తగానే తోచెను ప్రతి పలుకులో ఏదియో క్రొత్త భావమే స్ఫురించెను


ఆ ఊరిలో బ్రాహ్మణులలో ధనవంతుడొక డున్నాడు ఆయన చిన్నప్పుడు వలచి ఒక చదువుకొన్న కన్యను పెండ్లాడెను ఆమె మహా సౌందర్యవతి వయసు నలువది యేండ్లుండును ఆ భార్యా భర్తలు సీతారాములని చెప్పుకొందురు. ఆమె కామశాస్త్రము కూడ చదివినదని చెప్పు కొందురు ఆమె పేరు రాజ్య లక్ష్మమ్మగారు పెండ్లి కూతున కానాడు జడవేయుట కామెను పిలిచిరి అది ఆనంద నామ సంవత్సరము అప్పటికి ధనవంతులు, స్త్రీలు కాని పురుషులు కాని, ధన వ్యవహారములలో ఎట్లున్నను సామాన్య సాంసారిక విషయములందు బిగింపులు పోవుటయు, లేని గొప్పతనములు నటించుటయు అంతగా లేవు అందుచే రాజ్యలక్ష్మమ్మగారు పెండ్లి కూతునకు జడ వేయుటకు వచ్చి, మొగలి పూలు తెచ్చిరి ఆమె తాను జడ వేయునపుడెవరును ఉండరాదని అందఱిని పంపివేసెను ఆమె బయట ఎంత గంభీరురాలో, ఏకాంతమున అంత సరసురాలు, మిక్కిలి మాటకారి ఆమె "పిల్లా జడ వేయుమందువా" అనెను అరుంధతి బదులు పలుకలేదు "అంత సిగ్గెందుకే? నేనును కాసేపు మగడినే యనుకొనుము నన్ను నీవేమి చేసినను చేయవచ్చును" అన్నదామె అరుంధతి కనులెత్తి ఆమె వంక చూచి తిప్ప వాల్చెను రాజ్యలక్ష్మమ్మ "ఓసి పిచ్చి పిల్లా! మగడేమున్నదే? నీ వెటుల చెప్పిన అటుల వినెడివాడు చెప్పెడి నేర్పులో ఉన్నది కాని రా, జడ వేయుదును" అని ఆమె తల దువ్వి పాయలు తీసెను జడ వేయుచు "అరుంధతీ! జడ ఎందుకే జడతో మగనిని ఏమి చేసెదవు?" అనెను అరుంధతికి తెలియలేదు రాజ్యలక్ష్మమ్మగారు పిల్ల గడ్డము పూని మొగము వెనుకకు త్రిప్పి, చెక్కిలిపై నూనె చేతితో కొట్టెను, చికిలి నవ్వు నవ్వెను అరుంధతికేదో విచిత్రము అపూర్వమునైన అనుభూతి కలిగెనుగాని మనస్సుకు స్పష్టపడలేదు "జడతో మగనినేమి చేయుదురు?" అని అడుగవలెనన్న సిగ్గడుగనీయలేదు రాజ్యలక్ష్మమ్మగారు చివర కుప్పెలు ముడి వేయుచు "పిల్లా ఈ కుప్పెలు పాతవి లాగున్నవి పట్టు మొద్దు బారినది మెత్తగా లేదు దీనితో అతనిని కొట్టెదవు సుమా? ఎఱ్ఱని కుఱ్ఱ వాని యొడలు కందిపోవును" అనెను అరుంధతికిపకాలున నవ్వు వచ్చినది రాజ్యలక్ష్మమ్మ గారు "అమ్మో! అరి తేఱిన దానవే! ఏమో అనుకొన్నాను" అని వీపు మీద చిన్నగా చఱచెను ఒక్క జడ వేయుటయు, ఈ నాలుగు మాటలు మాట్లాడుటయు కాదు, ఏమి చేసెనో తెలియదు లేచునప్పటికి అరుంధతి ఒడలు పులకలతో నిండి ఉండెను ఆమె ఒడలెల్ల సిగ్గు ముసుగావరించెను

అద్దకము వేయు వారు, మొదట తీసికొను వేళ, చించి కుప్పగా వేసి నట్టివి, అంతరించిన ధక్కా మస్లినుతానులు సహస్రములుగా పెరిగి నట్లు, కొంచెము ప్రొద్దు పోవు వఱకు ద్వాదశీ జ్యోత్స్న తరంగములుబుకుకొని వచ్చెను సన్నని తెల్లని వలిపపు చీర కట్టుకొని, తెల్లని మొగలి పూలు జడలో వెన్నెలలకు లేని తావును సమకూర్చు చుండగా, శ్వేత ద్వీపము నుండి వచ్చిన అచ్చరవలె అరుంధతి దొడ్డిలో ఆ వెన్నెలలో చంద్రికాధి దేవత వోలె తిరుగుచుండెను ధర్మారావు పని ఏదో కలిగి అటకు పోవుట తటస్థించి ఆమె వంక చూచెను అతనికి తల తిరిగిపోయెను తన కొఱకే నింపబడిన దా నవ్య హేమ మధు కలశము కాని తన్మధు స్పర్శ అతని అధరబింబమెఱుగదు

ఆ రాత్రి మఱల పానుపు వేసిరి ఆనాడు రాజ్యలక్ష్మమ్మగారు కూడ వచ్చిరి ధర్మారావామె నెఱుగడు ఆమె అతని నెఱుగును మఱల పాటలు పాడిరి పూల చెండ్లాడించుమనిరి స్త్రీలందఱు "ఎందుకమ్మా! ఆ సొబగు? రెండు రాత్రులయినది" అని ముగించిరి రాజ్యలక్ష్మమ్మగారు పిల్లకు జడ వేయునపుడు చెండొకడు కుట్టెను అది తన వద్దనే ఉంచుకొని అపుడు తెచ్చెను ఆమె ఆ చెండు తీసి అరుంధతి చేతిలో ఉంచి "ముందు నీవు వేయుము తల్లీ!" అనెను ధర్మారావు చేయి పట్టలేదు ఆమె

జరిగిన కథ 9 : సుబ్బన్నపేట జమీందారు కృష్ణమనాయని మరణానంతరం రంగారావుగారికి పట్టాభిషేకం జరుగుతుంది రత్నగిరిని నిండు సభలో రంగారావుగారి పెదతల్లి కుమారుడు రామేశ్వరము అవమానిస్తాడు దేవదాసి అయిన గిరికను బలవంతముగా తీసుకు రమ్మని కాసావానిని పంపుతాడు ఆమె రాదని చెప్పి కాసావానిని పంపివేస్తాడు ధర్మారావు ధర్మారావు గురించి సభలో చర్చ జరుగుతుంది రంగారావుగారు రామేశ్వరమును మందలిస్తారు పట్టాభిషేకానికి పదిలక్షలు ఖర్చు తేలుతుంది ధర్మారావుపై ప్రతీకారము తీర్చుకోవాలని అనుకుంటాడు రామేశ్వరము రుక్మిణమ్మారావుగారు కబురు పంపగా కోటలోనికి వెడతాడు ధర్మారావు ధర్మారావు భార్య అరుంధతి వ్యక్తురాలు అవుతుంది అరుంధతికి ధర్మారావు మీద మంచి అభిప్రాయము లేదు అప్రయోజకుడని అనుకొంటుంది మొదటి రోజు రాత్రి మొండికెత్తిన అరుంధతిని, ఆమె తాత తండ్రులను ధర్మారావు నిందిస్తాడు

గడుసులోకం —బాబు



వేయిపడగలు

"చేయి పట్టవయ్యా!" అనెను రాణి వంటి ఆమె మొగము, ఆకర్ణాంతములైన ఆమె నేత్రములు, వివేకము తళుకుకొని వచ్చు ఆమె మొగము, అధికారము మార్దవము కలిసిన ఆమె గొంతుక, వీని కాగలేక ధర్మారావు చేయిపట్టెను అరుంధతి చెండువిసరెను సరిగా బర్త చేతిలో పడెను అతడామె విసురునని అనుకొనలేదు దిగ్భ్రాంతుడై పోయి అచేతనుడయ్యెను నలుగురు "అయ్యో! మళల నేయదేమి? నేడీయన బిగింపా ?" అనిరి ఆ మాటలకు ఒడలు తెలిసి ధర్మారావు విసరెను చెండ్లాట చక్కగా సాగెను గంధము పూయించిరి అరుంధతి మగని మెడకు రాయబోయి మూతికి రాచెనేమో తెలియదు నలుగురమ్మలు "ఇది మొన్ననే చేసిన ఎంత బాగుండెడిది?" అనిరి స్త్రీలెవరి దారిని వారు పోవు వేళ అందఱు రాజ్యలక్ష్మమ్మగారిని "ఈ వేళ నీ మాహాత్మ్యమమ్మా! నీవేదో గారడీ చేసితివి" అనిరి

మఱల అరుంధతి ద్వారము వద్ద నిలుచుండెను ధర్మారావు చూచెను ఆ నిలుచుండుట కూడ తన వంకకు నడచుచున్నట్లే ఉండెను ధర్మారాయని హృదయములో సముద్ర మథన వేళ క్షీరసాగర గర్భగత తరంగముల నుండి చంద్రుడావిర్భవించి నట్లు ఒక మహానంద రేఖ పొడ చూపెను అతడామె వంకనే చూచు చుండెను ఆమె తల ఎత్తి అతనిని చూచెను వ్యాకరణ దోషము లెరుగని ఆ కన్నులలోని బాసయేమో అపండితులకును వారిద్దఱకు చక్కగా అర్థమై, పతి చేతులు చాచి నెమ్మదిగా ఎదురు నడచుట, భార్య వేగముగా ఆ కౌగిట చేరుట జరిగెను ప్రశ్నోత్తరములు, రహస్యములు, చెవులలో ఏదో ఊదుకొనుటలు, "పిచ్చి, పాటి", దెప్పుకొనుటలు, మెచ్చుకొనుటలు, "నీవే నాకు" అనుటలు, వాగ్విషయమైన దంతయు వారే గుత్త కొన్నట్లయ్యెను మాటాడుచు మాటాడుచు ధర్మారావు "అదిగో కోడి కూసినది" అనెను అరుంధతి నవ్వెను ధర్మారావు మధురాధరము తన ఎలనాగ కన్నుల మీద ముంగురుల మీద, అధరము మీద, ఎద మీద, పాదముల మీద, చుబుకము మీద, మెడ మీద తాండవించెను అరుంధతికి తన ఒడలుగల "నేత్రుబావు"లన్నింటికి ధర్మారావు తను స్పర్శతో ఏతాము లెత్తినట్లయ్యెను "రాత్రి రేవ వ్యరంసీత్"

తెల్లవారి యిర్వురునువిడివడిన తరువాత ధర్మావొక్కటి అడుగుట మఱచితి ననుకొనెను ఆ ఆజ్ఞాపించిన ఆమె ఎవరో? ఆ మంత్రగత్తె!! అరుంధతి ఒకటి చేయుట మఱచితిననుకొన్నది జడతో భర్తను తాకనైన లేదే! అంతలో ఆమె సిగ్గుపడినది

ఆ ప్రొద్దున వీధిలో ధర్మారావుతో కలసి ఎఫ్ ఏ చదువుకొన్న వాడు ఒకడు హఠాత్తుగా కనబడి ధర్మారావును చూచి చూచుట తోడనే "ఏమాయి! ఈ ఊరాయేమి మీది? అదేమోయి, అలాగున నున్నావు ఈ కోస్తా కోస్తా గెలిచినట్లున్నావు" అనెను అనాడు సాయంకాలము బయలుదేరి సుబ్బన్న పేట పోయిరి పెండ్లి కూతును చూచుట కిరుగమ్మలు, పొరుగమ్మలు వచ్చిరి రంగాజమ్మగారు వచ్చి కోడలి ఒడిలో కూర్చుండబెట్టుకొని "అమ్మా! నీవెంత అందగత్తెవైనను మా అబ్బాయితో పోలవు మా తండ్రి రతనాల మొలక కాదూ! అందమెందుకు? మా బాబు బుద్ధి చూడవలె! ధర్మమే అతడు అతని చెట్టబట్టి అదృష్టవంతురాల ఎయినావు" అనెను అరుంధతి "యిదా రహస్యము ఎవరి వారికి వారు మంచి వారు" అనుకొన్నది ఎన్నడును రాని మంగ వచ్చి చూచెను "రావే చెల్లెలా! రా!" అని సావిత్రమ్మగారు కోడలిని చూపించెను మంగ చూచి సంతోషించి, "ఏమైనను, మా బాబుకు తగిన పిల్ల కాదమ్మా! అయినను ఫరవాలేదు పెద్ద కన్నులు, కను ముక్కు తీరు ఇంటికి తగిన కోడలే" అన్నది అని మఱల "అయినను నాకన్న చెడిపోయిన దటలే!" అనెను రత్నగిరి వచ్చి చూచెను "అమ్మా! అరుందతి అను పేరు పెట్టుకొన్నందుకు బాబయ్యకు పేరు తేవలెను నీకు మీ తండ్రిగారు రత్నము వంటి పేరు పెట్టినందులకు దానికి తగినట్లు నడుచుకోవలయును" అనెను మఱల "బాబయ్యగారు దేవతా పురుషుడు ఆ బాబున కొక జోలియు, ఒక సొంటియు అక్కఱలేదు తన దారిన తాను బోవును తన దారిన తాను వచ్చును మఱి ఆయన పేరు నిలుపవలెను" అన్నది, అచ్చట ఎవరు వచ్చినను తన భర్తను మెచ్చుకొనుటే! ఆ ఊరికి ఈ ఊరికి ఇంత భేదమా? తన పుట్టినింటికి అత్తింటికి ఇంత దూరమా? అరుంధతి ప్రొద్దు వంక చూచెను క్రుంకవచ్చుచున్నది రెండు పక్షులు కలసి ఆకాశమున గూటికి పరువెత్తుచున్నవి భార్యా భర్తలు రేయి జాము వేళకు మఱల కలసికొనిరి అరుంధతి శిశువువలె మగని ఎదురు రొమ్ము అత్తుకొనెను ధర్మారావునకు తన ప్రేమ అంతయు తన పెదవియందు, హస్తముల యందే నిలిచినట్లు తోచెను అనాడు తన యింట ముక్కోటి దేవతలు వచ్చి నిలిచినట్లు తోచినదాయనకు అవిరళిత కపోలోరు వక్షస్కులయిన వారక్రమముగాను, క్రమముగాను నిలిచిన దాని మీద నిలువక జల్పించనారంభించిరి.

ధర్మా నీకొక రహస్యము చెప్పుదునా? ఆనాడు నీ కొంగునకు నేను ఏమియు కట్టలేదు అబద్ధమే చెప్పితిని

అరుం ధర్మమూర్తులే మీరట! అబద్ధము, ధర్మము నొకటియే కాబోలు! అసలు మీరేది చేసిన నదియే ధర్మము!

అని సిగ్గుపడి మగని మెడ క్రింద తల చేర్చెను ధర్మారావంతలో అమెను నవ్వించెను ఆమె చేతులతో అతనిని దూరము త్రోసెను

అరుం ఆ రహస్యమేమిటి చెప్పుము

ధర్మారా ఏదిగో అని నవరసామె కొంగున మూట కట్టెను అరుంధతి ఆ మూట విప్పి, నవరసు తీసి భర్త కుచ్చెలల కొంగు లాగ అందు ముడిల వేసి కట్టెను అతడు ముడిల ఊడదీయుచు ఆమెకు లజ్జాపులక మందహాసోదయ హేతువులైన పలుకులతో "కాదు తీసికొ"మ్మని బతిమాలెను ఆమె "నేనేమి చేయుదును దానితో?" అనగా అతడు "చేగోడీలు కొనుక్కొను"మనియెను

అరుం అవును దీనితో అంతే ఒక గాజుల జత కూడ రాదుగా!

ధర్మా అవి మీనాన్న చేయించలేదుగా మరి

అరుం పుట్టింటి వారు సొమ్ము పెట్టుదురా? వారికి మగ పిల్లవాడున్నాడు పెండ్లి కావలసిన పిల్ల యింకొకతె ఉన్నది

ధర్మా వారి సొమ్మెవరు పెట్టమన్నారు?

అరుం ఎక్కడనైన దొంగిలించుకొని రమ్మన్నారా?

ధర్మా నేననలేదామాట ఇతరుల సొమ్ము దొంగిలించ వద్దన్నాను

ఆమెకర్థము తెలియలేదు లేచి చీర సర్దుకొని పన్నీరు, గంధము, పక్క లాకులుంచిన బల్ల వద్దకు పోయి నిలుచుండి తమలపాకులతో చిలుకలు చుట్టుచుండెను పతి కొంచెము మంచితీర్థ మిమ్మనెను ఆమె ఈయలేదు "కొంచెము నీరు దెచ్చినచో అరిగిపోవు. పుక్కిలించి ఉమియ వలయు" అనెను అరుంధతి కదలలేదు అతడే లేచి పోయి వెండి గిన్నెలో ఉన్న పన్నీరు నోటిలో పోసికొనెను అరుంధతి "అది పన్నీరు" అనెను అతడు భార్య మీద అవియిల్లు ఉమిసి నవ్వ మొదలు పెట్టెను ఆమె చీర కొంగుతో మొగము చేతులు తుడుచుకొని, "యిట్లయినచో నేను మా ఊరు వెడలిపోయెద" అనెను

ధర్మా మీదే ఊరు?

అరుం (రంగాపుర మనవచ్చు) సుబ్బన్న పేట

ధర్మా సుబ్బన్న పేటలో మీ యిల్లెక్కడ? రావిచెట్టు ముందరా?

అరుంధతికి కోపము వచ్చెను, నవ్వును వచ్చెను ధర్మారావామెను దగ్గరకు తీసి "నీ పెండ్లి నాడుమా నాయనగారు నగలకు వేయిరూపాయలిచ్చెను. నీవప్పటికి లింగి"వాయెను వ్రేలెడంతలేవు నీ కేనగలు చేయించుటకు వీలు లేకపోయినది అది మీ నాన్న వడ్డికి త్రిప్పుచున్నాడు ఇంటిలో ఎప్పుడు ఈ మాటయే అనుకొనలేదా? నేనట్లు సచో నా మీదబడి కఱచును ఈసారి నీవు పోయినపుడు మీ నాన్ననడిగి నగలు చేయించు కొనుము" అని దేవదాసి యిచ్చిన ఉంగర మామె చేతికి పెట్టెను

అరుం ఇది మీరు చెయించితిరా?

ధర్మా కాదు. నా చెల్లెలు నీకిమ్మని యిచ్చినది

అరుం : మీ చెల్లెలెవరు?

ధర్మా : ఇందాక రత్నగిరి అను ఆమె నిన్ను చూచుటకు వచ్చినదే ఆమె కూతురు

కబీరు భావాలు : ఆరుద్ర బట్వాడా



వెల – వల

చవులు పుట్టని దాన్ని కోరుచు
దినము లెన్ని గతించి పోయెను?
చవిటి నేలను విత్తు మొలవదు
కుండపోతగ నభము కురిసినా

ఇనుడు గ్రుంకును, దినము వాడును
ఇరుల దుప్పటి తెరలు వాలును
వలచు సరసులు పలువురున్నా
వాడ వదినయ గొడ్డు పోవును

కంచె వేయుము చేను చుట్టూ
కంచె చేనును మేసి పోవును
ముజ్జగమ్ములు శంక పాలవ
మూల మెవరికి నచ్చ చెప్పుదు?

ముజ్జగమ్ముల కొల్ల గొట్టగ
ఎల్ల వారల ముల్లె దోపిడి
చోరు డెవరో గుర్తు తెలియదు
చూడబోతే శిరసు లేదట.

విమలుడే బంగారు కలశము
విరుగుచున్నను అతుక వచ్చును
కుజను డెన్నగ కుండ మోస్తరు
ఒక్క దెబ్బకు ముక్క ముక్కలు

కాలనాగుల తెప్ప మీదను
తేలితే భవ సాగరమ్మున
పట్టు వీడిన మునగి పోదువు
పట్టుకొంటే పాము కరుచును

నిజముగా బేహారివైతే
నిర్మలముగా కొట్టు నుంచుము
చిత్త మనియెడు నేల నూడ్చుము
చెత్త నెడుముగ పారబోయుము

హంస వంశము నీదటంచును
ఆశతో నీ చెంత చేరితి
వెర్రి కొంగల జాతి వైతే
వేలితో నను తాకనివ్వను

నేను నిన్నే చూచుచుండగ
నీవు వేరే వంక చూతువు
ఒక్కసారిరు పక్క లెంచెడి
దిక్కు మాలిన మనసు తగలడ

ఒక్కడో మరి పెక్కుమందో
పడుపుగత్తెకు భర్త లెందరు?
కడకు ఎవ్వని కాష్ఠ మెక్కును
కలికి యనును కబీరుదాసుడు

–ఆరుద్ర

వేయిపడగలు

అరుం : వాండ్రు భోగము వాండ్రు కదా?

ధర్మా : అవును.

అరుం : ఈ ఉంగరము నాకక్కరలేదు భోగము దాని చేతిది నేను పెట్టుకొందునా!

అని తీసి భర్తకీయబోయి అతడు పుచ్చుకొనకుండుటచే బల్ల మీద ఉంచెను. ధర్మారావు తానే ఆ ఉంగరము తీసికొని తన కొనవ్రేలు నుంచుకొని పోయి పన్నుండెను. అరుంధతి కొంతసేపటికి పోయి భర్తకు కోపము వచ్చినదని తెలిసికొని అతని ఒడిలో కూర్చుండి "మఱల మొదలా" అనెను అతనికి కోపములో నవ్వు రాలేదు "అంత కోపమెందుకు? అయిన నిటు తెండు" అని ఉంగర మతని చేతి నుండి తీయబోయి అతడు పెనుగులాడగా బలవంతముగా తీసి తన చేతనుంచుకొనెను అప్పటికిని ధర్మారావు బిగువు సడలలేదు

అరుం ఇంకను కోపమెందుకు? అవును పాట ఆపిన తరువాత కూడ శ్రుతి మఱి కొంచెము సేపటిదాక ఉండును గదా? అందుకనియే కాబోలు! అవును గాదూ?

అని ఆమె భర్త కపోలముపై కపోలము చేర్చెను ధర్మారావు మనస్సు వర్షా నదివలె ఉద్వేగమును, శరత్కాలనది వోలె కలక తేఱుటను పొందెను ఇంక ప్రవహించెను

ధర్మా : నీవు సంగీతము నేర్చుకొంటివా?

అరుం నాకు రాదు రాజ్యలక్ష్మమ్మగారు పాడుచుండగా వింటిని. ఎప్పుడును ఆమె చక్కగా పాడును

ధర్మా : ఆమె ఎవరు?

అరుం : ఎవరా? చేసిన మేలంతలోనే మఱచిపోవలెనా?

ధర్మారా "వింత మాటకారితన మెచ్చుట నేర్చితివే" అనుటలోనే అరుంధతి చెంప ఛటీలుమనెను అరుంధతికి దెబ్బ చుఱుకుగా తగిలి, కపోల మెఱ్ఱబడెను ధర్మారావు వెంటనే కౌగలించుకొని 'పొరపాటున పెద్ద దెబ్బ తగిలినది అయినను ఆటలలో దెబ్బ అరటి పండు. మంత్రము పెట్టనా?" అని ఊది, చేతితో నిమిరి 'కంది కుంకుమ రాచినట్టున్నది సుమా" అని చమత్కరించెను ఆమెయు మూతి విఱచి మఱల అతని కౌగిటికి చేరెను కొంతసేపటికి మఱల ఇద్దఱును శయ్యాగతులైరి

అరుం అయిన భోగము వాండ్రు మంచివారేనా ఏమి?

ధర్మా భోగము వాండ్రు వేరు, వారాంగనలు వేరు, భోగము వాండ్రు భగవంతుని సన్నిధానమున నృత్యగానములు చేయుటకేర్పడిన వారు వారాంగనలు వారిలో కులము చెడినవారు భగవంతునకు దేవాలయములలో ఉత్సవములు చేయుటయు, రాజోపచారములు నెఱపుటయు భోగమందురు "స్వామికి నేడు భోగము జరిగినది" అనుట వినలేదా? అందుకని వారికి "భోగాంగన"లని పేరు వచ్చెను భాషలో అనేక శబ్దముల వలె, ఇదియు దురర్థమును, కాలమునను సరించి, ఋఝుచుండెను ప్రపంచమున కామ క్రోధాదులు బలిసి దేవునికై ప్రత్యేకింపబడిన యీ స్త్రీలు దుర్వృత్తిలోనికి దిగిరి ధనవంతులు వారిని దించిరి వారు సుఖముగా జీవించుటకేర్పడిన భూములను భోగములని అందురు వారు నిత్యము భగవత్సేవ చేయవలసినదే కాని యింకొక దుర్వృత్తి యందు తిరుగరాదు

అరుం పెండ్లి చేసికొనకుండ వారికెట్లు జరుగును?

ధర్మా నిన్న రాజ్యలక్ష్మీదేవిగారు జడవేయుట తటస్థించనిచో తమకెట్లు జరిగెడిది?

అరుంధతి సిగ్గుపడెను

ధర్మా : దేశమున అందఱకు వివాహములగుచున్నవా? మన దేశము కనుక స్త్రీలకు సరే! పురుషులలో వివాహముగాని వారు వేయి మంది ఉందురు వారి గతి ఏమి! బాల్యముననే భర్త చనిపోవును, ఆ స్త్రీ గతి యేమి? తెలిసినచో తన జీవితమును భగవంతుని కర్పించుటయందున్నంత తృప్తి దుఃఖ భూ యిష్టమయిన యీ సంసారములో లేదు నా కిరువది యేండ్లు వచ్చినవి నాకు బుద్ధి తెలిసినప్పటి నుండియు నేను సుఖమన్నది ఎఱుగను సుఖపడిన దింత వఱకు రెండు రాత్రులు రెండు చేతిలోనికి వచ్చి చెడిపోయినవి భగవంతుడు మన సుఖమును-దుష్ట ప్రభువు తన సేవకుని వేతనమును వలె ఎక్కడికక్కడనే విఱుగ కోయును

(ఇంకా ఉంది)



ఈ కథకు ముగింపు ఇంతేనా!!

జె.ఎన్.ఎస్. వరప్రసాద్

అమావాస్య చీకటి

హోరున వర్షం

ఆ నిశీధ, నిశ్శబ్ద చీకటి వాతావరణాన్ని కీచురాళ్ళ రొద భయంకరంగా మారుస్తోంది వర్షపు హోరు తగ్గినప్పుడల్లా

దూరంగా కొండలు పెద్ద పెద్ద రాక్షసుల్లా నిల్చుని ఆవులించినట్టు భీతి కొల్పుతున్నాయి

అలాంటి వాతావరణంలో నిర్మానుష్యమైన ఆ రోడ్డుమీద ఒక ఆకారం పరిగెత్తుకుంటూ వస్తోంది

సరిగ్గా అప్పుడే మలుపు తిరిగి ఆకారానికి సుదూరంలో వస్తున్న వాహనం తాలూకు హెడ్ లైట్ల కాంతిలో స్పష్టంగా కన్పిస్తోంది

ఇంతటి భయానక వాతావరణం వంటరిగా ఓ ఆడది?

ఆమె రొప్పుతూ ఆగింది తడిచిన చీర కుచెళ్ళు కాళ్ళకు అడ్డు తగులుతూంటే ఒక చేత్తో పైకెత్తి పట్టుకుని, మళ్ళీ పరుగు తీయటం ప్రారంభించిందామె

అలుపుతో రొప్పుతూ పరిగెడుతూనే వెనక్కి తిరిగి చూసిందామె

వాహనం తాలూకు లైట్ల కాంతి ఆమెకు దగ్గరవుతూంది

అయిపోయింది ఇక వాళ్ళను తప్పించుకోవటం బ్రహ్మతరం కాదు వాళ్ళకు దొరికిపోతే, మళ్ళీ ఆ నరకకూపంలో ఇంక ఆలోచించలేకపోయిందామె

అప్రయత్నంగారోడ్డు ప్రక్క చెట్టు చాటుకు తప్పుకుందామె

పరిగెట్టి పరిగెట్టి అలసిపోయినా, చెట్టు కానుకుని క్రిందకు జారిపోయింది

కథ వ్రాయటం ఆపి కుర్చీలో వెనక్కి జారబడి ఆలోచన్లలోకి కూరుకుపోయాను కథ రన్నింగ్ బాగున్నట్టుగా అన్పిస్తోంది నాకు తప్పకుండా అచ్చవ్వాలి మరి అప్పుడు తెల్సిన వాళ్ళందరూ నన్ను రచయితగా గుర్తించి గౌరవిస్తుంటే ఓహ్! ఆ దృశ్యం వూహించటానికే ముచ్చటేస్తోంది.

ఇక సుబ్బారావుగాడు చూడూ బోరు బోరుమని ఏడుస్తాడు అప్పుడు చూడ్రా! నా కథ పత్రికలో అచ్చయిందని వాడిమీదకు విసుర్తాను గుండెలు బాదుకొని చచ్చేలా పుస్తకాన్ని

అంతేకాదు! కథ అచ్చయిన తర్వాత సంచికలో పాఠకుల అభిప్రాయాలు చూడాలి ఒకరేమిటి అందరూ ఈ కథ బాగుందనే వ్రాస్తారు

ఏవండీ! కొంచెం కూరగాయలు ఏమన్నా తెచ్చి పడేయడముందా ఇంట్లో?

శ్రీమతి పిలుపుతో ఆలోచన్ల దారం పుటుక్కున తెగి ఆకాశం నుండి నేలమీది కొచ్చాను

కాళ్ళీడ్చుకుంటూ కూరగాయలు తెచ్చి పడేసి సంచి శ్రీమతి చేతికిస్తూ ఓ వార్నింగిచ్చాను కథ వ్రాసేటప్పుడు డిస్టర్బ్ చేయొద్దని మళ్ళీ నా కాటేజ్ ఇండస్ట్రీమీద కూర్చున్నాను (నా వుద్దేశం రచనలు చేయటం కూడా ఒక కుటీర పరిశ్రమేనని)

మళ్ళీ 'మూడ్' కోసం కళ్ళు కాయలు కాచేలా చూడ్డం మొదలెట్టాను

* * * * * * *

దగ్గరైన లైట్ల తాలూకు కారు ఆమె దాక్కున్న చెట్టును దాటి ముందుకు వెళ్ళిపోయింది

అది వెళ్ళిపోయిన రెండు క్షణాలకి ఇంకో వాహనం తాలూకు లైట్ కాంతి చీకటిని చీల్చుకుంటూ ముందుకు వచ్చింది

ఆ తర్వాత 'డబ్ డబ్' మన్న శబ్దం దగ్గరైంది

చెట్టు దగ్గరకు వచ్చి ఆగిన మోటారు సైకిలు మీదనుండి ఓ యువకుడు దిగి చెట్టు దగ్గరకు నడిచాడు

చెట్టు మొదట్లో సొమ్మసిల్లి పడిపోయిన ఆమెను లేపటానికి ప్రయత్నించి విఫలుడై, ఆమెను రెండు చేతుల్లోకి ఎత్తుకుని, మోటార్ సైకిలు ముందు భాగంలో రెండు చేతులమధ్య కూర్చుండబెట్టుకుని వచ్చినదార్నే వెళ్ళిపోయాడు

ముందు వెళ్ళిన కారు అక్కడక్కడ ఆగుతూ వెనక్కి తిరిగి వచ్చి మోటారు సైకిల్ వెళ్ళిన దిశలో ముందుకు సాగిపోయింది

* * * * * * *

నెమ్మదిగా కళ్ళు తెరిచిందామె

గదిని, గదిలోని సామాన్లనూ విస్మయంగా చూస్తున్న ఆమె మంచం అంచున కూర్చున్న పురుషోత్తాన్ని చూసి దిగ్గున లేచి కూర్చుంది

పడుకో అనూ! నీవు చాల అలసిపోయావ్! ఆమెను పడుకోబెట్టే ప్రయత్నం చేసాడతను

"నే నెక్కడున్నాను? నువ్విక్కడి కెలా వచ్చావ్?!" వాతావరణంలో చలికి, గుండెల్లో గుబులికి వణుకుతూ అడిగిందామె

'రేపు మాట్లాడుకుందాం తాపీగా, రెస్ట్ తీసుకో' అనునయంగా చెప్పాడతను

లేదు నాకిప్పుడే చెప్పాలి ' జరిగిన భయంకర సంఘటనల తాలూకు జ్ఞాపకాలు మదిలో మెదులుతూంటే ఖచ్చితంగా అడిగిందామె

అనూ! నా మాట విను నీ కిప్పుడొచ్చిన భయమేం లేదు యూ ఆర్ ఎట్ సేఫ్టీ!

'నా మాట కూడా విను వుత్తమ్! అసలు నీ విక్కడి కెలా వచ్చావ్? ఎందుకొచ్చావ్? కప్పిన దుప్పటిని లాగి పారేస్తూ మంచం దిగబోయిందామె

"సరే! చెప్తాన్లే కూర్చో ఆమె చేయి పట్టుకుని ఆపాడతను

గట్టిగా ఊపిరి పీల్చుకుని చెప్పసాగాడతను

నేనీ వూరు వచ్చి ఇప్పటికి మూడు నెలలు గడిచింది బ్రతకడానికో వుద్యోగం - వుండటానికో ఇల్లు సంపాదించాను కానీ రోజు కొక్కసారైనా నా 'దేవత'ను చూడందే వుండలేని నేను, నీకు తెలీకుండా, నీకు చెప్పకుండా ఇక్కడి కొచ్చేసాను

ప్రతి రోజూ సాయంత్రం వేళ మీ ఇంటి కెదురుగా వున్న పార్కులో కూర్చుని బైనాక్యులర్ సాయంతో నిన్ను చూస్తూ తృప్తిపడుతున్నాను

పరాయివాడి భార్యని అలా చూడ్డం తప్పని

తెలుసు అందుకు ఎవరిచ్చారు నీకు అధికారం అని నీ వడగవచ్చు

కానీ రాధా! నిరంతరం నా హృదయం అనుభవిస్తున్న వేదనకు అర్థం మాటల్లో చెప్పలేను కానీ, నిన్నూ - నీ సుఖాన్ని అలా కళ్ళరా చూస్తూ జీవితాన్నిలా వెళ్ళబుచ్చితే చాలనుకున్నాను

అనుకున్నదొకటి -జరిగిన దొకటి

ఓ రోజు నిన్ను నీ భర్త కొట్టటం కిటికీలోంచి చూసాను వెన్వెంటనే నీ అత్తా మామలు కూడా నీమీద చేయి చేసుకోడం చూసి భరించలేకపోయాను

ఎవరిచ్చారు వాళ్ళకు నిన్ను కొట్టే అధికారం?

మల్లెపువ్వులాంటి నిన్ను కాళ్ళ రాచేస్తున్న ఆ దుర్మార్గుల్ని చిత్తుగా తన్నాలన్పించింది

కానీ మధ్యలోకి వచ్చి అనవసరంగా నీ సంసారంలో చిచ్చు పెట్టినవాణ్ణి అవుతానేమోనని భయపడి కోపాన్ని దిగమింగుకున్నాను

షుమారు ఈ మూడు నెలల్లో నిన్ను ఏ ముప్పై సార్లన్నా వాళ్ళు కొట్టటం చూసాను ఎలా భరించావు అనూరాదా ఆ దెబ్బల్ని కించిత్తయినా వాళ్ళకి ఎదురు తిరుగుతావేమో. పరోక్షంగా నీకు సపోర్టు చేద్దామనుకున్నాను కానీ, నువ్వు నాకా అవకాశాన్ని కల్పించలేదు

ఎంత ముద్దుగా పెరిగినదానివి ఆఖరికి ఆ కసాయివాళ్ళ చేతుల్లో చిక్కుకున్నావు

చివరికి ఈ రోజు రాత్రిపూటని కూడా చూడకుండా నిన్ను బైటకుతోసి తలుపులు మూసుకోవటం వాళ్ళ క్రూరత్వానికి పరాకాష్ఠ క్రింద పడివున్న నిన్ను లేపుదామని దూరంగావున్న నేను నీ దగ్గరకు రాబోతూంటే, వర్షం ప్రారంభమవటం, నీవు లేచి పరిగెత్తడం ఒకేసారి జరిగిపోయింద

నీవు బయట కన్పడకపోయేసరికి, నీ భర్త అత్తా మామలు కారేసుకుని నీ వెనుకే బయల్దేరారు కారు వెనుక నేనూ ఫాలో అయాను"

అతను చెప్తూంటే ఆమె కళ్ళలో నీరు చిప్పిల్లింది

అయితే నీకంతా తెలుసన్నమాట' వెల్లువలా త్రోసుకొస్తున్న దుఃఖాన్ని • ఆపుకోలేక అతని తొడమీద తలవాల్చి రోదించసాగిందామె

లే! అనూ! నీ వేడిస్తే నేను చూడలేను ఆమె మొఖం పైకెత్తి కన్నీటిని వేలి కొసతో తుడుస్తూ అన్నాడతను

వర్షించిన మేఘాలు తేలికైనట్టు, మనసులో బాధ పోయి తెరిపిన పడిందామె

ఇంతకీ నా కర్థంకాని దొకటే నీలో ఏ తప్పు చూసి వాళ్ళు అంతలా బాధించారు?"

'ఇంకేంవుంధి అన్ని సంసారాల్లోనూ మామూలైపోయిన పాత కథే'

అంటే?"

కట్నం కోసం!'

అదేంటి? మీ నాన్నగారు 50 వేలు కట్నంగా ఇచ్చారుగా వాళ్ళకు ఇంకా కట్న మేమిటి?

మావారి హోదాకి అది చాలలేదట ఇచ్చిన కట్నం అతనికి నెల రోజుల్లో ఖర్చయిపోయిందట. అందుకని ఇంకా తీసుకురమ్మని పోరు పెట్టేవారు'

'అందుకని?"

'అది నాకు సంబంధించిన విషయం కాదు మా నాన్నని అడగండి అనేదాన్ని నిన్ను తంతే అవే వస్తాయి అని కొట్టేవారు'

"మీ నాన్నగారికి చెప్పలేకపోయావా ఆ విషయం?

"చెప్పాను కానీ ఆయన అంతకన్నా ఇంకా ఏం చేయగలరు పెద్ద సంబంధమని ఇంటిమీద కూడా అప్పు తెచ్చి ఏభైవేలూ వాళ్ళ చేతుల్లో పోసారు

చూసావా అనూ! కులం కులం అని మీవాళ్ళు గుండెలు బాదుకున్నారప్పుడు ప్రేమిక జంటను విడదీసారు అప్పులు చేసైనా కట్నంగా వేలకు వేలు ధారపోసి కులస్థుడికి కట్టబెట్టారు కానీ కన్న కూతురు సుఖాన్ని కళ్ళారా చూసుకోడానికి నోచుకోలేదా తల్లి తండ్రులు"

'మనిద్దరం ప్రేమించుకున్నాం పెళ్ళి చేసుకుందాం అనుకున్నాం జరగలేదు

ఏం అడ్డొచ్చింది మనిద్దరి మధ్య? కులం

నేనూ నువ్వు ఒక కులస్థులం కాదు అంతేనా?

అయినా నువ్వు నన్ను ప్రేమించిన పాపానికి ఇంట్లో తెగించి నన్ను పెళ్ళి చేసుకోవాలనుకున్నావ్! •

వూరుకున్నారా మీవాళ్ళు ఆత్మహత్య చేసుకుంటాం అని నిన్ను బెదిరించారు ఆ సెంటిమెంటుతో నిన్ను కట్టేసి వేలు గుమ్మరించి నీ మెడకో వురిత్రాడును కొన్నారు

అవునులే నువ్వేమైతే వాళ్ళకేం కావాలి వాళ్ళ గుండెలమీద కుంపటిని సంఘం పరిధిలో మర్యాదగా దించుకున్నారుకదా ఆవేశంతో ముఖమంతా కందగడ్డలా అయిపోయింది



పురుషోత్తానికి

'ఉత్తమ్! జరిగిందేదో జరిగిపోయింది మళ్ళీ పాత జ్ఞాపకాల్ని గుర్తు చేసి నీ మాటల శూలాల్తో నన్ను పొడవకు

అవునులే నీ క్కూడా ఆ కులమే కావాలి ఎవరికీ తెలియకుండా లోపల్లోపల ఎన్ని కుమ్ములాడుకున్నా ఎన్ని కష్టాలుపడ్డా పైకి మాత్రం సంఘంలో కులం - అంతస్తు - హోదా ఇవి పదిలంగా వుంటే చాలు అంతేకదూ మీ రాశించేవి?

ఛ నీవలా మాట్లాడితే నాకు బాధేస్తుంది నా మనసేంటో నీకు తెలీంది కాదు

అయితే నీవు మళ్ళీ మీ అత్తవారి గుమ్మం తొక్కడానికి వీల్లేదు' ఖచ్చితంగా తన అభిప్రాయాన్ని వెలిబుచ్చా డతను

అలా అంటే ఎలా వుత్తమ్! భారతస్త్రీకి భర్తే దైవం - అత్తవారిల్లే శరణ్యం ఎన్ని కష్టాలొచ్చినా ఓర్చుకోటానికి భగవంతుడు స్త్రీకి బోలెడంత ఓర్పు - సహనం ఇచ్చాడు ఆమె నిజాయితీగా అంది

అతను కోపంగా చూసాడామె వైపు

సరేలే లే, నీ కాకలి వేయటం లేదా! నా కాకలిగా వుంది బాబూ!' టాపిక్ మార్చాలన్న ప్రయత్నంలో నవ్వుతూ అందామె

ఇద్దరూ క్రింద కూర్చున్నారు మధ్యలో కేరియరు వుంది

కంచం ఒకటే కావటంచేత ఇద్దరికీ అందులోనే కలిపి ఒక ముద్ద అతని చేత తిన్పిస్తూ తర్వాత ఆమె తింటూంది

ఏదో తప్పు జరుగుతున్నట్టు అన్పిస్తే వ్రాయటం ఆపి అప్పటివరకూ వ్రాసిన కథ చదివాను

పురుషోత్తాన్ని, అనూరాధనూ కలపడానికి ప్రయత్నిస్తున్నట్టుగా వుంది ఆఖర్లో కానీ అది తెలుగు సంస్కృతికి విరుద్ధమేమో? నిజానికి 'థీమ్' ముందుగా ఆలోచించుకోలేదు నా కలం ఎటుపోతే అటు సాగిపోనిచ్చాను కథను ముగింపు ఏం చేయాలో నాకూ బోధ పడటం లేదు చాలసేపు ఆలోచించాను గానీ బుర్రకేం తట్టలేదు

టైం అవుతూంటే కాగితాలు మడిచి ఒక ప్రక్క పెట్టి ఆఫీసుకు బయల్దేరాను

"ఈ కథకు ముగింపు ఇంతేనా!!"

ఆఫీసులో కూర్చున్నానన్న మాటేగాని, నా ధ్యాసంతా కథమీదే వుంది ముగింపు నల్గురి అభిప్రాయం ఎలావుంటే అలా చేస్తే! ఆలోచన రావటం తరువాయి ఆఫీసులో నా కొలీగ్స్ ఒక్కొక్కరి దగ్గరికి వెళ్ళి టూకీగా కథ చెప్పి ఎలా 'కన్‌క్లూడ్' చేయమంటారని అడిగాను

అందరిదీ ఒకటే మాట అనూరాధను భర్త దగ్గరికి పంపించేయమని

సరే కాదంటే ఎలా? చదివే పాఠకులు వాళ్ళేగా అనుకుని సాయంత్రం హుషారుగా ఇంటి కొచ్చాను కథ ముగించటానికి కానీ ఆశ్చర్యం కథకి ముగింపు వ్రాసేసి వుంది ఇలా

ఇద్దరూ భోంచేసిన తర్వాత పురుషోత్తం అనూరాధను గదిలో మంచం మీద పడుకోమని చెప్పి, ఆమెకు దుప్పటి కప్పిం తర్వాత వరండాలో కొచ్చి సోఫాలో కూర్చున్నాడు కూర్చున్నాడన్నమాటేగాని నిద్ర రావటం లేదతనికి

రాధనేం చేయాలి? మళ్ళీ ఆ నరరూప రాక్షసులకే అప్పగించాలా? లేక తిన్నగా ఆమె తల్లి దండ్రులకు అప్పజెప్పి వాళ్ళను నాల్గు చివాట్లు పెట్టి జాగ్రత్తగా చూడమని చెప్పాలా?

ఎటూ తేల్చుకోలేక పోతున్నాడతను

చివరికి ఆమెను తండ్రి దగ్గరికి తీసుకెళ్ళి దిగబెట్టటానికే నిశ్చయించు కున్నాడతను

ప్రొద్దుట లేవగానే 'అదే' చెప్పాడామెతో

ఆమేం మాట్లాడలేదు నేల మీద కాలిబొటన వ్రేలితో వ్రాయిటం తప్ప

మళ్ళీ అడిగాడు తలవూపిందీ సారి

స్నానపానాదులైన తర్వాత మోటారు సైకిల్ మీద అనూరాధను తీసుకుని బయల్దేరాడు స్టేషన్ దగ్గరికి.

దారిలో

అనూ! నిన్ను మీ నాన్న దగ్గరికి తీసుకెళుతున్నానన్న మాటే గాని నా కేదో బయంగా వుంది

ఎందుకు?

'మళ్ళీ మీ నాన్న ఆ రాక్షసుల దగ్గరికి పంపిస్తాడేమో నని

అంతేగా మరో దారేదీ!

పోనీ వెనక్కు తిరిగి తట పటా యిస్తూ ఆమె కళ్ళల్లోకి చూసాడతను

ఏమిటన్నట్టు కనుబొమ తెగలేసిందామె

మనిద్దరం పెళ్ళి చేసుకుందాం"

ఆమె ముఖం ఎర్ర బడటం అతను గమనించక పోలేదు

నేనిప్పుడు గర్భవతిని

అంటే పెళ్ళికి నువ్వు సుముఖ మేనన్న మాట ఒకప్పుడు మనిద్దరి మధ్య కులం అడ్డన్నావ్? ఇప్పుడు గర్భం అంటున్నావా? ఫరవాలేదు నాక్కావల్సింది నువ్వు నీ కిష్టమైతే 'అది' వుంచుకుందువుగాని లేకపోతే అబార్షన్ చేయిస్తాను"

ఆమేం మాట్లాడలేదు కాని ఆమె ముఖంలో రంగులు మారటం స్పష్టంగా గమనించాడతను

కొద్దిసేపు మౌనంగానే వుండి పోయారిద్దరూ

మోటార్ సైకిల్ శబ్దం తప్ప ఇద్దరి మధ్య నిశ్శబ్దం

దారిలో 'కోవెల' దగ్గర ఆపాడతను

క్రిందికి దిగగానే ఆమె ఆతడి బుగ్గల మీద గట్టిగా ముద్దు పెట్టుకుంది

'ఆది' వాళ్ళు ప్రేమించుకునే రోజుల్లో ఇష్టానికి సంకేతం

గుళ్ళో గంటలు మ్రోగాయి జయం పలుకు తున్నట్టు


కథ చదవటం పూర్తి చేసి పైకి చూసాను


ఎదురుగా గుమ్మానికానుకుని శ్రీమతి నవ్వుతోంది


ఇదంతా ఏవిటని సౌజ్ఞతో అడిగాను

మీరు ఆఫీసు కెళ్ళిం తర్వాత మీ కథ చదివాను ముగింపు చేయకుండా 'అక్కడెందు' కాపారో అర్థంకాలేదు నాకు భయం కూడా వేసింది అనూరాధను తండ్రి దగ్గరికి గాని, భర్త దగ్గరికి గాని పంపిస్తారేమోనని పరిష్కారం ఎలావుంది? నా బుగ్గమీద చిటికేస్తూ అంది నాశ్రీమతి

అవును పరిష్కారం ఎలావుంది? నాలో క్వశ్చన్ మార్కు □






విజయ్ మిక్సీ
55 నిమిషాలు నిర్విరామంగా
పనిచేయుగలదు.
ఉచితం!
"ప్రతీ విజయ్
మిక్సీతో ఒక
విజయ్
స్విచ్ ఐరన్
ఉచితం."
ఈ అవకాశం
కొద్ది రోజులు మాత్రమే
Vijay Mixie
Vijay - a friend of your family
JAISONS AMA 687

సీరియల్

(గత సంచిక తరువాయి)

చౌడుపేట అంతా కలిసి నాలుగొందల గడప లుంటాయి వాటిల్లో పదో పదిహేనో యిళ్ళు తప్ప మిగిలినవన్నీ పూరిగుడిసెలే- ఎప్పట్నుంచో వున్న ఒక రామాలయం పూరిగుడిసెల మద్య నుంటే కొత్తగా వచ్చిన హైస్కూలు, ఆస్పత్రి, పోస్టాఫీసు పెంకు టిళ్ళ మధ్యకు చేరాయి అటు పెంకుటిళ్ళకు యిటు గుడిసెలకు మధ్యస్థంగా వుండే స్థలంలో రెండే రెండు యిళ్ళు చెప్పుకో దగ్గవి అందులో ఒకటి రామకోటి గారి రెండంతస్తుల మేడ – రెండోది ప్రెసిడెంటు గారి డాబాయిల్లు

ఊరంతా మాటు మణిగి పోయింది–

వెన్నెల మసక మసగ్గా వుంది–

ఎక్కడో గజ్జి కుక్క ఏడుపు – దూరంగా పొలాల్లో నక్కల అరుపులూ– నిశ్శబ్దాన్ని చీల్చుకొస్తున్నాయి–

సంగమయ్యకు ఆలోచన్లతో నిద్ర పట్టటం లేదు– గదిలో గోరంత దీపం చమురుని పీల్చుకుంటూ వెలుగును వెదజల్లుతోంది

కుక్కి నులక మంచం మీంచి యిబ్బందిగా కదిలిన సంగమయ్య చూపుకి క్రిందన మంచానికి దగ్గరగా చాపమీద చింకి చీర పరుచుకుని, తల కింద చెయ్యి పెట్టుకుని పడుకున్న ఈశ్వరమ్మ కన్పించింది

తనకు తనివి దీరా సుఖ మిచ్చిన ఈశ్వరమ్మ కొద్ది రోజుల్లో తల్లి కాబోతోంది– మనిషిలో మార్పు కూడ కన్పిస్తోంది– "బలమైన ఆహారం యివ్వండీ – బరువు పన్లేమీ చేయించొద్దు" అన్న డాక్టరమ్మ మాటలు గుర్తు కొచ్చాయి– సంగమయ్యకు

బలమైన ఆహారం ఎక్కడ్నించి తేగలడు? రెండు పూటలా నాలుగు వేళ్ళూ నోట్లోకి పోతే అంతే చాలనుకునే గడ్డు రోజులు దాపరించాయి తండ్రికి ముసలితనం వచ్చేసింది సలహా యిచ్చే వయసే గాని సహాయంగా రెండు రెక్కలూ తిరిగే వయసుకాదు పిసరో పిస్పో ముక్క వున్నా అటు వ్యవసాయప్పనులు చేసుకుంటూ యిటు కూలి చేసుకోక పోతే రోజులు గడవ్వు– మూడు పొట్టలకి ఖచ్చితంగా మూడు జీవాలూ కష్టపడాల్సిందే– మూడు రెళ్ళ ఆరు రెక్కలూ ముక్కలు చెక్కలవ్వాల్సిందే!

సంగమయ్యకు తల్లి గుర్తు కొచ్చింది

'ఈ బతుకుల్లో సుఖమెప్పుడుంది గనక!' అనుకున్నాడు–

వ్యవసాయ మైతేనేం? పాడీ పంటా అయితేనేం, కూలయితేనేం తండ్రితో పాటు సరిసమానంగా చేసేది తల్లి కూడ అప్పటికీ ఆకళ్ళు తీరలేదు– రోగాలొచ్చి మంచాన పడితే చేసిన అప్పులూ తీరలేదు కష్టార్జితం బెత్తెడూ కర్పు బారెడూ అయి వున్న జీవనాధారంలో కొంత అమ్ముకోక తప్పలేదని తండ్రి ద్వారానే విన్నాడు వాళ్ళ దాంపత్య జీవితంలో అయిదో ఏట అమ్మ కడుపున పడ్డాడు తను. అమ్మొకందుకూ నాన్నొకందుకూ సంతోషించారు వంశం నిలుస్తుందని తల్లి ఆశ, ముసలితనంలో యిన్ని గంజినీళ్ళు పోసే నాథుడుంటాడని తండ్రి ఆరాటం– తను పుట్టిన ఆరేళ్ళ తర్వాత తల్లికి మళ్ళీ గర్భం వొచ్చింది ఈసారి ఆడనలుసైతే బాగుంటుందనుకున్నా రిద్దరూ– కానీ అదేగర్భం తల్లిని పొట్ట నెట్టుకుంది కాన్పు కష్టమై, వూళ్ళో సరియైన వైద్యం లేక చచ్చిపోయింది తల్లి అంతే! బళ్ళో రెండో క్లాసు చదూతున్న తనకు యిక బడికెళ్ళే అవసరం లేక పోయింది

తండ్రి వెనకాలే తనూ –పొలంలోకీ – కూలిపనికీ–

కష్టాల్లో పెరిగాడు కష్టపడ్డా బతుకెళ్ళని బతుకు బతుకు తున్నాడు– అయితే ఒకందుకు సంతోషం– అపాటి భూమి చెక్కా, పూరిపాకా లేక ఒంటి పూట కడుపులు నింపుకునే చాలమంది నిరుపేదల కంటే తను చాల నయం– రెండు రెక్కలూ కష్టపడ్డా ఒకడొక్క నిండుతుంది కొందరికి కష్ట పడ్డానికి రెక్కలున్నా పనుల్లేవు–

–ఇన్ని ఆలోచనల్ల తర్వాత సంగమయ్య తనకూ బిడ్డలు కలుగబోతున్నారనీ, తన వంశం కూడ నిలబడుతోందని సంతోషించ లేక పోయాడు తన పిల్లలూ రేపొద్దున్న తన కంటి బీద వాళ్ళుగా తయారౌతారా లేక తనలాగే వుంటారా అన్నదే ప్రశ్నయి బాధిస్తోంది ఈ ప్రశ్న తనకే కొత్తగా ఎదురయ్యిందో లేక తనలాంటి కుటుంబాలన్నిటోనూ కలుగుతోందో తెలియలేదు– ఏ ప్రభుత్వమో లేక ఏ సంఘమో తమ బతుకుల్ని బాగు చేస్తుందన్న నమ్మకం అతనికి కలగటం లేదు అంచేత తనే తన సంతానానికో కొత్త జీవితాన్ని చూపించాలను కున్నాడు–

'పుట్టిన బిడ్డడిని ఎంత కష్టపడైనా చదివిస్తాను– కలక్టర్ని కాక పోయినా

జరిగిన కథ –1 : సంగమయ్య చెరుకు గడల్ని మిల్లుకు తోలుకు పోతాడు అక్కడ కలిసిన రైతుల ద్వారా చెరుకు ఆడే వివరాలు, దాని నుంచి వచ్చే అప్పులు అర్థమవుతాయి గ్రామంలో రైతులకు చెరుకు తోటలు వేయడానికి అప్పులిచ్చిన రామకోటి శెట్టి అప్పులు వసూలు చేసుకోవడం ప్రారంభిస్తాడు

కనీసం పట్నంలో కళాసీగానైనా చేస్తాను అనుకున్నాడు సంగమయ్య

ఆ వెనకే మరొక్క సందేహం కూడ వచ్చింది–

తండ్రి చేసిన అప్పులింకా తీరలేదు–

తనింకా వ్యవసాయం లోని మెళుకువల్ని తెల్సుకోలేదు ఇంట్లోవున్న ముగ్గురు సంపాదించిన కూలి డబ్బులూ పండించిన గింజలూ కూటికే సరిపోవటం లేదు– అందుకని ముందీ అవస్థనించి, పరిస్థితి నించి బయట పడాలి– అందుకు ముందుకు పోయి మరో నాలుగు రాళ్ళు సంపాదించ గలిగే మరో మార్గాన్ని కనిబెట్టాలి అనుకున్నాడు– అతనికి ఫ్యాక్టరీ దగ్గర తనకు తారస బడ్డ రైతు మాటలు గుర్తొచ్చాయి తను ముందుకు పోవాలంటే ఆశయితే వుంది గాని ధైర్యం లేదు సరిగ్గా అప్పుడు సంగమయ్యకు గుర్తొచ్చింది ఒక్కడే

దేవుడు!

అంతే! అతనికళ్ళు ఆనందంతో వెలిగాయి

సంగమయ్య లేచి క్రింద పడుకున్న ఈశ్వరమ్మ వంక చూశాడు ఆ కొద్ది పాటి వెలుగులో ఆమె ముఖం ఎంతో నిండుగా కళకళలాడి పోతూ కన్పించిందతనికి మంచందిగి, చాపమీదే ఆమె పక్కన పడుకుని ఆమెను తన పక్కకు తిప్పుకున్నాడు–

అర్ధరాత్రి మెలుకువొచ్చి కాబోలు ఎక్కడో ఒక కోడి కూసింది అదరాబాదరాగా–

కానీ తూర్పు తెల్లారడానికింకా చాల టైముంది

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

తూర్పు ఎర్రబడుతూండగానే దేవు డింటికి బయల్దేరేడు సంగమయ్య– దేవుడికి తెల్లార్లేస్తే చాల వ్యవహారా లుంటాయి– ఎప్పు డేసమయంలో యింట్లో వుంటాడో చెప్పలేం– అందుకే పెందరాడే బయల్దేరాడు సంగమయ్య

వెళ్ళే సరికి అతని పాక కెదురుగా వున్న కూర మొక్కల మడికి నీళ్ళు పెడుతున్నాడు దేవుడు–

ఏట్రా రే – యింత తెల్లారి పారొచ్చినావ్ ఏటి కత? అని ప్రశ్నించేడు దేవుడు

'నీతో పనుంది ముందు రమ్మి' అన్నాడు–

ఆనక యిద్దరూ ఒక బండ మీద కూచున్నాక, తన కతని వివరంగా చెప్పేడు సంగమయ్య

'ఎలాగైనా నువ్వే ఏదో ఆలోచన చెప్పాలి' అని బారాన్నంతా అతని మీద మోపేడు–

అంతా విన్నాడు దేవుడు–

'నీ ఆలోచన బాగానే వుంది' అన్నాడు కాస్సేపాలోచించి, సరే నాకు నువ్వు స్నేహితుడివే కాదు– సొంత తమ్ముళ్ళాంటి వోడివి నీకు నాలుగు రాళ్ళు కలిగితే సంతోషించే వాడినే గాని అందులో రెండు రాళ్ళు ఆశించే వోణ్ని కాదు గదా– నాకు తోచిన సాయం నేను చేస్తాను– కానయితే ఒక్క మాట– కాస్త దయిర్యంగా మనం ముందుకెళ్ళక పోతే మనలాంటి సన్నకారోళ్ళని ఎనక్కి తొక్కేస్తారందరూ అది చూసుకుని జాగర్త పడాలి అన్నాడు

మౌనంగా తలూపేడు సంగమయ్య–

కాస్సేపున్నాక దేవుడే అన్నాడు

అన్నట్టు యిప్పుడే దస్తు కొచ్చింది ఓనరావుడు తోట భాగాని కుందని తెల్సింది నువ్వు చేస్తానంటే ఆ ముక్క అడుగుతాను పెట్టుబడు లంటావా మన రామకోటి వుండనే వున్నాడు– ఎలాగైతే అలాగే అవుద్ది ఎంత పిండి కంత అంబలి' అంటూ సంగమయ్య ముఖంలోకి చూశాడు

నీ యిష్టం నువ్వేది జెపితే అదే" అన్నాడు సంగమయ్య

ఆనక ఫేక్టరీలో సేరుదనం కూడ కట్టేద్దారి– కొంత చెరుకు పేక్టరీకి తోలినా, కొంత బెల్లం మాడొచ్చు'

'అలాగే' అన్నట్టు తలూపేడు

'సరే నువ్వెళ్ళు నా చెవిన బడేసినావు గదా– నేజెప్తా– ఈ పన్లు కాస్త తాపీగా అవుతాయి నువ్వెళ్ళిరా' అన్నాడు లేస్తూ

సంగమయ్య వూపిరి పీల్చుకుని వచ్చేసేడు

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

వెన్నెల మసక్త మసగ్గా వుంది– పొలం నించి వచ్చి, ఎడ్లకు దాణా పడేసి, వంటి మీద కాసిన్ని నీళ్ళు పోసుకుని అలసటగా వున్న శరీరాన్ని ఆరు బయట నున్న నులక మంచంమీద జేరేసి, ఆకాశం వంక చూస్తున్నారు మాదవయ్యగారు

కంటికి కనబడే కాసింత ఆకాశాన్నీ సగం వేపచెట్టు కొమ్మలడ్డేస్తే మిగతా



సగం మేఘాలడ్డేస్తున్నాయి

తన బతుకులాగే ఆకాశమంతా గజిబిజిగా వుంది అనుకున్నారాయన

ఈ మబ్బులు విడతాయి ఈ ఆకులు రాలిపోతాయి కానీ తన జీవితపు ఆకాశంలో పరుచుకున్న యీ గజిబిజి తొలగి పోతుందా?

మాధవయ్య గారి దృష్టి యింటి పైకప్పు మీద నిలిచింది ఇంటికి తాటాకు నేయించి ఏడాదిన్నరయింది అప్పుడే చెదపట్టి, గాలి వేస్తే చాలు ఆకంతా ముక్కలు ముక్కలుగా రాలిపోతోంది తిరిగి కొత్త కమ్మ నేయించాలంటే రెండు మూడొందలు చేత పట్టుకోవాలి

పూర్వపు రోజుల్లో అయితే యింటికి కావల్సిన కమ్మ పాతిక రూపాయల కొస్తే మరో పాతిక కూలి అయ్యేది

రోజులు మారుతున్నాయి

బ్రతుకు భారం పెరుగుతోంది

జీవన వ్యయం అదిక మౌతోంది తనున్న యీ పరిస్థితుల్లో రెండొందలంటే మాటలా?

మాధవయ్య గారి మనసు పడమట దత్తతకిచ్చిన పెద్ద కొడుకు మీదికి పోయింది పదో తరగతి పాసైనట్లు మొన్న వారం రోజుల క్రితమే ఉత్తరం రాశాడు ఏదో టెక్నికల్ చదివిస్తారట వాడైనా అభివృద్ధిలోకొస్తే తనకింకేం కావాలి?

ఎన్నాళ్ళుగానో అంటోంది పార్వతి- ఒక్కసారి వాణ్ణి చూసి వద్దామండీ అని- ఏదీ? కుక్కా, కర్రా రెండూ ఒక్కసారి దొరికి చావవు- వ్యవసాయపు పనులు తీరికైతే చేతిలో డబ్బుండదు- డబ్బుంటే మరో ఖర్చు మరో ఖర్చు-

భోజనానికి లేవండి నాన్నా

ఆ మాటలకు తలెత్తి చూశారు మాదవయ్యగారు పెద్ద కూతురు శేషు ఎదురుగా నిలబడి వుంది

"ఇది కూడ ఎదిగి పోతోంది' అనుకున్నారాయన, భుజం మీద నిలవని ఓణీని పైకి లాక్కుంటున్న ఆమెను చూస్తూ

లేచి లోపలికి నడిచారు

అరుగుమీద తెలుగు గుణింతాలు దిద్దుకుంటున్నాడు రెండో పుత్ర రత్నం- వాడి పక్కనే కూర్చుని ఆ గీతల్లోని ఆంతర్యం అర్ధంకాక చూస్తోంది చంటిది

వాళ్ళని చూస్తే ముచ్చటేసింది

మరుక్షణంలో భయ మేసింది-

వీళ్ళ భవిష్యత్తేమిటి?

ఆలోచనలతోనే భోజనం అయిందనిపించి, చూరుకింద మంచం మీద నడుం వాల్చేరు ఈ లోగా పక్కవూరి నుండి యిద్దరు మనుషులు పరుగెత్తు కొచ్చారు-

"బాబూ పాడిగేదె చూలుతో వుంది ఈతకి సిద్ధంగా వుంది ఉదయం కాణ్ణించి సొమ్మసిలినట్టు పడుంది ఏం తినదు తాగదు మీరోపాలి ఒచ్చి చూస్తే ' చేతులు నలుపుకుంటూ నిల్చున్నారు వాళ్ళ మాటలు విని పార్వతమ్మ గారు బయట కొచ్చారు

'మరి పగలంతా ఏం చేస్తున్నారయ్యా. ఆయనిప్పుడే పొలం నించి వచ్చి భోంచేశారు" అంది ఆరాత్రి ఆయన్ను వారు తీసుకెళ్ళడం యిష్టం లేనట్టుగా-

"నిజమేనండమ్మ రాత్రయి పోనాది కానీ బాబుగోరు పొద్దోయినాకే గాని దొరకరని ఎవురో చెప్పేరు అంచేత '

సరేపదండి' అంటూ లేచేరు మాధవయ్యగారు

ఆయన కది మామూలే-

మాధవరావు గారికి కాస్తో కూస్తో వైద్యం తెల్సు- పశువుల రోగలక్షణాలను కనుక్కుని వాటి నివారణకు పసరు మందు లిస్తారు- దాణాల్లోని లోపాలు సరిజేస్తారు

రైతోళ్ళు బతికేది నోరులేని ఆ జీవాల మీదేనర్రా అటికి సరైన తిండి బెట్టి

చూసుకుంటేనే గాని మన జీవితాలు గడవ్వు అంటారాయన–

ఆ చుట్టు పక్కల గ్రామాల్లో మాధవయ్య గారికి మంచి పేరుంది–

పచ్చకామెర్లకు పసరు మందిస్తారాయన– ఆవు పెరుగులో కలిపి తాగితే ఎంత ముదిరిన రోగమైనా మూడు దోసులతో మాయమై పోతుంది ఎవరికేదొచ్చినా అందరూ ఆయన్నే ఆశ్రయిస్తారు ఆయన చెయ్యి మంచిదంటారు

అదిగాక, పాము, తేలు కరిస్తే వేసే మంత్రం, దెయ్యం పడితే వదిలించే మార్గం మాధవయ్య గారికి తెల్సినంతగా మరొకరికి తెలీదు–

ఇన్ని రకాలుగా అక్కడి పల్లె ప్రజలకు ఉపయోగ పడుతూన్నా మాధవయ్య గారు ఎవరి దగ్గర్నించీ ఒకపైసా కూడ తీసుకోరు

'కేసుకో పావలా చొప్పున తీసుకున్నా కొంత జరుగుబాటయ్యేది' అనేవారు పార్వతమ్మ గారు

కానీ మాధవయ్య గారికి డబ్బు పుచ్చుకుంటూ మానవ సేవ చేస్తున్నామని తృప్తి పడ్డం యిష్టం వుండదు

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

దేవుడి సలహా ప్రకారం ఓ(న్నా)ముడి తోటకూడ భాగానికి తీసుకున్నాడు సంగమయ్య ముసలాడి కది బొత్తిగా యిష్టంలేదు

"ఎందుకురా అయన్నీ నెత్తినెట్టుకుని అనక తప్పుడు మాటలు పడ్డం– మనకున్నది మనం చేసుకుంటే చాల్దా? వున్న దాంతోనే కలో గంజో తాగితే సరి అంటాడు

సంగమయ్య తండ్రి మాటల్ని మొదట్నించీ వింటూనే వచ్చాడు– కానీ సాటి వాళ్ళతో చూసుకున్నా తమ బతుకులు మరీ అధ్వాన్నంగా యిరుకుగా వున్నట్లనిపించాయి తన ఒంట్లో సత్తువుంది– ఎడ్ల బండి వుంది– ఆలోచించి సలహాలిచ్చే దేవుడిలాంటి స్నేహితు డున్నాడు– అంతకు మించి చెయ్యాలనే ఉత్సాహముంది అందుకనే తండ్రి నిరుత్సాహ పరచినా వెనక్కు తగ్గలేదు సంగమయ్య

ఆయేడు పంట బాగానే చేతి కందింది

అయితే అక్కడే అసలు చిక్కంతా ఎదురైంది పెట్టుబడిగా రామకోటి దగ్గర తీసుకున్న మొత్తానికీ, దానిపై పెరిగిన వడ్డీకీ ముందుగానే అనుకున్న ఒప్పందం ప్రకారం చెరుకు మొత్తాన్ని గానుగాడి బెల్లాన్ని రామకోటి కొట్టు కి తోలాల్సివుంది– ఆవిధంగా చేస్తే బాకీ చెల్లు బడౌతుంది. కానీ మరుచటి సంవత్సరానికి పెట్టుబడికి గాను చేతిలో చిల్లి గవ్వకూడ మిగలదు అప్పుడూ మళ్ళీ రామకోటి దిక్కవుతాడు

ఆ చక్రంలో పడిపోతే పంట బాగా చేతికందిన్నాడు కూడ రైతు అప్పు నుండి బైట పడగలడేమో గాని మళ్ళీ పెట్టుబడికి అప్పు జేసే పరిస్థితి నుండి మాత్రం తప్పించుకోలేడు ఎంచేతంటే రైతుకు కిట్టుబాటు ధరకంటె ఎప్పుడూ బెల్లం ధర పెరక్కుండా షావుకార్లు జాగ్రత్త పడతారు ఎంత సరుకు తోలినా తమ దగ్గర రైతులు పుచ్చుకున్న బాకీలు మాత్రమే చెల్లు వేసి ఆపైన మిగిలింది వాళ్ళ ఎకౌంట్లో జమ చేయడం గాని చేతిలో వుంచడం గాని జరుగుతూంటుంది దీనివల్ల రైతు సంవత్సరమంతా పోగా మామూలు గంజి నీళ్ళు మాత్రమే నోచుకుంటాడు– దాంతోనే భుక్తి గడుస్తోందని తృప్తి పడతాడు

ఈ సంగతంతా దేవుడే సంగమయ్యకు విపులంగా చెప్పేడు సంగమయ్య పరిస్థితిని పూర్తిగా ఆకళింపు చేసుకున్న దేవుడే అతగాడికి మరో కిటుకు కూడ చెప్పేడు ఎందుకో

'మాట తప్పడమా? అది తన యింటా వంటాలేదు' అని ఆలోచనలో పడ్డాడు సంగమయ్య

'ఆలోచించుకో– దీనివల్ల కొంప మునిగి పోయేదేం లేదు సగం సరుకే షావుకారుకి తోలి యింతే పండిందంటాం మిగిలింది ఎలాగో ఫేక్టరీకి తోలి, వచ్చిన సొమ్ముతో షేర్లు కొందాం– అవే ఎప్పుడేనా మనల్ని ఆదుకునేవి ఇక షావుకారు దగ్గర బాకీ అంటావా ఎలాగో సర్ది చెబుదాం వడ్డీ పెరుగుతుందంతే– వాళ్ళక్కావల్సిందీ అదే

సంగమయ్య ఆలోచనలో పడ్డాడు

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

యం ఆర్ కె. – ఖాజీపేట

నా వయస్సు 22 సంవత్సరములు నాకు ఎడమ కంటిలో మెల్ల వున్నది ఆపరేషన్ చేయించుకోవాలని వున్నది ఎంత వయస్సులో చేయించుకో వచ్చును? ఆపరేషన్ చేయించుకుంటే కన్ను సరిగ్గా వస్తుందా?

కండరాల బలహీనత వల్ల ఏర్పడిన మెల్ల కన్నుకు, నరాల ప్రేరేపణవల్ల ఏర్పడిన మెల్లకన్నుకు శస్త్ర చికిత్స వల్ల లాభం ఉంటుంది. దీనికి వయస్సుతో ప్రమేయం లేదు మీరు నిపుణులైన నేత్ర వైద్యులను కలుసుకొని సంప్రదించండి ఆపరేషన్ సక్రమంగా జరిగితే మామూలు కన్ను లాగానే ఉంటుంది

ఎస్ వి ఆర్ – నిజామాబాద్

పెసరపప్పు, శనగపప్పు తింటే పుండ్లు చీము పడతాయని కొందరు డాక్టర్లు కూడా అంటుంటారు ఇది నిజమేనా?

చీము పట్టటానికి సూక్ష్మక్రిముల ప్రవేశమే కారణం ఈ సూక్ష్మ క్రిముల పెరుగుదలకి ప్రొటీన్లు సహాయం చేయగల అవకాశం వుంటుంది పై పప్పులలో ప్రొటీన్లు ఎక్కువ కాబట్టి చీము పట్టటానికి పరోక్షంగా సహాయకారి అని ఊహాగానం చేయవచ్చును. ఇది నిరూపింప బడని విషయం

టి యం – పెనుగొండ

నా వయస్సు 17 సంవత్సరములు 2, 3 నెలలుగా తలలో వెంట్రుకలు వూడిపోవు చున్నవి తలలో పొలుసులాగ కట్టినది అప్పటి నుండి జుట్టు వూడిపోవు చున్నది తల దురదగా వుంటోంది పేలు లేవు బి 12 ఇంజక్షన్లు చేయించుకున్నాను

తలను వారానికి మూడు సార్లు (సెల్‌సన్) అనే షాంపూతో బాగా నానిన తర్వాత కడిగి వేయండి

లోనికి ఫల్విన్ – ఎం మాత్రలను పూటకు 2 వంతున రోజుకు మూడు పూటలా వరుసగా 10 రోజులు వాడండి అలాగే మల్టీ విటమిన్ మాత్రలు వాడటం వల్ల ఆరోగ్య పరిస్థితి మెరుగు పడుతుంది

టి కె కె – చోడవరం

నాకు చదివినప్పుడు తల నెప్పి వస్తుంది తల పై భాగాన లాగుతున్నట్లనిపిస్తుంది తలలో భాగాలు కదులుతున్నట్లు వుంటుంది మెదడు మొద్దు బారుతుంది అరగంట చదివితే ఆరోజంతా తల నెప్పి వుంటుంది కొన్ని రోజులు చదవటం మానేస్తే తగ్గుతుంది చదవగానే మళ్ళా వస్తుంది ఎంత ప్రయత్నించినా చదవ లేక పోతున్నాను

ఇది మానసిక దౌర్బల్యం. సైకియాట్రిస్టులని కలిసి పరీక్ష చేయించు కోవటం మంచిది. కళ్ళు పరీక్ష చేయించు కోవటం కూడా చాలా అవసరం. □

త్రిపగుడుచు

సూరీడు నడినెత్తి కొచ్చాడు

కడుపులో కరకర లాడు తూండడంతో చేస్తున్న పనిని అంతటితో ఆపి, బురద చేతుల్ని కడుక్కుని పొలంగట్టెక్కేడు సంగమయ్య–

ఎక్కడో ఆకాశంలో ఒక పక్షి అరుస్తూ గిరికీలు కొడుతోంది–

ఎండ ఎంత వేడిగా వున్నా చల్లగాలి పొలాల గట్ల మీది తాటిచెట్ల ఆకుల్ని ఒరుసుకు చప్పుడు చేసుకుంటూ వీస్తూంది–

ఓ చెట్టు నీడన కూర్చుని చల్ది గిన్నె మూత విప్పేడు– నాలుగు ముద్దలు కడుపులో పడేసర్కి ఆకలి సర్దుకుని ఆలోచనలు రేగాయి

సంగమయ్యకి ఆ సమయంలో భార్య గుర్తొచ్చింది– నిండు చూలాలు నేడో రేపో అన్నట్లుంది– అక్కర కొస్తుంది గదా అని రెండు మూడు నెలల్నించి నోరు కట్టుకుని ఓ యాభై రూపాయలు మట్టి డిబ్బీలో పడేశాడు– అవసరమే వొస్తే అదేమూలకి పనికొస్తుంది? అసలే తొలి కానుపు – కష్టమై, ఆసుపత్రి కెళ్ళాలంటే గవర్నమెంటాసుపత్రి కోసం పది మైళ్ళు పరుగెత్తాల– గవర్నమెంటాసు పత్రంటే మాటలా? ఎంత కర్చు? దేవుడు దయతలిస్తే సరేసరి! లేకపోతే తను అప్పు చెయ్యక తప్పదు–

అప్పులు అప్పులు జీవితమంతా అప్పులతోనూ పడ్డీలతోనే సరిపోయేట్టుంది–

నిట్టూర్చేడు సంగమయ్య–

ఎక్కడ్నించో రామచిలుకల అరుపులు విన్పించాయి– తలెత్తి చూశాడు– కనుచూపు మేరలో ఎదరంతా పచ్చదనమే– అక్కడక్కడ పొలాల గట్ల మీద చల్లని నీడనిచ్చే చెట్లు– ఆ చెట్లపై గూళ్ళు కట్టుకుని స్వేచ్ఛగా నివసించే పక్షులు !

వీటన్నిటి మధ్యా జీవన సంగీతంలా గలగల మంటూ ప్రవహించే పంటకాలువ–

సంగమయ్య చూపు ఎదురుగా చెరువు గట్టుదిగి, తనవైపే వస్తున్న మనిషి వైపు పడింది–

నాలుగు ముద్దలూ మింగి గిన్నె కడిగి, నిల్చున్నాడు– మాధవయ్య గారి కూతురు శేషు తన దగ్గరకే వచ్చింది– ఆ నడకలోని వేగం దగ్గర కొస్తేనే గాని తెలియలేదు–

సంగమయ్యా సంగమయ్యా ఈశ్వరమ్మకు నొప్పు లొస్తున్నాయి– గంటనించీ యమ బాధ పడిపోతోంది నువ్వు రావాలి తొందరగా అంది ఆయాస పడిపోతూ– ఆ మాటల్లోని ఆతృత నర్థం చేసుకోగలిగాడు– ఎంత విచిత్రం? ఇప్పుడిప్పుడే తనూ అదే విషయం గురించి ఆలోచన చేశాడు అంతలోనే కబురు!

'ఇంటికాడ మా ముసిలోడు లేడా'?

'ఇంతవరకూ ఉన్నాడులే మంత్రసాని కోసం అతను అటు వెళ్తే నేనిటొచ్చాను–

శేషు వెనకే బయల్దేరేడు సంగమయ్య

పరుగులాంటి నడక – ఆందోళన, ఆతృత – ఆలోచనల్లో చెరువు గట్టు ఎప్పుడెక్కాడో ఎప్పుడు దిగాడో– ఎదురుగా ఈశ్వరుడి కోవెల మాత్రం కన్పించింది– పరుగున ఒకడుగు లోపలికి వేసి కళ్ళు మూసుకుని దండం పెట్టాడు– మనసులోని కోరికను కోరుకున్నాడు మళ్ళీ పరుగులాంటి నడకతో యింటి ముఖం పట్టాడు

తన గుడిసె ముందు హడావుడిగా వుండటం ఆమడ దూరం నించే చూశాడు

'తనెప్పుడూ ఎవరికీ ఎరిగుండగా అన్యాయం చేయలేదు అందుకనైనా తనకు అన్యాయం జరక్కూడదు అంతా సవ్యంగా క్షేమంగా జరిగి పోవాలి' అనుకున్నాడు మనసులోనే–

గుడిసె నాలుగడుగు లుండనగా అతడికి పసి పిల్లాడి యేడ్పు విన్పించింది

'ఒర్రీ అసాధ్యం కూలా – మగపిల్లాడ్నే కన్నావ్ తల్లీ బిడ్డా క్షేమమేలే' అంది ఓ పండు ముసల్ది ఎదురొచ్చి సంగమయ్య ముఖం ఆనందంతో సూర్యుళ్ళా వెలిగి పోయింది (ఇంకా ఉంది)



జి. వి. ఆర్. పాలకొల్లు

★ రామలక్ష్మిగారూ! ఎన్ టి ఆర్ పై మీ అభిప్రాయం ఏమిటి?

● వ్యక్తిగానా? నటునిగానా? నాయకునిగానా? తెలియక పోతే –ఎలా?

జి. ఆర్. బి. ప్రత్తిపాడు.

★ తృప్తి? కామెంట్?

● మనిషికి లేనిది! జంతువుల కున్నది!?

వెంకట్. ఉరవకొండ

★ సాంఘికంగా నైతికంగా వివాహానికి ఉన్న ప్రాధాన్యత ఎటువంటిది?

● మన సినిమాల ధర్మమా అని పెళ్లి ఫార్సుగా తయారైంది! ఇక నిజ జీవితంలో రెండో పెళ్ళాం ఫాషనై పోయింది– వింటున్న వార్తలని పట్టి చూస్తే ఇంకా ఎందుకీ డబ్బు దండుగ పెళ్ళిళ్ళు?! అవి సంప్రదాయానికి కట్టుబడి బ్రతకాలని కోరుకునే వారికి వదిలెయ్యాలింక నైతిక బాధ్యత లేని 'సంపర్కం' పెళ్ళి కాదు సంఘం గుర్తించని 'జంట' దంపతులూ కారు పెళ్లి అంటే ఓ ఆడ ఓ మగా కలిసి బ్రతకడమే కాదు, భావితరానికి గట్టి నైతిక పునాది వేయడం కూడా పెళ్లి అనే వ్యవస్థ, కుటుంబం అనే కదంబం పాశ్చాత్య దేశాల్లో పబ్లిక్‌గా చెల్లా చెదరై పోయాయి మనవి దొంగ బ్రతుకులు కనుక –గుట్టుగా దిగజారిన జీవితాలు గడపడానికీ కుళ్ళు చింపిన విస్తరైన కుటుంబాన్ని 'బాగానే వున్నామే' అని లోకానికి చూపడానికీ వెనుకాడం అంతే

వి. కె. నౌపడ

★ నేను ఒక అమ్మాయిని ప్రేమించాను ఆ అమ్మాయి వేరే అతన్ని ప్రేమిస్తూంది కాని అతనా అమ్మాయిని ప్రేమించడం లేదని నాకు తెలుసు ఇప్పుడెలా?

● మిమ్మల్ని ప్రేమించడం లేదని తెలిశాక –యింకా విషయం గురించి ఆలోచించడం మానడం వయోజనుల లక్షణం ఆకాశరామన్న ఉత్తరాలూ గట్రా రాయడం పిరికి పందల లక్షణం మీరే తేల్చుకోండి

★ 'ప్రేమ' పై మీ అభిప్రాయం?

● పిడికెడు హృదయంలో ప్రపంచాన్ని యిమిడ్చి జీవితం కోరుకో తగ్గదిగా చేసేదే ప్రేమ

బి.వి. డి. డి. అరసవల్లి

★ మీ జీవితంలో ఇంత వరకు ఒక రచయిత్రిగా అత్యంత స్పందింప చేసిన సంఘటన ఏదైనా వుందా?

● నేను తెలుగు సినిమాలు చూసి ఏడవక పోవచ్చు! దేవదాసు చదివి అయ్యయ్యో అనుకోక పోవచ్చు ఇరుగు పొరుగు కష్టం నా కష్టంగా భావించక పోవచ్చు కాని నా మనసులో గూడు కట్టుకుని కొన్ని సంఘటనలు సన్నివేశాలు వుండి పోతాయి అవి గూడు కట్టుకుని సీతాకోకలుగా ఎగిరిపోతాయో, గొంగళి పురుగులుగానే ఛస్తాయో నేను ఇప్పటికీ చెప్పలేను అంటే యీ 'స్పందింప చేసిన ప్రత్యేక సంఘటనలు' విడిగా చెప్పలేను. కాలగమనంతో శరీరానికి వయస్సు పెరిగి పోయినా, మనస్సు షార్పుగా తయారవుతుంది అదే దృక్పథానికి ఎప్పటి కప్పుడో ధ్యేయం కల్పిస్తూ వుంటుందేమో అనుకుంటాను

డి. ఎస్. ఎస్ బి చోడవరం

★ వ్యాపార ప్రకటనలలో స్త్రీని అసభ్యంగా చూపిస్తున్నారు

● కనీసం అది చూసేనా ప్రకటన చదువుతారని వ్యాపారుల ఆశ

★ దూరదర్శన్ వ్యాసం వ్రాస్తున్న లత మీ కూతురేనా?

● కాదు నా సాటి రచయిత

జి. డి. ఎస్. ఖర్గపూర్

★ కె రా గారూ, స్త్రీలకై పొగుడుతూ, స్త్రీలకై పోరాడుతూ స్త్రీగా మీ అంతట మీరే మిమ్మల్ని విమర్శించుకోడం అవమానకరం ఏ స్త్రీ అయినా తాను చెడ్డదాన్ని అని చెప్పుకోదు- సమాజం ఎంత చెడుగా మార్చినా తల వంచుతుందే తప్ప

● చంపారు! బరి తెగించిన స్త్రీ అంటే మీ దృష్టిలో శీలం పోగొట్టుకున్నదని కాబోలు నా దృష్టిలో మొండి - జగమొండి అని మాత్రమే! నా ముద్దు పేరు మొండి నా మారు పేరు చండి స్త్రీల కోసం నేను పోరాడలేకపోవచ్చు కాని వారి పట్ల అన్యాయాలని సంహించలేనని బరితెగించి చెప్పడం- తప్పు కాదుగా?

జి వి ఎస్. సికింద్రాబాదు

★ పోటీ పడి రాస్తున్నారు మీరు ఏం చేస్తున్నట్టు?

● పోటీ పడి రాయడంలో అందం లేదు- హుందాతనం లేదని నమ్మే తత్వం నాది

సి బి. జిల్లేడుపల్లి

★ ఏడు కొండల వాడిని శనివారమే కొలుస్తారెందుకు?

● మర్నాడు రెస్టు రోజు కదా అని! అయినా పాపం దేవుడేం చేస్తున్నాడు- ఈ రోజుల్లో భక్తులు వేస్తున్న కానుకలు చూసుకొంటూ?! బతికున్న తాబేలు, కాల్చిన బీడీ, ఇసుక మూటా, జోళ్ళు ఇవా? దేనికేనా అర్థం వుండాలి! భక్తి వుండవచ్చు కాని కించపరిచే భక్తి దేనికి? వృధా కదా దేవుడు వీళ్ళనేం బలవంత పెడుతున్నాడు తన దగ్గరకి రమ్మని, ఏ సారా సీసానో వేయమనీ!!

★ సంగీతానికీ సాహిత్యానికీ తేడా ఏమిటి?

● ఒకటి వినేదీ ఒకటి చదివేదీ రెండిటి పరమార్థం- ఒకటే- మానసికానందం

కె ఎస్. ఎస్. అనంతపురం

★ ప్రజాస్వామ్యం అంటే?

● మొన్న జరిగిన ఎన్నికలే

★ స్త్రీ సాహిత్యంపై మీ అభిప్రాయం?


● మరీ దిగజారిపోనందుకు సంతోషంగానే వుంది

★ నేటి సాహిత్య విలువలు పడిపోయాయంటాను? మీ అభిప్రాయం?

● పతితలు కోరేవే పత్రికలు ప్రచురించాలి కదా- పత్రికలు కోరేవే రచయితలు రాస్తారు కదా అంచేత కర్ణుడి చావుకిలాగ యీ పడిపోయిన సాహిత్య విలువలకి కారణాలు అనేకం

★ స్త్రీ రచయిత్రులే సెక్సుగా రచనలు చేస్తూంటే?

● 'దిగజారడంలో మీతో మేం తీసిపోము' అని పోటీ పడే వారిని- మనం ఏం చెయ్యలేం □



అంధత్వ నివారణకు అవిరళ కృషి



కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్

నిరంతర క్షామ పీడిత ప్రాంతంగా, నీటి చుక్క కోసం నిత్యం పరితపించే సీమగా, ఎప్పటి నుండో వెనుకబడ్డ ప్రాంతంగా, విద్య వైద్య సౌకర్యాలకు నోచుకోని నేలగా వున్న రాయలసీమ ప్రాంతములోని పేద ప్రజలకు, దారిద్ర్య రేఖకు అట్టడుగున నున్న దరిద్ర నారాయణులకు, రేయింబవళ్ళు రెక్కలు ముక్కలు చేసుకున్నా డొక్కలోకి గుక్కెడు రాగి గంజికి నోచుకోని అభాగ్యుల సంక్షేమానికి, వారి ఆరోగ్య పరిరక్షణకు, ముఖ్యంగా గ్రామ కుగ్రామ వాసులైన అమాయక పేద ప్రజానీకం లోని అంధత్వ నివారణకు, అవిరళ కృషి చేస్తున్న ప్రొద్దుటూరు "రోటరీ సేవా సంస్థ- ట్రస్ట్ వారి నిస్వార్థ సేవ అపూర్వము

"ఈ రోటరీ సేవా సంస్థ ట్రస్ట్ 1982 సంవత్సరము ఆగస్టు 14వ, తేదీన రిజిస్టరు అయింది ఆ తరువాత ఐదు దినములకు, హైదరాబాద్ రామకృష్ణ మిషన్ శాఖ, అధ్యక్షులు శ్రీశ్రీ స్వామి రంగనాథా నందగారి కరకమలముల మీదుగా 1982 సంవత్సరం ఆగస్ట్ 19న, శంఖుస్థాపన మహోత్సవము నిర్వహించ బడింది. తరువాత ప్రఖ్యాత వాస్తు శాస్త్రజ్ఞుడు 'బాబు గారి రూపకల్పనకు చక్కని ఆకృతి యేర్పడి ప్రకృతిలో పరవశిస్తూందీనాడు

ఈ ట్రస్టు నేత్రుత్వములో, అనేక ఉచిత నేత్ర చికిత్సా శిబిరాల నేర్పాటు చేసి, వైద్య సహాయ మందని మారుమూల కుగ్రామ పేద ప్రజా నీకానికి వైద్య సహాయముల నందజేయడము లక్ష్యంగా పెట్టుకొని అవిరళ కృషి చేస్తూంది ఇంత వరకీ 'సంస్థ' నేతృత్వములో 14 ఉచిత నేత్ర శిబిరాల నేర్పాటు చేసి, 2120 మందిని అంధత్వము నుండి కాపాడి, మరి 10,250 మంది నేత్ర వ్యాధులున్న వారికి కంటి పరీక్షలు నిర్వహించి రోగ నిర్ధారణ, చేయడము జరిగింది వీరిలో అవసరమైన 2120 పేదవారికి కంటి ఆపరేషన్లు జరిపించి, దృష్టి ప్రసాదించడములో కృతకృత్యులయ్యారు ఆపరేషన్ చేయించుకొన్న వారికి, ఆహార ఉపాహార వసతి సౌకర్యాలు ఉచితంగా అందజేయడమే గాక, అవసరమైన రోగులకు వేల రూపాయల విలువగల, కంటి అద్దాలు ఉచితంగా సరఫరా చేశారీ సంస్థ వారు

అంతటితో తృప్తి చెందని ఈ సేవాసంస్థ తమ ట్రస్ట్ ద్వారా ప్రొద్దుటూరులో 21 సెంట్ల విస్తీర్ణములో, అధునాతన వసతులున్న భవన సముదాయాన్ని 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించుకున్నారు మరి 3 లక్షల రూపాయల వ్యయముతో అత్యంత ఆధునిక వైద్య పరికరాల సమకూర్చుకుంది ఈ పదిలక్షల రూపాయలు, సేవా భావమున్న దాతల నుండి సేకరించడము విశేషంగా చెప్పుకోవాలి '

అంతేకాక 'యునైటెడ్ కింగ్‌డం'కు చెందిన, రాయల్ కామన్వెల్త్ సొసైటీవారు, ట్రస్ట్ వారి అభ్యర్థన మేరకు ఒకలక్షా ముప్పది వేల విలువ చేసే 'అంబులెన్స్ వాన్'ను, 35 కిలోవాట్ల శక్తివంతమైన ఒక 'జనరేటర్'ను ఆధునికమైన హాస్పిటల్ పరికరాలను కూడ బహూకరించారు ఈ వాహనం సహాయముతో, ఈ సంస్థ వైద్యులు, యితర సిబ్బంది త్వరిత గతిని సహాయాన్నదించ గులుగుతారు


గ్రామీణ సేవా సంక్షేమ విభాగము :-ఈ రోటరీ సేవా సంస్థ ట్రస్ట్ వారు స్వామి వివేకానందుని అమృతవాణి

"దళితుల కోసం నీ యెద స్పందించిన నాడు
దైవసహాయం, దానంతటదే అందివస్తూంది
చూడు"

అని వాణితో ప్రబోధితులై సంస్థ' ప్రముఖంగా గ్రామసీమ లందలి దళిత వర్గాల వారికి వైద్య సేవల నందించాలని కృతనిశ్చయముతో, "గ్రామీణ సంక్షేమ విభాగ్" అనే మరో శాఖ అదనంగా యేర్పాటు చేశారు ఇది పూర్తిగా గ్రామ, కుగ్రామ ప్రాంత మందలి పేదకర్షక కార్మిక వర్గములోని రోగపీడితులకు సేవ చేయుటకే ఏర్పాటు చేయబడింది

గ్రామీణ ఆరోగ్య సేవా పథకం :- ఈ పథకం క్రింద ప్రొద్దుటూరు పట్టణానికి 50 కిలో మీటర్ల పరిధిలో నున్న 20 మండలాల్లో నివసించు దాదాపు 10 లక్షల ప్రజానీకానికి, ఉచిత నేత్ర చికిత్సలతో పాటు, ఇతర వైద్య సౌకర్యాల నందజేస్తుందీ శాఖ ఈ 20 మండలాల్లో దాదాపు 300 గ్రామాలు, 1500 కుగ్రామాలున్నాయి ఇవన్నీ ఆర్థికంగా అట్టడుగుకు నొక్కబడి, ఆరోగ్య విషయములో అధ్వాన్న స్థితికి

ప్రొద్దుటూరు రోటరీ సేవా సంస్థ వారి భవన సముదాయము.
ఇందులోనే 30 పడకల హాస్పిటల్ కూడా వున్నది



దిగజారి, నిరంతరం కరువు రాకాసి కరాళ దంష్ట్రాల్లో చిక్కువడి, ఉక్కిరిబిక్కిరై శల్యావశిష్టంగా మిగిలిన ప్రజానీకముతో, రాక పోకల సౌకర్యాలకు నోచుకోని రాటుదేలిన రాళ్లతో, త్రాగడానికి, గుక్కెడు శుభ్రమయిన త్రాగునీళ్లు గానీ, కడుపు వొస్తే కనికరించే వైద్య సహాయం గానీ లేని అధ్వాన్న పరిస్థితుల్లో జీవచ్ఛవాల్లా వున్న వారికి, సేవ చేయడమే ట్రస్ట్ వారి ముఖ్య లక్ష్యం

ఈ రోటరీ సేవాసముదాయ సంస్థ, యేడాదికి కనీసము 1200 మందికి మేజర్ ఆపరేషన్ల నిర్వహణతో' పాటు, మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది ఈ సేవలు ముఖ్యంగా దారిద్ర్య రేఖకు క్రిందనున్న వారికి, భూవసతి లేని పేద కర్షక కార్మిక వర్గాల వారికి



కంటి ఆపరేషన్ చేస్తున్న డాక్టర్

అందజేస్తుంది

ఈ సేవా సముదాయ మండలి వైద్య బృందము సంచార వాహనాల్లో మారుమూల గ్రామాల్లో సంచరిస్తూ, వైద్య సహాయానికి నోచుకోని, నిర్భాగ్యులకు, నిరక్షరాస్యులకు, వ్యవసాయకూలీలకు, పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సహాయమందిస్తుంది ముఖ్యంగా కంటి జబ్బుల నివారించే కార్యక్రమములో నిమగ్నులై, కనుచూపు ప్రసాదించే మహత్కార్యాల్లో నిమగ్నులు కావడమే ట్రస్ట్" లక్ష్యం ఆపరేషన్ అవసరమైన వారికి ప్రొద్దుటూరులోని 'రోటరీ సేవా సముదాయం' లోని వైద్య శాలలో ఒకవారం పాటు వుంచుకొని, ఈకాలములో ఆహారము వగైరాలు ఉచితంగా యిస్తూ, మందులు, కంటి అద్దాలు కూడ సమకూరుస్తారు

ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణ – నిరుద్యోగులైన విద్యా వంతులైన సేవా భావమున్న యువకుల నెన్నుకొని, వారికి అవసరమైన 'ప్రాథమిక వైద్య శిక్షణ అందజేస్తారు ఈ శిక్షణా కాలము 20 రోజులుంటుంది ఈ కాలంలో ట్రస్ట్ వారు ఉచిత భోజన వసతి సౌకర్యాలు కలిగిస్తారు శిక్షణా కాలములో వీరు రోగులను వైద్యుని పర్య వేక్షణలో పరీక్షించి అవసరమైన 'ప్రాథమిక వైద్యము' అందచేయుటకు వలయు ట్రైనింగ్ పొందుతారు

వీరికి ప్రత్యేకించి హోమియోపతి వైద్యములో విడిగా శిక్షణ నివ్వడము జరుగుతుంది శిక్షణ అనంతరం వీరు గ్రామాలకు వెళ్లి రోగులను పరీక్షించి అక్కడికక్కడే మందులు పంచిపెడతారు వ్యాధి తీవ్రతను బట్టి రోగులను ప్రొద్దుటూరుకు పంపుతూ వుంటారు

శిక్షణ పొందిన మరికొందరు స్వచ్ఛంద కార్యకర్తలు, వైద్య బృందముతో పాటు మారుమూల గ్రామాలకు వెళ్లి, అక్కడ పోషకాహార విలువల గూర్చి, ఆరోగ్య సూత్రాల గూర్చి బోధిస్తారు ఇలా ఈ సంస్థ ఏడాదికి కనీసం 5000 మందికి సహాయం అందజేయాలన్నది సంస్థ నిర్ణయము

స్త్రీల విభాగం :- ఈ సేవా సంస్థలో ప్రత్యేకించి 'మహిళా' విభాగముంది ఈ మహిళలు గ్రామాలకు వెళ్లి, బలహీన దళిత వర్గాల స్త్రీలకు కుట్టుపనిలో శిక్షణ యివ్వడము, పాడి పరిశ్రమలో శిక్షణ నిచ్చి ప్రోత్సహించడము, కోళ్ల పెంపకములోని మెలుకువలు బోధించి శిక్షణ నివ్వడము ద్వారా, వారి సాంఘిక ఆర్థిక జీవనములో ఆశించిన మార్పు రాబట్టవచ్చునని ప్రయత్నిస్తారు

అంతేగాక స్త్రీలకోసం ప్రత్యేకంగా, ఊరగాయల తయారీ మసాల పౌడర్ల తయారీలలో శిక్షణనిచ్చి, ఆర్థిక సహాయ మందించి, తీరిక సమయములో వారి పనులు నిర్వహించి ఆర్థికంగా పుంజుకోడానికి, స్త్రీలలోని ఆత్మ విశ్వాసాన్ని ప్రేరేపించడానికి 'స్త్రీ' విభాగం కృషి చేస్తుంది

గతమాసం ఎఱ్ఱగుంట్ల గ్రామము సమీపములోని 'పెద్దనపాడు' గ్రామములో ప్రథమ సేవా శిబిరము ప్రారంభించారు ఇంగ్లండ్ నుండి వచ్చిన గవర్నర్ నామిని రొ డేనిస్ వీవర్, ఆయన సతీమణి మొదలగు – అతిథులు, 10 మంది డాక్టర్లు యిందులో పాల్గొన్నారు కంటి పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు, దంత పరీక్షలు జరిపి, అప్పటి కప్పుడే ఔషధాలు యిచ్చారు



పేదలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు


ఈ సేవా సమదాయ 'ట్రస్ట్' తమ సేవా కార్యక్రమాలను విస్తృత పరచడానికి దేశ విదేశాల నుండి ఆర్థిక సహాయానికై ఎదురు చూస్తుంది శ్రీ వివేకానందుడు చెప్పిన

దళితులకోసం నీయెద స్పందించిన నాడు
దైవమే సహాయం అందిస్తాడు చూడు

అనే అమృత వాణిపై విశ్వాసముతో ఈ మహత్కార్యాన్ని కొనసాగించడానికి నిరంతరము ప్రయత్నం జరుపుతూనే వుంది అతి త్వరలో పైసేవా కార్యక్రమాలు ప్రారంభం కాగలవు

–వ్యాసం శ్రీమతి ఏ విజయలక్ష్మిరెడ్డి
ఫొటో లు . ఏ. వీరారెడ్డి

రోటరీ సర్వీసు కాంప్లెక్సు ట్రస్ట్ ప్రొద్దుటూరువారు పెద్దనపాడు గ్రామంలో గ్రామీణ ఆరోగ్య విస్తరణ సేవా పథక ప్రారంభోత్సవ సందర్భంలో పాల్గొన్న డెవిస్ వీవర్ (ఇంగ్లండు) లిజ్‌వివర్, గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ యల్. ప్రేమ చంద్రారెడ్డి, ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ యస్. సుబ్బరామిరెడ్డి



అహల్యా శాపవిమోచనం

మల్లాది సుబ్బమ్మ

"అమ్మాయ్! అహల్యా! నిన్ను చూసుకోవటానికి పెళ్ళివారు వస్తున్నారు ఈరోజు ఎక్కడికీ వెళ్లకు ఇంట్లోనే వుండు' హెచ్చరించాడు సుబ్బారావు కూతుర్ని ఉద్దేశించి పక్కింట్లో చింతగింజలాటకి పరుగెత్తుకుంటూ వెళ్లబోతున్న అహల్య చటుక్కున ఆగిపోయి తండ్రికేసి చూసి తల నిలువుగా ఆడించి కొంగు మెలిపెట్టుకుంటూ ఇంట్లోకి నడిచింది ఆంధ్రదేశములో ఓ పల్లెటూరి సగటు మధ్యతరగతి ఆడపిల్ల అహల్య ఒక్కగానొక్క కూతురైనా గారాబమంటే ఏమిటో తెలియదామెకు వ్యక్తురాలైన పిల్లకి చదువేమిటని వాళ్ల నాయనమ్మ అనగానే అహల్యని స్కూల్ మానిపించేశాడు సుబ్బారావు ఆ ఊళ్లో మగపిల్లలకి, ఆడపిల్లలకి ఒకటే స్కూల్ కాబట్టి ఆమె చదువు అంతటితో ఆగిపోయింది ఇంట్లో ఎదిగిన పిల్లవుంటే పెళ్లెప్పుడు చేస్తావనే అమ్మలక్కల ఆరాలతో రామలక్ష్మి భర్తను పోరటం మొదలు పెట్టింది సంబంధాలు చూడమని ఆ ప్రయత్నంలోని భాగమే ఆరోజు ఏర్పాటైన పెళ్ళిచూపులు

గదిలో కూర్చుని చదివిన పుస్తకమే తిరగేస్తూ పోతూంది అహల్య ఇంతలో బిల బిలమంటూ సరోజ, సీత, సుగుణ వచ్చేశారు 'ఇంకా అలా కూర్చున్నావేమిటీ! నువ్వు వస్తావని చూసి చూసి, విసుగు పుట్టి మేమే వచ్చేం ఏం చేస్తున్నా వింతసేపూ?

ఉహు! ఈ రోజు నేను ఎక్కడికీ రాను

అదేం? ఏమయింది నీకు'

నాకేం కాలేదు కాని మానాన్నే వద్దన్నారు ఎంతదాచినా ఆమె బుగ్గల్లో సిగ్గుతెరలు కనిపించనే కనిపించాయి వాళ్లకి

ఏమిటి సంగతి? నిలదీశారు సరోజ, సీత

నన్ను చూడటానికి పెళ్ళివారు వస్తున్నారట'

"అందుకని ఇప్పటినుండే జైల్లో కూర్చున్నావా? తొందరగా వచ్చేద్దువుగాని పద

అమ్మో! మానాన్న చంపేస్తారు నేను రాను బాబూ! వాళ్ళు వచ్చి వెళ్లిన తరువాత నేనే వస్తాను మీరు వెళ్లి ఆడుకోండి'

సరే అయితే, మేము వస్తాం' వాళ్ళు వెళ్ళిపోయారు

పెళ్ళిచూపుల్లో పెద్దవాళ్ళు చెప్పినట్లే బుద్ధిగా తలవంచుకు కూర్చుంది వాళ్ళు ఇంటికి వెళ్లటం పిల్లనచ్చిందని వుత్తరం వ్రాయటం ముహూర్తాలు పెట్టుకోవటం అన్నీ నిమిషాల మీద జరిగిపోయాయి దీనికంతటికి అహల్య తల్లి రామలక్ష్మి ప్రోద్బలమే కారణం ఒక్కగానొక్క కూతురికి చిన్నప్పుడే పెళ్ళి చేసి, తమకు ఓపిక వుండగానే అచ్చటముచ్చట చూసుకోవాలని ఆమె తాపత్రయం పెళ్ళికొడుకు వాళ్ళకి పల్లెలో ఇల్లు, పొలం వున్నాయి అవికాక పట్నంలో ఓ మోస్తరు ఇల్లు వున్నది అబ్బాయిది గవర్నమెంటు ఉద్యోగం ఓ వెయ్యి అటు ఇటు ఐనా యీ సంబంధమే ఖాయం చెయ్యమని భర్తని ఎలాగో ఒప్పించింది ఇంకేం అహల్యంతటి అదృష్టవంతురాలు లేదన్నారు అమ్మలక్కలు ఇదంతా తన ప్రయోజకత్వమే నని మురిసిపోయి, పదివేల కట్నంతో, లాంచనాలతో పెళ్ళిచేసి చేతులు దులుపుకున్నాడు సుబ్బారావు

కాపురానికి వచ్చిన తరువాత ఆ యింటి వాతావరణం కొత్తగా అన్పించలేదు అహల్యకి అక్కడ, అమ్మ, నాన్న ఇక్కడ అత్త, మామ కాకపోతే భర్త ఆదరణ, ప్రేమ అదనంగా దొరికాయామెకు సహజంగా మెత్తని వాడు ఆమె భర్త గోపాలం ఇంట్లో ఏ విషయమూ పెద్దగా పట్టించుకోనేవాడు కాదు పొద్దున్నే లేవటం, పైపనులు చేయటం, అత్తగారికి వంటలో సాయం చేయటం అంతవరకేగాని మిగతా విషయాలు అహల్యకూడ పట్టించుకోలేదు కొంతకాలం ఆ ఇంట్లో పెత్తనమంతా మామగారిదే

రోజులు మామూలుగా దొర్లిపోతున్నాయి ఆ రోజు మధ్యాహ్నం భోజనాలయ్యాక విశ్రాంతిగా నడుం వాల్చింది అహల్య 'టెలిగ్రామ్ అన్నకేక విని బయటకి వచ్చింది భర్త ఆఫీసుకి, మామగారు బయటికి వెళ్లారు ఒణికే చేతులతో టెలిగ్రాం తీసుకొని చదివింది అంతే తల్లి చనిపోయిందన్న వార్త అశనిపాతం లాగ తగిలిందామెకు గట్టిగా అమ్మా అని ఏడుస్తూ అక్కడే కూలబడింది కోడలి కేక విని వంటింట్లోనుండి పరుగెత్తుకుని వచ్చింది రమణమ్మ విషయం అర్థమైన తరువాత ఆమె కోడలి ప్రక్కనే కూర్చుని ఓ దార్చటం మొదలుపెట్టింది ఇంతలో సీతారామయ్య ఇంటికి చేరటం, కొడుక్కు కబురుచేసి వాళ్ళిద్దరిని బండెక్కించటం వెంట వెంటనే జరిగిపోయాయి ఇంట్లో నిండుగా తిరిగే తల్లిలేని లోటు అహల్యకి భరింపరానిదయ్యింది ఎంతటి గాయాన్నైనా కాలమే మాన్పుతుంది సంవత్సరం గిర్రున తిరిగింది

'అహల్యా! ఇది విన్నావా? మీ నాన్న మళ్ళీ పెళ్లి చేసుకున్నారట" ఆఫీసునుండి వస్తూనే గోపాలం భార్యకి చెప్పాడు 'నిజమా? ఆశ్చర్యపోయింది అహల్య

అవునట బజారులో మీ ఊరి కరణంగారు కనిపించి పలకరించారు ఆయనే చెప్పారీ సంగతి '

మరి మన కెందుకు వ్రాయలేదు?

'పిచ్చి అహల్యా! కాపురం చేసుకొనే కూతురుండగా, మళ్ళీ పెళ్లి చేసుకున్నానని వ్రాయటానికి మొహమాట పడివుంటారు మీ నాన్న అందుకే వ్రాసి వుండరు పోనీ! నువ్వెళ్ళి చూసి వస్తావా? అడిగాడు గోపాలం అహల్య మనసుకు బాధకలిగింది తనకు కనీసం పుత్తరం వ్రాయలేదని ఆయనకంత అక్కర లేనపుడు తనమాత్రం ఎందుకు వెళ్లాలి వద్దులెండి ఆయన వ్రాయలేదు కదా మనం వెడితే బాధపడతారేమో వ్రాసినపుడే వెడదాము' అని పూరుకున్నది

కాలగర్భంలో పదేళ్ళు గడిచాయి ఈలోపు ముగ్గురు పిల్లల తల్లి అయింది అహల్య జీవితం అంటే ఏమిటో ఆమెకు ఇప్పుడిప్పుడే అర్థమవుతూ వున్నది అత్తగారింటి అసలు స్వరూపం అర్థం చేసుకోవటానికి ఆమెకు అంతకాలం పట్టింది ఆ యింటి ఆస్తులన్నీ అప్పుల్లో మునిగిపోయాయని అర్థం అయింది సంపాదన లేకపోయినా మామగారి దర్జాలకు లోటు లేదు గొప్పలకు పోయి ఆస్తి అంతా తగలబెట్టేశాడు ఊళ్లో పొలం, ఇల్లు ఆ వూరి షావుకారికి ధారాదత్తం అయిపోయాయి పట్నంలో ఇల్లొకటే మిగిలింది దానిమీద కూడ అప్పులు చేస్తున్నాడని తెలిసి, ఒకరోజు భర్త దగ్గర ఈప్రస్తావన తెచ్చింది

'ఏమండీ! మామయ్యగారి ధోరణి ఏమీ బాగుండలేదు ఇలా ఎంతకాలం అప్పులు చేస్తారు'

'పోనీలే అహల్యా! ఆయన ఎంతకాలము వుంటాడు అయినా అదేమి మనం సంపాదించింది కాదుకదా! ఆస్తి అసలు లేకపోతే ఏమిచేసేవాళ్లం? ఆయనది అలవాటైన చెయ్యి ఈ రోజు నేను కొత్తగా వారిస్తే ఆయన బాధపడతాడు

కాదండి ఇది ఇంతటితో ఆగుతుందని ఏమిటి? ఆ యిల్లు కాస్తా అయిపోతే అప్పుడేం చేస్తారు? "ఇన్నాళ్లబట్టి అలవాటైన వాళ్లు ఈ రోజు మనం

చెప్పగానే మారలేరు కానీ, అన్నిటికి ఆ భగవంతుడే వున్నాడు' అని వేదాంతం వలకపోశాడు గోపాలం

అహల్య ఆశ్చర్యపోయింది కనీసం అత్తగారైనా మాట వరసకి కూడ ఆయనని మందలించదేమని అవునులే అత్తగారిఫీ ఒక్కనాడైనా ఆయన నోరెత్తనిస్తే గదా? ఆయన చెప్పిందే ఇంట్లో అంతా వినాలి ఆవిడకూడ దానికీ అలా అలవాటు పడిపోయి తన ఆలోచనలను వంటింటికి పరిమితం చేసుకొంది ఆవిడతో అన్నా ప్రయోజనంలేదని వూరుకుంది

మరో ఏడు కేలండర్లు మారాయి ఈ మధ్యకాలంలో అహల్య రెండు మూడుసార్లు పుట్టింటికి వెళ్లానన్పించుకున్నది కాని మరోసారి తాను వెళ్లే లోపున తండ్రి రావలసి వస్తుందని ఆమె వూహించలేదు ఆమేకాదు ఎవరూ వూహించలేదు ఆరోజు భోజనంచేసి మామూలుగా ఆఫీసు కెళ్లిన గోపాలం మరి తిరిగి రాలేదు అతని శరీరం మాత్రమే ఇంటికి వచ్చింది గుండెనొప్పి వచ్చి అలాగే కుర్చీలో ఒరిగిపోయాడని, డాక్టరు దగ్గరికి తీసుకువెళ్లితే అంతా అయిపోయిందని చెప్పాడని ఆఫీసు వాళ్లు చెప్పారు మొదలు నరికిన మానులా పడిపోయింది అహల్య తప్పనిసరిగా వచ్చాడు తండ్రి కర్మకాండలు పూర్తి అయిన తరువాత అహల్యను తీసుకుని బయలుదేరాడు

పుట్టింటికి వచ్చి వారం రోజులైంది భర్త జ్ఞాపకాలు అహర్నిశం నీడలా వెంటాడుతూ వుంటే నిర్లిప్తంగా కాలం గడుపుతూంది ఆ కొద్ది రోజులకీ తన వునికి సవతి తల్లికి కష్టం కలిగిస్తోందని గ్రహించిందామె ఎలుకమీద, పిల్లిమీద, పెట్టి సాధించటం వింటూనే వుంది తనంతట తాను తిరిగి అత్తగారింటికి వెడతానని అనలేక వూరుకొంది నెలరోజులు అతికష్టంమీద గడిచాయి అనుకోకుండా మామగారి దగ్గరనుండి వుత్తరం వచ్చింది కొడుకుపోయినా, కోడలు తమ యింటి మనిషే కాబట్టి పిల్లలను, కోడలిని పంపమని సారాంశము వెంటనే మరోమాట ఆలోచించకుండా పిల్లలతో బయలుదేరింది అహల్య


ఇంటిదగ్గర బండి ఆగగానే ఆప్యాయంగా ఎదురువచ్చాడు మామగారు ఆశ్చర్యపోవటం అహల్య వంతైంది ఇన్నాళ్లు ఆయన ముఖంలో కాఠిన్యం తప్ప దయ, జాలి, ప్రేమ అనేవి ఎన్నడూ చూసిందికాదు తను అలాటిది ఈ ఆప్యాయతని జీర్ణించుకోవటం కొంచెం కష్టంగానే వుంది ఆ మర్నాడుగాని ఆ ప్రేమ వెనుక కథ అర్థం కాలేదామెకు చనిపోయినే గోపాలం తాలుకు ప్రావిడెంటు ఫండు, గ్రాట్యుటి వగైరాలు అహల్య పేరున వచ్చాయి. ఆమెకు తప్ప అవి ఎవరికీ ఇవ్వని కారణంగా తప్పనిసరిగా కోడలిని వెంటపెట్టుకొని ఆఫీసుకు వెళ్లాడు సీతారామయ్య ఆఫీసరుగారు చాల మంచివారు

"చూడండి! మీరిలా ఆఫీసుకి రావలసి రావటం నాకు చాల బాధగా వున్నది గోపాలంగారు ఎంతో మంచివాడు ఆయన అర్థాంతరంగా పోవటంవలన మీకు చాల అన్యాయం జరిగింది కొంతలో కొంత మీకు సాయం చేయాలని మా వుద్దేశం ఈ డబ్బు పిల్లల చదువుకు, పెళ్లిళ్లకి పనికి వస్తుంది ఫిక్సిడ్ డిపాజిట్టులో వేస్తే మీకిష్టమైతే ఆ ఏర్పాట్లు మేము చేస్తాము మీరు ఈ కాగితాల మీద సంతకం పెట్టండి చాలు మిగతా విషయాలు మేము చూసుకుంటాము

అహల్య తన చెవుల్ని తనే నమ్మలేకపోయింది లోకంలో ఇంకా మంచి మిగిలే వుందనటానికి ఇలాటి వాళ్లుంటారు అనుకుంటూ తన అంగీకారం తెలియచేస్తూ అవసరమైన కాగితాలపై సంతకాలు చేసింది అక్కడే కోడల్ని అడిగితే బాగుండదని ఇంటికి వచ్చాక డబ్బు సంగతి అడిగాడు సీతారామయ్య ఆ డబ్బు వస్తే తన దర్జాలకు మళ్లీ కొంతకాలం ఢోకా వుండదని అనుకున్నాడు వున్న సంగతి చెప్పేసరికి ఎక్కడలేనికోపం వచ్చింది ఇలా జరుగుతుందని అతడెంతమాత్రం వూహించలేదు గుడ్డిలో మెల్ల అన్నట్లుగా గోపాలం పెద్దకొడుక్కి ఆ డిపార్ట్‌మెంట్‌లోనే ఉద్యోగం యిచ్చారు అహల్యకి పెన్షన్ వస్తుంది ఎలాగో సర్దుకుపోవచ్చుని ఆశపడిందామె కొడుక్కి వేరే వూర్లో ఉద్యోగం రావటంతో ఆమెకు కొంచెం హాయి అన్పించింది పిల్లలతో విజయవాడ చేరింది చిన్నపిల్లలిద్దరినీ స్కూల్లో చేర్పించింది చిన్న వయస్సులోనే పెద్ద కొడుకుకి బాధ్యతలు వెంటపడ్డాయని బాధపడినప్పటికీ భగవంతుడు ఒక విధంగా తనని జాగ్రత్తగానే కాపాడుతున్నాడని సంతోషించింది సీతా రామయ్య మధ్య మధ్య కోడలిని పిల్లలని చూసి వెడుతూనే వున్నాడు

ఒరే పిల్లలూ! మీ నాయనమ్మ మిమ్మల్ని చూడాలి అంటూంది శని ఆదివారాల్లో రండి అని చెప్పి వెళ్లాడు ఆవిడనే తీసుకుని రావచ్చుకదా అని అడుగుదామనుకుంది కాని అలవాటు లేని నోరు పెగిలి రాలేదు పదిసార్లు ఆయన వచ్చి వెళ్లిన తరువాత బాగుండదని పిల్లలను తీసుకు వెళ్లి అత్తగారిని చూసి వచ్చింది పుట్టింటి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి వదిలించేచాలని చేతులు దులుపుకున్నాడు తండ్రి

ఓరోజు వున్నట్లుండి వూడి పడ్డాడు సీతారామయ్య మామగారిని చూసి ఆశ్చర్యపోయినా బయటపడలేదు ఎప్పటిలాగా రెండురోజుల్లో బయలుదేరలేదు ఆయన సంగతి అర్థం కాలేదు అహల్యకి ఆరోజు సాయంత్రం పెద్ద మనవడితో



కలసి ఇంటికి వచ్చాడు ఆయన ఇద్దరూ కలసి రావటం ఆమెకి ఆశ్చర్యం కలిగించింది

చెప్పరా మీ అమ్మకి అన్నాడు మనవడితో

నువ్వే చెప్పు తాతయ్యా! నేల చూపులు చూస్తూ అన్నాడు మనవడు

చివరికి తనే మొదలు పెట్టాడు సీతారామయ్య

ఏం లేదమ్మాయ్! ఉద్యోగస్తుడైన పిల్లాడున్నాడంటే ఆడ పిల్లల తండ్రులు వూరుకుంటారా? అదే మన రాజుగాడికి పిల్లనిస్తామంటూ ఒకటే తిరిగి పోతున్నారు నేను ఇప్పుడే ఏం తొందరని బెట్టు చేస్తూనే వున్నాను ప్రకాశరావు లేడూ! వాళ్ళమ్మాయిని చూసి పొమ్మని ఒకటే గొడవ నిన్ననే వెళ్ళి పిల్లని చూసి వచ్చాం వాడికి నచ్చింది కట్నం లాంఛనాలవీ బాగానే ముట్టచెప్తారు ఇక మనం సరే అనటమే తరువాయి?

అదేమిటి మామయ్యగారూ? వాడికి అప్పుడే పెళ్ళేమిటి నిండా ఇరవై ఏళ్ళు లేవు ఈ రోజుల్లో ఆడపిల్లలకే తొందర పడటం లేదు మగపిల్లవాడు వాడికేమిటి తొందర? గొంతు పెకలించుకుని మెల్లిగా అన్నది

అవునమ్మా! మగపిల్లవాడి తల్లివి నీకుండదమ్మా తొందర ఆడపిల్లవాళ్ళు తొందరపడతారు సహజమే మరి!

'మీరెన్నైనా చెప్పండి మామయ్యగారూ వాడికిప్పుడే పెళ్ళిచెయ్యటం నా కిష్టంలేదు అసలు అలాటి ఆలోచనే రాలేదు నాకు మీకెలా వచ్చిందో కొంచెం గట్టిగానే మాట్లాడేననుకొంది

ఏమోనమ్మా! వాడిష్టం నాదేముంది నీదేముంది ఆలోచించు నేను మాత్రం 'ఎన్నాళ్ళుంటాను వాడికి పెళ్ళిచేస్తే వియ్యాలవారు కూడ నీకు కాస్త అండగా వుంటారు" నిష్ఠురంతో పాటు హెచ్చరిక గూడ చేశారు కాని ఆ మర్నాడు కూడ ఆయన ప్రయాణం కాలేదు ఇదేదో తేలనిదే ఆయన వెళ్ళడని అర్థమైంది అహల్యకి ఆయనని బయటికి వెళ్ళనిచ్చి కొడుకుని నిలదీసింది

ఏరా! రాజూ! తాతయ్య పెద్దవాడు ఆయన ఆలోచించకపోతే నీ బుర్ర ఏమైంది ఇప్పటినుండీ బాధ్యతలలో ఇరుక్కోవాలని ఎలా అనుకున్నావు నీకైనా వుండొద్దూ తాతయ్యకి ఆమాత్రం చెప్పలేవూ!"

నేనేం చెయ్యనమ్మా ముందుగా చెప్పకుండా తీసుకువెళ్ళాడు అన్నీ మాట్లాడిన తరువాత నేనేం చెయ్యను"

ముసలాయన బాగా నూరిపోశాడని అర్థమైందామెకు సరే ఇలా లాభం లేదనుకొని ఆఖరి ప్రయత్నంగా పెళ్ళివాళ్ళ అడ్రసు తీసుకుని వాళ్ళింటికి వెళ్ళింది ఆ పెళ్ళికూతురి తండ్రి చెప్పిన విషయాలు విన్న తరువాత మామగారు అంతా నిర్ణయించిన తరువాతనే తనకి చెప్పాడని అర్థమయింది

చూడండమ్మా! మీ మామగారు మీకన్నీ తెలుసని చెప్పారు మీరు ఎక్కడికీ బయటకి వెళ్ళేస్థితిలో లేరు కాబట్టి, తను, మనమడు మాత్రమే పిల్లని చూడటానికి వస్తామని చెప్పారు మీకు తెలియదా! ఇప్పటికే ఆయన మా దగ్గర ఐదువేలు తీసుకున్నారు మేం పిల్లకి సంబంధం కుదిరిపోయిందనుకుంటున్నాము మీరు ఇప్పుడు కాదంటే మా పిల్లనెవరు చేసుకుంటారు కుదిరిన పెళ్ళి ఆగిపోయిందంటే ఎంత అప్రతిష్ఠ మీకూ ఆడపిల్ల వున్నది కాస్త ఆలోచించండి ముందరి కాళ్ళకి బంధాలు వేశాడు ఆయన మరో మాటకి అవకాశం లేకపోయింది వ్యవహారం చెయ్యిదాటి పోయిందని, తను చెయ్యగలిగిందేమీ లేదనీ అర్థమయిపోయింది నలుగురితో పాటు అక్షింతలు వెయ్యక తప్పలేదామెకి

పెళ్ళిలో అధ్వర్యమంతా సీతారామయ్యదే అని వేరే చెప్పనక్కరలేదు అసలు వాళ్ళదగ్గరనుండి ఎంత వసూలు చేశాడో ఎంత ఖర్చుపెట్టాడో ఎవరికీ తెలియదు తను డబ్బు అందనీయలేదని తనపైన కక్ష యీ విధంగా తీర్చుకున్నారని అహల్యకి తెలిసిపోయింది మనవడి పెళ్ళిని కూడ వ్యాపారంగా మార్చుకున్న ఆయన మీద విపరీతమైన అసహ్యం కలిగింది కోడలు కాపురానికి వచ్చింది చిన్నపిల్ల ఎన్నో సరదాలతో వచ్చిందని ఆ పిల్లని ఆప్యాయంగానే ఆదరించింది ఆ అమ్మాయి కూడ వీళ్ళతో కలసిపోయింది నాలుగు నెలలు గడిచాయి కొడుకు జీతం తెచ్చి కోడలి చేతిలో పెట్టినపుడు కూడ బాధపడలేదు బాధ్యతలు వాళ్ళే చూసుకుంటారులే అని

అమ్మా! పెన్షన్ తీసుకు రాలేదా యీనెల" అడిగాడు రాజు

తెచ్చానురా! నాదగ్గరే వున్నది ఇప్పుడు దేనికీ అవసరం వచ్చినపుడు వాడదామని వుంచాను అడిగింది ఆశ్చర్యంగా

అది కాదమ్మా! డబ్బంతా ఒకరి చేతిలో వుంటే ఖర్చు అదుపులో వుంటుంది మొత్తం ఒకచోట చేర్చి ఖర్చుపెడతాను

ఏం! ఆజీతమే నాకు ఇస్తే నేనే ఖర్చు పెడతానుగా ఇన్నాళ్ళు ఎవరు చూశారు ఇంటి సంగతి ఈ మాటలన్ని గొంతులోనే ఆగిపోయాయి పోనీలే వాడో ఇంటివాడయ్యాడు బాధ్యత నెత్తిన వేసుకుంటానంటే కాదనటం ఎందుకు అని డబ్బు మొత్తం ఇచ్చేసింది దానితో ఆమెకి కొత్త సమస్య మొదలైంది. ఏమాత్రం చిల్లర కావాలన్న వాళ్ళనే అడగవలసి వస్తోంది కొంచెం కష్టంగా అన్పించినా ఏమీ అనకుండా ఊరుకున్నది కాలెండరులో మరో ఆరు కాగితాలు చిరిగిపోయాయి

అమ్మా! ఈనెలనుండి ట్యూషను చేరే వాళ్ళని చేరమని చెప్పారే మా స్కూల్లో, ఈ సంవత్సరం పబ్లిక్ పరీక్షకదా! ట్యూషన్ చదివితే బాగా వస్తాయి మార్కులు" చిన్నకొడుకు అడిగాడు అహల్యని

'అలాగే రా!'

అయితే నాపేరివ్వనా


ఊఁ! అన్నయ్యొచ్చాక వాడితో కూడ చెప్పు' ఉత్సాహంగా వీధిలోకి పరుగెత్తాడు పవన్ తన పనిలో మునిగిపోయింది అహల్య నెల తిరిగింది పవన్ ట్యూషన్ ఫీజు అడిగేసరికి తగాదా వచ్చింది

అసలు ట్యూషన్ ఎవరినడిగి పెట్టించావు తిండికే కష్టంగా వున్న యీ రోజుల్లో చదువులు, ట్యూషన్లు కూడానా! నెలకి పాతిక రూపాయలు కావాలా! ఇలా అయితే నావల్లకాదు మీ ఇష్టం ట్యూషన్ లేదు ఏం లేదు వళ్ళువంచి ఇంట్లోనే చదవమనువాడిని" గంతులేశాడు రాజు ఒక్క నిముషం మాట రాలేదు అహల్యకి వాడేమీ కోరరాని కోరిక కోరలేదే కష్టపడి చదువుకుంటున్నాడు అంతేకాని జల్సాలకి డబ్బులు అడగలేదే వాడికోరిక న్యాయమైనదే కదా! ఎప్పటివో డబ్బులుపెట్టి అడుగున వుంటే ఏదైనా అవసరానికి వస్తాయని దాచిపెట్టింది అది ఇచ్చి పవన్ని పంపేసింది

ఆరోజు ఫస్టుతారీకు తనకి సంబంధించిన బట్టలు, పిల్లల గుడ్డలు, చిన్న సూట్‌కేసులో సర్దింది పిల్లలని తీసుకుని బయలుదేరింది

"ఎక్కడికమ్మా బయలుదేరావు" వుండబట్టలేక అడిగాడు రాజు

"చూడు నాయనా! కన్నబిడ్డలకి తిండి పెట్టటం




జూలో చింపాజీల విరహ బాధ!

బ్రిటనులోని జంతు ప్రదర్శనశాలలోని మగ చింపాంజీలు, విడిగా ఆడ చింపాంజీలు విరహ తాపం భరించలేక చీత్కారాలు, కిచ కిచత్కారాలు చేస్తున్నాయట. ఏ మగ చింపాంజీకి ఏ ఆడ చింపాంజీని కలిపితే మాంచి రకం చింపాంజి పుడుతుందో తెలుపమని ఆ జూ అధికారులు కంప్యూటర్‌ని కోరారట. దాని నిర్ణయ ప్రకారం అక్కడి మగ, ఆడ చింపాంజీలను కలుపుతారట. భళీ! ఇదక్కడితో ఆపితే సరి!

శ్రీరాముడు తమిళుడు!

అలనాటి శ్రీరాముడు ఉత్తర భారత దేశపు ఆర్యుడు కాదనీ, నూరు పైసల తమిళుడనీ, వాల్మీకి రామాయణం రాసిన కన్నా ముందు ఈ రామాయణం తమిళ గ్రంథాల్లో వున్నదనీ, కంబ



రామాయణంలో తమిళ మహా కవి కంబన్ ఈ విషయం సూచించారనీ తమిళనాడు మంత్రి స్వామినాథన్ బల్ల గుద్ది అన్నారట. రాముడు వగైరాలందరూ తమిళులనీ, తమిళమే మాట్లాడే వారనీ, వారు సంస్కృతం మాట్లాడినట్టూ, ఆర్యులైనట్టున్నామని అంతా(?) తప్పు దోవ పట్టించారనీ ఆయనన్నారట. తన మాటలు నిరూలని నిరూపించుకోడానికాయన నూటొక్క నిదర్శనాలు చూపారట.

ఒంగోలులో యువతి ఆత్మహత్య!

ఒంగోలులో రంగరాయుడు టాంక్‌బండ్ మీద సుబ్బమ్మ అనే వో 25 ఏళ్ళ యువతి శవాన్ని పోలీసులు కనుగొన్నారట. బహుశా అది ఆత్మహత్య యేమోనని నిర్ణయించారట.

దేశంలో పబ్లిషర్లు!

మన దేశంలో మొత్తం పది వేల రెండు వందల పబ్లిషర్లున్నారని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ అండ్ ఇకనమిక్ రిసర్చి సర్వే సంస్థ తెల్పిందట. ఇందులో 200 సంస్థలు చాలా పెద్దవనీ, 2000 వో మాదిరివనీ, మిగతా 8000 బుల్లి బుల్లివనీ ఆ సంస్థ ప్రకటించిందట.

దొంగల రోజు!


ఫ్రాన్స్‌లో సంవత్సరానికొక రోజు దొంగల రోజుగా పరిగణించేవారట. ఆనాడు దొంగలు తమ యిష్టానుసారం, శక్త్యానుసారం ఏ దొంగతనం చేసినా ఫరవాలేదట.

హేళనలు భరించలేక ఆత్మహత్య!

విజయవాడకు చెందిన ఎనికెపాడులో అక్కినేని నారాయణరావు భార్య శ్రీమతి బుజ్జి ఇంట్లోని అగ్ని ప్రమాదంలో మరణించిందట. ఆవిడనా మంటల నుంచి కాపాడబోయిన ఆమె భర్తకు, సుబ్బారావు అనే ఆయనకూ కూడా వొళ్ళు కాలి ఆసుపత్రిలో చేరారట. పోలీసుల విచారణలో ఆవిడకు సంతానం కలగకపోవడాన్ని ఇరుగు పొరుగులు హేళన చేయటం భరించలేక ఆవిడ తన మీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకున్నదని తేలిందట. ఆ సంఘటనలో వారిల్లు కూడా కొంత కాలిందట.

దీర్ఘాయుర్దాయానికి చిట్కా!

ఏడుపు శరీరానికి చాలా మంచిదే గాక, అవసరం కూడా అని సైకాలజిస్టులు ఘోష పెడుతున్నారట. ఏడుపు వల్ల శరీరంలోని నరాలు రిలాక్స్ అయి,



తత్ఫలితంగా జీవితకాలం పెరుగుతుందని వారన్నారట. కనుకనే మగవారికన్నా ఆడవారెక్కువ కాలం బ్రతుకుతారని కూడా వారుద్ఘాటించారుట- ఓ మెన్ స్పీక్ బి క్రయ్యింగ్ ☐

కష్టంగా వున్న యీ రోజుల్లో, తల్లిని, తోబుట్టువులని పోషించటమంటే మాటలు కాదు. ఇంక చదువులు ట్యూషన్లు నీవల్ల అయే పనికాదు. అందుకని నేనే ఆపని చెయ్యాలని అనుకుంటున్నాను నీకు తప్పినా, కన్నతల్లిని నాకు తప్పదు. అందుకే నాదారి నేను చూసుకుంటున్నాను. ఇందులో మీకెవరికీ ప్రవేశంలేదు నీ సంసారమైనా పొదుపుగా చేసుకో పిల్లలని తీసుకుని గడపదాటింది ఏధైర్యంతో తల్లి అలా బయటికి వెళ్ళిందో రాజుకి అర్థంకాలేదు. ఆధైర్యమేమిటో మర్నాడు కాని తెలియలేదు. అసెంటర్లోని చిన్నగదినే రెండుగా విభజించి శ్రీనివాసా హాట్ హోమ్ అనే పేరుతో బజ్జీల షాపు వెలిసేదాకా!

తెల్లవారింది. తనదైనందిన కార్యక్రమంలో నిమగ్నమైంది అహల్య. దూకుడుగా తన యింటిమీదకి దండయాత్రకి వచ్చిన మామగారిని అల్లంత దూరాన్నే చూసింది అహల్య. అయినప్పటికీ ఏమాత్రం చలించలేదు.

రండి' ఏమిటిలా హఠాత్తుగా వచ్చారు' నిబ్బరంగా ప్రశ్నించింది.


'నేను కూర్చోవటానికి రాలేదు. అయినా నువ్వు చేసిన పనేం బాగాలేదు. మన ఇంటా వంటా లేదు ఇలాటి పరువు తక్కువ పనులు. అవ్వ నీకేమైనా మతిపోయిందా' రాజుగాడు చెపితే ఏమో అనుకున్నాను. ఇదానువ్వు చేసిన నిర్వాకం" దులిపేశాడు సీతారామయ్య.


మావయ్యగారూ! ఎక్కువ మాట్లాడకండి ఇన్నాళ్ళు మీరేం చేసినా, చెప్పినా నేను అడ్డుచెప్పలేదు. పరువు తక్కువ పనులు అంటున్నారు ఇల్లంతా అప్పులకి అంకితంచేసి ఆస్తి అంతా హరించి నడిబజార్లో నిలబడినప్పుడు మీ పరువేమైంది. ఇన్నాళ్ళు మా మంచి చెడ్డలు మీకే తెలుసని నేనేమీ మాట్లాడలేదు. కాని పిల్లల కన్యాయం జరుగుతుంటే వాళ్ల భవిష్యత్తు దెబ్బతింటుంటే తల్లిగా వూరుకోలేకపోయాను. ఇన్ని రోజులూ నేను శాపగ్రస్తని కాని ఈ రోజు నేను శాపం తీరిన అహల్యని. ఆనాడు బండరాయిని కాబట్టి మీకు ఎదురు చెప్పలేదు. మౌనమే శరణ్యంగా మీకు తలవంచాను. ఈనాడు దేవుడు నాకు శాప విమోచన కలిగించి జ్ఞానం ప్రసాదించాడు. నాకర్తవ్యమేమిటో బోధించి కళ్ళు తెరిపించాడు. ఇక మీరు నన్ను ఆపలేరు. అయినా నేనేమీ కాని పని చెయ్యటం లేదు. గౌరవంగా నాకాళ్ళమీద నిలబడి నా పిల్లల్ని పోషించుకుంటాను. ఇందులో ఎవరూ సిగ్గుపడవలసింది లేదు. వాడంటారా? పెద్దవాడైనాడు. వాడికి తండ్రి యిచ్చిన వుద్యోగం వున్నది. కాని మిగతా యిద్దరికీ నేను మాత్రమే మిగిలాను. నాకర్తవ్యం నేను నెరవేరుస్తాను. శాప విముక్తి పొంది మరో జన్మ ఎత్తిన నన్ను ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదు.

ఇక చెప్పవలసినదేమీ లేదన్నట్టు గిరుక్కున తిరిగి లోపలికి వెళ్ళిపోయింది అహల్య. ☐

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు






వ్యవస్థలో మార్పు రావాలి!

'నేటి బాలలే రేపటి పౌరులు'. ఇది సర్వే సర్వత్ర వినిపించే నినాదం. కానీ, వాస్తవానికి జరుగుతున్నది మటుకు ఇందుకు పూర్తి విరుద్ధంగా వుంది మన పిల్లల్ని ఆరోగ్యకరమయిన వాతావరణంలో పెంచలేకపోతున్నాం పౌష్టికాహార లోపం వల్ల అనేకమంది పిల్లలు రోగగ్రస్తులవుతున్నారు సరైన వైద్య సౌకర్యాలు కరువై ఎందరో పసివాళ్ళు మృత్యువాత పడుతున్నారు తిండీ, బట్టా లేక పిల్లలు వీదుల వెంబడి అడుక్కు తింటున్నారు విద్యాగందం లేక పిల్లలు గొడ్డు చాకిరీ చేస్తున్నారు ఈ దయనీయమైన పరిస్థితికి ఎన్నో కారణాలు ఉన్నాయి

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ముప్పై తొమ్మిది సంవత్సరాలు



గడిచినా, ప్రజల జీవన ప్రమాణాల్లో ఆశించిన మార్పు రాలేదు. ప్రణాళికా బద్ధమైన ఆర్థిక విధానాలు దేశంలోని అట్టడుగు వర్గ ప్రజల బ్రతుకుల్లో వెలుగు చూపలేకపోయాయి. మనం ఏర్పాటు చేసుకున్న పంచాయితీరాజ్ వ్యవస్థ గ్రామీణ ప్రజల ఆర్థిక స్థితిని ఏ విధంగానూ మార్చలేకపోయింది. ప్రజల్లో అధిక శాతం ప్రజలు ఇంకా దుర్భర దారిద్ర్యంలో మ్రగ్గిపోతున్నారు. నలభై శాతం లోపు అక్షరాస్యత వున్న దేశంలో, చదువుకున్న కొద్దిమందికీ, ఉద్యోగాల్లేక బాధపడుతున్నారు. యువతని నిరాశా నిస్పృహలు ఆవరించి ఉన్నాయి.

ప్రజల్లో ఆర్థిక వ్యత్యాసాలు గణనీయంగా పెరిగిపోయాయి ప్రభుత్వంలోనూ, రాజకీయాల్లోనూ నివారించలేని స్థాయిలో అవినీతి ఆశ్రిత పక్షపాతం పెరిగిపోయాయి ఈ నేపధ్యంలో దనిక వర్గాలు మాత్రమే తమ పిల్లల్ని ఆరోగ్యకరంగా పెంచి విద్యాబుద్ధులు చెప్పించగలుగుతున్నారు మిగతా బలహీన వర్గాల ప్రజలు తమ పిల్లల్ని పాఠశాలలకు పంపి విద్యాబుద్ధులు చెప్పించలేకపోతున్నారు మధ్యతరగతి కుటుంబాల్లో కూడా పెద్దలు తమ పిల్లలకి చదువుసంధ్యలు చెప్పించటంలో ఆసక్తి చూపించటంలేదు. పెరుగుతున్న జనాభాతో అభివృద్ధి పోటీపడలేక ఆర్థిక విధానాలూ, పథకాలు నీరుగారిపోతున్నాయి.

ఈ పరిస్థితుల్లో పలకా, బలపం పట్టాల్సిన వయస్సులోనే పిల్లలు పశువుల్ని మేపటానికి, పొలంలో కలుపు తియ్యటానికీ పంపబడుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని వేన్నీళ్లకు చన్నీళ్ళు తోడనే దృక్పథంతో పనుల్లోకి నెడుతున్నారు. బాలబాలికలు హోటళ్ళలో, కర్మాగారాల్లో, క్వారీల్లో, అక్కడా ఇక్కడా అనిగాక అన్ని చోట్లా నిర్బంధంగా తమ శక్తికి మించిన పని చేస్తూనే ఉన్నారు పిల్లలు కొన్ని చోట్ల అనుకోని ప్రమాదానికి గురవుతూనే ఉన్నారు చట్టాలెన్ని వున్నా వారికి రక్షణ కల్పించలేకపోతున్నాయి ఈ విదంగా పువ్వుల్లాంటి చిన్నారి బాలలు వికసించకుండా మొగ్గలోనే వాడిపోతున్నారు

ఈ పరిస్థితుల్లోంచి చిన్నారి బాలల బవిష్యత్తు బాగుపడటానికి అనేక మార్పులు రావాలి దేశంలో దారిద్ర్యం, నిరుద్యోగం, ఆర్థిక వ్యత్యాసాలు తొలగిపోవాలి. వ్యవస్థాపూర్వక మార్పు కావాలి. ప్రజల దృక్పథంలో మార్పు రావాలి. అప్పుడుగాని వారి సమస్యలకు పరిష్కారం లభించదు.

— సూర్యదేవర జోగేశ్వరరావు,
ఇబ్రహీంపట్నం (కృష్ణా)

* * *

సమాజంలో రావాలి సమానత్వం

నేటి బాలలే రేపటి పౌరులు అనే సూక్తి ప్రస్తుతం బాలల విషయంలో ఎక్కువ శాతం తారుమారు అవుతుంది. పాఠశాలకు వెళ్ళి విద్య నభ్యసించి ఆడుతూ పాడుతూ హాయిగా గడపవలసిన అతి చిన్న వయస్సులో బాధ్యతలను మోయవలసి రావటం విషాదకరం విజ్ఞానవంతులయి దేశానికి తోడ్పడవలసిన బాలలకు అసలు దేశం అంటే ఏమిటో తెలియకుండా చేస్తోంది నేటి సమాజం చదువుకొని విజ్ఞానవంతులు కావాలనుకొనే పసివారి కోరికను మొగ్గ దశలోనే త్రుంచి వేసి చిగురుటాకులాంటి వారి లేత హృదయాలను బాధతో కూడిన బాద్యతలతో నింపుతుంది ప్రస్తుత సమాజం చిన్నారుల దీనగాథలు మారాలంటే తల్లి తండ్రులకు జ్ఞానోదయం కావాలి కుటుంబ నియంత్రణ పాటించక పోవటం మూలంగా వారు అనారోగ్యులు



కావడం, ఆర్థిక ఇబ్బందులకు లోనవడం, పిల్లలను అనాథలుగాను, బాధ్యతా రహితులుగాను చేయడం జరుగుతుంది. ముక్కు పచ్చలారని పసి పిల్లలచే వెట్టి చాకిరి చేయించుకుంటూ కనీసం ఆ బాలల ఆరోగ్య విషయాలు కూడా పట్టించుకోని పెద్ద మనుషులు "అన్నపూర్ణ"గా పేరు పొందిన భారతదేశంలో ఉన్నారని చెప్పుకోవడం మన దురదృష్టకరం. చిన్నారి బాలల దీనగాథలు అంతం కావాలంటే సమాజంలో సమానత్వం రావాలి.

—దొడ్డిపట్ల లక్ష్మి,
తోగుమ్మి (ప. గో) □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు


రచన పంపిన వారి పేరు : ....

పూర్తి చిరునామా : ....

....

....

పిన్‌కోడ్ :


ఉచితం
మీరు కొనుగోలుచేసే ప్రతి
ఆక్సో డ్రాయరుకు ఆక్సో బనియన్ ఉచితం!
రెండు ఆక్సో బనియన్లకు
ఒక ఆక్సో బనియన్ ఉచితం!!
OXO
BRIEFS & VESTS

CDC OA16

పెన్ ఫ్రెండ్

అడుసుమల్లి మల్లికార్జున

రాత్రి మూర్తి అడిగిన ప్రశ్న సుమతి మనసును కకావికలు చేసేసింది నిద్ర కూడ సరిగా పట్టలేదు ఆలోచిస్తూనే వుండి పోయింది

పెళ్ళియేడాది గడిచినా ఎప్పుడూ మూర్తి అట్లా అడగలేదు. అతడు అడిగిన మాట యదాలాపంగా అడిగినట్లు అనిపించలేదు సుమతికి కావాలని అడిగినట్లు గానే వుంది

'సుమతీ! నీకు ఫ్రెండ్స్ ఎవ్వరూ లేరా?" పడుకునే ముందు అడిగాడు –మూర్తి

"చెప్పుకోతగ్గ ఫ్రెండ్స్ ఎవ్వరూ లేరులెండి' నవ్వుతూనే అంది సుమతి

మూర్తి పరిశీలనగా చూస్తూ–

'కనీసం పెన్ ఫ్రెండ్స్ కూడా లేరా?' అన్నాడు

ఆ మాటతో వులిక్కి పడింది సుమతి

మూర్తి చూపులు తప్పించుకుంటూ లేరన్నట్లు తల మాత్రం అడ్డంగా వూపింది

అంతే జరిగింది

మూర్తి నిద్రపోయాడు

సుమతిని మాత్రం నిద్రాదేవత కరుణించలేదు. భర్త అడిగిన ఆమాట సూటిగా హృదయాన్ని తాకింది

నిజంగా తనకి చెప్పుకోతగ్గ ఫ్రెండ్స్ ఎవ్వరూ లేరు వున్నా– రైలు ప్రయాణీకుల్లా మధ్యలో వచ్చి మధ్యలోనే వెళ్ళిపోయేరు కాని పెన్ ఫ్రెండ్స్?

ఐదు వసంతాలకు పైగా వుత్తరాల ద్వారా తనతో, స్నేహించి, స్నేహ మాధుర్యాన్ని చవిచూపించి, మానసికంగా తన్ను ఎంతో వృద్ధి చేసిన ఆ పెన్ ఫ్రెండ్ని మరువగలదా? మరచి పోయినట్లు నటించడం ఆత్మద్రోహమే అవుతుంది. మరి ఆ ప్రశ్నకు సమాధానం ఎందుకు చెప్పలేక పోయింది తను? అనవసరంగా అబద్ధం కూడ చెప్పేసింది తన ప్రవర్తనకు తనకే సిగ్గేసింది

కట్నం కోసం కాట్లుకుక్కల్లా పోట్లాడు కుంటున్న ఈ రోజుల్లో – అందం, చదువు, ఉద్యోగం అన్నీ వున్న మూర్తి పైసా కట్నం లేకుండా ఆదర్శ వివాహం చేసుకున్నాడు మూర్తి అంటే ప్రేమతో బాటు అభిమానం కూడ కలిగింది సుమతికి. సుమతిని కూడా మూర్తి ఎంతో ఇష్టంగా చూసుకుంటున్నాడు

అట్లాంటి భర్తకు అనవసరంగా అబద్ధం చెప్పినందుకు ఎంతో బాధ పడింది సుమతి

ఇంతకీ ఆమెకి అర్థంకాని సమస్య ఒకటి – మూర్తికి తెలిసే అడిగాడా? లేదా? అనేది ఆమె అర్థంచేసుకోలేక పోతోంది

అసలు పెళ్ళినాటి తొలిరాత్రి తన పెన్ ఫ్రెండ్ విషయం చెప్పాలనుకుంది సుమతి ఆ రాత్రి ఎన్నో విషయాలు మాట్లాడుకున్నారు – స్నేహితుల్లాగా అప్పుడే ఆవిషయం నోటిదాకా వచ్చి ఆగిపోయింది. ఆ పెన్ ఫ్రెండ్ స్నేహం మానుకుని అప్పటికే యేడాది గడిచి పోయింది అనవసరంగా ఎందుకు చెప్పటం? అనుకుని మౌనంగా వుండిపోయింది సుమతి

కాని ఈరోజు మూర్తి ఇట్లా అడిగేసరికి– ఆరోజు చెప్పనందుకు పశ్చాత్తాప పడుతోంది సుమతి

తెల్లవారి మూర్తి ఆఫీసుకు వెళ్ళే వరకు – నిద్రకళ్ళతో అన్య మనస్కంగానే వుండి పోయింది సుమతి.

ఎంతగా ఆ జ్ఞాపకాలను చెరిపి వేయాలనుకున్నా సాధ్యం కావట్లేదు అట్లాగే గడపలో కూచొని వుండి పోయింది సుమతి మనసు మాత్రం గతంలోకి పరుగులు తీసింది

★ ★ ★ ★ ★

సుమతి పదో తరగతి చదువుతున్న రోజులవి సుమతి ఎవ్వరితోనూ కలిసేది కాదు ఆ సంవత్సరమే వాళ్ళ నాన్నకు ట్రాన్స్‌ఫర్ అయి తాడేపల్లి గూడెం వచ్చారు రాగానే సుమతి పదో తరగతిలో చేరింది

వూరు కొత్త – స్కూలు క్రొత్త

అందుకే ఇంటి దగ్గర తలదించితే స్కూలు దగ్గర తల యెత్తేది ఎవ్వరితోనూ పూసుకుని తిరిగేది కాదు అంటీ అంటనట్లు వుండేది తోటి వాళ్ళు కూడా అట్లాగే వుండేవాళ్ళు ఆ రోజుల్లో సుమతికి చెప్పుకో తగ్గ స్నేహితురాలంటూ వుంటే– అది ఒక్క విజయ మాత్రమే

నెల్లూరులో వున్నప్పుడు విజయ, సుమతి కలిసి స్కూలుకు వెళ్ళేవాళ్ళు కలిసి చదువుకునే వాళ్ళు– ఆడుకునే వాళ్ళు తాడేపల్లి గూడెం వొచ్చేశాక – అప్పుడప్పుడూ విజయ వుత్తరాలు రాస్తుండేది

ఆ వుత్తరాల కోసం ఆశగా ఎదురు చూస్తుండేది సుమతి

ఒక రోజు – విచిత్రమైన వుత్తరం వొచ్చింది

ఆశ్చర్యంతో వుత్తరం చూసింది సుమతి

నెల్లూరు

18–2–80

సమయం : సాయంత్రం 4గ 59 ని లు

సుమతికి –

ప్రేమతో 'శైలు'

ఎవరబ్బా! ఈ శైలు? అని ఆశ్చర్య పడుతున్నారుకదూ! పడకండి చెప్పేస్తున్నాను నేను ఇంటర్ చదువుతున్నాను నా పేరు శైలజ ముద్దు పేరు శైలు ఉదయం కాలేజికి వెళ్తుంటే దారిలో ఓ ఇన్‌లాండ్ కవర్ పడివుంది తీసి చూద్దును కదా! ఎవరో విజయట – మీకు రాసిన వుత్తరం ఆ మహాతల్లి అంటించను కూడా అంటించకుండా దార్లో పడేసుకుంది బహుశా పుస్తకం లోంచి జారి పడివుంటుంది ఆ అమ్మాయిని శిక్షించకండి ఆ వుత్తరాన్ని అట్లాగే పోస్ట్ చేద్దామను కున్నాను కాని ఎందుకో తెలీదు – మీతో పరిచయం చేసుకోవాలని పించింది అందుకే ఆవుత్తరం కూడా ఈ కవర్లో పెట్టి పంపి స్తున్నాను

మీకు తీరిగ్గా వుంటే, మీకు ఇష్టమైతే – నాతో స్నేహం చెయ్యవచ్చు లేకుంటే గుడ్‌బై

పెన్ ఫ్రెండ్

శైలు –

సుమతికి ఒక్క క్షణం ఆ వుత్తరం అర్థం కాలేదు మళ్ళీ మళ్ళీ చదువుకుంది మనసారా నవ్వుకుంది ఆ వుత్తరాన్ని ఎన్నిసార్లు చదివిందో! ముత్యాల గుంపుల్లా అందంగా వున్న అక్షరాలు, దానికి తోడు ఆ అమ్మాయి రాసిన విధానం – సుమతికి ఎంతగానో నచ్చింది

శైలజ అడ్రెస్ కోసం వుత్తరమంతా వెదికింది ఎక్కడా కనిపించలేదు కవర్ వెనక వైపు వున్న అడ్రెస్ చూసి 'హమ్మయ్య' అనుకుంది సుమతి

ఆ రోజే శైలజకి వుత్తరం రాసేసింది సుమతి

ఆ విధంగా చిత్రంగా పరిచయమైన స్నేహం కొద్ది రోజుల్లోనే గాఢంగా అల్లుకుని పోయింది కొంత కాలం పోస్టల్ డిపార్ట్ మెంట్‌కు రాజ–పోషకులైనారు

ఎన్ని వుత్తరాలు–

ఎన్ని మాటలు–

ఎంత నవ్వులు!!

వాళ్ళిద్దరి మధ్య ప్రతి వుత్తరం నిత్య నూతనంగా వుండేది శైలు రాసే వుత్తరం కొరకు చకోరంలా ఎదురు చూసేది సుమతి

శైలు వుత్తరం వొస్తే చాలు – సుమతి మరో లోకంలోకి వెళ్ళిపోయేది ఒంటరిగా కూచొని ఎన్ని, సార్లు ప్రేమగా చదూకునేదో! శైలు వుత్తరాలు ఎంతో హృద్యంగా, ఎదుట నిలిచి పలకరించినట్లే వుండేవి అంత చక్కగా వుత్తరాలు వ్రాయటం మరెవ్వరికీ సాధ్యం కాదని పించేది

శైలు వుత్తరాల వల్లనే మంచి మంచి పుస్తకాలు చదవటం అలవాటు చేసుకుంది సుమతి తిరిగి వుత్తరం రాశాక రోజులు లెక్కపెడుతూ కూచొనేది

తెలీకుండానే కాలచక్రం గిర్రున తిరిగి పోయింది

సుమతి డిగ్రీలో చేరింది శైలు నుంచి వుత్తరాలు రావటం మాత్రం ఆగలేదు ప్రతి వుత్తరం ఒక చక్కని కవితలాగ, కథలాగా వుండేది

ఈ మధ్యకాలంలో విజయ వుత్తరాలు రాయటం తగ్గించేసింది సుమతి కూడా పెద్దగా పట్టించుకోలేదు ఆ స్నేహం అట్లాగే ముగిసి

పోయింది

శైలజ పుత్తరం రాయటం ఒక్కరోజు ఆలస్యమైతే చాలు- సుమతి వెంటనే కోపంగా పుత్తరం రాసేది వారిద్దరి మధ్య పోస్టుమేన్ తిరగలేక చచ్చేవాడు పాపం!

ఆ మాటే శైలు వ్రాస్తే - సుమతి పకపకా నవ్వుతునేది- చిన్న పిల్లలా

ఒకసారి శైలజ -స్నేహం కోసం ప్రాణం అర్పించడం అంత కష్టమేమి కాదు గాని అందుకు అర్హులైన స్నేహితులు మాత్రం లభించరు అని రాస్తే-

నాకు మాత్రం నువ్వు వున్నావు అని సుమతి రిప్లై యిచ్చింది

వయసు పెరిగే కొద్ది శైలజ మీద మమకారం మరింత పెరగ సాగింది ఏ చిన్నపని చెయ్యాలన్నా, ఆఖరికి ఏ సినిమా చూడాలన్నా- శైలజ అభిప్రాయంతో నే చేసేది

ఎక్కడ నెల్లూరు?

ఎక్కడి తాడేపల్లి గూడెం?!

నిజమైన స్నేహానికి కుల మతాలే కాదు- దూరభారాలు కూడ అడ్డురావని నిరూపించింది వాళ్ళ స్నేహం

ఆజన్మాంతం స్నేహితులుగానే వుండాలని, స్నేహమంటే ఎంత తియ్యనిదో, వున్నత మైనదో తామే నిరూపించాలని ఎన్నో ఆసలు చేసుకున్న వాళ్ళ స్నేహంలో వూహించని అపశృతి పలికింది

సుమతి డిగ్రీ ఆఖరు సంవత్సరం చదువుతోంది రెండు వుత్తరాలు రాసినా శైలజ సమాధానం వ్రాయలేదు మరోసారి గట్టిగా వుత్తరం రాసింది సుమతి

అప్పుడు వొచ్చింది శైలజ రాసిన భయంకరమైన వుత్తరం తనపేరు శైలజ కాదని, సాయి మోహన్ అని- చిన్నతనంలో తమాషాగా వ్రాసిన వుత్తరం ద్వారా నీలాంటి మంచి ఫ్రెండ్‌ని పొందానని, తను చేస్తున్న పని తనకే నచ్చలేదని కాని ఏ స్వార్ధమూ లేని తను అయాచితంగా లభించిన అమూల్యమైన స్నేహితురాల్ని వొదులు కోవటం ఇష్టం లేక- ఇంతకాలం శైలజగానే నటించానని, ఇంకా చెప్పక పోవటం ద్రోహం అవుతుందని- ఎదిగిన మనసుతో క్షమించగలిగితే ఈ స్నేహం ఇట్లాగే కొనసాగిద్దామని - ఆ వుత్తరం యొక్క సారాంశం

అది చదివి మ్రాన్పడి పోయింది సుమతి ఒక్కసారిగా ఆ అమ్మాయి కళ్ళలో నీళ్ళు తిరిగాయి

ఎంత ద్రోహం? అనుకుంది

రెండు రోజులు తిండి కూడా తినలేదు వూహించని ఈ సమస్యతో ఎంతో ఆవేదన అనుభవించి చివరకు ఓ నిర్ణయానికి వొచ్చింది

శైలజ అని నమ్మించి మోసం చేసిన సాయి మోహన్ గారికి-

కృతజ్ఞురాలిని - ఇప్పటికైనా నిజం చెప్పినందుకు ఇంతకాలం నాతో అమ్మాయిగా స్నేహం చేసి ఈ రోజు హఠాత్తుగా నిజం బైట పెట్టడం ద్వారా మీ గొప్పతనాన్ని, నిజాయితీని గుర్తించి మీతో తిరిగి స్నేహం కొనసాగిస్తానని అనుకుంటే మీ భ్రమ

అబ్బాయిలతో స్నేహం చేసే హైక్లాసు ఆడపిల్లను కాదు నేను మధ్య తరగతి కుటుంబంలోని ఓ అమ్మాయిని ఒకవేళ స్నేహం చేసే స్వేచ్ఛ వున్నా- మీరు చేసిన పనికి మీతో స్నేహం చేసేదాన్ని కాదని నిర్మొహ మాటంగా చెప్తున్నాను

మీరు చక్కగా వుత్తరాలు వ్రాయగలరు మంచి, మాటలతో దగ్గర కాగల నేర్పు కూడ మీలో నిండుగావుంది కానీ ఇలాంటి ద్రోహం చేయటానికి ఆ నైపుణ్యాన్ని దయచేసి వినియోగించవద్దు మీరు



చేసింది నా దృష్టిలో ద్రోహమే అన్నెం పున్నెం తెలీని ఓ చిన్నారి పాపతో యవ్వనం వరకు స్నేహించి నమ్మించి - చివరకు నేను మగాణ్ని అని చెప్పటం ద్రోహం కాదా?

దయచేసి ఈ వుత్తరానికి రిప్లై ఇవ్వకండి మీరు ఏమి చెప్పినా వినే ఓపిక నాలో లేదు మరెప్పుడూ నాకు వుత్తరాలు రాయకండి అంతేకాదు - మరే ఆడపిల్లను ఇట్లా మోసం చెయ్యకండి గుడ్‌బై"-

అని వుత్తరం రాసేసింది

నిజంగా సుమతి ఎంత క్లేశాన్ని అనుభవించిందో - అంత కంటె యెక్కువ కోపం కూడ ఏర్పడింది చాలా రోజుల వరకు ఆలోచనలు వొదలకుండా వుండిపోయాయి

ఆ తర్వాత కూడా మరిచిపోగలిగేది కాదు గానీ- అతని మీద ఏర్పడిన ద్వేషం, కోపం వలన త్వరగానే ఆ జ్ఞాపకాలను తుడిచి వేసింది

ఆ రోజుల్లో తను రాసిన వుత్తరాలు స్నేహితులందరికి చూపించుకుని గొప్పలు చెప్పుకుని నవ్వుకుని వుంటాడని వూహించి- అతనన్నా, కలం స్నేహం అన్నా ఒక విధమైన జుగుప్స కలిగింది

అందుకనే ఆ జ్ఞాపకాలను మరెప్పుడూ దగ్గరకు రానీకుండా జాగ్రత్త పడింది

తర్వాత కాలేజి చదువు ఐపోవటం, పెళ్ళి జీవితం ఒక విధంగా ఆ సంఘటన మరిచి పోయింది

ఇన్నాళ్ల తర్వాత భర్త అడిగిన ప్రశ్నతో ఆ జ్ఞాపకాలన్ని కదలాడాయి

అసలు ఈ సంగతి భర్తకు చెప్పాలా? వొద్దా? అనే మీమాంసలో పడిపోయింది

మళ్ళీ తనకి తానే సమాధానం చెప్పుకుంది

చెప్తే తప్పు ఏముంది? తను ఏం తప్పు చేసింది ఏదో ఒకరోజు తెలిసి అతను అపార్థం చేసుకోకముందే తను చెప్తే మంచిది అదీగాక ఆయనకై ఆయనే అడిగినప్పుడు ఇహ దాచటం అనవసరం

జరిగింది జరిగినట్లు భర్తకు చెప్పటానికే నిశ్చయించుకుని తేలికపడ్డ మనసుతో భర్త రాకకై ఎదురు చూడ సాగింది సుమతి

* * * * *

"పెన్‌ఫ్రెండ్"

సుమతి పాల గ్లాసుతో వెళ్ళే సరికి మూర్తి ఏదో నవల చదువుతూ పడుకుని వున్నాడు

పాలగ్లాసు టేబుల్ మీద పెట్టి భర్త ప్రక్కగా కూచొంది సుమతి మూర్తి నవల ప్రక్కన పడేసి సుమతి నడుము చుట్టూ చేతులు బిగించాడు

సుమతిలో చలనం లేదు

"మీకో విషయం చెప్పాలండి అంది

ఏదైనా విశేషమా? నవ్వుతో మరింత దగ్గరైనాడు మూర్తి

'రాత్రి మీకు అబద్ధం చెప్పాను

ఏమిటో యీ! సరిగా చెప్పరాదూ

'నాకో పెన్ ఫ్రెండ్ వున్నారు

చాలా గొప్ప ..యం చెప్పావ్ అంతేనా అన్నాడు తేలిగ్గా మూర్తి

ఆ పెన్ ఫ్రెండ్ అమ్మాయి కాదు- ఓ మగాడు" కసిగా అంది సుమతి

మూర్తి మౌనంగా వుండి పోయేడు

భర్త మౌనాన్ని మరో విధంగా అర్థం చేసుకుని సుమతి చెప్పసాగింది

నా చిన్న తనంలో అమ్మాయి పేరుతో పరిచయమై ఐదేళ్ళు నాతో వుత్తరాల ద్వారా స్నేహం చేసి చివరకు నేను అమ్మాయిని కాదు అబ్బాయిని అని నన్ను మోసం చేశాడు అతను వెంటనే ఘాటుగా రిప్లై యిచ్చాను నా డిగ్రీ పూర్తయ్యే సరికి "మా స్నేహం కూడ పూర్తయి పోయింది ఆ నమ్మక ద్రోహిని తలుచుకోవటం ఇష్టం లేక ఆ జ్ఞాపకాలను కూడ మనసులో నుంచి చెరిపి వేశాను

రాత్రి మీరు అడిగితే తటాలున ఆ నిజం చెప్పలేక పోయేను నన్ను క్షమించండి సుమతి కళ్ళు వర్షించటానికి సిద్ధంగా వున్నై

మూర్తి శాంతంగా అన్నాడు

'పిచ్చి పిల్లా! ఇందులో బాధ పడవలసిన అవసరం ఏముంది? ఒక వేళ అతను కూడ నిస్వార్థంగానే అట్లా వ్రాశాడేమో!

లేదండీ! అతను మంచివాడే అయితే అంతకాలం ఆ నిజాన్ని దాచవలసిన అవసరం లేదు అంతకాలం నమ్మించటం ఎందుకు?"

నిజమే! ఇంతకీ అతను మంచివాడు కాదంటావ్"

మంచివాడు కాక పోవటమే కాదు మోసగాడుకూడా"

"మోహన్ అలాంటి వాడు కాదు నవ్వుతో అన్నాడు మూర్తి

సుమతి బిత్తరపోయింది

మీకు తెలుసా?"

బాగా తెలుసు అంతేకాదు సుమతి లాంటి అమ్మాయికి భర్తనయ్యే అదృష్టం కలిగించింది కూడా వాడే

సుమతి విశాల నయనాలు ఆశ్చర్యంతో మరింత పెద్దవై తళుక్కుమన్నాయి

మోహన్ నాకు బెస్ట్ ఫ్రెండ్ పెళ్ళి చూపులకని నెల్లూరు వెళ్ళినపుడు వాళ్ళు కలిశాను అప్పుడే నీ గురించి తెలిసింది నువ్వు రాసిన వుత్తరాలన్నీ చూపించాడు మీ పరిచయం పూర్తిగా చెప్పాడు 'తెలివైన అమ్మాయిలు ఈ రోజుల్లో దొరకటం కష్టం సుమతిని నేను కూడ చూడలేదు నీకు నచ్చితే - ఇద్దరూ అదృష్ట వంతులవుతారు' అన్నాడు

ఆ రోజు మోహన్ నీ గురించి చెప్పకుండా వుంటే ఇంత పెద్ద లోకంలో నువ్వెవరో! నేనెవరో!!"

సుమతి ప్రతిమలా వింటూ వుంది

మన పెళ్ళి క్కూడ వొచ్చాడు తన గురించి మాత్రం చెబితే స్నేహం మానుకో వలసి వొస్తుందని షరతు పెట్టేడు నేనుగా చెప్పనని వాడితో ఒట్టు పెట్టాను ఈ రోజు నువ్వే చెప్పావు కాబట్టి పూర్తిగా చెప్పేశాను మోహన్ నిజంగా మంచి స్నేహితుడు సుమతీ అరుదుగా లభించే స్నేహ మాధుర్యం అతని దగ్గర మాత్రమే వుందా అనిపిస్తుంది నాకు

నీ విషయంలో జరిగింది పొరపాటు కాని మోసం కాదు మోహన్ మాత్రం నీ అభిప్రాయమే కరెక్ట్ అంటాడు ఇప్పుడు చెప్పు - మోహన్ ఎలాంటివాడు?"

సుమతి సమాధానం చెప్పలేదు కన్నీళ్ళు జలజల రాలాయి

ఛ ఛ ఏమిటి చిన్న పిల్లలా? అంటూ ఆమె చెక్కిళ్ళు చేతో తుడిచాడు మూర్తి

నిజమైన స్నేహితుడిగా తనకి ఎంతో మేలు చేసిన మోహన్‌ని అపార్థం చేసుకున్నందుకు సుమతి బాగా అప్‌సెట్ ఐపోయింది

లోకంలో స్నేహాన్ని స్వార్థానికి వాడుకునే వాళ్ళే గాని- అందులో ఆడపిల్లతో స్నేహమైతే మరి చెప్పనక్కరలేదు స్నేహానికి నిజమైన విలువ యిచ్చే వాళ్ళు కూడా వుంటారని, పెన్ ఫ్రెండ్స్‌లో కూడావుంటారని సుమతి వూహించ లేక పోంది


అతనిప్పుడు ఎక్కడ వుంటున్నారు' చాలాసేపు తర్వాత నెమ్మదిగా అడిగింది

"విజయవాడ బ్యాంక్‌లో ఉద్యోగం

సుమతిని ప్రేమగా దగ్గరకు తీసుకుంటూ-


'మోహన్ని మన ఇంటికి పిలుద్దామా'! అన్నాడు మూర్తి

తప్పకుండా అంది సుమతి - కృతజ్ఞత నిండిన మనసుతో □



అభిమాన తారలపై అభిప్రాయం

చిరునవ్వుల మా చిరంజీవి చిత్రపరిశ్రమకే ఆశాదీపం ఆంధ్రుల హీరో అయిన ఆయన పోజు అందంగా ఉండటమే రివాజు పాత రికార్డులను పడకొట్టి నూతన రికార్డులను సృష్టించటమే చిరు స్టైల్' ఎన్నో విజయ పతాకాలను ఎగురవేసి ఆకర్షనీయమైన ఫైట్స్ చేస్తూ ప్రాణాలను సైతం






లెక్క చేయకుండ పోరాడటమే సుప్రీం లక్ష్యం నేటి చిత్ర పరిశ్రమకు క్రొత్త ఊపును కొత్త కళను తెచ్చిన చిరంజీవి అంటే ఇష్టం భారతీరాజా, విశ్వనాద్, బాలచందర్‌ల వంటి అవార్డ్ చిత్ర దర్శకుల దర్శకత్వంలో నటిస్తున్నందుకు నాకు చాల ఆనందంగా ఉన్నది

–ఏ శివశంకర్, యాదగిరిపల్లి, మిర్యాలగూడ

★ ★ ★

"రెబల్ స్టార్ కృష్ణంరాజు గారు మా అభిమాన నటుడు భక్త కన్నప్ప చిత్రము చూసినప్పటి నుండి అతని అభిమానిని అయ్యాను కట కటాల రుద్రయ్య, మనవూరి పాండవులు, ధర్మాత్ముడు, రావణ బ్రహ్మ, బొబ్బిలి బ్రహ్మన్న, తాండ్ర పాపారాయుడు చిత్రాలను చూసిన ప్రేక్షకులు అయన నటనా చాతుర్యాన్ని ఎన్నడు మరచి పోలేరు

నటనలో నవరసాలు అవలీలగా పోషించే కృష్ణంరాజు గారు వెనకటి తరం మహానటులు లేని కొరత తీరుస్తున్నారు కృష్ణంరాజు గారు వరద బాధితుల కు 8 లక్షలు రూపాయులు సహాయము చేసి ధర్మాత్ముడు అనిపించుకొన్నారు కృష్ణంరాజు

గారు కథాబలము గల చిత్రాలలో నటించి ఎనలేని కీర్తి గడించి చరిత్రలో అయన పేరు చిరస్థాయిగా నిలచి పోవాలని నా అభిలాష


– టి. లక్ష్మణరావు, కాశీబుగ్గ

★ ★ ★

అద్భుత అభినయం చూపగల అందాల తార రాధ నా అభిమాన తార భారతీరాజా ద్వారా చిత్ర సీమకు పరిచయమై అతి కొద్దికాలంలో నే ఆమె అద్వితీయ నటనతో ప్రేక్షకులను మెప్పించి అగ్రతారల జాబితాలో చేరిపోయింది

పల్నాటిసింహంలో అమాయకమైన చిలిపిచేష్టలతో ప్రేక్షకుల నాకట్టుకుంది ఆమె గ్లామర్ క్వీన్‌గా రక్త సంబంధం, ఇద్దరు దొంగలు, అగ్నిపర్వతం, దొంగోడొచ్చాడు"వంటి చిత్రాలలో విభిన్నతరహా పాత్రలను పోషించి ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్రను వేసింది రాధ కేవలం గ్లామర్ పాత్రలే కాకుండా 'ఆత్మబంధువు చిత్రంలో అద్వితీయంగా నటించిన తీరు ఆమెకెంతో పేరుతెచ్చిపెట్టింది

ఎప్పుడూ ఒకే మూసలో కాకుండా విబిన్న పాత్రలు





పోషించి ఆమె యింకా పేరు తెచ్చుకోవాలని నా కోరిక

గుత్తుల సుభాష్, ద్రాక్షారామం.

★ ★ ★

నా అభిమాన నటి నేటి ఉత్తమ కథానాయికి విజయశాంతి కిలాడి కృష్ణ చిత్రం ద్వారా చిత్ర పరిశ్రమకు పరిచయమై మొన్న పెళ్ళి చూపులు





చిత్రంలో నటించి ఆంధ్ర ప్రేక్షకులను ఆకట్టు కున్న విజయశాంతి నటన అత్యద్భుతం ఆమె నటనంటే నాకు చాలా ఇష్టం పెళ్ళి చూపులు చిత్రం చూసినప్పటి నుండి ఆమె అబిమానిగా మారాను అప్పటి నుండి ఇప్పటివరకు ఆమె నటించిన ప్రతీ చిత్రము చూసాను దేవాలయం, నేటి బారతం, శ్రావణ సంధ్య, అరుణ కిరణం, దేశోద్ధారకుడు, అగ్నిపర్వతం, ఛాలెంజ్, ఆమె నటనా కౌశల మునకు కొన్ని మచ్చుతునకలు 1985 సం ప్రతిఘటన చిత్రంలో భారత నారి ఝాన్సీగా నటించి ఉత్తమ నటిగా ప్రభుత్వముచే గుర్తించ బడినారు నా అభిమాన నటిగా చిత్ర పరిశ్రమ వినీల నీలాకాశంలో ధృవతారగా వెలిగి ప్రతీ సంవత్సరం జాతీయ, అంతర్జాతీయ, నంది అవార్డులను పొందాలని కోరుకుంటున్నాను మహానటి సావిత్రి తరువాత నేను అబిమానించే నటి విజయశాంతి

– కె ఎల్ జి. కోటేశ్వరరావు, అత్తిలి

★ ★ ★

అందాల నటుడు, నటభూషణ శోభన్‌బాబు గారు నా అభిమాన నటుడు దీపారాధన సినిమా చూసి




నేను అయన అభిమానినయ్యాను అయన నటించిన సినిమాలు 70 శాతం హిట్ అయినవే మొన్నీ మధ్య విడుదలైన ధర్మపీఠం దద్దరిల్లింది లో అయన నటన సూపర్బ్ ఆ పాత్రలో అయన నటించారు అనడం కంటే జీవించారు అనటం సమంజసం 40 సార్లు ఉత్తమ నటునిగా ఎన్నికైన శోభన్‌బాబు గారు శ్రావణసంధ్య, అడవిరాజా వంటి క్లాస్ చిత్రాలలో నే కాక, జగన్, కక్ష, జేబుదొంగ వంటి మాస్ చిత్రాలలో కూడా నటించవలెనని ఈ అభిమాని చిన్న విన్నపము శ్రీ శోభన్‌బాబుగారు చిరకాలం 'జీవన జ్యోతి'లా ప్రేక్షకుల గుండెల్లో నిలిచి పోవాలని ఆశిస్తూ

జి రత్నమోహన్, జగ్గయ్యపేట.

★ ★ ★

నా అభిమాన నటి – పండంటి కాపురం లో పుట్టి గోపాలరావు గారి అమ్మాయి గా చెలామణి అయి జ్యోతి లా వెలుగుతూ అబిమానుల మీద దండయాత్ర చేసి కేడి నెం 1 అయిన డాక్టర్–సినీయాక్టర్ లాంటి ధర్మాతుడు ని పెళ్ళి చేసుకుని బంగారు కాపురం' చేస్తూ దాంపత్యం లోని మాధుర్యాన్ని చవిచూస్తూ ఆది దంపతులు గా




జీవించుచూ జీవిత నౌకలో జీవన రాగం పలికిస్తూ మాతృత్వ ప్రేమ ననుబవిస్తున్న శ్రీమతి జయసుద

వారి అభిమానిగా నా కోరిక ఏమిటంటే ఫామిలీ టైపు చిత్రాలలో నటించి అభిమానుల గుండెలలో చిరస్థాయిగా నిలిచి పోవాలని

–డి. సాంబశివరావు, కంచికచెర్ల (కృష్ణా) □

"ఓ స్వాతి తీర్పు"లో సోదరి నిట్టూర్పు

స్వాతి (సుహాసిని) భర్త పని చేసే ఆఫీసులోని అధికారి ఆవేళ ఉద్యోగస్థులందరికీ పార్టీ ఇస్తూ సతీ సమేతంగా ఆహ్వానించా డందర్నీ అక్కడ స్వాతి తన అక్కయ్య (శివరంజని)ని కలుసుకుంది ఆమె కట్టూ బొట్టూ చూసి నివ్వెర బోయింది నొచ్చుకుంది కూడా 'ఏంటక్కయ్యా ఈ అవతారం? అడిగింది

"నా భర్త చేసిన అలంకారం తాళి తీసెయ్యకుండా ఉంచారు అది నేను చేసుకున్న పుణ్యం సరే నువ్వూ, నేనూ మాట్లాడు కోవటం ఆయనకు నచ్చదు నేను ఆయన దగ్గరికి వెళ్తాను", అని వెళ్ళిపోతున్న అక్కయ్య పరిస్థితికి, నిస్సహాయురాలైన తన స్థితికి నిట్టూర్చింది స్వాతి.

రాజ్ భరత్ దర్శకత్వంలో డి పి అగర్వాల్ సమర్పించే వేంకటాచల ఫిలిమ్స్ వారి పై చిత్రానికి శంకర్ గణేష్ సంగీత దర్శకులు సి సత్యనారాయణ గౌడ్ నిర్మాత

"మరణ మందిరం"

ప్రతి అర్ధరాత్రి గంటల చప్పుడవుతుంది ఓ గుర్రపు బగ్గీ వెళ్తుంది హఠాత్తుగా ఓ స్త్రీ ఆర్తనాదం ఇలా కొన్ని హత్యలు జరుగుతాయి 'ఎవరు' హంతకులు? స్త్రీలే ఎందుకు హతమార్చ బడుతున్నారు? ఈ విషయాలను వెలుగులోకి తెచ్చిన 'జయభేరి' పత్రికా కార్యాలయం విద్రోహులచే ధ్వంసం చేయబడుతుంది నిజాయితీ గల ఓ పోలీసు ఉన్నతాధికారి దర్యాప్తు ప్రారంభిస్తూ, పాత్రికేయులను సాక్షులుగా ఉపయోగించు కుంటాడు అన్నారు ఎం పూర్ణ ప్రకాష్ ఈయన సినిమా స్కోప్, స్టీరియో ఫోనిక్ సౌండ్ సిస్టమ్‌లో నిర్మించిన ఎస్ ఆర్ ఆర్ట్ క్రియేషన్స్ వారి పై చిత్రంలో మురళి, రజని, చంద్రశేఖర్, జయశంకర్, విజయకాంత, సరిత, శ్రీవిద్య, సంగీత, కోకిల, డిస్కో శాంతి పాత్ర ధారులు సంగీతం: మనోజ్‌జ్ఞాన్ దర్శకత్వం : ఆర్ అరవింద్ రాజ్

జూన్‌లో "రాసలీల"

దర్శక రచయిత జంధ్యాల, జయకృష్ణ కలసి నిర్మించిన జె జె మూవీస్ "రాసలీల" చిత్రం వినోదంతో పాటు యువతరానికి ఒక సున్నితమైన సందేశాన్ని కూడా ఇస్తుంది పైలా పచ్చీస్‌గా బతకడం కన్నా జీవిత లక్ష్యమేమిటో తెలుసుకోమని ఆ సందేశం ఈ చిత్రం ద్వారా రఘు అనే నవ నటుడు హీరోగా పరిచయం గావింపబడుతున్నాడు. సుమలత, తులసి నాయికలు తార, రాగిణి, సంధ్య, జ్యోతి, జయలలిత, చాముండేశ్వరి, శుభలేఖ సుధాకర్, రాళ్ళపల్లి, పొట్టిప్రసాద్, సాక్షిరంగారావు, మల్లికార్జునరావు, వినోద్, వేలు, శ్యామల ఇతర పాత్రధారులు యర్రంశెట్టి సాయి కథకుడు. రాజన్– నాగేంద్ర సంగీతం, ఎం వి రఘు ఛాయ, హార్స్‌మన్ బాబు సాహసాలు, సురేఖా- ప్రకాష్ నృత్యాలు, డి యోగానంద్ ప్రొడక్షన్‌తో జంధ్యాల స్క్రీన్‌ప్లే, సంభాషణలు సమకూర్చి దర్శకత్వం నెరిపారు



"కృష్ణలీల"లో కల్యాణచక్రవర్తి, రమ్యకృష్ణ

కృష్ణ దర్శకత్వంలో ఆయన, మహేష్ నటించే పద్మావతి ఫిలిమ్స్ చిత్రం

"సెంటిమెంట్ మేళవించిన జేమ్స్‌బాండ్ టైప్ చిత్రం మే 13 నుంచి జూన్ 5 వరకు ఊటీలో జరిగిన షెడ్యూల్‌తో మూడు వంతులకు పైగా పూర్తయింది," అన్నారు యు సూర్యనారాయణ బాబు ఈయన నిర్మిస్తున్న పద్మావతి ఫిలిమ్స్ వారి చిత్రంలో కృష్ణ, ఆయన కుమారుడుగా ద్వితీయ పుత్రుడు మహేష్ నటిస్తున్నారు భానుప్రియ, రజని, అరుణ, అన్నపూర్ణ, మహీజా, సత్యనారాయణ, రంగనాథ్, గిరిబాబు, చరణ్ రాజ్, సంజీవి ఇతర నటవర్గం. పరుచూరి సోదరులు కథ, మాటలు సమకూర్చారు. బప్పీలహరి స్వరకల్పనలో వేటూరి గీతాలు రాశారు గోపీకృష్ణ ఛాయ, బి చలం శిల్పం, శీను నృత్యాలు, రాజా సాహసాలతో కృష్ణ సమర్పిస్తూ, స్క్రీన్‌ప్లే కూర్పు, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు చివరి షెడ్యూల్ జూలైలో

సినిమా విశేషాలు

జి.వి.జి.

మే 29న "మిస్టర్ ఇండియా"

శ్రీదేవి, అనిల్‌కపూర్, అమ్రేష్‌పురి ప్రభృతులు నటించిన నరసింహా ఎంటర్‌ప్రైసెస్ వారి "మిస్టర్ ఇండియా" హిందీ చిత్రాన్ని ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో తమ సురేష్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ మే 29న విడుదల చేస్తున్నట్లు డి రామానాయుడు తెలియజేశారు లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతమిచ్చిన ఈ జనరంజకమైన చిత్రానికి శేఖర్‌కపూర్ దర్శకుడు

వెంకటేశ్‌తో శ్రీ ఉషా ఆర్ట్ ప్రొడక్షన్స్ చిత్రం

"కలెక్టర్‌గారి అబ్బాయి- కథకుడు, పుష్పానంద్, డైరెక్టర్ బి గోపాల్ కాంబినేషన్‌లో తయారయ్యే మరో చిత్రం హైదరాబాద్‌లో జూన్, జులై నెలల్లో షూటింగ్," అన్నారు డి రామానాయుడు ఈయన నేతృత్వంలో కె. అశోక్‌కుమార్ నిర్మించే శ్రీ ఉషా ఆర్ట్ ప్రొడక్షన్స్ చిత్రంలో వెంకటేశ్, శరత్‌బాబు, విజయశాంతి, నూతన్‌ప్రసాద్ ఆదిగాగలవారు పాల్గొంటారు. పరుచూరి సోదరుల రచన, ఎస్. గోపాలరెడ్డి ఛాయతో బి గోపాల్ స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు (71 వ పేజీ చూడండి)


"అత్తగారూ జిందాబాద్"లో రేవతి

ప్రేమసాగరమథనం

డాక్టర్ కొత్త రవీంద్రబాబు



(గత సంచిక తరువాయి)

"నిజంగానా మావా?" అన్నాడు శివ ఆశ్చర్యంగా

అవున్రా శివా! పద! ఇక్కడామాటలు మాట్లాడితే ఓరన్నా రాఘవబాబు సెవినేత్తారు నా ఉజ్జోగం వూరుద్ది! రండిసార్! అంటూ వాళ్ళను అవతలకు తీసుకు వెళ్ళాడు కనకయ్య అవరణలో ఓపక్కన వేపచెట్టు కింద సిమెంటు బెంచీ వుంటే అక్కడకు జేరారు శివ, దీప్,కనకయ్య

కూర్చోండి సార్! డబ్బున్న మీ బోటి మారాజులికి మాకబ్బు భూలోక సొరగమే ననుకోండి" అన్నాడు కనకయ్య

'కనకయ్యా! ఈ సిటీలోనే గాక చుట్టు పక్కల కూడా మీక్లబ్బు పేరు మారుమోగి పోతున్నది విజయవాడ వచ్చాను గదా క్లబ్బు చూద్దామని అనిపించి శివను తీసుకు వచ్చాను

నీ మాటలు నాకాశ్చర్యం కల్గించాయనుకో! మీ క్లబ్బు యజమాని కూతురేమిటి గుడ్డల కొట్లో సేల్స్ గర్ల్‌గా చేయటమేమిటి?

"నిజంసార్! సత్తె ప్రమానికంగా సెబుతున్నా! అయ్యగారి పెద్దమ్మాయి యిలాసిని అంటే అయ్యగారి మొదటి భార్య కూతురు గవర్నరు పేటలో, కాంతి ఎంపోరియంలో పనిచాత్తది!

ఆ!?

అవున్సార్! సవిత్తల్లి బెట్టే శరలు బడలేక ఆయమ్మాయి అర్నెల్ల నాడు యింటోంచి ఎల్లిపోయింది! అయ్యగారు ఇంటికి రమ్మని కబురంపిచ్చినా ఆయమ్మాయి గోరు రాలేదు!

కన్న కూతురు ఇంట్లోంచి వెళ్ళి పోతే మీ అయ్యగారు ఎట్లా వూరుకున్నారు? అన్నాడు దీప్

'అయ్యగారికి సెనం దీరదు! కబ్బు యెవహారాల తలమునకలుగా సరిపోద్ది! అదీగాక అయ్యగారికి భార్య మాటంటే గురి అమెమో సవతి కూతురి మీద వున్నయ్యి లేనయ్యి కల్పించి చెప్పి అయ్య మనసిరిసేసింది

అందుకే నలుగురేమను కుంటారో నని కబురు సేసినా గట్టిగా పెద్దమ్మాయి గోర్ని ఇంటికి దెచ్చే పెయత్నాలు సేయలేదు బాబుగారు!"

ఇంతలో సుందర్ వచ్చి 'మామయ్య పిలుస్తున్నాడు కనకయ్యా" అనే సరికి

'ఇదిగో! నిమేట్లో అయ్యముందుంటా! శివ నన్ను పలకరించ టానికొస్తే మాట్లాడుతావున్నా అంటూ లేచి వెళ్ళి పోయాడు కనకయ్య

కనకయ్య అలా వెళ్ళిపోగానే

శివా! రూంకు వెళదాం!" అన్నాడు దీప్ క్లబ్బు చూద్దామని వచ్చిన వాడు అంత త్వరగా రూంకు వెళతాననడంతో మనసులో ఆశ్చర్యం కల్గినాపైకి

'అలాగేసార్' అంటూ అవరణ ముందువున్న టాక్సీ పిలవ టానికి వెళ్ళాడు శివ

టాక్సీలో జ్యోతి హొటల్ జేరగానే "శివా! తల నొప్పిగా వుంది! కాసేపు పడుకుంటా అని చెప్పి కౌంటర్ దగ్గర తాళం చెవి తీసుకుని రూము దగ్గరకు వెళ్ళాడు దీప్!

రూమ్‌లోని సోఫాలో కూర్చుని ఆలోచించ సాగాడు అనుకున్న దాని కంటే త్వరగా దాడీ మేనగోడలు విలాసిని వివరాలు తెలుసుకో గలిగినందుకు అతని మనసులో ఆనందంగా వున్నది

బెడ్ మీద వేసిన టవల్ మడతలలో మార్పు ఏమయినా వుందేమోనని నిశితంగా చూచాడు రూమునుండి క్లబ్బు దగ్గరకు వెళ్ళేప్పుడు టవల్ కొన ఒక పక్కగా వేళాడేట్టు వేసి వెళ్ళాడు ఆటవల్ ఏ పొజిషన్‌లో వుండేట్టు వేసి వెళ్ళాడో అదే పొజిషన్‌లో వున్నది !

మంచం మీద పరుపు ఎవరూ కదిలించ లేదని అర్థం అయింది దీప్‌కు

సోఫా నుండి లేచి బయటకు నడిచాడు దీప్ రూమ్‌కు తాళం వేసి తాళం చెవి కౌంటర్ దగ్గరతనికి యిచ్చి హొటల్ బయట వున్న ఆటో ఎక్కి "గవర్నరు పేట సెంటర్ వద్దకు పోనియ్ అని చెప్పాడు

గవర్నర్ పేట సెంటర్ వద్ద ఆటో దిగి ఏలూరు రోడ్డు వెంట నడుస్తూ ఎదురుగావస్తున్న అతన్ని కాంతి ఎంపోరియం ఎక్కడండీ అని అడిగాడు

అతను అదే కాంతి ఎంపోరియం' అంటూ ఎదురుగా వున్న సైన్ బోర్డు చూపించాడు

ఏలూరు రోడ్డు మీద విశాల మైన షోరూం వున్న క్లాత్ ఎంపోరియం – కాంతి ఎంపోరియం

అనేకమంది గుమాస్తాలు షోకేస్ కౌంటర్ల వద్ద నిలబడి వచ్చిన కస్టమర్లకు చీరలు, ధోవతులు లుంగీలు బనియన్లు దుప్పట్లు తీసి చూపుతున్నారు

షాపులో ఒక మూలన ఇరవై ఇరవై రెండేళ్ళ అమ్మాయి కౌంటర్ వెనకాల కనపడింది ఆ అమ్మాయి దగ్గర ఎక్కువ మంది జనం గుమిగూడి వున్నారు

షాపు దిశగా నడువబోయి మరలా ఆ ప్రయత్నం మానుకుని ఎదురుగా వున్న హెయిర్‌స్టైలిస్ట్ దుకాణంలోకి వెళ్ళాడు దీప్

ఎదురుగా వున్న కాంతి ఎంపోరియం కనబడే విధంగా కుషన్ కుర్చీలో

జరిగిన కథ –2 ·నారాయణరావు స్వయంగా తన అక్కను హత్య చేశాననే రహస్యం కొడుకు సందీప్‌కు చెప్పి కన్ను మూస్తాడు ఉత్తర భారతదేశానికి పారిపోయి వచ్చి, షాలినిని వివాహం చేసుకున్న నారాయణరావుకు వ్యాపారంలో కలిసి వస్తుంది అక్క కూతురిని అదుకొమ్మని సందీప్ మీద బాధ్యత పెడతాడు నారాయణరావు తండ్రి కోరిక తీర్చడానికి సందీప్ తన మేనత్త కూతురిని వెదుకుతూ విజయవాడ చేరతాడు అక్కడ కోటికి పడగెత్తిన మామ రాఘవరావు గురించి, పొట్ట కూటికి సేల్స్‌గరల్‌గా పని చేస్తున్న ఆయన కూతురి గురించి తెలుస్తుంది

కూర్చుని షాంపూ చేయమని చెప్పాడు హెయిర్‌స్టైలిస్ట్‌తో

నెమ్మదిగా షాంపూ చేసే ప్రయత్నాల కుపక్రమిస్తూ "సార్! ఉత్తర దేశం నుండి వచ్చినట్టున్నారే? అన్నాడతను దీప్ క్రాఫ్ వంక చూస్తూ

"అవును! ఢిల్లీ నుండి వచ్చాను!' అన్నాడు దీప్

చూశారా! మీ క్రాఫ్ చూసి పోల్చేసాను"

"విజయవాడలో కూడా సేల్స్ గర్ల్సు వున్నారా! ఢిల్లీ కంటే రెండాకులు ఎక్కువ చదివి నట్టున్నారు" అన్నాడు దీప్

"ఎదురుగా వున్న కాంతి ఎంపోరియంలో విలాసిని అనే అమె కొన్నాళ్ళుగా సేల్స్ గర్ల్‌గా పని చేస్తున్నది! చిత్రం ఏమంటే సార్ అమె కోటీశ్వరుడు రాఘవరావు గారి అమ్మాయి సవతి తల్లి పెట్టే బాధలు పడలేక ఇంట్లోంచి వచ్చిందా అమ్మాయి!

సార్! రామేశ్వరం పోయినా శనేశ్వరం వదల లేదని ఆ అమ్మాయి యిల్లు వదలి వచ్చినా సవితల్లి తమ్ముడొచ్చి అప్పుడప్పుడూ గలాటా చేస్తుంటాడు'

"అలాగా"!

"అవున్సార్! అదుగో మాటల్లోనే వచ్చాడు! పాపి చిరాయు అని. ఆ షాపు కౌంటర్ ముందున్నాడే అతనే అంటూ నాగరాజును చూపాడు హెయిర్‌స్టైలిస్ట్.

బజారులోకి చూచాడు దీప్ గద కత్రకు లాల్చీ తొడిగినట్టు ఎటిబడి వున్నాడు నాగరాజు గుప్ గుప్ మని సిగరెట్ దమ్ము లాగుతూ తదేకంగా విలాసిని వంక చూస్తూ వున్నాడతను!

"వీడెవడో రౌడీ వెధవలా వున్నాడు?" అన్నాడు దీప్.

"అవున్సార్! కొత్త, వారయినా తేలికగా పోల్చేసారు. వాడు వొట్టి రౌడీ కాదుసార్! స్మగిలింగ్ వ్యాపారం చేస్తుంటాడు ఈ ప్రాంతాల కల్లా పేరు మోసిన కేడి

పాపం! ఆ అమ్మాయి ఇల్లూ వాకిలీ వదలి వొంటరిగా తన మానాన తను బతుకుతుందా!



ప్రేమసాగర మథనం

అయినా యీ జులాయి వెధవ రోడ్డుంట పడి ఆమెను వేధిస్తుంటాడు! షాపు వదలి నాక ఆ అమ్మాయి వెంబడే తోకలా వెడతాడు సూర్యారావు పేటలో చిన్న గదిలో వుంటుందామె గది దగ్గర కూడా కాసేపు యాగీ చేసి అపాట్ని వెళ్ళిపోతాడు !

"అలాగా! వొంటరిగా ఆ అమ్మాయిని అతనలా వేధిస్తుంటే జనం చూస్తూ ఊరుకుంటారా?

"ఏం చేస్తారు సార్! నాగరాజు అంటే నల్లతాచుతో సమానం

అయినా కన్న తండ్రి తోబుట్టువులూ వూరుకున్నాక ఇతరులు ఎందుకు పట్టించుకుంటారు సార్

ఆ అమ్మాయి ఎంతో మంచిది సార్! తలవంచుకుని తన పనేమో తను చేసుకుంటుంది బజారు వెంట వెళ్ళేప్పుడు కూడా తల దించుకునే నడుస్తుంది!

ఆ నాగరాజు అచ్చోసిన అబోతులా వెంటబడి అల్లరి చేస్తాడు సార్!

అసలు వీడివల్లే ఆమె యింట్లోంచి బయట కొచ్చేసింది సార్!'

షాంపూ చేయటం అవడంతో హెయిర్ డ్రైయర్‌తో క్రాపు తడి ఆరబెట్టి హెయిర్‌స్టైల్ దిద్ద సాగాడతను

ప్రయాణంలో మాసిన క్రాపు సరి అవడమే గాక విలాసిని విషయాలు తెలిసాయనే సంతోషంతో చార్జీ కంటే అయిదు రూపాయలు అతని చేతిలో పెట్టి బజారుకి నడిచాడు దీప్

విలాసిని వంక అదే పనిగా చూస్తున్న నాగరాజును దాటి కాంతి ఎంపోరియంలో అడుగెట్టాడు దీప్

ముందు కౌంటర్ దగ్గర కూర్చున్న అతను

ఏం కావాల్సార్?" అంటున్నా బదులు చెప్పకుండా సరాసరి విలాసిని వున్న కౌంటర్ వైపుగా కదలి వెళ్ళాడు దీప్ చేరువైన కొద్ది ఇనుమడించిన వేగంతో అయస్కాంతం వైపుగా పయనించే యినుప ముక్కలా రక్త స్పర్శాబంధం వల్ల వేల మైళ్ళు వచ్చిన దీప్ తీరా విలాసిని ఎదురయ్యే సరికి పరుగులాటి నడకతో ఆమె దగ్గరకు వెళ్ళాడు

కౌంటర్ మీద వున్న షర్ట్ పీసెస్‌ను మడత పెడుతున్న విలాసిని తల ఎత్తి చూచింది దీప్ వంక

వికసించిన తామర పూరేకుల లాటి విలాసిని కళ్ళు ఎదురుగా వున్న దీప్ వైపు చూస్తుంటే

'ఏం కావాలి సార్?' అని అడిగింది విలాసిని ప్రశ్న దీప్ చెవిని బడ్డట్టు లేదు

చలన రహితములైన దీప్ కళ్ళు విలాసిని తనూ విలాసం ఆపాద మస్తకం పరికిస్తూ మిగిలిన యింద్రియాలను దీర్ఘ సుషుప్తిలో ముంచి వేసాయి

నీలి మేఘశకలాల లాటి నొక్కులు తిరిగిన జుట్టు ఎక్కు బెట్టిన మదనుని జోడు విల్లులాంటి కనుబొమలూ, గుమ్మడి గింజలాటి నాసిక - తామ్ర పల్లవాధరాల మధ్య కనుపించి కనుపించని ముత్యాల సరాల లాటి పలువరుస, ఏవిధమైన అలంకారాలు ఆభరణాలు లేకుండా హంస మెడలా మెరుస్తున్న మెడ-

ఈమె కోసం యిన్ని వేల మైళ్ళు వచ్చాను అన్న భావం మనసులో ఏకోశానో వున్నది కాస్త పోయి అక్షణాన 'యీమె కోసం ఎన్ని వేల మైళ్ళయినా పయనించి వస్తాను అన్న మధురాతి మధుర భావన మనసులో నిండి పోసాగింది

ఈమెలోను నాలోను ప్రవహిస్తున్న రక్తం ఒక్కటే ఎంస్థితులు మమ్ము వేరు చేసి వుండవచ్చు! విధి మమ్ములను వేలకొద్ది మైళ్ళ దూరంలో జీవించ మని నిర్దేశించి వుండవచ్చు! జీవన తరంగిణీ ప్రవాహ వేగానికి చెరో దిశలో మా జీవితాలు పయనించి వుండవచ్చు

కాని యీ క్షణాన్నుండి మా యిద్దరి బతుకుల గమ్యం ఒకటే! మా రెండు జీవితాలు పయనం చేసే బాట వొక్కటే!

డాడీ ఆఖరి కోర్కె తీర్చటానికి విజయవాడ రావడం మంచిదయింది

లేనిచో మధుర మంజుల మనోజ్ఞ తనూ విలాసిని అయిన యీ అందాల

రాసిని చూసే మహద్భాగ్యం నాకు దక్కేది కాదు అనుకుంటూ తదేకంతో చూస్తున్న దీప్ వంక ఆశ్చర్యంగా చూస్తున్న విలాసిని విశాల నేత్రాలు ఆకర్ణాంతములై చలిత మీన ద్వయంలా విప్పారి ఆమె ముఖానికి వింత అందాన్ని చేకూర్చిపెట్టాయి

విలాసిని సౌందర్య లోకనా రసానందంలో వొడలు మరచిన దీప్‌తో

సార్! మీకేం కావాలి? అని కొంచెం పెద్దగా అందామె

న నాకు – కాశ్మీర్ శాలువా కావాలి!

ఎంబ్రాయి డరీ వున్నదా? లేనిదా?

ఆ! ఎంబ్రాయిడీ జరీనా?

అవున్సార్! శాలువా మగవారికా ఆడ వారికా?

ఆడవాళ్ళకే!

పెద్దామెకా? చిన్నామెకా? ఎన్నేళ్ళామెకు?

మీకో సారీ మీ వయసు ఆమెకు! అతని తడబాటును గమనించి మనసులో నవ్వుకుంటూ

ఏరంగు శాలువా కావాలి? మీ శ్రీమతిది ఏరంగు? అని అడిగింది విలాసిని

శ్రీమతా? నేనింకాపెళ్ళి చేసుకో లేదు!

మీరు శాలువా కొనబో యే ఆమె ఎరుపా? నలుపా?

ఎరుపే! మీ వయస్సే! మీలాగే వుంటుంది అని చెప్ప బో యి మాటలు కంగారులో మింగేశాడు

జరీ బుటా ఎంబ్రాయిడరీ పని చేసిన మబ్బురంగు కాశ్మీర్ శాలువాను చూపింది విలాసిని

బాగుంది పాక్ చేసి యివ్వండి! అని నాలుక కరచు కున్నాడు దీప్

బాగున్నది అంటే యిక ఆమెతో మాట్లాడే అవకాశం వుండదు బాగా లేదు అని మరొకటి మరొకటి తీయించి చూస్తున్నట్లయితే మరికొంతసేపు ఆమెతో మాట్లాడే అవకాశం వుండేది అనుకుంటూ బిల్ పే చేసి బయటకు నడిచాడు దీప్

తీరా బజారులోకి వెళ్ళాక అతనికి హోటల్‌కు వెళ్ళ బుద్ధి కాలేదు

వాచీ వంక చూచుకున్నాడు దీప్ రెండున్నర అయింది షాపు కట్టి వేయటానికి యింకా ఆరుగంటల వ్యవధి వున్నది!

నాగరాజుకు కాళ్ళు నొప్పెట్టాయేమో వెళ్ళి రోడ్డు అవతల వైపున వున్న బార్‌లో కూర్చున్నాడు అతన్ని పరిశీలనగా చూడటానికి వీలవుతుందనే వుద్దేశంతో తనూ వెళ్ళి బార్‌లో కూర్చున్నాడు దీప్

ఎదురుగా వున్నతను నాగరాజుతో ఏంది గురూ? ఇంకెన్నాళ్ళు రోడ్డెంట బీటు వుజ్జోగం? అని అడిగాడు

గ్లాసులో విస్కీ గొంతులో పోసుకుంటూ ఇంకెన్నాళ్ళేనా? ఈ రాత్రి విషయం తేల్చేస్తా! పెళ్ళికి వొప్పుకుందా సరే లేదా

రోజూ యీ మాటే అంటావు గురూ!

కాదు! ప్రమాణపూర్తిగా! నీతోడు! ఈరాత్రే తాడో పేడో తేల్చేస్తాను!

నిజంగానా!

నిజ్జంగా! విస్కీ బాటిల్ మీద వొట్టేసి చెబుతున్నా! విలాసిని నన్ను పెళ్ళి చేసుకోవటానికన్నా వొప్పుకోవాలి! లేదా కారులో తీసుకు వెళ్ళిపోతా! నయాన వినపోతే భయాన లొంగదీసుకుంటా!"

'సార్! మీకేంగావాలి? అంటూ బేరర్ వచ్చి దీప్ ఎదురుగా నుల్చున్నాడు

చిల్డ్ బీర్ అన్నాడు దీప్ బేరర్ చల్లటి బీర్ తీసుకు వచ్చే లోపల దీప్ బయటకు వెళ్ళి పోయాడు

దగ్గర్లోనే 'ఆంధ్రా బాంక్' అన్న బోర్డు కనపడింది దీప్‌కు బాంక్‌లో సేవింగ్స్ ఎకౌంట్ అని బోర్డు వున్న కౌంటర్ దగ్గరకు వెళ్ళి

సార్! నేను మా కజిన్ పేరుతో ఎకౌంట్ వోపెన్ చేయాలనుకుంటున్నాను అన్నాడు దీప్

ఫార్మ్స్ బయటకు తీసి మీ కజిన్ పేరు?" అని అడిగాడు క్లర్కు

విలాసిని

ఎవరు? కాంతి ఎంపోరియంలో పని చేసే ఆమేనా? అని అడిగాడు క్లర్కు

అవున్సార్ అన్నాడు దీప్

ఆమె పేరుతో ఇది వరకే ఎకౌంట్ వోపెన్ అయి వుంది!

అలాగా! అయితే నేను డబ్బు ఆమె ఖాతాలో జమ కట్టవచ్చునా? అన్నాడు దీప్

అవునన్నట్లు తలూపాడు క్లర్క్

ఇప్పుడు నేను ఆమె పేరుతో కొంత డబ్బు జమ చేయవచ్చునా?

టైం అయి పోయింది! అయినా ఎమౌంట్ ఎంత?

'ఎనిమిది లక్షలు'

ఒక్క సారిగా లేచి నిలబడి "రండి సార్ మేనేజర్ గారి గదికి రండి?' అంటూ దీప్‌ను లోపలకు తీసుకు వెళ్ళాడు

మేనేజర్ గదిలో కుర్చీ చూపిస్తూ సార్ వారు విలాసిని సేవింగ్స్ ఎకౌంట్‌లో యిప్పుడు ఎనిమిది లక్షలు జమ చేస్తారట! అని మేనేజర్‌తో చెప్పాడు

మేనేజర్ కళ్ళల్లో ఆనందం దాచుకుందా మన్నా దాగలేదు

తప్పకుండా వేయండిసార్!'

సార్! మీరు కాఫీ తీసుకుంటారా కూల్‌డ్రింకా? 'ఏం వద్దండీ! ఇప్పుడే అరగంటలో వెళ్ళి కాష్ తెస్తా" అంటూ లేచి వెళ్ళాడు దీప్

అరగంటలో జిప్ బాగ్‌లో కాష్ వుంచుకుని తిరిగి వచ్చాడు

విలాసిని డాటర్ ఆఫ్ సి రాఘవరావు అని అడ్రస్ వున్న సేవింగ్స్ ఎకౌంట్‌లో ఎనిమిది లక్షల రూపాయలు జమ చేసి తృప్తిగా వూపిరి పీల్చుకున్నాడు దీప్

అన్న మాట ప్రకారం అరగంటలో ఎనిమిది లక్షలు జమ చేసిన దీప్‌తో సార్! మీ పేరుతో యఫ్‌డి (ఫిక్సెడ్ డిపాజిట్) చేస్తారా" అన్నాడు మేనేజర్

బదులుగా దీప్ "మీరు నాకో ఫేవర్ చేయాలి అన్నాడు

ఏమిటి సార్! చెప్పండి తప్పకుండా చేస్తాను'

"తన ఎకౌంట్‌లో ఎనిమిది లక్షలు జమ చేసింది ఎవరో మా కజిన్‌కు తెలియనివ్వవద్దు అన్నాడు దీప్

(ఇంకా ఉంది)




రచయిత జవాబులు

ప్రఖ్యాత రచయిత, సుప్రసిద్ధ శస్త్రవైద్య నిపుణులు డాక్టర్ కొత్త రవీంద్రబాబు తమ సీరియల్ నవల "ప్రేమసాగర మథనం"పై పాఠకుల ప్రశ్నలకి సమాధానాలు యిస్తారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోదలచినవారు తమ ప్రశ్నలని "రచయిత జవాబులు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520003 అనే చిరునామాకి పంపవచ్చును. వాటిలో రచయిత ఎంపికచేసిన ప్రశ్నలని, వాటికి ఆయన యిచ్చే సమాధానాలని వారంవారం ఈ సీరియల్ పేజీలలో ప్రచురిస్తాము ప్రతివారం రచయిత ఉత్తమంగా ఎంపికచేసిన ప్రశ్నని పంపినవారికి ఆయన రాసిన నవలలలో ఒకదానిని బహుమతిగా అందజేయటం జరుగుతుంది. పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాము. –సం

వ్యక్తిగతం



తండ్రికి శత్రువయితే మాత్రం కొడుకు కేమిటి, అందులోనూ అవతలి వ్యక్తి సినిమా నటుడు, అశేష ప్రజల అభిమాన నాయకుడు అయినప్పుడు! పార్లమెంటు సభ్యుడు, కాంగ్రెస్ ఐ నాయకుడు అయిన శ్రీ అరిఫ్ మహమ్మద్ ఖాన్ కుమారుడు ముస్తఫా ఈ మాటే అనుకున్నట్టుంది. పార్టీలో, పార్లమెంటులో తన తండ్రికి ప్రతికూలంగా వ్యవహరిస్తున్న శ్రీ అమితాబ్ బచ్చన్‌కు అతను అభిమాని అయ్యాడు ఈ మధ్య ఇద్దరు ఎంపీలూ పార్లమెంటు సెంట్రల్ హాలులో ఎదురుపడి పలకరించు కున్నారు శ్రీ అమితాబ్ బచ్చన్ వెంటనే శ్రీ ఖాన్‌ను ముస్తఫా ఎలా ఉన్నాడని అడిగారు. బాగున్నాడని, ఎప్పుడూ శ్రీ అమితాబ్‌ను కీర్తిస్తూ ఉంటాడని శ్రీ ఖాన్ చెప్పారు 'మీ ఇంట్లో నా అభిమాని ఒకరైనా ఉన్నందుకు సంతోషం' అని శ్రీ అమితాబ్ బచ్చన్ అన్నారు.... □



కాంగ్రెస్ (ఐ) పార్టీ తరఫున ఎన్నికలలో పోటీ చేయడానికి ప్రయత్నించి టికెట్ దొరకక మానుకున్న కాంపాకోలా అధిపతి శ్రీ చరణ్‌జిత్ సింగ్ మూడు సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ ఆ పార్టీలో ప్రముఖంగా కనబడుతున్నారు. కొన్నాళ్ళ కింద ఆయన ప్రధాన మంత్రిని కలుసుకున్నారు. ఆ సందర్భంలో శ్రీ వి. పి. సింగ్ అంత నిజాయితీ పరుడేమీ కాదని నిరూపించే కొన్ని పత్రాల్ని ఆయన శ్రీ రాజీవ్‌కు అందజేసినట్టు తెలుస్తున్నది. ఆ పత్రాల ప్రకారం ఢిల్లీ సమీపంలోని మెహ్రౌలి లో ఉన్నటువంటి భూమిని శ్రీ వి. పి. సింగ్ శ్రీ చరణ్ జిత్ సింగ్‌కి అమ్మారని తెలుస్తున్నది ఆ క్రయపత్రంలో వ్రాసిన ఖరీదు కన్నా చాలా ఎక్కువ వెల చెల్లించానని శ్రీ చరణ్‌జిత్ అంటున్నారు నిజానికి ఆరోజుల్లో వారిద్దరి మధ్య మంచి స్నేహం ఉండేది కాని శ్రీ చరణ్ జిత్‌కు చెందినటువంటి మెరిడియన్ హోటల్‌ను శ్రీ అమితాబ్ బచ్చన్‌కు అమ్మనున్నారని తెలిసినప్పటి నుండి వారి సంబంధాలు బెడిసి పోయాయి దక్షిణ ఢిల్లీలోని శ్రీ చరణ్ జిత్ ఇంటి మీద శ్రీ వి పి సింగ్ ఆదాయపు పన్ను అధికారులతో దాడి చేయించారు ఆ దాడి సందర్భంగా అధికారులు చాలా పత్రాలను స్వాధీనం చేసుకున్నారు, కాని ప్రత్యేకంగా శ్రీ చరణ్‌జిత్ భార్య కోరినప్పటికీ ఈ క్రయ పత్రాన్ని మాత్రం వదిలేసి పోయారు ఇప్పుడు ఆ పత్రాన్నే ఆయన ప్రధానికి అందజేసి కాంగ్రెస్ (ఐ) లో పునరావాసం పొందటానికి ప్రయత్నిస్తున్నారు □

వారఫలం

12-6-1987, శుక్రవారం మొదలు 18-6-1987 గురువారం వరకు

★ **మేషం :** కొన్ని మార్పులు మీకు అనుకూలమునే వారాంతంలో శుభ వార్తాశ్రవణం కొందరకు ఉద్యోగ రీత్యా ప్రగతి 'ప్రమోషన్' ఆశింపదగిన సమయం అప్పులున్నాయా? వసూలు చేసికోండి స్త్రీలకు : ఉద్యోగ రీత్యా శుభ వార్తాశ్రవణం

★ **వృషభం :** అనుకూల వార్తలు వింటారు కొందరకు పదవి పోతుందేమో! అని భయం ఏర్పడుతుంది కొందరకు ఉద్యోగంలో చిక్కులేర్పడుతాయని బెంగ ఏర్పడవచ్చు స్త్రీలకు అనుకూల వార్తాశ్రవణం. ఉత్తరాల మూలంగా పలు విషయాలు గ్రహించటం చెప్పదగిన అంశాలు.

★ **మిథునం :** చిర కాలంగా ఉన్న వృత్తి యందు కొందరకు మార్పు రావచ్చు. కొందరకు యిల్లు మారవలసిన అగత్యముంటుంది. ఇంట దొంగతనం జరుగుతుందేమో. గ్రహించండి. జరుగుతుందా? నమ్మవచ్చా? అని సందేహించకండి. స్త్రీలకు : ధన రాబడి, కృషి యందు పెంపు చెప్పదగిన సమయం.

★ **కర్కాటకం :** అన్ని విధాలా అనుకూల స్థితి. వృత్తి యందు కొంత మేలు చెప్పవచ్చు. నిరాధారంగా ఉన్న వారికి కొంత మేలు చేకూరగల వారం. వారాంతాన ధన వసతి ఏర్పడుతుంది. పదవీ వ్యామోహంతో కొందరు యిబ్బందుల పాలవుతారు. స్త్రీలకు : కొందరకు రాజకీయంగా మేలే, గ్రహించాలి.

★ **సింహం :** ఉద్యోగం ఊడుతుందని కొందరి భయం, రాజకీయంగా కొందరకు తమ పదవుల గూర్చి లేనిపోని అనుమానాలు, వృత్తి యందు కొంత నిరుత్సాహత, అన్నిటికీ మించి కొందరకు ఆరోగ్య భంగం చెప్పవచ్చు స్త్రీలకు : ఆదాయమున్నది వారాంతాన అనుకూల వార్తాశ్రవణం కొందరకు యిల్లు మారే స్థితిగల వారం

★ **కన్య :** ఇటీవల మీరు గావించిన ఒకటి రెండు పనులు మీకు కావలసినంత ఆదాయం ప్రాప్తిస్తుంది రాజకీయ వాదులకు అనుకూల సమయం విరోధి వర్గాన్ని ఒక కంట కనిపెట్టి మసలుకొంటే వారం క్షేమకరం స్త్రీలకు వస్తు వాహన సేకరణకు, సొంత యిల్లు ఏర్పరచుకొనుటకు అవకాశం

★ **తుల :** కాదు, కూడదనుకొన్న పనినే చేపట్ట వలసి రావచ్చు, అనవసర వ్యయం సంభవం రాజకీయంగా మేలేదో సంభవం అయితే సులభంగా లభిస్తుందా? అతి కష్టం మీదనే సంభవం స్త్రీలకు : అనుకూలం, విస్తృత కార్యక్రమం

★ **వృశ్చికం :** వార గ్రహ స్థితి, మెరుగైన 'వారఫలం' ప్రసాదింపనున్నది కొందరు వాపీ, కూప, వన, నిక్షేపాదులందు మనస్సు లగ్నం చేయనున్నారు ప్రతిభావంతుల స్నేహం లభ్యమవుతుంది. ఎలాగో వృత్తి యందు ప్రగతి కనిపిస్తుంది. స్త్రీలకు : ఆదాయం లభించే అవకాశాలుంటాయి.

★ **ధనుస్సు :** దూర భారాలకు పోగలుగుతారు కొందరు. కొందరు ఊడిన అధికారం అతి కష్టం మీద చేజిక్కించుకొంటారు. దయా దాక్షిణ్యాలు అనర్హులపై చూప తగదు. అలాంటి పరిస్థితి ఏదో కనిపిస్తుంది. స్త్రీలకు : అనవసరంగా గొడవలు రావచ్చు, అధిక వ్యయం కనిపించవచ్చు.

★ **మకరం :** మాటల్లో, చేతల్లో, ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మేలు. రాజకీయంగా మేలు జరుగుతుంది. మీకు మహదాశ్రయం సమకూడుతుంది. ఇటీవల బాగా కలవరపడినారుగా! ఇక బెంగ లేదు. స్త్రీలకు : మహదాశ్రయం, ఆదాయం, అనుకూల వార్తాశ్రవణం.

★ **కుంభం :** మీరు వ్యాపారం చేస్తున్నారా? వారమంతా అనుకూలం వ్యవహారం ఏదయినా ఉన్నదా? అనుకూలమే వృత్తి యందు ప్రగతి ఆశించారా? మేలే, రాజకీయంగా కూడా మీ ఆశయం నెరవేరుతుంది ముందుకు సాగండి స్త్రీలకు : ఉద్యోగ రీత్యా అనుకూలం ఆదాయమున్నది

★ **మీనం :** గ్రహ గతిలో కొన్ని మార్పులు రానే వచ్చాయి అవి మీ రాశికి అనుకూలాలు, అంటే వారఫలం బాగా అనుకూలించే సమయం వృత్తియందు వికాసం, ధనాదాయం, గృహ నిర్మాణ కార్యక్రమం కొనసాగుట గ్రహింపదగిన అంశాలు. స్త్రీలకు : కొందరకు నూతన వాహన ప్రాప్తి, వృత్తి రీత్యా పెంపు, ఉత్తముల సాహచర్యం

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ఇతర డైలు అన్నీ కలిపి ఎంతమంది వాడుతారో అంతకంటే ఎంతో ఎక్కువ మంది తనంతట తానే వ్యాపించే గోద్రెజ్ హేర్ డైనే వాడుతారు.

ఇవిగో 3 మంచి కారణాలు:




రెండు నైసర్గిక రంగులలో లభ్యం—
బ్లాక్ మరియు డార్క్ బ్రౌన్

1 తనంతట తానే వ్యాపించే గోద్రెజ్ హేర్ డై మీ జుట్టుకు అందిస్తుంది నైసర్గిక రంగు, రూపం జుట్టును మృదువుగానూ, ఎలా కావలిస్తే అలా చక్కగా వుంచుకోడానికి దీనిలో కండిషనర్ కూడా వున్నది నిజానికి, వేసుకొన్నారని మీరు చెప్పితే తప్ప ఎవరికీ తెలియదు

2 ఇతర హేర్ డైలలాగా కాకుండా, తనంతట తానే వ్యాపించే గోద్రెజ్ హేర్ డైని సులభంగా, అనుకూలంగా వేసుకోవచ్చు అవును, జుట్టును షాంపూ చేసుకోవడం లాగే ఎంతో సులభం

3 తనంతట తానే వ్యాపించే గోద్రెజ్ హేర్ డై నాణ్యత సంబంధంగా మీరు నిశ్చింతగా వుండవచ్చు ఎందుకంటే, మీ జుట్టును, చర్మాన్ని సంరక్షించడానికి ఇది ప్రత్యేకంగా తయారు చేయబడినది పరిపూర్ణ రక్షణ— ఇదే గోద్రెజ్ వాగ్దానం

గోద్రెజ్® తనంతట తానే వ్యాపించే పర్మనెంట్ హేర్ డై.



CLARION/B/GS/50/244 TEL

కాలసూత్రం

కె.వి.యస్. వర్మ

రోజులు సాఫీగా సాగుతున్న కాలం అది మూడు పూటలూ తిండికి వెదుక్కోని మూరు మూల గ్రామం అది

అప్పుడు ఆ గ్రామం చెట్లూ, పుట్టలూ, పొదలూ డొంకలతో చిన్న అడవి మధ్య వున్నట్టుండేది అయినా, ఆ గ్రామంలో పంటలు పండే పొలాలున్నాయి జనాభా తక్కువ పూరి గుడిసెలు ఎక్కువ ఎటు చూసినా పచ్చదనమే అక్కడ ఆకలి వుండొచ్చుగానీ ఆకలి చిచ్చు వున్న జాడల్లేవు

ఆ గ్రామంలో పంచాయతీ బోర్డు లేదు అంచేత ఎన్నికలు లేవు అంచేతే కాట్లు కొట్లాటలూ తగాదాలూ లేవు అక్కడ భూస్వాము లున్నారు సన్నకారు రైతు లున్నారు కష్టించే కూలీ లున్నారు తోటి వాళ్ళకు సహాయపడే గుణంతో పాటు మంచి దగ్గర చెడ్డ వస్తే మట్టుపెట్టే గుణమూ వుంది వాళ్ళకు

చెట్లూ, పుట్టలూ, పొదలూ, డొంకలూ ఎక్కువగా వుండడం వల్ల ఆ వూళ్ళో పాములు ఎక్కువగా వుండేవి పాము లున్నంతగా పాముల వాళ్ళు లేరు ఆ వూళ్ళో పాముల వాళ్ళు లేని లోటును పాముల సింహాద్రి తీర్చేవాడు

పాముల సింహాద్రి ప్రతి సూర్యగ్రహణం రోజునా ఆ వూరి పక్కనే వున్న పెద్ద కాలువలో మునిగి, తర్వాత నీళ్ళల్లో నిలబడి తూర్పుకు తిరిగి నిష్ఠగా మంత్రాలు జపించేవాడు ఆ రోజున జపించే మంత్రాలకు బలమెక్కువని అతను నమ్మేవాడు గ్రహణం విడిచిన తర్వాత విడుపుస్నానం చేసి ఇంటికి వచ్చేవాడు తల శుభ్రంగా తుడుచుకుని, గిరిజాల జుట్టును వెనక్కు దులుపుకుని ముడి వేసుకునే వాడు అద్దం ముందు కూర్చుని తిరుచూర్ణం బొట్టు ముఖాన పెట్టుకునే వాడు

సింహాద్రి అజానుబాహువు వంటిమీద పంచె తప్ప ఇంకేమీ వుండేది కాదు పైవూరు వెళ్ళేటప్పుడు మాత్రం చొక్కా వేసుకునేవాడు తలకు పెద్ద పాగా చుట్టుకునే వాడు సింహాద్రి పాము మంత్రం వేస్తే పాము కాటు తిన్న వ్యక్తి తప్పకుండా బతుకుతాడని ఆ వూరి వాళ్ళకూ, చుట్టు పక్కల వూళ్ళ వాళ్ళకూ గొప్ప నమ్మకం అందుకే అతనంటే ఎంతో గౌరవం సింహాద్రి ఒక్క కాణీ కూడా తీసుకోకుండా మంత్రం వేసి, వనమూలికల రసాన్ని పట్టించి, ప్రాణం పోస్తాడని అందరూ అతన్ని దేవుడిలా చూస్తారు

సింహాద్రికి ఆరెకరాల పొలం వుంది ఒక కొడుకూ నలుగురు కూతుళ్ళూ వున్నారు ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేసేసి, సారే, చీరాపెట్టి, రాకాపోకా జరిపి, పురుళ్ళూ, పుణ్యాలూ జరపడంతో అతను కొంత అప్పుల పాలయ్యాడు తలమునకలుగా అప్పుల్లో వున్నప్పుడయినా సింహాద్రి తనవికాని తవ్వెడు గింజలు ముట్టేవాడు కాడు అన్నం తింటున్నా, నిద్ర పోతున్నా, గది లో వున్నా బాబూ, సివాద్రి బాబూ' అన్న కేక వినిపిస్తే చాలు, ఎలా వున్నవాడు అలా వచ్చేసేవాడు

ఒకనాడు కంచం ముందు కూర్చుని సింహాద్రి అన్నం కలపబోతున్నాడు బయట నుంచి సివాద్రి బాబూ అన్న కేక వినిపించింది లేవబోతుంటే భార్య అడ్డుకుంది

నిన్నల్లా ఉపవాసం చెయ్యి కడిగితే మళ్ళా అన్నం ముట్టవు తినేసి వెళ్ళు అందామె

రెండ్రోజులు అన్నం తినకపోతే నేను చావను రెండు నిటాలు ఆలస్యమైతే ఆ జీవుడు హరీమంటాడు' అంటూ సింహాద్రి చెయ్యి కడిగేసుకుని వెళ్ళేసరికి ఇంటి ఎత్తరుగుల నిండా జనం ఎడమ వైపు ఎత్తరుగు మీద కొండమ్మను పడుకోబెట్టారు కొండమ్మ కుడికాలి బొటన వేలుమీద పాము ముట్టింది అతని నోటంట నురగ వస్తోంది సింహాద్రి, జనాన్ని దూరంగా జరగమని చెప్పి, కొడుకు తాతాలును పిలిచాడు

తాతాలు పరుగు పరుగున వేపమండలు తెచ్చి, తండ్రి కిచ్చాడు తర్వాత, ఆదరాబాదరా లోపలికెళ్ళి, కల్వంలో వనమూలికలు వేసి నూరసాగాడు

సింహాద్రి కళ్ళు మూసుకుని, మంత్రం వేస్తూ, కొండమ్మ కుడికాలి బొటన వేలిమీద వేప మండలు విసురుతున్నాడు

కొండమ్మ భార్య వణికిపోతూ, ఏడుస్తూ సింహాద్రికి మాటి మాటికి దణ్ణంపెడుతోంది

బయం నేదు సాయిత్రీ సివాద్రి బాబు మంతరం యేత్తన్నాడు గందా కొండమ్మ లేచి తిరుగుతాడు సివాద్రి బాబు మంతరానికి తిరుగునేదు' అని కొండమ్మ భార్యకు కొందరు ధైర్యం చెబుతున్నారు

అలా ధైర్యం చెబుతున్నవాళ్ళ ఎరికలో ఒకే ఒక్కసారి సింహాద్రి మంత్రం పని చెయ్యలేదు

సూరడని ఆ వూరిలో ఓ మొండివాడు వుండేవాడు వాడెంత మొండివాడో అంత కోపిష్టి కూడా ఓ వెన్నెల రాత్రి సూరడు లొల్లాయి పదాలు పాడుకుంటూ పొలం నుంచి వస్తుంటే తాచుపాము కాటేసింది వెంటనే కోపంతో సూరడు దాని తోక పట్టుకుని, నేలకేసి కొట్టి చంపేయ బోయాడు అదేమో వాడికంటే కోపిష్టి ముండ సూరడి చెయ్యిని చుట్టేసి, టపటపా అయిదారు కాట్లేసేసింది దాంతో సూరడు రెచ్చిపోయి, దాని పడగని రెండో చేత్తో పట్టుకుని, నేలమీదేసి, కాలితో తొక్కి, కర్రతో చితకబాది చంపేసి, అప్పుడు వచ్చాడు సింహాద్రి దగ్గరకు సింహాద్రి మంత్రం వేయడం మొదలెట్టే టప్పటికే సూరడి ఒంటి నిండా విషం ఎక్కేసింది

కొండమ్మ నోరు బలవంతంగా తెరచి, వనమూలికల రసాన్ని పోశాడు సింహాద్రి కొండమ్మ గుటకేశాడు సింహాద్రి ఊపిరి పీల్చుకున్నాడు

ఇంక ఫర్లేదు' అన్నాడు సింహాద్రి 'కొండమ్మ భార్యకేసి చూసి

కొండమ్మ భార్య సింహాద్రికి ఎన్ని దణ్ణాలు పెట్టిందో!

నువ్వూ, నీ కుటుంబవూ ఎయ్యేళ్ళు సల్లగుండాల' అని ఆమెలా ఎంత మంది సింహాద్రి కుటుంబాన్ని దీవించారో!

అయినా ఏ ఒక్కరి దీవెనా ఫలించినట్టు లేదు

★ ★ ★ ★

ఆ వూరికి మట్టిరోడ్డు పోయి, కంకర రోడ్డు వచ్చాయి తెల్లదొరల పాలనపోయి, 'దేశానికి ఏదో స్వరాజ్యం వచ్చిందని అంతా అనుకున్నారు

ఆ గ్రామం జనాభా పెరిగింది పెరిగిన జనాభా కోసం సాగుభూమిని కూడా పెంచవలసి వచ్చింది ఊరు చుట్టూ వుండే చెట్లూ, చేమలూ, పుట్టలూ, పొదలూ చాలావరకూ నరికేశారు తొలగించేశారు ఇప్పుడావూరు దాదాపు బట్టబయల్లో వున్నట్టుంది

సింహాద్రి ఇప్పుడు పూర్వంలా నడవలేక పోతున్నాడు వయసు పైబడింది సింహాద్రి భార్య జబ్బుపడి చనిపోయింది చేసిన అప్పులకు వున్న కాస్త కొంప్రా లేకుండా పోయింది ఇల్లు మాత్రం మిగిలింది

తాతాలుకు నేర్పిన పాము మంత్రాలే సింహాద్రి కుటుంబానికి జీవనాధార మయ్యాయి మంత్రం వేసినందుకు తాతాలు డబ్బులు తీసుకోవడం మొదలు పెట్టాడు అలా డబ్బులు తీసుకోవడం సింహాద్రికి ఇష్టం లేకపోయినా, ఏం చేయలేక వూరకుండి పోయాడు కక్కుర్తి పడ్డా కడుపు నిండదురా అన్నా, తాతాలు వినిపించుకో లేదు

మైనేరు రాజుగారింట్లో ఓ రోజున గోధుమ తాచు కనిపించింది వాళ్ళింట్లోని పెద్దలూ, పిన్నలూ తెగ భయపడిపోయి, తాతాలుకు కబురు పంపారు. తాతాలు 'ఎందుకో" అనుకుంటూ వెళ్ళాడు

"తాతాలూ, చాలా పెద్ద పాముర్రా వంట గదిలోకి పోయింది అంతా హడలి చస్తున్నాం దాన్ని నువ్వు ఎలాగైనా పట్టుకోవాలిరా, మా కుల దైవం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి అంచేత ఆ పామును చంపకుండా పట్టుకో "

"మంత్రా లెయ్యడమే కానీ, పాముల్ని పట్టుకోవడం నాకు చేత కాదు బాబూ!'

అలాగంటే ఎలాగోయ్ నీ కష్టం వుంచుకోనులే అయిదు రూపాయ లిస్తాను

ఆ మాటతో తాతాలు మెత్తబడ్డాడు అయిదు రూపాయలతో రెండు రోజులపాటు ఇంటిల్లిపాదీ బోజనం చేయవచ్చు తాతాలు మొండిగా వంటింట్లో కెళ్లాడు చేతికి గోనె సంచి చుట్టుకున్నాడు తాతాలుకు లోపల్లోపల బయంగానే వుంది అయినా, పామును పట్టుకుంటే అయిదు రూపాయ లొస్తాయి, ఐదు తాతాలు చొరవగా పామును పట్టేసుకున్నాడు

అప్పటి నుంచీ తాతాలు మంత్రా లెయ్యడమే కాకుండా పాముల్ని పట్టుకోడం కూడా మొదలెట్టాడు అయినా, తిండికి తిప్పలు పడవలసిన పరిస్థితి తప్పడం లేదు

★ ★ ★ ★

ఇప్పుడా గ్రామం పూర్తిగా మారిపోయింది చెట్లూ, పుట్టలూ, పొదలూ బాగా తగ్గిపోవడంతో పాములూ తగ్గాయి పాము కాట్లూ తగ్గాయి తవ్వేసిన గరువులూ నరికేసిన చెట్లూ చేమల ప్రదేశాలు సాగుకు లాయికీ అయ్యాక భూస్వాముల పరమయ్యాయి పంచాయతీ బోర్డు వచ్చింది పంచాయతీ బోర్డులోనే కాకుండా కొంత మంది ఇళ్లల్లో కూడా రేడియోలు పలుకు తున్నాయి వీదుల్లోనూ, ఇళ్లల్లోనూ విద్యుద్దీపాలు వెలుగు తున్నాయి

తాతాలుకు కొడుకు, ఇద్దరు కూతుళ్లు కొడుక్కి తండ్రి పేరే పెట్టాడు మూడో కాన్పులో ప్రసూతి వాతానికి గురై తాతాలు బార్య రోగిష్టిది అయిపోయింది

సింహాద్రికి వున్న నాలుగు పళ్లూ వూడిపోయాయి కళ్లు సరిగా ఆనడం లేదు వినికిడి శక్తి మాత్రం ఏమీ తగ్గలేదు

కుటుంబ బారం అంతా తనపైనే పడడంతో తాతాలుకు అకాల వార్ధక్యం వచ్చేసింది తండ్రి, బార్యా బిడ్డల పోషణకోసం, రోగాలకు వైద్యం చేయించడం కోసం ఇంటిమీద అప్పు తేవడమూ ఖర్చయిపోవడమూ జరిగి పోయింది

బతుకును తలుచుకున్న కొద్దీ తాతాలుకు బయమేస్తోంది ఇంతమందినీ ఎలా పోషించాలో తెలీక మతిపోతోంది ఎప్పుడో కానీ పాము కాట్లు పడ్డ వాళ్లు రావడం లేదు.

అంతకు ముందు రోజు నుంచీ తాతాలు ఇంట్లో ఎవరూ తిండి తినలేదు తాతాలు సావిడి గుమ్మం మీద కూర్చుని వీదిలోకి చూస్తున్నాడు విసుగ్గానే కాకుండా ఆత్రుతగా కూడా చూస్తున్నాడు ఇంతలో మున్సబుగారి నౌకరు కంగారుగా వచ్చాడు

మున్సబుగోరు నిన్ను గమ్మున రమ్మన్నారు అన్నాడతను ఒగురుస్తూ

ఏటికత, నాతో ఏమవసరం వచ్చింది

ఆరింట్లోకి పాము వచ్చిందీ ధాన్యం పురిలోకి దూరి పోయిందట

అలాగా! నడు నేనిప్పుడే వస్తున్నాను

తాతాలు సంతోషంగా బయలు దేరాడు

మున్సబు గారింట్లో పొడవాటి తాచుపామును సునాయాసంగా పట్టుకున్నాడు మున్సబు యిచ్చిన డబ్బుతీసుకుని ఆ రోజుకు ఇంటిక సరిపడే వెచ్చాలు కొన్నాడు తాతాలు



మర్నాడు. సావిడి అరుగుమీద కూర్చుని కూనిరాగం తీస్తూ వీధిలోకి చూస్తున్నాడు తాతాలు అంతలో బతుకు వీపు తట్టడంతో కూనిరాగం ఆగిపోయింది మనసు బరువైపోయింది

ఎన్నాళ్లీ బతుకు? ఇల్లు పెదకాపు దగ్గర తనఖాలో వుంది వడ్డీ తెగ పెరిగి పోతోంది తీసుకున్న డబ్బు వడ్డీ కలిసి ఇంటి ఖరీదును మించిపోయింది అప్పు తీర్చే దారిలేదు రేపో మాపో అప్పిచ్చిన పెదకాపు ఇల్లు ఖాళీ చేయమని అనడం ఖాయం ఇప్పటిదాకా కడుపుకి లేకపోయినా తలదాచుకోడానికో ఇల్లయినా వుంది ఇదీపోతే ఎలా బతకాలి?

తాతాలు ఆలోచిస్తున్నాడు అతని చూపు మాత్రం వీధిమీదే వుంది దూరంగా పెదకాపుగారి మనిషి హడావుడిగా వస్తుండడాన్ని చూశాడు తాతాలు అతను దగ్గరికి వచ్చేక, ఏవిటన్నట్టు చూశాడు తాతాలు

పెదకాపు గారి పిడకల కొట్టంలోకి పాము వెళ్లింది దాన్ని పట్టుకోవాలి బేగిరా అని అతను వచ్చినంత హడావుడిగానూ వెనుతిరిగాడు

తాతాలు వెళ్లేటప్పటికి పెదకాపు ఇంట్లోని జనం భయం బయంగా ఇంటి చూరు దగ్గిర నిలబడి వున్నారు పెదకాపు చుట్ట కాలుస్తూ, పిడకల కొట్టం వంక చూస్తూ, దూరంగా నిలుచున్నాడు

ఇన్ని పిడకల్లో పాము ఎక్కడుందో? పిడకలన్నీ తియ్యాలంటే చాలా కష్టం ముందు కర్రతో పిడకల మధ్య ఖాళీలో పొడిచి చూద్దాం అనుకుని తాతాలు కర్ర పట్టుకుని ముందు కెళ్లాడు

ఒక చేతికి గోనె సంచి చుట్టుకుని, రెండో చేత పట్టుకున్న కర్రతో తాతాలు పిడకల మధ్య ఖాళీలో పొడవడం మొదలు పెట్టాడు

ఓ అరగంటకు పాము బుసకొడుతూ సర్రున బయటి కొచ్చింది జనం 'అమ్మో, అయ్ బాబోయ్ అంటూ వెనక్కు పరుగెత్తారు తాతాలు గబుక్కున గోనె సంచి చుట్టుకున్న చేత్తో పామును పట్టుకున్నాడు కర్ర అవసరం రాలేదు పెదకాపు, అతని కుటుంబ సభ్యులూ 'హమ్మయ్య అనుకున్నారు

తాతాలును బయట వుండమని చెప్పి, పెదకాపు తన గదిలోకి వెళ్లాడు తాతాలుకు డబ్బివ్వడమా, మానడమా అన్న ఆలోచనలో పడ్డాడు తాతాలు తన దగ్గర అప్పు తీసుకున్న మనిషాయె! ఆలోచన ఎంతకీ తెగడం లేదు

చేతిలో పాముతో తాతాలు పెదకాపు ఇంటి ముందు, వీధిలో నిలబడ్డాడు డబ్బులు కోసం ఎదురు చూస్తున్నాడు వీధిన పోతున్న జనం తాతాలు చేతిలోని పామును చూసి ఆగుతున్నారు అబ్బో, ఎంత పామో అని కొందరు ఆశ్చర్య పోతున్నారు

కాలసూత్రం

పెదకాపు ఇంటి వైపుగా వస్తూ, మూగిన జనాన్ని చూసి, మున్సబు ఆగాడు తాతాలు చేతిలోని పాము ను చూశాడు మళ్లీ జాగ్రత్తగా కళ్లు చిట్లిస్తూ చూశాడు

ఏరా తాతిగా, అది నిన్న మా ఇంట్లో పట్టిచ్చిన పామే కదూ ఇవేళ మళ్లీ వీళ్లింట్లో కెలా వచ్చింది? నిజం చెప్పు మా ఇంట్లో పట్టిన పామును పెదకాపు ఇంట్లో వదిలావు అవునా? నిన్నే, మాట్లాడవేం బెల్లం కొట్టిన రాయిలాగ అసలు నిన్నయినా ఈ పాము మా ఇంట్లో కొచ్చిందా? లేకపోతే నిన్నా నువ్వే వదిలావా? అన్నాడు మున్సబు గొంతు పెంచి గదమాయిస్తూ

తాతాలు ముఖం వెలవెలబోయింది ఒళ్ళంతా చెమటలు పట్టేశాయి గొంతు తడారిపోయింది బెదిరిపోయాడు వణికిపోయాడు

"అయ్యా! నేను చేసింది తప్పేనండి పొట్ట నింపుకోడానికి వేరేగతిలేక ఇలా చేశానండీ మా తాతల నాటి నుంచి పాము మంత్రాలు వేసి మేం బతకడం మీకు తెలుసుకదా బాబయ్యా! ఇప్పుడేటో పాములు తగ్గిపోయాయి పాము కాట్లు తగ్గిపోయాయి దాంతో ఒక్క పైసా రావడంలేదు నా కుటుంబాన్ని ఆకలితో మాడ్చలేక ఇలా చేశాను ఈ ఒక్క తప్పూ కాయండి ఇంకెప్పుడూ ఇలాటి పన్లు చేయను ఏదైనా పనిప్పించండి అయ్యల్లారా తాతాలు ఈ మాటలు అందామనుకున్నాడు కాని, నోరు పెగల్లేదు

తాతాలు మౌనం అక్కడున్నవాళ్ళకు మరీ కోపం తెప్పించింది అతన్నిచూసి ఎవరికీ జాలి కలగలేదు

ఇలాంటి బతుకు బతికేదానికన్నా సావటం నయం ఇదేం బతుకురా మోసం బతుకు

"సీ ఆ సివాద్రిబాబు కడుపున సెడబుట్టావురా దొంగ వెదవా ఆయన ఎంత నీతిగా, ఎంత గవురవంగా బతికేడు ఆయన బతికుండగానే ఆయన పరువు తీసే కొడుకు బయల్దేరాడు '

అమ్మ నా కొడుకు! ఈ దొదిలేసిన పాము ఇంట్లో ఎవరినన్నా కాటేస్తే ఆళ్లేమవుతారు? పేణాలతో సెలగాటమాడతావరా యదవనాయాలా

జనం తలో రకంగా తాతాలును తిట్టారు

'ఒరేయ్ నువ్వీ వూళ్లో వుంటే ఇంకా ఎన్ని మోసాలు చేస్తావో వెంటనే ఈ వూరొదిలిపో ఎలాగూ నీ యిల్లు పెదకాపు తనకాలో వుంది నువ్వెలాగూ ఆ అప్పు తీర్చలేవు రేపు తెల్లారేటప్పటికి ఈ పొలిమేరల్లో కన్పించకూడదు నీ తండ్రి మొగం చూసి నిన్ను వదిలేస్తున్నాం లేకపోతే నీ సంగతేటో ఇప్పుడి కిప్పుడే చూసేద్దుం ఏటంటావు పెదకాపూ అన్నాడు మున్సబు

పెదకాపు ఏటంటాడు? తన పని ఇంకొకరు చేస్తుంటే వద్దంటాడా?

తెల్లారేసరికి కాదు గాని, ఆ మర్నాడు తప్పించి, మూడోనాడు తాతాలు తన కుటుంబంతో ఆ వూరొదిలేశాడు

* * * * * * * * * *

తాత తండ్రుల కాలం నుంచీ కడుపులో చల్ల కదలకుండా తమ గడిపిన కాలం ఓ కలలా వుంది సింహాద్రికి ఇప్పుడు తమ బతుకులు మజిలీ బతుకులైపోయాయి

ఇలాంటి బతుకు బతకడ మెందుకు? బతక్క చేసేదేముంది? ఆయుస్సు వున్నంతకాలం మనిషి బతక్క తప్పదు కర్మ పరిపక్వం కానిదే మనిషికి విముక్తి లేదు ఏదీ మనిషి చేతిలో లేదు - ఓ వూరి చివరి సత్రంలో గోడకు చేరబడి పెద్దలు చెప్పిన సూక్తులు మననం చేసుకున్నాడు సింహాద్రి


తాతాలు, అతని భార్యా, ఇద్దరు కూతుళ్ళూ, బుల్లి సింహాద్రి పాముల బుట్టల్ని నెత్తిమీద పెట్టుకుని, నాగస్వరం బూరా ఊదుతూ ఇంటింటికీ తిరిగి అడుక్కుంటున్నారు, వాళ్ళ బుట్టల్లోనివి కోరలు పీకేసిన పాములు

తాతాలు, ఇద్దరు కూతుళ్ళూ ఒక జట్టుగా, బుల్లి సింహాద్రీ, అతని తల్లీ ఒక జట్టుగా వీధివీధికీ వెళ్లేవారు బుట్టమీది మూతతీయడం, బూర వూదుతూ బుట్టను కదపడం, పాము పడగెత్తి కదలడం–కాసేపు జనానికి వినోదం కలిగించి, వాళ్ళిచ్చింది పుచ్చుకోవడం, వచ్చిన దాంతో ఆకలి తీర్చుకోవడం, పాముల బయంలేకుండా వుంటుదని చెప్పి వనమూలికల్ని పావలా, అర్ధకీ అమ్మడం ఒక్కో ఊళ్లో నాలుగైదురోజుల మకాం తర్వాత మరో ఊరు

కొన్నాళ్ళకు పాములాట కూడా జనానికి థ్రిల్ కలిగించడం లేదు తాతాలు కుటుంబ పరిస్థితి మరీ దుర్భరమై పోయింది ఒక పూట తిండికే కనాకష్టమై పోతోంది పల్లే, పట్నమూ కాని ఉరిలో తాతాలు కుటుంబం రెండురోజులుగా తిరిగి తిరిగి వట్టి చేతులతో సత్రం దగ్గరికి తిరిగొచ్చింది

తన కుటుంబం ఆకలి తీర్చలేకపోయినందుకు తాతాలు బాధపడిపోయాడు అతనికి తిక్కతిక్కగా వుంది బతుకుమీదవిరక్తి పెరిగిపోయింది

సత్రంలో దిగులుగా కూర్చున్న తాతాలుకీ ఆకలే



అతని బార్యా బిడ్డలకీ ఆకలే సింహాద్రికీ ఆకలే వాళ్ళ పక్కనేవున్న బుట్టలోని పాములకీ ఆకలే ఆకలి వాళ్ళందర్నీ అవురావురుమని కాల్చేస్తోంది

వాళ్ళకు బతుకుమీద అసహ్యం తోటి మనుషుల మీధ అసహ్యం తమ పుట్టుకలమీద అసహ్యం

బుల్లి సింహాద్రిని ఒళ్ళో కూర్చోబెట్టుకుని, గోడకు జేరబడి కళ్ళు మూసుకున్న సింహాద్రి మాత్రం ఎవర్నీ అసహ్యించుకోవడంలేదు ఉపవాసాలు అలవాటు కావడంవల్ల కావచ్చు తరతరాల వేదాంతం మత్తులో తల దాచుకోవడంవల్ల కావచ్చు

ఆకలి నీరసంతో కునికిపాట్లుపడుతున్న బుల్లి సింహాద్రి తల నిమురుతూ కలికాలం అనుకున్నాడు సింహాద్రి అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

తాతాలు ఆ రోజంతా ఆలోచించాడు ఎట్టకేలకు అతని ఆలోచన తెగింది మెత్తగా అడిగితే ఒక్కడూ ఒక్క పైసా రాల్చడని నిశ్చయించుకున్నాడు ఓ నిశ్చయానికి వచ్చేక, తాతాలు నిద్రలోకి జారిపోయాడు

బాగా ఎండెక్కిన తర్వాత లేచాడు తాతాలు నిద్ర లేచేటప్పటికి మళ్ళీ కడుపు కణకణలాడింది దిగులుగా, నీరసంగా కూర్చున్న బార్యా బిడ్డల్ని చూశాడు వాళ్ళను పిలిచాడు వాళ్ళు లేచి నెత్తిన బుట్టలు పెట్టుకోబోతుంటే,

బుట్టలొద్దు పాముల్ని చేత్తో పట్టుకుని నాతో రండి అని, తనో పొడవాటి పామును చేత్తో పట్టుకుని వూరివైపు నడిచాడు

అతని వెంట అతని కుటుంబమూ అలాగే నడిచింది ఊరిలో కెళ్ళాక తామేం చెయ్యాలో తాతాలు వివరించాడు

వాళ్ళు ఆ వూరి నడిరోడ్డు మీదకు వచ్చారు వీదికి అటూ ఇటూ దుకాణాలు, తినుబండారాల వాసనలతో హోటళ్ళు రకరకాల వస్తువులతో విద్యుద్దీపాల కాంతిలో మెరిసిపోతూ షాపులు

తాతాలు, అతని భార్యా బిడ్డల చేతుల్లో పాములు, నల్లగా నిగనిగలాడుతూ పాములు గోదుమ రంగులో మెరుస్తూ బంగారంతో చేసినట్టు పాములు

ఒక్కసారిగా పర్వతాలు పేలినట్టు, భూకంపం వచ్చినట్టు చప్పుడు, వాళ్ళు అరుస్తున్నారు కేకలు పెడుతున్నారు, పొలికేకలు పిచ్చి పిచ్చిగా, వెర్రి వెర్రిగా, తిక్కతిక్కగా ఎగురుతున్నారు కసిగా కసికసిగా కసకసా పాముల్ని కొరుకుతున్నారు రక్తాన్ని మనుషుల ముందు వూసేస్తూ, విషపు కళ్ళతో చూస్తూ బాబూ ఆకలి, అమ్మా ఆకలి అంటూ యాహోయాహో అని దీనంగా కాదు బీకరంగా, వికృతంగా అరుస్తున్నారు

ఆ భీభత్సాన్ని చూడలేక, బయంతో, జుగుప్సతో జేబులో ఏ నాణెం దొరికితే అది, షాపుల గళ్ళా పెట్టెల్లో నుంచి చేతి కొచ్చిన నాణెం, చిల్లర లేకపోతే చేతికందిన రూపాయి నోటు పాముల వాళ్ళ గిన్నెల్లోకి విసిరేస్తున్నారు

ఇ·వేమన·పద్యాలు



మాయలోనె పుట్టి మాయలోనె పెరిగి
మాయ దెలియలేని మనుజుడేల
మాయ దెలియునతడే మహిలోన దేవుండు
విశ్వదాభిరామ వినురవేమ.

పొండిరాబాబూ, ఇక్కణ్నుంచి వెళ్ళిపొండిరా, వెళ్ళిపొండి

ఎంత త్వరగా వాళ్ళక్కడ నుంచి వెళ్ళిపోతే అంత బావుండు అనుకుంటున్నారు జనం

తాతాలు ఆనందానికి అవదుల్లేవు చాలా రోజుల తర్వాత తాతాలు కుటుంబం తృప్తిగా బోం చేసింది

మర్నాడు ఉదయం లేవగానే తాతాలుకు ఈ రోజెలా గడుస్తుందనే బయం కలగలేదు ధైర్యంగా తన కుటుంబంతో వూళ్ళోకి బయల్దేరాడు

చేత పాముల్ని పట్టుకుని జనాన్ని జడిపించి, డబ్బులు సంపాదించడానికి వెళుతున్న తన కుటుంబం సింహాద్రికి మసకమసగ్గా కనిపించింది

పాముల బయం లేకుండా ప్రజల్ని కాపాడిన తన కుటుంబం, పాముల్ని చూపి ప్రజల్ని బయపెట్టి బతకాల్సి వచ్చినందుకు సింహాద్రి విలవిలలాడిపోయాడు

కొంత సేపటికి మనసును అదుపులో పెట్టుకుని, యుగధర్మం మారినప్పుడు అందుకు అనుగుణంగా మనిషీ మారక గత్యంతరం లేదేమో అనుకుంటూ నిట్టూర్చాడు సింహాద్రి ⌋

పాఠకుల శీర్షిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

"నన్నెందుకు కనాలి?

ఆ అమ్మాయి పేరు విజయ- పదమూడు సంవత్సరాలు వుంటాయ్ మా షాప్‌లో సేల్స్ గరల్‌గా వుంటుంది చలాకీగా హుషారుగా వుండి కస్టమర్స్‌ని బాగా - ఆహ్వానిస్తుంది- వాళ్ళు ఖచ్చితంగా కొనేలా వ్యవహరిస్తుంది ఆ అమ్మాయిని చూస్తుంటే నాకు చాలా ముచ్చటేస్తుంది- అందుకే - చెప్పిన దానికన్నా ఎక్కువ జీతం ఇస్తుంటాను ఒకరోజు అవునమ్మాయ్ విజయా! జీతం తీసుకెళ్ళి ఏం చేస్తుంటావ్? గుడ్డలు కూడా ఎక్కువ కొన్నట్టు కనిపించవు- దాస్తున్నావా? అని అడిగాను

లేదన్నా- మా సంసారానికి సరిపోతుంది మాకు నాన్న లేడు నలుగురు ఆడపిల్లలు + ఇద్దరు అబ్బాయిలు మా అమ్మకు తలా ఒక పని చేసి బ్రతుకుతున్నాం- నేను ఆఖరు దాన్ని మా నాన్న మొండి తనం, మూర్ఖత్వం వలన ఇంతమందిని కన్నాడు నేను మూడో దానిగా ఈ భూమి



మీదకు వచ్చే ముందు - మా నానమ్మ - మా అమ్మకు - మా నాన్నకు చెప్పటం స్పష్టంగా విన్నాను మా అమ్మ కడుపు లోంచి!

వద్దురా శేఖరం- ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఒక పిల్లాడు వున్నారు చాలా - నువ్వా పెద్ద జీతగాడివి కాదు ఆ కోలపల్లి కాంప్లెక్స్‌లో జీతగాడివే కానీ- పార్టనర్‌వి కాదు కదా ఎంతిస్తారు వాళ్ళు జీతం అయిదొందలు ఇంకా పిల్లలు పుట్టు కొస్తే - ఎలా సాకగలననుకున్నావ్‌రా - నా మాట విను వున్నంతలో వీళ్ళకు తృప్తిగా జరుపు అంటూ మా నాన్నమ్మ బ్రతిమలాడ సాగింది

కనేది - నేను - సాకేది నేను మీ కెందుకు మధ్యలో ఛీ ఛీ- పిల్లల్ని కనే విషయంలో కూడా అందరూ సలహాలు చెప్పేవాళ్ళు - పాడు బ్రతుకు - పాడు జన్మ - అమ్మా- వాళ్ళని ఎలా సాకాలో నాకు బాగా తెల్సు - వాళ్ళు తిండి లేక వస్తారంటావా- ఆ పాపం నాకే చుట్టుకుంటుంది మీ మీద పడి తిండికోసం పీడిస్తామని భయపడకు- గుప్పెడు మెతుకుల కోసం కూడా మీ ఇంటి గడప తొక్కను నా బిడ్డల్ని నేను సాక్కోగలను--" అంటూ ఆ కన్న తల్లి కడుపు తీపి మీద దెబ్బ కొట్టాడు

నేను మా అమ్మ గర్భంలోంచి కేకలు పెడుతున్నాను మా నాన్నమ్మ మాటల వల్ల బయటి పరిస్థితి మా నాన్న సంపాదన అర్థం అయ్యింది "నాన్నా వద్దు - నన్ను కనవద్దు - వున్నంతలో మిగతా వాళ్ళని తృప్తి పరచు- మమ్మల్ని అనాథల్ని చెయ్యకు నాన్నా నన్ను కనవద్దు నాకు - భూమి మీదకు రావాలని లేదు ఆకలి దృక్కులతో హీనంగా, దైన్యంగా బ్రతికే అవకాశం మాకు కల్పించకు నాన్నా అంటూ ఎలుగెత్తి కోటి గొంతులతో అరిచాను నా మొర ఆలకించ బడలేదు నా తర్వాత మరో ముగ్గురు పుట్టుకొచ్చారు- మా అమ్మ నీళ్లోసు కున్న, ప్రతిసారీ మా ఇంట్లో పెద్ద గొడవ ఆఖరు బిడ్డని మా అమ్మ కన్నది - నాలుగో రోజు మా నాన్న లారీ ఏక్సిడెంట్‌లో చనిపోయాడు అప్పట్నుండి మేమిలా బ్రతుకుతున్నాం తిండికి, గుడ్డకి ముఖం వాచి ఇలా --- ఇలా "

ఆ అమ్మాయి కళ్ళు ధారా పాతంగా వర్షిస్తున్నాయ్ - తుడిచే సాహసం చేయలేదు ఓదార్చాను క్షణంలో మామూలు మనిషి అయ్యింది అది వర్కింగ్ అవర్ కాదు కాబట్టి ఎవ్వరూ వినలేదు లేకపోతే ఇదేదో తమాషా కథలా వుందని అందరూ చెవులు రిక్కించేవారు కాబట్టి తండ్రులూ - మీ పిల్లల భవిష్యత్తును కాస్త అయినా ఊహించి - నిర్ణయించండి అప్పుడే మీ సంసారానికి శాంతి - సౌఖ్యం!

—కోలపల్లి ఈశ్వరరావు,
నెల్లూరు

* * *

నన్ను చంపెయ్యమ్మా

"అమ్మా! అమ్మా! ఎందుకమ్మా అంత ఆనందంగా ఉన్నావు నేను ఆడపిల్ల నమ్మా అందరూ ఆడపిల్ల అని బాధ పడుతూవుంటే నువ్వేమో అలా సంతోషంగా ఉన్నా వెందుకమ్మా ఓహో నాకన్నా ముందు నీకు అందరూ మగ పిల్లలనా కానీ వద్దమ్మా నాకీ ఆడజన్మ ఎత్తాలని లేదమ్మా"

యీ మాటలు విన్న ఆ తల్లి ఉలిక్కి పడి చిన్నగా తన గర్భాన్ని తడుము కుంటూ "ఎందుకమ్మా అంత బాధ నేను నిన్ను కంటికి రెప్పలా కాపాడుకుంటాను మనకు దేనికీ కొదవ లేదమ్మా! ముగ్గు రన్నలు నీకు నీ కంటినించి నీటి చుక్క రానీయకుండా పెంచుతామమ్మా" అంది ఆ తల్లి

"లేదు లేదు నేను యీ భూమ్మీద తిరిగి ఆడదానిగా జన్మించకూడదు చాలమ్మా ఒక జన్మలో అనుభవించం దంతాను "

"ఏంటయ్యింది తల్లీ! నీ బాధ నాకు తెలియచెయ్యమ్మా?"

"క్రితం జన్మలో నేను ఒక కోటీశ్వరుని యింట గారాల పట్టిని చదువుల సరస్వతిని కాలు క్రింద మోపి ఎరుగను



నా తండ్రి నన్నొక వరునికి యిచ్చి చాలా ఘనంగా వివాహం జరిపించేడు మా సంసారం ఒక పచ్చని పంటగా ఉండేది ఒకనాడు ఎంతో ఆనందంగా కారులో ప్రక్క ఊరునించి వస్తూవుంటే ఒక నిర్మానుష్య ప్రదేశంలో కారాపి 10 మంది దుండగులు నా భర్తను చంపి నా నగలు వలుచుకుని డబ్బు కాజేసి మానభంగం చేసి నన్ను అక్కడికక్కడే చంపేసేరమ్మా మరి నాకు ఆడజన్మ ఎత్తాలని లేదమ్మా నీకే మనసుంటే నన్ను చంపెయ్యమ్మా నన్ను మాత్రం బతికించకు యింకో జన్మంటూ ఉంటే బురదలో పురుగుగానయినా జన్మించాలి కానీ ఆడదానిగా జన్మను యియ్యవద్దని ప్రార్థిస్తానమ్మా ప్లీజ్! నన్ను చంపెయ్యమ్మా"

కళ్ళు తుడుచుకుంటూ ఆ తల్లి ప్రక్కమీంచి క్రిందకు దిగింది బరువెక్కిన హృదయంతో

-టి. విజయా కామేష్,
బిలాస్‌పూర్ (ఎం పి.) ☐

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

కథ వ్యాసం రాసిన వారి పేరు ____________________

____

పూర్తి చిరునామా ____________________

పిన్ కోడ్ ____________________

చరిత్రను చెప్పే మందసోర్



పరమశివుని ప్రతిమ

ఈ సువిశాలమైన భారతావనిలో ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క ప్రత్యేకమైన చరిత్ర వుంది. ఆయా ప్రాంతాలలో పరిశోధనలు జరిపితే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి అపురూపమైన పురావస్తు సంపద లభ్యమవుతుంది అయితే, ఎన్నో కారణాల వల్ల ఈనాడు మన పురాతన సంస్కృతి, వారసత్వ సంపద అంతరించి పోతున్నాయి

నేటి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మాళ్వాలో వాయువ్య దిశగా మందసోర్ పట్టణం వుంది మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని నగరమయిన భోపాల్ నుంచి ఉజ్జయినీ మీదుగా మందసోర్ ట్రయిన్‌లో చేరుకోవచ్చు చరిత్ర ప్రసిద్ధి గాంచిన మందసోర్ పవిత్ర యాత్రా స్థలంగా, పుణ్యక్షేత్రంగా కూడా ప్రసిద్ధికెక్కింది ఇక్కడ గల పశుపతినాథాలయం సందర్శనకు ప్రతి రోజూ యాత్రీకులు అధిక సంఖ్యలో వస్తుంటారు.

మందసోర్ అసలు పేరు దశపురం. దశపురమే కాలక్రమేణా మందసోర్ అయినట్లు ఇక్కడ లభ్యమైన శిలా శాసనాలనుబట్టి తెలుస్తున్నది.

క్రీస్తు శకం 6వ శతాబ్దంలో యశోధర్ముడు అనే రాజు మందసోర్‌ను రాజధానిగా చేసుకుని పెద్ద రాజ్యాన్ని స్థాపించడంతో చరిత్రలో మందసోర్ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నది. యశోధర్ముని తర్వాత మందసోర్ చారిత్రక వివరాలు తెలియరావడం లేదు. ప్రస్తుతం కొండ మీద శిథిలావస్థలో కనిపించే దుర్గాన్ని అల్లాఉద్దీన్‌ఖిల్జీ నిర్మించినట్లు చరిత్రకారులు పేర్కొంటారు.

మందసోర్‌లో సందర్శకులను విశేషంగా ఆకర్షించేది - 1 గుప్తయుగం నాటి శిల్పాలు. 2 యశోధర్ముని విజయ స్తంభాలు.


గుప్తయుగంనాటి శిల్పాలు


గుప్తరాజుల కాలంలో అంటే క్రీస్తుశకం 4, 5శతాబ్దాలలో అపురూపమయిన శిల్పకళా సంపదతో అనేక సుందర దేవాలయాలు మందసోర్‌లో నిర్మించడం జరిగింది. అయితే ఇవన్నీ పాశవిక ప్రవృత్తి కలిగిన మతోన్మాదుల దుశ్చర్యలకో, ప్రకృతి శాపానికో బలి అయిపోయాయి. ఆ విధంగా విధ్వంసమై పోయినదేవాలయాలలోని ముక్కలై పోయిన స్తంభాలను, శిల్పకళా ఖండాలను తెచ్చి పురావస్తు శాఖవారు మందసోర్ కోటలోని కలెక్టర్ కార్యాలయం ముందు ప్రదర్శనార్థం వుంచారు. ఆరుబయట ప్రదేశంలో పడివున్న ఆ కళాఖండాలు సూర్య కిరణాలు తాకి, చంద్రకాంతి సోకి పులకించి పోతున్నాయి. ఈ అపురూపమైన కళాఖండాలలో పరమశివుని ప్రతిమ, శిల్పాలంకృతమైన విరిగిపోయిన తోరణ స్తంభం ముఖ్యమైనవి లావణ్యముట్టిపడే ఈ శిల్పాలు గుప్తయుగం నాటి శిల్పుల పనితనానికి పరాకాష్ఠ

యశోధర్ముని విజయస్తంభాలు

మందసోర్‌కి అయిదు కిలో మీటర్ల దూరంలో 'సోందిని' అనే కుగ్రామం వుంది ఈ గ్రామ సమీపంలో గల ఒక పంట పొలంలో రెండు పెద్ద ఏకశిలా స్తంభాలు బయల్పడ్డాయి పురావస్తు శాఖవారు వాటిని అక్కడే సమీపంలో ఒక ఎత్తైన వేదిక నిర్మించి దానిమీద భద్రపరిచారు ఒక్కొక్క స్తంభం వ్యాసం 3 అడుగుల 6 అంగుళాలు కాగా, పొడవు 40 అడుగులు కలిగి వున్నాయి. వీటి బరువు

పశుపతినాథ ఆలయం





యశోధర్ముని విజయస్తంభాలు

200 టన్నులు. నునుపుగా నిగనిగలాడుతుండడం ఈ స్తంభాల ప్రత్యేకత. మందసోర్‌కు 200 కిలో మీటర్ల దూరంలోపు ఇలాటి స్తంభాలు లభ్యం కావు ఆధునిక వాహన, రవాణా సదుపాయాలు లేని ఆ రోజుల్లో ఈ స్తంభాలను ఇంత దూరం ఎలా తీసుకు రాగలిగారో ఆశ్చర్యకరమయిన విషయం

ఈ స్తంభాలపై యశోధర్ముని దిగ్విజయ యాత్రలు సంస్కృతంలో వర్ణించబడ్డాయి యశోధర్ముడు మొదట గుప్తరాజులకు సామంతునిగ వుండేవాడు తర్వాత, గుప్త చక్రవర్తుల బలహీనతను అదనుగా తీసికొని వారి అధికారాన్ని ధిక్కరించి స్వతంత్రుడై, హూణులను మధ్య భారతం నుంచి తరిమి వేసి సువిశాలమైన సామ్రాజ్యాన్ని స్థాపించాడు యశోధర్ముడు హూణులపై సాధించిన విజయానికి చిహ్నంగా ఈ స్తంభ శాసనాలు ప్రతిష్ఠించినట్లు పండితులు భావిస్తున్నారు. ఈ శాసనాల ప్రకారం క్రీస్తుశకం 532.

ఇటీవల విక్రమ్ విశ్వవిద్యాలయానికి (ఉజ్జయిని) చెందిన పురావస్తు విభాగం వారు మందసోర్‌లోని కోట సమీపంలో గల ఎత్తైన మట్టి దిబ్బపై త్రవ్వకాలు నిర్వహించగా తామ్ర శిలాయుగం నాటి కుండ పెంకులు, మౌర్యయుగం నాటి మట్టి పాత్రలు లభించాయి. ఇంకా ఇక్కడ అధిక ప్రమాణ ఉత్పాతనం జరిపితే అనేక ఆసక్తికరమయిన విషయాలు వెలుగులోకి రాగలవని, అయితే నిధుల కొరతవల్ల ఆ పని ఇప్పుడు సాధ్యంకాదని త్రవ్వకాలు నిర్వహిస్తున్న పురావస్తు శాఖాధికారి అయిన డాక్టర్ వాకంకర్ ఈ రచయితతో అన్నారు.

వ్యాసం; ఫోటోలు :
వరికూటి వెంకటసుబ్బారెడ్డి

సీరియల్

ప్రత్యూష పవనాలు

డా. భవానీ కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

ఇన్నాళ్ళు కొడుకు అలా పాడై పోవడానికి కారణం తల్లి గారాబం చెయ్యడమే అని భావిస్తున్నారు ఆయన కానీ ఈ రోజు కొడుకు నోటి నుంచి ఒక్కొక్క నగ్నసత్యం బయట పడుతూంటే తనెంత మూర్ఖుడో అర్థమవసాగింది ఆయనకి

కొడుకు కోడళ్ళ ఏకాంతానికి భంగంకలిగించె తల్లీ ఒక తల్లేనా? డబ్బిచ్చి చేతులారా కొడుకుని చెడుదారి పట్టించి, అతని బలహీనతల్ని ఆసరాగా చేసుకుని తన కక్ష తీర్చుకునే తల్లి ఒక తల్లేనా? భార్యని నరికి వేసి, కాకులకీ గద్దలకీ వెయ్యాలనిపించింది

వేణు తండ్రి దగ్గరగా వచ్చి తల దించుకుని నాన్నా? నావల్ల నిజంగా చాలా పెద్ద పొరపాటు జరిగింది కానీ, అది నా ప్రమేయం లేకుండానే నాకు తెలియకుండానే జరిగి పోయింది మాలతిని ఒక్కసారి చూడనివ్వండి నాన్నా ఆమెకి క్షమార్పణలు చెప్పుకుని మీ ఎవ్వరికీ కనిపించకుండా వెళ్ళి పోతాను అన్ని దురలవాట్లు మానుకుని మీ కొడుకు నని గర్వంగా చెప్పుకో గలిగినప్పుడే భర్తగా మాలతి ముందు ధైర్యంగా తలెత్తుకుని నిలబడ గలిగే అర్హత సంపాదించుకున్న తరువాతనే మళ్ళీ తిరిగి వస్తాను అన్నాడు పశ్చాత్తాపం నిండిన గొంతుతో

మావయ్యా' ప్లీజ్' ఆయన్ని లోపలికి రానివ్వండి" లోపల నుంచి మాలతి గొంతువినిపించి మారుతీరావు గారితో పాటు వేణు కూడా లోపలికి నడిచాడు

అమ్మా– మాలతీ' ఇప్పుడెలా ఉందమ్మా ఒంట్లో' అడిగారు మారుతీరావు గారు గద్గదస్వరంతో

'ఫరవాలేదు మావయ్యా కాస్త అలసట అంతే ప్రొద్దుటికి పూర్తిగా నయమై పోతుంది '

మాలా' నన్ను క్షమించు నాకు తెలియకుండానే నావల్ల చాలా పెద్ద పొరపాటు జరిగి పోయింది మాలతి అరచేతిలో ముఖం దాచుకుని భోరుమన్నాడు వేణు

మారుతీరావుగారు ఉత్తరీయంతో కళ్ళు ఒత్తుకుంటూ మౌనంగా బయటికి నడిచారు

నాకు తెలుసు మీ తప్పేమి లేదని కాకపోతే మీరు అంతలా తాగడం ఇన్ని అనర్థాలకి కారణం అయింది వ్యసనం మనిషిలోని మానవత్వాన్ని చంపేసి రాక్షసుడిగా మారుస్తుంది అలా మితిమీరి తాగడం వల్లనే అత్తయ్య గారు చెప్పిన వన్నీ నమ్మేసి, మీరు ప్రాణసమానంగా భావించే భార్యని గొడ్డుని బాదినట్లు బాది చావకుండా బ్రతక్కుండా అన్న స్థితిలో పడేశారు అదే మీరు ఆ సమయంలో తాగకుండా ఉన్నట్లు అయితే నా ఒంటి మీద ఈగవాలినా సహించగలిగేవారా? మీరు మొదటి రాత్రే నాకు చెప్పారు నాలో ఉన్న కొన్ని బలహీనతల్ని నువ్వు క్షమించ గలిగితే నిన్నేవిధంగానూ కష్ట పెట్టనని అవేమిటో చెప్పమంటే అనుభవ పూర్వకంగా నువ్వే గ్రహిస్తావులే అని కూడా అన్నారు ఆ బలహీనతల్లో ఇదొకటన్నమాట ఇంకా మీలో ఏఏ బలహీనత లున్నాయో అనుబవ పూర్వకంగా పూర్తిగా తెలుసుకున్నాక కలిసి కాపురం చెయ్యడమో, లేక, బ్రతికి ఉన్నంత కాలం ఒకరికంట ఒకరు పడకుండా జీవచ్ఛవాల్లా బ్రతకడమో నేనే నిర్ణయిస్తాను అనవసరంగా నన్నేదో చేసేశాననే ఫీలింగు పక్కకి నెట్టేసి మామూలుగా ఉండడానికి ప్రయత్నించండి అతని కళ్ళు తుడిచి, జుట్టులోకి వేళ్ళు దూర్చి ప్రేమగా తల నిమిరింది

మావయ్య నన్ను కోరి తన కోడలుగా చేసుకుని తన యింటి మహాలక్ష్మి నని మురిసి పోతున్నారు మహాలక్ష్మినే అవుతానో, మహమ్మారినే అవుతానో ఎవరికి తెలుసు? అసలు

బయటి నుంచి వారి మాటలు వింటున్న మారుతీరావు గారు రెండంగల్లో లోపలికి నడిచి అమ్మా' అలా అనకమ్మా, నువ్వు మాయింటి మహాలక్ష్మివే నీ మనసు చాలా మంచిది నీ చూపుల్లో, మాటల్లో, చేతల్లో నీ శరీరంలోని అణువణువులో లక్ష్మీ కళ ఉట్టిపడుతోందమ్మా అందుకేనమ్మా, నిన్నంతగా బ్రతిమాలి నాయింటి కోడల్ని చేసుకున్నాను

నా కొడుకు జీవితాన్ని ఒక దారికి తెచ్చి, మా వంశాన్ని పదిళ్ళ మొదలు అయ్యేలా చేస్తావనే పూర్తి నమ్మకం నాకు ఉందమ్మా అన్నారు

మాలతి నిర్లిప్తంగా నవ్వి, నమ్మకాలు జీవిత గతుల్ని మార్చవు మావయ్యా మనుషుల మనసుల్లో పేరుకు పోయిన ఈర్ష్య, ద్వేషాల్ని, స్వార్థాన్ని, బలహీనతల్ని ఆర్థిక స్థితి గతుల్నీ దేన్నీ మార్చవు మావయ్యా అంటూ పక్కకి ఒత్తిగిల బోయి, ఒళ్ళంతా పచ్చి పుండులా ఉండడంతో సాధ్యం కాక పళ్ళు బిగించి కళ్ళు మూసుకుని ఊపిరి బిగపట్టిందొక్క క్షణం

మూసిన కళ్ళల్లో ఊరిన నీటి బిందువులు కొలుకుల్లోకి చేరి ఆ లైటు వెలుతురుల్లో తళుక్కున మెరిశాయి

మాలా' లేవతియ్యనా? అడిగాడు వేణు

వద్దులెండి లేవగలిగేటట్లు లేదు నా పని కాసేపాగి చూద్దాం లెండి

'నువ్వు లేచేదేమిటమ్మా పడుకోవడం బాధగా ఉంటే చెప్పు దిండుకి జార్లబడి కూర్చునేలా ఎత్తి నీకేమి బాధ కలక్కుండా కూర్చో బెడతాను అలా బయటికి గానీ వెళ్ళాలంటే చెప్పు నేనో, వేణో తీసికెడతాము నా దగ్గర నువ్వేమీ సిగ్గు పడక్కర లేదమ్మా మావగారిని కాదు, మీ నాన్న ననుకో' అన్నారు

జరిగిన కథ –11 · ప్రకాశరావు కూతురు మాలతి అణకువకు ముచ్చట పడిన మారుతీరావు ఆమెను తన కోడలుగా చేసుకునే ఉద్దేశ్యం ప్రకటిస్తాడు వేణుగోపాల్ ముందు అంగీకరించనప్పటికీ మాలతి ఫోటో చూసిన తర్వాత పెళ్ళికి ఇష్టపడతాడు పెళ్ళి జరుగుతుంది మాలతి అత్త, ఆడబిడ్డల కోపాన్ని, వ్యతిరేకతను ఎదుర్కొంటుంది మాలతికి వ్యతిరేకంగా వేణుగోపాల్‌కు పురెక్కించి అత్త మాలతిని కొట్టిస్తుంది తాగిన మైకం దిగిపోయి పరిస్థితి అర్థమయ్యాక వేణుగోపాల్ తల్లి మీద తిరగబడతాడు

మారుతీరావుగారు


అదే అలా బాత్ రూమ్ దాకా వెళ్ళి వద్దామని నసిగింది మాలతి

ఒరే వేణూ! అమ్మాయిని జాగ్రత్తగా తీసి కెళ్ళి తీసుకురారా అన్నారు

వేణు మాలతిని అపురూపంగా ఎత్తుకుని బాత్ రూములోకి తీసి కెళ్ళి దింపి తను బయటికి వచ్చి తలుపు మూసి పక్కన నిలబడ్డాడు

ఆమె పిలవగానే లోపలికెళ్ళి ఆమెను రెండు చేతుల మీదపైకెత్తుకుని సారీ వెరివెరీ సారీ! నా మూలంగానే కదూ నీకీ అవస్థ అంటూ కళ్ళ మీద ముద్దు పెట్టుకున్నాడు

అవస్థేం ఉంది హాయిగా బాత్ రూమ్ కి వెళ్ళడానికి కూడా మీ చంక ఎక్కి



ప్రత్యూష పవనాలు

తిరుగుతున్నాను ఇలాంటి అదృష్టం ఇంకెప్పుడొస్తుంది కనుక' అంటూ నవ్వి, అయినా కాస్త నాలుగు అడుగులు వెయ్యగల నన్పట్టే అనిపిస్తోంది దింపండి చూద్దాం దిగబోతూంటే, మరింత గట్టిగా పట్టుకుని 'నథింగ్ డూయింగ్ తీసికెళ్ళి దిండుకి అనుకుని కూర్చో బెట్టాడు

మారుతీరావుగారు థర్మా మీటరు తీసి టెంపరేచరు చూశారు 102 డిగ్రీలుంది అపూట వేసుకోవాల్సిన టాబ్‌లెట్లు, మంచినీళ్ళు తీసుకొచ్చి ఇచ్చారు మాలతి మాత్రలు మింగి నీళ్ళు తాగింది

ఒరే వేణూ! సుశీలని పిలిచి కాస్త హార్లిక్సు కలిపి తీసుకురమ్మను అమ్మాయి బ్రెడ్డుతిని హార్లిక్సు తాగుతుంది "

అది ఏలోకంలో ఉందో ఉండండి నేనే కలిపి తెస్తాను మీరీలోగా నాలుగు బ్రెడ్ స్లయిసులు తీసి, జామ్మో, బటరో రాసి ఇవ్వండి తింటూంటుంది అని వంట గదివైపు వెళ్ళాడు వేణు

ఇంత శ్రద్ధగా సేవ చేస్తున్నాడు అంత ప్రేమ గలవాడు– ఒళ్ళంతా ఇలా కుళ్ళ బొడవడానికి ఎలా చేతులు వచ్చాయో? ఈ తెలివి తేటలు అప్పుడెక్కడ తగలడ్డాయో? మారుతీరావు గారు స్వగతంలా అనుకుంటూంటే నవ్వి' ఆ బ్రాందీ విస్కీల అడుగున కూరుకు పోయి ఉంటాయి అంది మాలతి


తను బ్రెడ్‌తిని, హార్లిక్సు తాగాక, ఏమండీ' మీ మొహాలు చూస్తూంటే ప్రొద్దుట నుంచీ మీరిద్దరు కూడా ఏమి తిన్నట్లు లేదు నేను కాసేపు ఆ పుస్తకం తిరగేస్తాను మీరు వెళ్ళి తినిరండి అంది

లేదమ్మా నేను మధ్యాహ్నం తిన్నాను అన్న మాటవిని మావయ్యా' నన్ను నోరారా అమ్మా అని పిలుస్తూంటారు బిడ్డ ఆకలి తల్లికి తెలుస్తుందట మీ ముఖం చూస్తే తిన్నారో, లేదో ఇట్టే చెప్ప గలను నేను బాధ పడకుండా ఉండాలంటే వెళ్ళి భోజనం చేసి రండి ఇద్దరూను అంటూ వారిని బలవంతంగా పంపి తను వీక్లీ అందుకుని తిరగేస్తూ కూర్చుంది మాలతి

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

గేటు టపటపా కొడుతున్న శబ్దం వినిపించి మెలకువ వచ్చింది తలతిప్పి చూసేసరికి కుర్చీలో కూర్చునే నిద్ర పోతున్న వేణు కనిపించాడు

ఒక చెంప మాత్రమే కనిపిస్తోంది జుట్టంతా చెదిరి చిందర వందరగా నుదుటి మీద పడుతున్నాయి గాలిపీల్చినప్పుడు ముక్కు పుటాలు పెద్దవవుతూ, గాలి వదిలినప్పుడు మామూలు స్థాయికి చేరుకుంటున్నాయి కట్ బనియన్ ఛాతీకి బిగుతుగా అమరింది ఉచ్ఛ్వాస నిశ్వాసాల వల్ల ఛాతీ పైకి కిందకి కదులుతోంది బలంగా పుష్టిగా ఉన్న బాహు వల్లరి వచ్చి కౌగిట చేరమని ఆహ్వానిస్తున్నట్లు అనిపిస్తూంటే తృప్తిగా నవ్వుకుని ఈ అందగాడు నా భర్త చంద్రునిలో మచ్చల్లా ఆ వ్యసనాలు లేక పోతే ఎంత బావుండును అనుకుంది మాలతి



మరో సారి శబ్దంతో పాటు 'టెలిగ్రామ్‌సార్' అన్న కేక వినిపించడంతో గభాల్న లేవబోయి కళ్ళు తిరిగినట్లు అనిపించడంతో మంచమ్మీద కూలబడి పోయి ఏమండీ! ఏదో టెలిగ్రామ్ వచ్చినట్లుంది చూడండి అంటూ భర్తని లేపింది

వేణుకళ్ళు నులుముకుంటూ లేచి వెళ్ళి సంతకం చేసి, టెలిగ్రామ్ అందుకుని విప్పి చూశాడు

ఫాదర్ సీరియస్ స్టార్ట్ ఇమీడియట్లీ– రాజేందర్ అని ఉంది అది మాలతి పేర వచ్చిన టెలిగ్రామ్

అంటే వాళ్ళ నాన్న గారికి ఒంట్లో బాగా లేదన్న మాట అతని మనస్సు కీడుని శంకించింది

రెండు రోజుల నుంచీ జ్వరంతో మంచమ్మీద ఉన్న మాలతి ఈ విషయం తెలిస్తే తట్టుకోలేదు ఏం చెయ్యాలో తోచలేదు వేణుకి

మాలతి ఉన్న గదిలోకి కాకుండా తండ్రి పడుకున్న గదిలోకి వెళ్ళి తండ్రిని లేపి సంగతి చెప్పాడు

ఇప్పుడెలా నాన్నా, మాలతికి పూర్తిగా జ్వరం తగ్గలేదు అక్కడ మావగారికి ఎలా ఉందో ఏమిటో? ఆందోళనగా అన్నాడు వేణు

టైమెంతయింది?' వాచీ చూసి మూడయింది నేను వెళ్ళి ఏదైనా టాక్సీ మాట్లాడి తీసుకొస్తాను నువ్వు ఈ లోగా మాలతిని నోరు కడుక్కోమని రెండు బ్రెడ్డు స్లైసులు తినిపించి వేడి వేడిగా ఏదైనా తాగించు కాస్త ఓపిక వస్తుంది తెల్ల వారాక పథ్యం పెట్టొచ్చన్నాడు డాక్టరు కానీ, ఎటూ కాకుండా ఇప్పుడెలా? నాలుగు లంఖణాలు చేసిన పిల్లాయెను కూర్చోడానికి కూడా ఓపిక లేకుండా ఉంది అంటూ చెప్పులు తొడుక్కుని టార్చిలైటు తీసుకుని బయలు దేరారు మారుతీరావుగారు

ఏకంగా హార్లిక్సు కూడా కలిపి తీసుకుని మరీ మాలతి దగ్గర కొచ్చాడు వేణు

అతనికి భార్య ఎదుట పడాలంటే భయంగా ఉంది

'టెలిగ్రామ్ ఎక్కడి నుంచండీ?' అతన్ని చూడగానే మాలతి అడిగిన ప్రశ్న అది

అదేదో నాన్న మిల్లు వ్యవహారంలే మాలా ఆ! నువ్వు లేచి నోట్లో నీళ్ళోసుకుని పుక్కిలించి ఉమ్మేసి ఈ హార్లిక్సు తాగు అన్నాడు తడబాటుని అణుచుకుంటూ

ఇప్పుడెందుకండీ? తెల్లబోయింది మాలతి

"ఊరికనే! నువ్వు చాలా నీరసంగా ఉన్నావు నువ్విలా డల్‌గా ఉంటే నాకసలు ఏం తోచడం లేదు తెలుసా? కాస్త ఏదో ఒకటి తింటూంటే తొందరగా కోలుకుంటావు గానీ, సహించడం లేదని తినడం మానేస్తే నీరసం ఎలా తగ్గుతుంది? అంటూ తనే స్వయంగా బ్రెడ్ తినిపించి హార్లిక్సు తాగించాడు

'ఏంటీ నాలుగు రోజులయ్యే సరికే అబ్బాయి గారి ఒళ్ళు ఓవర్ హీట్ అయిపోయిందా? ఓరగా చూస్తూ చిలిపిగా కన్నుగీటింది మాలతి

అప్రయత్నంగా గుటక మింగాడు వేణు

తనకి ఒంట్లో బాగా లేని మీదట అతనా విషయం ఒప్పుకోడానికి ఇబ్బంది పడుతున్నాడని భావించి "ఎంతైనా కొత్త దంపతులం కదా! ఈ మాత్రం ఆరాటం ఉండడంలో '

సరె సర్లే! నేనందుకోసం అన్లేదు జుట్టంతా ఇలా మొహమ్మీద పడుతూంటే చిరాగ్గా లేదూ? అంటూ దువ్వెన తీసుకొచ్చి దువ్వడం రాక అవస్థ పడుతూంటే నవ్వుతూ అర్ధ రాత్రి పూట నాకు ముస్తాబు చెయ్యాలని సరదా పుట్టిందేమిటి మీకు? అంది, అతని చేతిలోని దువ్వెన అందుకుని జడ అల్లుకుంటూ

'ఏం లేదు ఊరికనే అంటూండగానే మారుతీరావు గారు గబగబా లోపలికొచ్చారు

ఏమిటి మావయ్యా ఇంత రాత్రి పూట మిల్లు పనేమిటి? ఒక్కరూ అలా చీకట్లో తిరగడం భయంకదూ?

'భయం ఏమిటమ్మా? నేను అర్జంటుగా హైదరాబాదు వెళ్ళాలమ్మా నాన్న ఒంటరిగా ఎలా ఉంటున్నాడో నని నువ్వు బెంగపెట్టు కున్నావుగా అబ్బాయి,

నువ్వు, నేను వెళ్ళడాని కని టాక్సీ మాట్లాడి తీసుకొచ్చాను త్వరగా బయలుదేరమ్మా' అన్నారు మారుతీరావుగారు

అలాగే మావయ్యా అంటూ లేచి రెండు జతల బట్టలు ఎయిర్ బేగ్‌లో పెట్టింది భర్త్ఫ్.పీ. మావగారివీ కూడా తీసుకొచ్చి అందులో పెట్టింది

'అత్త ఆడపడుచుల నిరాదరణతో కలత చెందిన ఆమె మనసు తండ్రి కోసం తహతహలాడ సాగింది

పెళ్ళిలో అందరి ముందు అత్తగారు తండ్రిని చులకనగా మాట్లాడడం, తనని వదిలి నీళ్ళు నింపుకున్న కళ్ళతో తండ్రి ఒంటరిగా వెళ్ళడం, తండ్రి ఆలనా పాలనా చూసే వాళ్ళు ఎవరూ లేరన్న బెంగ ఆమెని కలవరపెడుతున్నాయి

ఆరోగ్యం కాస్త కుదుట పడ్డాక తనే మావగార్ని అడగాలనుకుందిగానీ, తన మనసులో మాట గ్రహించినట్లు తను అడగక ముందే హఠాత్తుగా ప్రయాణం పెట్టారు మావయ్య ఎంత మంచి వారు" అనుకోకుండా ఉండలేకపోయింది మాలతి

"అమ్మా! ఇంకా కాలేదా?"

"అయిపోయింది మావయ్యా అత్తయ్య నిద్రలో ఉన్నారు లేపి చెప్పొద్దూ?"

"నువ్వు పదమ్మా ఒరే అబ్బాయ్! నువ్వెళ్ళి మీ అమ్మని లేపి తలుపేసుకోమని చెప్పరా" అన్నారు తనకి ఆమెతో మాట్లాడడం ఇష్టం లేనట్లు

మాలతి చెప్తే ఏవో దీర్ఘాలు తీస్తూ, సణుగుళ్ళు మొదలు అర్ధరాత్రి వేళ అనవసరంగా రాద్ధాంతం చేస్తుందని కొడుకుని వెళ్ళి చెప్పి రమ్మన్నారు

"ఏమిటీ అర్ధ రాత్రి వేళ అర్ధాంతరపు ప్రయాణం? మీరు మీరూ అందరూ ఒకటి నేనేగా పరాయిదాన్ని" గొణుగుతున్న భార్య మాటలు పట్టించుకోకుండా కారెక్కి విసురుగా తలుపు మూసి 'పోనీ డ్రైవర్!' అన్నారు మారుతీరావుగారు

కారు బయలుదేరినప్పటి నుంచీ ఎప్పుడెప్పుడు హైదరాబాదు చేరుకుంటామా అని మహా ఆరాటంగా ఉంది మాలతికి

తండ్రిని చూడడం కోసం తహ తహలాడసాగింది ఆమె మనసు

తన అనారోగ్యం, నీరసం మాట మరచిపోయి తన చిన్ననాటి ముచ్చట్లు, తను ఒక్క క్షణం కనిపించకపోతే తండ్రి ఎంతగా ఆరాటపడేదీ మారుతీరావుగారు, వేణు వారిస్తున్నా వినిపించుకోకుండా కథలు కథలుగా వర్ణించి చెప్పసాగింది

"పిచ్చి పిల్ల! తండ్రిని చూస్తున్నానన్న ఆరాటం, ఆనందంతో ఇలా గలగలా కబుర్లు చెప్తోంది అసలు విషయం తెలిస్తే ఈమె పడే బాధ చూస్తే అసలు ఆపగలమా? అక్కడ ప్రకాశం పరిస్థితి ఎల్లా ఉందో?

ఒంటరిగా ఉంటూ కూతురికోసం బెంగ పెట్టుకున్నట్టు ... ఛ! తనసలు పొరపాటు చేశాడు పెళ్ళి కూతురైన సావిత్రి ... వారింటికి వెళ్ళిపోయింది నట్టింట్లో కోడలు తిరుగుతూంటే ఇల్లు కలకల్లాడుతుందని వాడి నోరు నొక్కి మాలతిని తన ఇంట్లోనే ఉంచేసుకున్నాడు ... ఎదురు చెప్పలేక, కూతుర్ని వదిలి ఒంటరిగా వెళ్ళలేక పాపం! ఎంత బాధ ...! ఈ పదిహేను రోజుల నుంచీ తిండీ తిప్పలూ మానేసి కూతురి కోసం బెంగ పెట్టుకుని అనారోగ్యం కొని తెచ్చుకున్నాడులా ఉంది ఇప్పుడు వాడికి ... అయితే ఈ మాలతి తట్టుకోగలదా? ఆమెకి ఉన్న ఒక్కగానొక్క హితుడు ... హితుడు, శ్రేయోభిలాషి, బంధువు అన్నీ ఆ తండ్రి ఒక్కడే. అత్తింట ఎన్ని అష్ట ఐశ్వర్యాలున్నా, భోగ భాగ్యాలు అనుభవిస్తున్నా స్త్రీకి పుట్టింటి ఆదరణ ఎంతో అవసరం భగవాన్! వాడికే ఆపదా రాకుండా కాపాడు" మనసులోనే ప్రార్థించారు మారుతీరావుగారు

* * * * *

కారు ఆగి ఆగక ముందే దిగి గేటు తెరుచుకుని లోపలికి పరుగెత్తబోతున్న మాలతిని "అమ్మా మాలతీ! ఉండు మేము కూడా రానీ" అన్నాడు మారుతీరావుగారు

కాళ్ళకి బంధాలు పడినట్టు ఇబ్బందిగా మొహం పెట్టి నిలబడిపోయింది మాలతి.

ఆయన ఎంత చనువు ఇచ్చినా ఆయన ఆజ్ఞాపిస్తే అడుగు ముందుకి వేసే సాహసం లేదామెకి

వేణు ఆమె భుజాల చుట్టూ చెయ్యి వేసి "నీరసంగా ఉన్నావు పడిపోతావు ఏమిటా పరుగు" అంటూ లోపలికి నడిపించుకెళ్ళాడు

తండ్రి ఆనందంతో ఎదురొస్తాడని ఊహించిన మాలతి తలుపుకి తాళం పెట్టి ఉండడం చూసి బిత్తరపోయింది

"హలో మాలతీ వచ్చేశావా నీ కోసమే చూస్తున్నాం" అంటూ పెద్ద బిల్డింగులో నుంచి బయటికి వచ్చాడొక యువకుడు

"రాజేందర్ అంటే నువ్వేనా బాబూ" అడిగారు మారుతీరావుగారు

"అవును వీరు మీ అబ్బాయిగారా?" అంటూ వేణుని చూపించి అడిగాడు


"అవును బాబూ"

"నమస్కారమండీ పరిచయం లేకపోయినా .మీ నాన్నగారిని ఓసారి చూసానుగానీ, మిమ్మల్ని చూడలేదు" అంటూ వేణుతో కరచాలనం చేస్తూ ఎడమ చేత్తో జేబులో నుంచి తాళం చెవి తీసి మాలతికిచ్చి "మాలతీ! తాళం తీసుకుని నువ్వు లోపలికెళ్ళు" అన్నాడు రాజేందర్

"రాజేందర్! నాన్న ఎక్కడికెళ్ళారు? మేము హఠాత్తుగా బయలుదేరాము కదా అందుకే వెళ్ళుంటారు మేము వస్తున్నామని తెలిస్తే ఎన్ని పనులున్నా మానేసి మా కోసం చూస్తూ కూర్చునేవారు" అంది

"అవును నువ్వు లోపలికెళ్ళమ్మా" అన్నారు మారుతీరావుగారు

మాలతి అక్కడి నుంచి వెళ్ళిపోయాక "చూడండి ప్రకాశరావుగారికి ఉన్నట్లుండి కుడి కాలు, చెయ్యిపడిపోయాయి నోరు వంకరపోయి మాట



రావడం లేదు ... ప్రొద్దుట ఆఫీసులకి వెళ్ళే హడావిడిలో ఆయన లేచారో లేవలేదో మేము అంతగా పట్టించుకోలేదు. సాయంకాలం ఇంటికి వచ్చాక మా యింట్లో వాళ్ళు ఆ విషయం చెప్తే కంగారు పుట్టి తలుపులు బద్దలుకొట్టాము అప్పుడాయన్ని చూస్తే మాకే భయం వేసింది తీసికెళ్ళి ఆస్పత్రిలో చేర్పించి ఇల్లంతా వెతికి మీ అడ్రసు తెలుసుకుని మీకు టెలిగ్రామ్ ఇచ్చాను మాలతి ఎదుట ఈ విషయం చెప్తే తట్టుకోలేదని ఇంత వరకూ ఆగాను. మీరూ టెలిగ్రామ్ సంగతి అసలు చెప్పనట్టుంది" అన్నాడు

"అవును మిస్టర్ రాజేందర్ మాలతికి నాలుగు రోజుల నుంచీ జ్వరం నీరసంతో బాధ తట్టుకోలేదని చెప్పలేదు అంకుల్‌కి ఇప్పుడెలా ఉంది?" అడిగాడు వేణు

"ఏమీ మార్పు లేదు ...డు ఆస్పత్రికి వస్తారా? స్నానాలు ముగించుకుని "

"అబ్బే! వాడంత కష్టంలో ... మాకు స్నానాలు, పానాలు ముఖ్యమా? ఉండు లోపలికెళ్ళి మాలతితో చెప్పి వస్తాను ఇప్పుడే వెడదాం అబ్బాయ్! రారా" అన్నారు తనకి ధైర్యం చాలక

నలభై దాటి రెండో మూడో ఏళ్ళు అయి ఉంటుంది రాయిలాంటి శరీరం. అటువంటి వాడికి అంతటి కఠిన శిక్షా? నిజాన్ని హరించుకోవడం కష్టంగా ఉంది మారుతీరావుగారికి

"మావయ్యా! త్వరగా స్నానం చేసి రండి ఈలోగా నాన్న వచ్చేస్తే అందరం

ప్రత్యూష పవనాలు

కలసి టిఫిను తినవచ్చు రాజేందర్! నువ్వు కూడా కాసేపు ఆగు టిఫిను తిని, కాఫీ తాగి మరీ వెళుదువుగాని"ఒకరి వెనుక ఒకరుగా భారంగా అడుగులేసుకుంటూ వస్తున్న వారిని చూస్తూనే గబ గబా ఎదురొచ్చింది

"అమ్మా మాలతీ! నువ్వు ఇప్పుడు టిఫిను అదీ ఏం చెయ్యద్దుగానీ, పద కాస్త అలా బయటికి వెళ్ళొద్దాం" అన్నారు మారుతీరావుగారు

"ఇప్పుడే ఎందుకు మావయ్యా, కాసేపయాక వెళ్ళొచ్చుగా " అంటూ వారి ముగ్గుర్నీ పరీక్షగా చూస్తూ, "ఏమిటలా ఉన్నారు? ఏం జరిగింది? నాన్న ఎక్కడికెళ్లారు? రాజేందర్! నువ్వయినా చెప్పు ప్లీజ్ మీరేదో దాస్తున్నారు" ఏడవడానికి సిద్ధంగా ఉందామె

"ఏం లేదమ్మా మీ నాన్నగారికి కాస్త ఒంట్లో బాగాలేకపోతే ఆస్పత్రిలో చేర్పించాను " అన్నాడు రాజేందర్

"మావయ్యా! నాన్నకేమైంది మావయ్యా! నేను వెంటనే నాన్నని చూడాలి" హిస్టీరియా వచ్చినదానిలా అరవసాగింది మాలతి

"మాలా ప్లీజ్ ఊరుకో మనం ఇప్పుడు ఆస్పత్రికి వెళ్ళి అంకుల్‌ని చూస్తాము పద " అంటూ ఆమెని పొదవి పట్టుకుని బయటికి తీసుకొచ్చాడు వేణు

రెండు ఆటోల్లో నలుగురూ ఆస్పత్రికి వెళ్లారు

ఆత్రంగా తండ్రి బెడ్ దగ్గరకు వెళ్ళిన మాలతి గుర్తుపట్టలేకుండా ఉన్న తండ్రి రూపాన్ని చూసి కెవ్వున అరిచి స్పృహ తప్పి పడిపోబోతూంటే వేణు గబుక్కున పట్టుకున్నాడు

రాజేందర్ గబ గబా వెళ్లి డాక్టర్ని పిలుచుకొచ్చాడు

పక్కనే ఆమెకొక బెడ్ ఏర్పాటు అయింది

డాక్టరు మాలతిని పరీక్ష చేసి ఇంజక్షను ఇచ్చి మరి కాసేపట్లో స్పృహ వస్తుందని, గాబరా పడాల్సిన పనేమీ లేదని చెప్పడంతో ఆ తండ్రీ కొడుకులు కాస్త కుదుట పడ్డారు

ఒక కాలు, చెయ్యి పూర్తిగా చచ్చుబడిపోయి, నోరు వంకరపోయి గుర్తు పట్టలేనంత వికృతంగా మారిపోయి అచేతనంగా పడుకుని ఉన్న ప్రకాశరావు గారిని చూస్తుంటే దుఃఖం ఆగడంలేదు మారుతీరావుగారికి

"భగవంతుడా! ఏం పాపం చేశాడని వీడికీ శిక్ష? పెళ్ళి అయ్యాక పట్టుమని నాలుగేళ్ళు అయినా పూర్తిగా కాపురం చెయ్యకుండానే భార్య మరణించింది అప్పటి నుంచీ ఒంటరిగా జీవచ్ఛవంగా బ్రతికాడు కూతురి పెళ్ళి చేసి తండ్రిగా తన బాధ్యత నెరవేర్చుకున్నానన్న తృప్తి పొందాడేమోగానీ, తనివి తీరా కూతుర్ని, అల్లుణ్ణి కళ్లారా చూసి ఆనందించలేకపోయాడు జీవితం క్షణ భంగురం ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు అంతా ఆ విధి చేతిలో కీలు బొమ్మలు ఆయన ఆడించినట్లు ఆడక తప్పదు లేకపోతే మనుమల్ని ఎత్తి వారితో హాయిగా కాలక్షేపం చెయ్యవలసిన ఈ వయస్సులో ఈ దుర్గతి ఏమిటి?" అనుకుని దీర్ఘంగా నిట్టూరుస్తూ రాజేందర్‌తో కలిసి కన్సల్టింగ్ రూము వైపు నడిచారు

లోపలికి వెళ్ళి "నమస్కారం డాక్టరుగారూ! ఆ ప్రకాశం నా ఆప్త మిత్రుడు, వియ్యంకుడు కూడా వాడికి ఎలాగైనా తొందరగా నయం అయ్యేలా చూడండి ఎంత డబ్బు ఖర్చు అయినా ఫరవాలేదు " అన్నారు మారుతీరావుగారు

"మా దగ్గరకు వచ్చిన రోగుల్ని ఆరోగ్యవంతుల్ని చేసి సాధ్యమైనంత త్వరలో తిరిగి ఇంటికి పంపించెయ్యాలన్నదే మా పవిత్ర ఆశయం కూడా కానీ, విచారించవలసిన విషయం ఏమిటంటే ఇటువంటి వ్యాధులంత త్వరగా తగ్గిపోయేవి కావు, ఎనీహౌ మా శాయశక్తులా కృషి చేస్తాము ఆపైన భగవంతుని దయ ఆయన ప్రాప్తం, మీ అదృష్టం"

"థాంక్స్ డాక్టరుగారూ!" అంటూ కృతజ్ఞతలు తెలియ జేసి బయటికి వచ్చేసరికి మాలతికి స్పృహ వచ్చింది

దోసిట్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది ఏడవడానికి కూడా ఆమెకి ఓపిక లేదు అయినా గుండెల్లోంచి ఎగదన్నుకొచ్చే దుఃఖం ఆమె నీరసాన్ని లెక్క చెయ్యడం లేదు

"మాలా! ప్లీజ్ ఉరుకో అసలే నీ ఒంట్లో బాగా లేదు అంకుల్‌కి తప్పకుండా నయమవుతుందని చెప్పారు డాక్టరుగారు ఆయన్ని అనుక్షణం కనిపెట్టుకుని ఉండి, కంటికి రెప్పలా కాపాడుకోవలసిన బాధ్యత నీమీద ఉండగా ఇలా ఏడుస్తూ ఆరోగ్యం పాడు చేసుకుని నువ్వు కూడా మంచం ఎక్కితే ఎలా?" అనునయ వాక్యాలతో ఆమెను సేద తీరుస్తున్నాడు వేణు

కళ్ళు ముఖం ఎర్రగా ఉబ్బి, జుట్టంతా చెదిరిపోయి పాతిక లంఖణాలు చేసినదానిలా తయారైన కోడలి ముఖాన్ని చూసిన మారుతీరావుగారి హృదయం విలవిల్లాడింది

"చైతన్యానికి మారు పేరులా ఉండే పిల్ల చివరికిలా తయారైంది" అనుకున్నారు బాధగా

మారుతీరావుగార్ని చూస్తూ మావయ్యా! నాన్న ఇంక నాతో మాట్లాడరా? నేనేం పాపం చేశాను మావయ్యా ఆభగవంతుడు నన్నీ విధంగా శిక్షిస్తున్నాడు? కళ్ళయినా తెరవక ముందే తల్లిని దూరం చేశాడు ఇప్పుడు నాన్న ఇలా అయిపోయారు" అంటూ మళ్లీ బోరుమంది

"ఊరుకో తల్లీ తొందరగానె నయం అవుతుందని చెప్పారు డాక్టరుగారు " అంటూ ఎన్నో విధాలైన అనునయ వచనాలతో మాలతిని సేద తీర్చేసరికి మారుతీరావుగారికి నీరసం వచ్చేసింది

మరునాడు మధ్యాహ్నం కాసీ ప్రకాశరావుగారికి స్పృహ రాలేదు కళ్ళు తెరిచి చూసినా పిచ్చి చూపులా ఉంది కంటి చూపు


చచ్చు పడిపోయిన వైపు కను గుడ్డు అయితే ఒక చోట స్థిరంగా ఉండక నీటిలో చేప పిల్లలా కదులుతూ పక్కకి పోతోంది

"నాన్నా! నేను మాలతిని ఇటు చూడు నాన్నా నాతో మాట్లాడు నాన్నా"





ధర్మపథం — ఒంటరితనం



ఏదైనా గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు మంటలను ఆర్పడానికి ఊరిలోని అందరూ ఆ ప్రదేశానికి వచ్చి ధైర్య సాహసాలతో, తమకు కలిగే అపాయాన్ని ఆలోచించకుండా అన్ని విధాలా ప్రయత్నం చేస్తారు. అలా యత్నించకపోతే ఒక మూల ప్రారంభమైన మంటలు గ్రామం యావత్తూ వ్యాపించి సర్వ నాశనం చేస్తాయి. ఇలా అందరూ శ్రమపడి ప్రయత్నిస్తూవుంటే ఒంటరితనం స్వభావంగాకల ఒకరిద్దరు వ్యక్తులు దూరంగా నిలబడి చూస్తూ ఊరుకోవడం కూడా జరగడంలో వింతలేదు. "మనదీ ఊరు కాదు గదా! మన యింటికి ప్రమాదం లేదుగదా!మనం కోరి యెందుకు ప్రమాదాన్ని కొనితెచ్చుకోవాలి!" అని వారు మనస్సులో అనుకోవచ్చు. ఇతరుల సహాయం తనకు అవసరం లేదని కూడా భావించవచ్చును.

కాని, యీ ఏకాకిత్వం సరియైనదికాదు. ఇతరుల సహాయం లేనిదే మానవుడు జీవించలేడు. అతడు సంఘజీవి! ఒక్క మనుష్యుల సహాయమేకాదు. చరాచరాలన్నిటి అవసరమూ ఉన్నది. తిండీ, గుడ్డా అత్యవసరాలు కదా! కర్షకులు పంటలు పండిస్తే, ఆ ధాన్యాల మూలంగానే ఆహారం తయారవుతుంది. ప్రత్తి చెట్ల దూది నుంచి తీసిన దారంవల్లనే వస్త్రాలు తయారవుతాయి మనం పండ్లకూ, కాయగూరలకూ చెట్లపైనీ, తీగలపైనీ ఆధారపడుతున్నాము. పాలకు పశువులు కావాలి. మాసం తినేవారికి జంతువులవల్లా, పక్షులవల్లాగాని అది లభించదు నివసించడానికి ఇండ్లకు వివిధ వస్తువులతో పాటు మనుష్యుల సహాయం ఉండాలి. ఇట్టి స్థితిలో మనుష్యుడు తాను ఏకాకిగా ఉందగలనని ఎలా అనుకోగలడు?

ఇంతెందుకూ? మన శరీరావయవాలే పరస్పరం సహకరించుకునే మన బాధలను తీర్చి, సుఖాన్ని కలిగిస్తాయి. వాటిలో చేతులు చేసే సహాయాన్ని గురించి చెప్ప పనిలేదు. తలనొప్పితో బాధ పడుతున్నప్పుడు చేతి వ్రేలితోనే అమృతాంజనం తీసి రుద్దుతాము. కాలిలో ముల్లు గుచ్చుకొన్నప్పుడు ముల్లున్న సాధనాన్ని చేతితో పట్టుకునే మెల్లగా ఆ ముల్లు తీసివెయ్యాలి. చేతితోనే అన్నం తినాలి. గట్టి పదార్థాలను పండ్లతోనే నమలి తినాలి. ఎక్కడికైనా వెళ్ళి చక్కని దృశ్యాన్ని చూచి ఆనందించాలంటే కళ్ల సహాయం, కాళ్ల సహాయం అవసరమేకదా!

ఇట్టి స్థితిలో మానవుడు ఒంటరిగా నిస్సహాయంగా ఉందగలనని ఎలా అనుకుంటాడు? అతడు ఇతరులకు సహాయ పడితే, వారూ తనకు అన్ని విధాలా సహాయపడతారు. ఏకాకిగా ఉండదలచుకున్నా ఉండలేడు. జ్ఞానం గల మానవుడుగా జన్మించినప్పుడు, తన జీవితాన్ని సార్థకం చేసికొనుటకు అతడు ఇతరులకు సహాయపడడం ఎంతో అవసరం.

-బులుసు వేంకట రమణయ్య

తండ్రి ముఖంలోకి చూస్తూ ఆత్రంగా పిలిచింది మాలతి

ఏదో చెప్పాలని.. మాట్లాడాలని ప్రయత్నం కానీ, ప్రకాశరావుగారి నోట్లో నుంచి మాట బయటికి రావడం లేదు ఒక పక్క కంట్లోనుంచి నీళ్ళు ధారగా కారుతున్నాయి చచ్చు పడిపోయిన కాలు చెయ్యి సన్నగా వణుకుతున్నాయి

"ఒరేయ్ ప్రకాశం! ఏమిట్రా ఇది? ఉన్నట్టుండి ఇలా అయిపోయావ్? హాయిగా మనవలతో కాలక్షేపం చెయ్యవలసిన నీకీ దుస్థితి ఏమిట్రా?" బాధగా కన్నీరు కార్చారు మారుతీరావుగారు

ఏదో చెప్పబోయి సాధ్యం కాక మాలతి చెయ్యిని అందుకున్నారు స్వాధీనంలో ఉన్న చేత్తో

"నాన్నా! నీకేం భయం లేదు నాన్నా నీకు తొందరగానే నయిమయిపోతుందని చెప్పారు డాక్టరుగారు నువ్వు తప్పకుండా మామూలు మనిషివి అవుతావు " తండ్రి చేతిని రెండు చేతులతో గట్టిగా పట్టుకుని ధైర్యం చెప్పింది మాలతి

మాలతి చేతిని మారుతీరావుగారి చేతిలో ఉంచి ఇద్దరి చేతుల్నీ గట్టిగా పట్టుకున్నారు ప్రకాశరావుగారు

"ఒరే ప్రకాశం! మాలతి మా యింటి లక్ష్మిరా. ఆమెకి ఏ లోటూ రాకుండా, ఎటువంటి కష్టమూ కలక్కుండా చూసుకునే బాధ్యత నాది. నువ్వు నిశ్చింతగా ఉండరా. నువ్వు తొందరగానే కోలుకుంటావు"

వేణుకి ఆ సమయంలో ఏం మాట్లాడాలో ఏమీ తోచలేదు. అసలు అటువంటి వాతావరణం అతనెప్పుడూ ఊహించలేదు అయినా తనేమీ మాట్లాడకపోతే ఎవరేం అనుకుంటారోనని "అపునంకుల్. మాలతి గురించి మీరేం బెంగ పెట్టుకోవద్దు. మీరు ధైర్యంగా ఉంటే చాలా త్వరగా కోలుకుంటారు" అన్నాడు

సంతోషమో, దుఃఖమో తెలియని భావనతో ప్రకాశరావుగారి ముఖ కవళికలు కొద్దిగా మారాయి

మరో రెండు రోజులు ఉండి మాలతికి ధైర్యం చెప్పి వేణుని ఆమెకి తోడు ఉంచి, మరో పది రోజుల్లో మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళిపోయారు మారుతీరావుగారు

(ఇంకా ఉంది)

వర్షించని మేఘం

భమిడిపాటి భాస్కర రామారావు

హాల్లో మడత కుర్చీలో కూచుని ఉన్నాడు కుటుంబరావు అతడి ముఖం మ్లానంగా ఉంది అదే హాల్లో ఓ మూల చాప మీద కూర్చుని ఎంబ్రాయిడరీ చేస్తోంది అరుణ అరుణ కుటుంబరావుకు ఆరో సంతానం నాలుగో కూతురు వయసు పద్దెనిమిది చిదిమి దీపం పెట్టవచ్చు నన్నంతటి అందం ఆమె సంపద

పొగలు గక్కుతున్న కాఫీ గ్లాసుతో హాల్లోకి వచ్చింది కాంతమ్మ కాంతమ్మ కుటుంబరావుకు వేలు విడిచిన పినతండ్రి కూతురు అతి పిన్న వయసులోనే పెండ్లయింది కాంతమ్మకు భర్తతో కాపురానికైనా వెళ్లకుండానే వైధవ్యం దాపురించింది నా అన్న దిక్కు లేని కాంతమ్మను చేరదీసి తన యింట ఆశ్రయం కల్పించాడు కుటుంబరావు

కాంతమ్మ కాఫీ గ్లాసు కుటుంబరావుకు అందించింది అతడు మధ్య మధ్య ఊదుకుంటూ కాఫీ త్రాగసాగాడు

అన్నయ్యా! తొందరపడకు అరుణకు యింకా పద్దెనిమిదేండ్లేనా నిండలేదు మొన్న పిల్లను చూచి వెళ్లిన పెళ్లికొడుకు ఉమామహేశ్వరరావు ద్వితీయం వాడు ద్వితీయం అన్నదానికి ఎలాగో ఓలా సరిపెట్టుకుందామన్నా బొత్తిగా వయసు మీరినవాడు

మధ్యవర్తులు అతడికి యింకా నలభయి ఏళ్లయినా నిండలేదని చెబుతున్నా నా మటుకు నాకు అతడికి యాభయికి పైగానే ఉంటాయని పిస్తోంది' అంది కాంతమ్మ

కుటుంబరావు కాఫీ త్రాగుతూనే, 'కాంతం' నా ప్రస్తుత పరిస్థితి నీకు మాత్రం తెలియదా! ముక్కు పచ్చలారని అరుణను ఒక వృద్ధుడికిచ్చి కట్ట బెట్టడం నాకు మాత్రం యిష్టమా చెప్పు? ఏం చెయ్యను? చెప్పుకుందుకు ఇద్దరున్నారు కొడుకులు కాని ఏం లాభం? వాళ్లు వాళ్ల స్వార్ధమే చూచుకుంటున్నారు తప్ప ఇక మిగిలిన ఒక్క చెల్లెలి పెళ్లి చెయ్యడంలో తమకూ బాధ్యత ఉందన్న ఇంగిత జ్ఞానం కూడా వాళ్లకు లేకపోయె వాళ్ల కోసం తన సర్వస్వాన్ని ధారపోసిన తండ్రి ఉన్నాడో చచ్చాడో చూడాలన్న ధ్యాస కూడా లేదు వాళ్లకు ఇక చెల్లెలి పెళ్లికి ముందుకు వస్తారా 'చెప్పు'

నా ఆరోగ్యమా నానాటికీ క్షీణిస్తోంది ఈ దేహ పంజరం నుండి హంస ఎగిరిపోయేలోగా నా చిన్నారి అరుణను ఒక అయ్య చేతిలో పెడితే అతడికి దుఃఖం తన్నుకు వస్తోంది

ఆ దుఃఖాన్ని కూతురు అరుణ, చెల్లెలు కాంతమ్మ చూడడం ఇష్టం లేదతడికి అందుకే మాట పూర్తి చేయకుండానే లేచి బయటకు వెళ్లాడు కుటుంబరావు

అంతవరకూ కాంతమ్మత్తకూ తన తండ్రికీ మధ్య జరిగిన సంభాషణకు మూగ సాక్షి అరుణ!

కాంతమ్మ నుద్దేశించి, అత్తయ్యా! నాన్న మనసుకు బాధ కలగనివ్వకు ఏదో విధంగా నా బరువు తీరితే నాన్నకూ నిశ్చింత ఏమో? నా అదృష్టం ఎలా ఉందో! అంది అరుణ

'అరుణా! నీకు తెలియదమ్మా! మా నాన్న కూడా యిలాగే ఏదో రకంగా నా బరువు దించుకోవాలనే తపనతో నాకంటే నాలుగు రెట్లు వయసున్న ఆయనకిచ్చి నా పెళ్లి జరిపించాడు కనీసం నేను పెద్దమనిషి కూడా అవకుండానే ఆయన హరీమన్నారు అదో పెద్ద ఆపద అనుకునేంత వయసు కూడా లేదు నాకప్పటికి

కాస్త నాకు జ్ఞానం తెలిసి వచ్చేసరికి మా నాన్న కూడా గతించాడు నాకు నిలువ నీడ కూడా లేకపోయింది ఇరుగు పొరుగులు నా వయసు పాలిట రాబందులై పోయారు ఇక ఆ ఊళ్లో ఉండడం కూడా నా పాలిటికి ప్రమాదంగా పరిణమించింది

పోనీ అని ఎక్కడికి వెళ్లే దిక్కు కూడా లేదు

అలాటి సమయంలో మీ నాన్న వచ్చి దేవుడిలా ఆదుకున్నాడు ఇక్కడకు తీసుకొచ్చి మీ యింట్లో ఆశ్రయం కల్పించాడు దానితో నా బ్రతుక్కు భద్రత ఏర్పడింది

మీ నాన్నది వట్టి జాలి గుండె ఎప్పుడూ ఎదుటి వాళ్ల కష్ట సుఖాల గురించే తప్ప తన గురించి పట్టించుకుని ఎరగడు అలాకాక మొదటి నుంచి తన గురించి తన భవిష్యత్తు గురించి ఆలోచించే వాడయితే ఈనాడు యిలాటి, దయనీయమైన స్థితిలో ఉండేవాడా! అతడికి తగ్గట్టు మీ అమ్మకూడా అలాటి సత్యకాలం మనిషే! కనకనే మీ పెద్ద నాన్నగారి పిల్లలు యివాళ ఎంతో ఉచ్చస్థితిలో ఉన్నారు మీ అప్పచెల్లెళ్లకూ అన్నదమ్ములకూ కూడా ఆనాటి మీ కుటుంబ స్థితి తెలియదు కాంతమ్మ చెప్పసాగింది

'గంగాధరంగారు పెద్ద భూస్వామి జమిందారీ ఫాయాలో నడిచేది ఆయన జీవితం యాభయి ఎకరాల మాగాణీ, పాతిక ఎకరాల కొబ్బరి తోటకూ ఆయన అదిపతి

ఆనందరావు, కుటుంబరావులు యిద్దరే ఆయన సంతతి ఆనందరావుకూ కుటుంబరావుకూ మధ్య పదేళ్ల వార

గంగాధరంగారు వృద్ధులయ్యేటప్పటికి ఆనందరావుకు పెళ్లయింది అప్పటికి కుటుంబరావు వయసు పదిహేనేళ్లు

ఆనందరావుకు ఇద్దరాడ పిల్లలు పుట్టేటప్పటికి గంగాదరంగారు వైకుంఠ ధామానికి చేరుకున్నారు అప్పటికి కుటుంబరావు వయసు పదిహేడేళ్ళు

కుటుంబరావుకు ఇరవై నాలుగేళ్ల ఈడులో పెళ్లయింది అప్పటికి ఆనందరావుకు ఆరుగురు సంతానం ఆరుగురూ ఆడ పిల్లలే!

కుటుంబరావుకు పెళ్లయిన సంవత్సరంలో గానే ఆనందరావు పెద్ద కూతురు పెళ్లి చేశాడు అదీ పెద్ద జమీందారీ సంబంధం చూసి ఆ పెళ్లి జరిపించింది కూడా అలా యిలా కాదు ఆకాశమంత పందిరీ, భూమంత అరుగూ అన్నంత అట్టహాసంగా చేశాడు అయిదు రోజుల పెళ్లి ఆ అయిదు రోజులూ ఏ పూటా గ్రామంలో ఎవరి యింటా వంటలేదు అంత ఘనంగా చేశాడు సంతర్పణ లు

ఆనందరావు రెండో కూతురి పెళ్లినాటికి కుటుంబరావుకు మొదటి సంతానం కలిగింది ఆ సంతానం కూడా మగబిడ్డ అన్నదమ్ముల కుటుంబాల్లో మొట్టమొదటి మగనలుసు కావడంతో బారసాల నామకరణాది కార్యక్రమాలు కూడా చాలా ఘనంగానే జరిగాయి

అప్పటికి అన్నదమ్ములిద్దరిదీ అవిభక్త కుటుంబంగానే నడుస్తోంది

అయితే ఆనందరావు జమీందారి ఫాయాలతోటీ, ఆడపిల్లల పెళ్లిళ్ల ఆడంబరాలతోటీ, వాళ్ల ఆస్తి మాత్రం 'నానాటికీ తీసికట్టు నాగం భట్టూ' అన్న చందమవసాగింది

కుటుంబరావు కొడుకు తరువాత మరో యిద్దరు ఆడపిల్లలు ఓ కొడుకూ పుట్టారు ఆలోగా ఆనందరావు కూతుళ్లు మరో యిద్దరికి పెళ్లిళ్లయ్యాయి.

అప్పటికి వారికి మిగిలిన ఆస్తి పదిహేనెకరాల మాగాణీ పదెకరాల కొబ్బరితోట

ఊళ్లో ఉండే కొందరు పెద్దలు పరిస్థితి గమనించారు ఆనందరావు బరువు బాధ్యతలు తరుగుతున్నాయి కుటుంబరావు సంతానం యింకా చిన్న పిల్లలు!

కుటుంబరావు పిల్లలు ఎదిగి వచ్చే వేళకు చిప్పా కర్రా చేతికి వస్తుందనడంలో సందేహం ఏమీలేదన్న నిర్ధారణకు వచ్చారు

కుటుంబరావుకు అన్నతో ఆస్తి పంచుకోమని చెప్పి చూచారు రాముడికి లక్ష్మణుడిలా అన్న సంతకం పెట్టమన్న చోటునల్లా మారు మాటాడకుండా సంతకం పెట్టడం నేర్చిన కుటుంబరావుకు వారి పలుకులు ములుకులయ్యాయి అన్నగారితో ఆస్తి పంపకం చేసుకుందుకు యిష్టపడలేదు

బుద్ధిః కర్మానుసారిణీ! అని ఊరుకున్నారు పెద్దలు

ఈలోగా అన్నగారి కూతుళ్లకు సారెలనీ, చీరలనీ – పండుగలనీ పబ్బాలనీ – పురుళ్లనీ, పుణ్యాలనీ ప్రతి రోజూ యిల్లు పెళ్లి యిల్లులాగే నడుస్తోంది


ఆస్తి కూడా గాలిలో ఉంచిన హారతి కర్పూరంలా హరించి హరించి పదెకరాల మాగాణీ, అయిదెకరాల కొబ్బరి తోటగా కుదించుకు పోయింది

కావలసిన వాళ్లందరూ పోరగా పోరగా ఎలాగైతేనేం చివరకు కుటుంబరావు ఆస్తి పంపకాలకు ఒప్పుకున్నాడు

అయిదెకరాల మాగాణీ, రెండున్నర ఎకరాల కొబ్బరి తోట, ఒక యింటితో కుటుంబరావు ఉమ్మట్లోంచి వేరు పడ్డాడు

అప్పటికి కుటుంబరావు కుటుంబానికి మరో యిద్దరు ఆడపిల్లలు పుట్టి కలిశారు

వెరసి నలుగు రాడపిల్లలకు ఇద్దరు కొడుకులకు



తండ్రయాడు కుటుంబరావు తన పేరును సార్థకం చేసుకుంటూ

పెద్ద కొడుకు శంకరం చదువుకు ఎదిగి వచ్చాడు వ్యవసాయమే తప్ప వేరే విద్య ఏమీ తెలియదు కుటుంబరావుకు

శంకరం డిగ్రీ చదువులో ఉండగానే పెద్ద కూతురు రుక్మిణికి పెళ్ళి చేశారు కుటుంబరావు అల్లుడు కేశవరావు బ్యాంక్‌లో గుమాస్తా

శంకరం డిగ్రీ పూర్తయే నాటికి రెండవ కూతురు లక్ష్మికి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో క్లర్క్‌గా పని చేస్తున్న సూర్యనారాయణతో వివాహం జరిపించాడు కుటుంబరావు

శంకరం బి యస్ సి యూనివర్సిటీ ఫస్టు ర్యాంకులో ప్యాసయ్యాడు యూనివర్సిటీలో చేరి చదవాలని సరదా పడ్డాడు

శంకరం చదువు నిమిత్తమయితేనేమి, కూతుళ్ళ పెళ్ళిళ్ళ నిమిత్తమయితే యేమి కుటుంబరావు కాస్త కాస్తగా ఆస్తి అమ్మి నెట్టుకుంటూ వస్తున్నాడు ఉన్న ఆస్తి ఎలాగూ కరిగి పోతోంది కేవలం బి యస్ సి తో చెప్పుకోదగ్గ ఉద్యోగం ఎలాగూ రాదు

యమ్ యస్ సి. చేస్తే తను తిని తనకు కూడా సాయపడగల స్థితికి ఎదిగి వస్తాడు కొడుకు మహాఅయితే మరో ఎకరం భూమి అమ్మవలసి వస్తుంది కొడుకు మంచి ఉద్యోగం సంపాదిస్తే అలాటి ఎకరాలు మరిన్ని సంపాదించ వచ్చు. ఆ ఉద్దేశ్యంతోనే శంకరాన్ని యూనివర్సిటీలో చేర్చాడు కుటుంబరావు

శంకరం చదువు పూర్తయింది. కేంద్ర ప్రభుత్వంలో చక్కని ఆఫీసరు ఉద్యోగం కూడా వచ్చింది

అప్పటికి రెండవ కొడుకు సూర్యం డిగ్రీ మొదటి సంవత్సరంలో ఉన్నాడు. మూడో కూతురు మంగ పెళ్ళికి ఎదిగి వచ్చింది

శంకరానికి అప్పటికి ఉద్యోగం వచ్చిన కొత్త తండ్రికి సాయం అందించగల సత్తా యింకా రాలేదని భావించిన కుటుంబరావు మరికొంత భూమి

వర్షించని మేఘం

అమ్మి మంగ పెళ్ళి చేశారు అల్లుడు భీమశంకరం బి యిడి. టీచరు

అప్పటికి యిక కుటుంబరావుకు మిగిలిన ఆస్తి ఒకే ఒక్క ఎకరం అదీ కాస్త నాసిరకం మాగాణి

శంకరానికి పెళ్ళి చేసి వచ్చే కట్నంతో నాలుగో కూతురు అరుణ పెళ్ళి, రెండో కొడుకు సూర్యం డిగ్రీ పూర్తి చేయించవచ్చునని ఆశించాడు కుటుంబరావు

శంకరం మరి కొన్నాళ్ళు ఉద్యోగంలో నిలదొక్కుకుంటేనే గాని వివాహం చేసుకోనన్నాడు అప్పటి ఆ ఆర్థిక పరిస్థితిని, యింకా తాను నెరవేర్చవలసిన బాధ్యతల గురించి శంకరానికి నచ్చ చెప్పబోయాడు కుటుంబరావు.

శంకరం ససేమిరా అన్నాడు

పైగా తగిన స్తోమతు లేనిదే అంత మంది సంతానానికి జన్మ నివ్వడం ఎందుకని కూడా అడిగాడు

తన తాలూకు పూర్వకాలపు ఛాందసానికి తనను తానే నిందించుకున్నాడు తప్ప కొడుకును పల్లెత్తు మాట అనలేదు కుటుంబరావు

ఉన్నంతలోనే సూర్యం చదువుకు ఏ విధమయిన ఆటంకమూ కలగకుండా చూస్తున్నాడు ఆ పిచ్చి తండ్రి

అయినా తన అవసరాలకు సరిపడా సొమ్ము యివ్వడం లేదని మధ్య మధ్య సూర్యం అలక

అటు శంకరం సహాయనిరాకరణ

ఇటు సూర్యం ఆగ్రహం ఈసడింపులూ

పెళ్ళీడు వచ్చిన అరుణకు వివాహం చెయ్యలేక పోతున్నానన్న మనోవ్యధ

పంచాగ్ని మధ్యమై పోయింది కుటుంబరావు బ్రతుకు.

శివుడు హాలాహలాన్ని మింగినట్టు వాటి నన్నిటిని కంఠగతం చేసుకుంటున్నాడు కుటుంబరావు

ఒక్కొక్క రోజు యిల్లు గడవడం కూడా కష్టమై పోతోంది ఆ యింటి వంటమనిషిగా స్థిరపడి పోయిన వేలు విడిచిన చెల్లెలు కాంతమ్మ అలాటి సమయంలో తాను కూడా కుటుంబరావు మెడకు ఓ గుదిబండలా తయారయ్యానేమోనని విచారించ సాగింది మనసులో

కుటుంబరావు దర్జాగా కాలం వెళ్ళబుచ్చుతున్న రోజులలో అనాథగా ఆ యింట అడుగు పెట్టి తానూ ఎంతో సుఖం అనుభవించింది కాంతమ్మ ఆ యింటిలో ఇప్పుడు కుటుంబ యజమాని కష్టాల ఊబిలో పీకల దాకా కూరుకుని పోయి ఉన్నాడు అలాటి కష్ట సమయంలో తాను వేరే ఎక్కడికయినా వెళ్ళిపోతానంటే తను కూడా అతడిని చులకన చేస్తున్నానని బాధపడతాడేమోనని ఆమె మనసులో మథనపడ సాగింది అందుకే కొన్ని కొన్ని పూటలు తాను పస్తులయినా ఉంటూ యిల్లు చక్కదిద్దుకుని వస్తోంది కాంతమ్మ

ఈలోగా సూర్యం డిగ్రీ పూర్తయింది అది కూడా ఫస్టు క్లాసులో తానూ యూనివర్సిటీలో చేరుతా నన్నాడు సూర్యం

కాని ఎలా?

అప్పటికే కుటుంబరావు ఆర్థికంగా చితికి పోయాడు

అరుణ పెళ్ళికి ఎదిగింది

జీవితంలో స్థిరపడ్డ పెద్ద కొడుకు శంకరం ఏ సహాయమూ చేయడంలేదు సరికదా తనపై అధికారి కూతురును ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు

కుటుంబరావు ఆస్తిపాస్తులున్నరోజులలో నే ఎప్పుడూ అప్పుచేయలేదు ఇక వున్న ఆస్తి హరించుకుపోయిన ఆ రోజులలో ఎవరూ అప్పు యివ్వడానికి ముందుకు రాలేదు

తన నిస్సహాయస్థితిని సూర్యం ముందు వెళ్ళబోసుకున్నాడు కుటుంబరావు

సూర్యానికి తండ్రి పట్ల జాలికలగలేదు పైగా ఆగ్రహం వచ్చింది

అన్నకు కోరినంత చదువూ చెప్పించి తనదగ్గర వచ్చేసరికి నీతి వాక్యాలు వల్లిస్తున్నావా అని తండ్రిని ఈసడించాడు


ఒక మిత్రుడి సాయంతో ఏదో ఉద్యోగం సంపాదించుకుని యిల్లు విడిచిపెట్టి వేరే వెళ్ళిపోయాడు

పెదనాన్నాగారు నాన్న ఉమ్మడి కుటుంబంగా ఉన్న నాటి సంగతులు నాకు తెలియకపోయినా అన్నయ్యల చదువు, అక్కయ్యల పెళ్ళి వివరాలూ నాకు తెలుసునత్తయ్యా

పెద్దన్నయ్య నాన్నకు ఏరకంగానూ సాయం చెయ్యడంలేదు చిన్నన్నయ్య కూడా తన దారి తాను చూచుకుని వెళ్ళిపోయాడు దానితో నాన్న ఆరోగ్యం బాగా క్షీణించింది

ఇలాంటి పరిస్థితులలో యింతకన్న మంచి సంబంధం నాన్న మాత్రం ఎలా తేగలడు? ఎవరి మొగాన ఏం వ్రాసివుందో ఎవరు చెప్పగలరు?

ఇక నువ్వేం అడ్డు చెప్పకత్తయ్యా నాన్నకు నా పెళ్ళి చేశానన్న తృప్తేనా మిగలనియ్యి అంది అరుణ అనుభవం తెచ్చిన ఆరిందాతనంతో



కాంతమ్మ ఏమీ అనలేకపోయింది

ఉమామహేశ్వరరావుతో అరుణ పెళ్ళి అయిపోయింది అదీ చాలా నిరాడంబరంగా

ఉమామహేశ్వరరావుకు పెద్దగా చదువులేదు కోమటికొట్టు నాలుగిటిలో పద్దులు రాస్తూ, నాలుగు రాళ్ళు తెచ్చుకుంటున్న సామాన్యవ్యక్తి అతడికి ప్రథమ కళత్రం ద్వారా సంతతి లేకపోవడం ఒక్కటే చెప్పుకోదగ్గ విశేషం

మామగారింటికి మకాం మార్చి ఆయనకు వచ్చే ధాన్యం గింజలకు తోడు తాను తెచ్చే నాలుగు రాళ్ళూ చేర్చి జీవితం వెళ్ళమారుస్తున్నారు. కుటుంబరావు, కాంతమ్మ, అరుణ, ఉమామహేశ్వరరావులు

ఉమామహేశ్వరరావు సర్వవిధాలా ఆరోగ్యవంతుడే! కాని వర్షరుతువు తిరిగేసరికి ఉబ్బస వ్యాధికి గురవుతూంటాడు

ఎన్నిరకాల చికిత్సలు చేయించినా వ్యాధి ఏమాత్రం తగ్గలేదు.

నోటికీ చేతికీ అద్దురాకుండా ఏదో విధంగా రోజులు గడుస్తున్నాయి

అరుణ గర్భవతి అయ్యింది

కుటుంబరావు, కాంతమ్మ, ఉమామహేశ్వరరావుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి

ఉమామహేశ్వరరావయితే అరుణను కాలు కింద మోపనివ్వడం లేదు

కాంతమ్మ సరేసరి

ఇంట్లో ఆనంద వాతావరణం నెలకొంది దానితో కుటుంబరావు ఆరోగ్యం కొంత కుదుటపడింది

రోజులు క్షణాల్లా గడిచిపోతున్నాయి అరుణ సహజంగానే చాలా అందగత్తె గర్భం ఆమెలో మరింత సోయగాన్ని తెచ్చిపెట్టింది ఉమామహేశ్వరరావు కూడా తనకు వంశాంకురం కలగబోతున్నందుకు మహదానందం పొందుతున్నాడు

వారి ఆనందంలో తానూ పాలుపంచుకుంటున్నాను సుమా అన్నట్టు తూరుపుదిక్కున చిన్నమేఘం లేచి క్రమంగా నింగినంతా ఆవరించి పుడమి తల్లి పులకించేటట్టు అమృతధారలను కురిపించసాగింది

ఆ వర్ష మేఘం తన ఆనందాన్ని వారికి పంచిపెడుతున్నాననుకుందేతప్ప తన అమృత ధారలు వారిపట్ల హాలాహలమై వారిని దుఃఖ ధారంలో ముంచెత్తబోతున్నాయని తెలుసుకోలేకపోయింది

ఉమామహేశ్వరరావుకు ఉబ్బసం ప్రకోపించింది ఎప్పటివలె మందులతో తనదారి తాను చూచుకోలేదు తనతో బాటే ఉమామహేశ్వరరావును కూడా తీసుకుపోయింది

పూర్ణగర్భిణి అయిన అరుణకు అది అఘాతమే అయింది ఆమె ఆత్మహత్యకు పాల్పడకుండా చూచుకోవడం కాంతమ్మకు పెద్ద సమస్యే అయింది

అరణ కళ్ళు వర్షమేఘాలే అయాయి

మింటికీ మంటికీ ఏకధారగా వర్షధారలు

కుటుంబరావు గుండె కూలబడినట్టయింది

కొడుకులకూ, కూతుళ్ళకూ టెలిగ్రాములు యిప్పించాడు

వారినుండి కేవలం సానుభూతి సందేశాలే వచ్చాయి

కుటుంబరావు గుండె కూడదీసుకుని అల్లుడి కర్మకాండలు పూర్తి చేశాడు


అరుణ గర్భంలోని బిడ్డను తలుచుకుంటూ అరుణమను కోల్పోయిన సాయం సంధ్యలా రోజులు గడుపుకునివస్తోంది

ఓ నాటి అర్ధరాత్రి

అరుణకు పురిటి నొప్పులు మొదలయ్యాయి గిలగిలలాడిపోతోంది సాయంత్రం నుండి ఆకాశం అంతటా జీమూతాల్లా కమ్ముకుని వున్న మేఘాలు ప్రళయభీకరంగా వర్షించసాగాయి.

అసలే సుకుమారి అయిన అరుణ పురిటినొప్పులకు తట్టుకోలేకపోతోంది ఉన్న ఆదతోడల్లా అప్పటికే వృద్ధాప్యదశలోకి అడుగుపెడుతున్న కాంతమ్మ బయటకుపోయి డాక్టరును తెచ్చే ఓపికలేని స్థితి కుటుంబరావుది

యమయాతనపడి ప్రసవించింది అరుణ పనస



పండులాంటి మగబిడ్డ తన బిడ్డను కనులారా చూచుకోనైనాలేదు అరుణ

నిస్రాణగా కనులు మూతలు పడ్డాయి

చేతనయిన సపర్యలుచేస్తోంది కాంతమ్మ.

అరుణకు ఎగశ్వాస ఆరంభమయింది

కాంతమ్మ కంగారుపడింది కుటుంబరావును వెంటనేవెళ్ళి డాక్టరును ఎవరినైనా వెంటబెట్టుకుని రమ్మంది

కుటుంబరావుకు కన్ను సరిగా ఆనదు కాలు సరిగా సాగదు అయినా ముందున్న సమస్య కన్నబిడ్డ ప్రాణం! ఎలాగో దేవుకుంటూ ఆ అర్ధరాత్రి, ఆ కుంభవృష్టిలో బయలుదేరాడు

డాక్టరును వెంటబెట్టుకునివచ్చాడు

కాని ఏం లాభం?

అప్పటికే అరుణలోని ప్రాణవాయువు అనంత వాయువులో కలిసిపోయింది

చేసేదేమిలేక ఫీజయినా పుచ్చుకోకుండా వెనుదిరిగాడు డాక్టరు

కుటుంబరావు చైతన్యరహితంగా మంచంమీద కూలబడ్డాడు

తెల్లవారింది

కుటుంబరావు పరిస్థితి తెరిపి మరపులుగావుంది మధ్య మధ్య ఏవేవో కలవరిస్తున్నాడు

కాంతమ్మ అందరికీ టెలిగ్రాములు యిప్పించింది

శంకరం–అతడికుటుంబం, సూర్యం, కూతుళ్ళు రుక్మిణి, లక్ష్మి, మంగ తమతమ కుటుంబాలతో దిగారు

అన్నయ్యా! అన్నయ్యా! పిల్లలంతా వచ్చారు కుటుంబరావును కుదిపి కుదిపి చెప్పింది కాంతమ్మ

కుటుంబరావు అతి కష్టంమీద కళ్ళు తెరిచాడు

ఎదురుగా తనవారందరూ కనిపించారు

తృప్తితో కళ్ళు మిలమిల మెరిశాయి

అదెంతసేపు?

ఒక్క క్షణం!

మరుక్షణంలోనే కుటుంబరావు కళ్ళు మూతలు పడ్డాయి

అవి మరి తెరుచుకోలేదు

తండ్రికి, చెల్లిలికి అంత్యక్రియలు నిర్వర్తించారు కొడుకులు

కనులైనా తెరవని పసికందుతో అవస్థపడుతోంది కాంతమ్మ

అప్పుడు చర్చ లేచింది

"ఒరే అన్నయ్యా! ఈ బిడ్డను నువ్వు తీసుకవెళ్ళి పెంచరాదురా?" అడిగింది రుక్మిణి

శంకరం ఏమనునో!

ఈలోగా అతడి భార్య కలగజేసుకుని, "ఏం? అంత ప్రేమ ఒలికిపోతూంటే మీరే తీసుకెళ్ళచ్చుగా?" అంది

రుక్మిణి ఏమో అనబోతోంది ఇంతలో ఆమె భర్త కేశవరావు కలగజేసుకుని "దిక్కులేని పిల్లలందరినీ చేరదీసి పెంచడానికి నా యిల్లేమి అనాథశరణాలయం కాదు" అన్నాడు ముఖం మురకటించుకుంటూ

మిగిలిన అక్కచెల్లెళ్ళు వారి భర్తలవైపు చూచారు

భర్తలు భార్యలవైపు చూచారు

కళ్ళతోటే సంభాషించుకున్నారు వారందరూ

వారందరూ కూడా రుక్మిణీ–కేశవరావుల అభిప్రాయమే తమదీను అన్నట్టు మౌనంగా చూస్తూ వుండిపోయారు

జరుగుతున్న బాగోతం అంతా గమనిస్తూనే వుంది కాంతమ్మ

అప్పటికింకా ఏ అభిప్రాయమూ చెప్పకుండా మిగిలినవాడు సూర్యమే!

అతడు వెకిలిగా నవ్వుతూ అందరిదీ అదే అభిప్రాయం అయినప్పుడు నేను మాత్రం వేరే ఏమంటాను? అనాథశరణాలయంలోనే చేరుద్దాం! అని బిడ్డవైపు అడుగువేయబోయాడు

వారి నీచబుద్ధి చూచి కాంతమ్మ కడుపు ఉడికింది కోపం తారాస్థాయికి చేరుకుంది

అప్పటికి సూర్యం బిడ్డ వున్న మంచాన్ని సమీపించాడు ఒంగి బిడ్డను అందుకోబోయాడు

ఆగు! బిడ్డ ఒంటి మీద చేయి వేశావంటే మాట దక్కదు కాళికలా గర్జించింది కాంతమ్మ

హఠాత్పరిణామానికి సూర్యం స్థాణువైపోయాడు

అందరూ రాతి బొమ్మల్లా చూస్తూ ఉండిపోయారు

కాంతమ్మ వెళ్ళి పొత్తిళ్ళలోని బిడ్డను అద్దాలలో వేసుకుని, వారివైపు తిరిగి 'దౌర్భాగ్యుల్లారా! రక్తం పంచుకుని పుట్టినవాడికి మీరు చేసే నిర్వాకం యిదట్రా! మీరెవరూ వీడిమీద జాలి ఒలకపొయ్య నక్కరలేదు వీడిని నేను పెంచుతానర్రా! నేను పెంచుతాను అంది

ప్రయాణం

ప్రయాణం ప్రారంభిస్తూ తానేడుస్తాడు
దిగిపోతూ తనవారి నేడిపిస్తాడు
ఏడుపుకూ ఏడుపుకూ మధ్య
నడవ లేనంత దూరం నడుస్తాడు
మోయలేనంత బరువు మోస్తాడు
దూరాన్ని జీవితం అంటాడు
భారాన్ని అనుభవం అంటాడు
దూరాభారాల మధ్య దాహం తీరక
ఎండమావుల కోసం మళ్ళీ ఏడుస్తాడు
ఏడుస్తూ, కార్చేడుస్తూ
ముందుకు పోతున్నా ననుకుంటూ వెనక్కు నడుస్తాడు
ఎటు నడిచినా వచ్చేది ఒక్కటే
అజ్ఞానం చీకటి గుహ!
అది తెలిస్తే మరింత నిరీహ!

–కొండముది శ్రీరామచంద్రమూర్తి

వర్షించని మేఘం

ఆమె ఆవేశంతో వారిలో చైతన్యం వచ్చింది

ఆహా! ఏం చెప్పిందండీ! ఇన్నాళ్ళూ దిక్కులేక మా యింట్లోపడి మేసింది ఇది పెంచుతుందట పెంచుతుంది! అవహేళనగా అన్నారు

ఆమె సంరక్షణ వల్లనే తాము పెరిగామన్న జ్ఞానం లేకపోయింది వారికి ఆ సమయంలో

నలుగురూ నాలుగు మాటలతో కాకుల్లా పొడవసాగారు కాంతమ్మను

కాంతమ్మ ఒక్కక్షణం నిర్ఘాంతపడిపోయింది

తాను తొందరపడుతోందా! ఈ బరువు ఎత్తుకో గలదా! వాళ్ళందరూ భయపడే ఈ బరువును ఎత్తుకోవడం మానేశారా!

కాని

ఈ బిడ్డ ఏం కావాలి?

బిడ్డవైపు మరోసారి చూచింది కాంతమ్మ

అమాయకపు శిశువు

అన్నెం పున్నెం–పాపం పరమార్థం–ఏ కల్మషం తెలియని అమాయక శిశువు!

ఈ శిశువు ఏం కావాలి?

వీళ్ళ మాటలకు ఏంకావాలి?

కాకుల్లా పొడుస్తున్నారు

కాంతమ్మ వాళ్ళకు అవకాశం యివ్వదలుచుకో లేదు మరెక్కడైనా వంటకు కుదురుకుంటే వీడిని పెంచడం సమస్య కాదనుకుంది ఓ నిర్ణయానికి వచ్చింది

వాళ్ళవైపు కన్నెత్తి అయినా చూడకుండా అద్దాలలోని బిడ్డతో యింటి గుమ్మం దాటింది కాంతమ్మ

కాకులు నిర్ఘాంతపోయి చూస్తున్నాయి ☐

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

పాఠకుల ప్రశ్నలకి బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ వైద్య ప్రముఖుని సమాధానాలు

పి. లక్ష్మి, రజానగరం,
జి పద్మ, మల్లిగూడెం

ప్ర ముఖము మీద మచ్చలు, మొటిమలు, పెదవులు పగలటం

జ విడవకుండా బైద్యనాథ్ సురక్త ప్రాంగ్ రోజుకు రెండు సార్లు 2 చెంచాలు మందు రెండు చెమ్చాలు నీళ్ళు కలిపి వాడండి వేడి చేసే పదార్థములు, అజీర్ణ పదార్థములు నిషేధము, మలబద్ధకము లేకుండా చూసుకోండి

వి. మురళి, విజయవాడ

ప్ర బలము లేదు, సుఖము లేదు

జ బైద్యనాథ్ చ్యవనప్రాశ స్పెషల్ 1 చెంచా బైద్యనాథ్ విటాఎక్స్ 2 మాత్రలు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పాలతో సేవించండి విశ్రాంతి అవుసరము

వి. వెంకటాద్రి, వనపర్తి

ప్ర అరచేతిలో పొట్టు పోవడము, తల వెంట్రుకలు రాలిపోవడము

జ బైద్యనాథ్ సురక్త ప్రాంగు రోజుకు రెండు సార్లు 2 చెంచాలు చొప్పున తీసుకుంటూ తల నూనెగా బైద్యనాథ్ భృంగరాజ తేల్ వాడండి వేడి చేసే వస్తువులు, తలకు వేడినీటి స్నానము మానాలి

పి. సురేష్, నిర్మల్

ప్ర నా వయస్సు 17 సం లు నేను పొట్టిగా ఉన్నాను, పొడుగు పెరగటానికి ?

జ : బైద్యనాథ్ చ్యవన ప్రాశ స్పెషల్ 1 చెంచా ఉదయం సాయంత్రం పాలతో సేవిస్తూ వ్యాయామము చేస్తే పొడుగు పెరగటానికి వీలు పడవచ్చు

డి. వెంకటరమణ, ఖుర్దారోడ్డు(ఒరిస్సా)

ప్ర : కాళ్ళు చేతులు వణుకుతాయి

జ : బైద్యనాథ్ చ్యవనప్రాశ స్పెషల్ 1 చెంచా బైద్యనాథ్ విటా-ఎక్స్ 1 మాత్ర ఉదయం సాయంత్రం పాలతో సేవించండి భోజనం తరువాత బైద్యనాథ్ అశ్వగంధారిష్ఠ ప్రతిరోజు రెండు సార్లు తీసుకోండి

జి. రత్నమోహన్, జగ్గయ్యపేట
ఏ. సురేష్, ఆదిలాబాద్

ప్ర : మొహము నిండా మొటిమలు, కురుపులు జ్ఞాపకశక్తి తక్కువ

జ : మొటిమలకు కురుపులకు బైద్యనాథ్ సురక్త ప్రాంగ్ లోనికి వాడండి బైద్యనాథ్ తువరక తైలము పైకి వ్రాయవచ్చు జ్ఞాపకశక్తికి బైద్యనాథ్ బ్రైన్ టాబిలెట్స్ ఉదయం సాయంత్రం పాలతో సేవించాలి

మేడిశెట్టి వెంకటేశ్వరరావు, తాపేశ్వరం

ప్ర తలలో పొలుసులు, చుండ్రు

జ బైద్యనాథ్ రక్త శోధక టాబిలెట్సు 1 చొప్పున, బైద్యనాథ్ సురక్త ప్రాంగ్‌తో 2 చెంచాలు మందు 2 చెంచాలు నీళ్ళు కలిపి ఉదయం సాయంత్రం లోనికి తీసుకోవాలి బైద్యనాథ్ తువరక తేల్ నెత్తికి రాసుకొని తరువాత సీకా కాయతో స్నానము చేయాలి, బైద్యనాథ్ భృంగరాజ తేల్ తల నూనెగా వాడండి ఎక్కువ వేడిగా ఉండే నీటితో తలస్నానము చేయవద్దు సబ్బులు తల స్నానముకు వాడకండి

కంచి నారాయణమూర్తి, బళ్ళారి
పి రమేశ్‌నాయుడు, తిరుపతి

ప్ర : సుగర్ వ్యాధి, జ్ఞాపకశక్తి తగ్గుట

జ బైద్యనాథ్ మధుమేహారి యోగ్ 1 మాత్ర ఉదయంపూట, బైద్యనాథ్ ఒసంతకుసుమాకర రస 1 మాత్ర సాయంత్రం గానీ రాత్రి పరుండ పోవునపుడు పాలతో గానీ మంచినీటితో గానీ సేవించండి షుగర్ తగ్గితే ఒసంత కుసుమాకర రస ఒక్కటే వాడండి మంచి అయుర్వేద వైద్యులను సంప్రతించితే మంచిది

అన్నదేవరబాబు, రామచంద్రపురం

ప్ర సంయోగములో ఎక్కువ కాలము ఉండుటకు

జ బైద్యనాథ్ విటాఎక్స్ 1 మాత్ర బైద్యనాథ్ చ్యవన ప్రాశ్ స్పెషల్ 1 చెంచా ఉదయం, సాయంత్రం పాలతో సేవించాలి రాత్రి పడుకో పోయే టప్పుడు బైద్యనాథ్ స్వర్ణ మకరధ్వజ 1 మాత్ర పాలతో సేవించాలి విశ్రాంతి అవుసరము

యస్ వెంకటరమణ, విశాఖపట్నం

ప్ర అతిమూత్ర వ్యాధి, గుండెదడ, శరీరము అంతా నొప్పులు

జ బైద్యనాథ్ బహుమూత్రాంతకరస 1 మాత్ర ఉదయం మరియు బైద్యనాథ్ ఒసంత కుసుమాకర రస 1 మాత్ర సాయంత్రం చొప్పున కొంత కాలము వాడండి

కె గాంధిరెడ్డి, నెల్లూర్లు

ప్ర దీర్ఘ సుఖ రోగాలకు మీ సలహా?

జ మంచి అయుర్వేద వైద్యుని సంప్రతించండి ఇకనైనా జాగ్రత్తగా ఉండండి

కటకంశెట్టి గోపి, శ్రీకృష్ణనగర్, హైదరాబాద్

ప్ర సన్నగా ఉన్నాను పొట్ట లేకుండా లావు కావాలి

జ మంచి అహారము తీసుకోవాలి

బైద్యనాథ్ విటా ఎక్స్ 2 మాత్రలు చొప్పున, బైద్యనాథ్ చ్యవనప్రాశ స్పెషలు 1 చెంచా పాలతో ఉదయం సాయంత్రం తీసుకొని తెల్లవారు జామున వ్యాయామం (సూర్య నమస్కారములు) చేయాలి

రాజ్యలక్ష్మి, గన్నవరం

ప్ర పాటలుపాడేటప్పుడు గొంతు సవరించుకోకుండా ఉండాలంటే

జ బైద్యనాథ్ బ్రెయిన్ టాబిలెట్సు 2 చొప్పున బైద్యనాథ్ శంఖపుష్పి సిరప్ 2 చెంచాలు మందు 2 చెంచాలు నీటితో కలిపి ఉదయం సాయంత్రం తీసుకోవాలి ఉదయం సాయంత్రం 2 లవంగాలు, 4 మిరియాలు పొడిచేసి పాలతో కలిపి తాగండి కారము, పులుపు, ఉప్పు తగ్గించండి

యస్ చిరంజీవులు, టెక్కలి

ప్ర నాకు 24 సంవత్సరములు గడ్డం మీసం పెరగటంలేదు

జ గడ్డం మీసం ఉన్నా లేకపోయినా రెండు రోజులకొకసారి ఉన్నదానినే క్షవరం చేస్తూ ఉండండి క్షవరం చేసిన తర్వాత మహా భృంగరాజ్ తేల్ వ్రాసి మర్దన చేయండి కొంత కాలం అలా చేస్తే పెరగవచ్చు □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

ప్రశ్న :......................................

....

....

పంపిన వారి పేరు :

పూర్తి చిరునామా :

"రేపు"

చిరంజీవి

రేపు అనేది తలుచుకుంటే ఎంత మధురంగా ఉంది అపుడు నిజంగా రేపనేది నా జీవితంలో మరచిపోలేనిది

అప్పుడే భోజనంచేసి పడుకున్న నాకు ప్రతి నాటాలే వినిపించే రేడియో రణగొణ ధ్వనులకి ఎదుర పట్టటం లేదు అది కాదు నాకు నిద్ర పట్టకపోవటానికి కారణం ఎక్సైట్‌మెంట్. ప్రస్తుత రేపును తల్చుకుంటే


కులాలు వేరైనా పెద్దలు కాదన్నా, సంఘం అడ్డు పడినా అందరిని ఎదిరించి నిష్కల్మష ప్రేమకు ఎదురులేదు అనిపించుకొని తెల్లారితే ఇద్దరికి పెళ్ళవుతుంటే ఆ యువ జంటకు ఎంత మధురంగా ఉంటుంది 'రేపు'


రాత్రింబవళ్ళు కష్టపడి అమ్మా, నాన్న చదివించిన చదువుకు సార్థకత తెల్లారితే పేపరులో రాబోయె రిజల్ట్సును చూసుకోవాలనుకునే విద్యార్థికి ఎంత ప్రేమ "రేపం"టే

ఎన్నెన్నో ఆఫీసులచుట్టూ తిరిగి ఎన్నో 'నో వేకెన్సీ' బోర్డులు చూచిన నిరుద్యోగి ఆఖరి అవకాశం తెల్లవారితే అపాయింట్‌మెంటు ఆర్డరు వస్తున్నదని తెలిసిన నిరుద్యోగికి ఎంత ఇష్టం 'రేపు'

తీసుకున్న జీతం మొదటి వారంలోనే అయిపోంగా మిగతా 3 వారాలు ఎలాగో అప్పులతో నెట్టుకొచ్చి చివరి రెండు రోజులు గంజినీళ్ళతో కాలం గడిపిన ఉద్యోగికి రేపు వచ్చే జీతంమీద ఎంత మమకారం?


కాని-





సామ్రాట్ 18:46:0

మీ లేత మొక్కలకు కావలసిన పోషకాహారం !



- వర్షాధార ప్రాంతాలకోసం ఆదర్శవంతమైన, అత్యధిక పోషక పదార్థాలు గల ఎరువు
- ఎదిగే మొక్కలకు నత్రజని, ఫాస్ఫేట్ అనే సరైన పోషక పదార్థాలను, సరైన పాళ్లలో అందిస్తుంది
- దీన్ని ఎరువు-విత్తనం గొర్రు ద్వారా సులభంగా వేయవచ్చు—ఆ విధంగా పంటకు పూర్తిగా అందుతుంది
- దీనిలో గల 18 శాతం నత్రజని అమోనియా రూపంలో ఉంటుంది—కనీసపు వర్షపాతంతో సైతం ఇది లేత మొక్కలకు అత్యవసరంగా కావలసిన పోషక శక్తినిచ్చి అవి తొందరగా, ఏపుగా ఎదిగేలా చేస్తుంది
- దీనిలో గల 46 శాతం ఫాస్ఫేట్ నీటిలో కరిగే రూపంలో ఉంటుంది—ఇది వేళ్లు బలంగా ఎదిగి లోతుగా వ్యాపించేలా చేస్తుంది అంచేత మొక్క భూమి నుంచి మరింత ఎక్కువగా పోషక పదార్థాలనీ, తేమనీ పీల్చుకోగలుగుతుంది
- దీనిలో హెచ్చు పాలులో వుండే ఫాస్ఫేట్, చిక్కుడు జాతి పంటల్లో వేళ్ల బొడిపెలు (నాడ్యూల్స్) గాలి నుంచి హెచ్చు నత్రజని పీల్చుకొనేందుకు తోడ్పడుతుంది—అంచేత మొక్కలు ఎత్తుగా, ఆరోగ్యంగా ఎదిగి, నాణ్యమైన దిగుబడి పుష్కలంగా ఇస్తాయి
- **సంతులితమైన ఎరువులు అత్యధిక దిగుబడికి హామీ. • జువారి ఉచిత భూసార పరీక్ష సేవకోసం అడగండి.**

జైకిసాన్ ఎరువులు

తెలివైన రైతులకు సుఖ సంపదల మార్గం.

జువారి ఆగ్రో కెమికల్స్ లిమిటెడ్ జైకిసాన్ భవన్, జువారినగర్ గోవా 403 726

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు :

సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగ్‌పూర్, పుణే, ఇండోర్, ఆగ్రా, ఔరంగాబాద్, జువారినగర్

LINTAS ZUA P 153 2317 TL

"రేపు"

ఇవేమీ నా ఆత్రుతకు, ఉత్సాహానికి, పెల్లుబికే వస్తున్న ఆనందానికి కారణాలు కావు

ఆ లెక్కకొస్తే నాకు నిన్నటిదాకా రేపంటే ఎంతో భయం, బాధ, నిర్లక్ష్యం, నిస్పృహ

నాకు ప్రేమించే తీరిక లేదు అవకాశం లేదు. డిగ్రీ వచ్చి దాదాపు 10 సం లయ్యింది గవర్నమెంటు ఉద్యోగంమీద ఆశ వదులుకుని 2 సం లు అయింది. ఈ పరిస్థితులలో రేపంటే భయంతో నే గడిపేవాడిని

'పెళ్ళీడుకొచ్చిన పెద్ద చెల్లెలికి పెళ్ళెలా చేయాలి?'

'నాన్న మిగిల్చి వెళ్ళిన అప్పులు ఎలా తీర్చాలి?'

'వంట చేస్తూ మంటలకు కాలిపోయిన అమ్మ కళ్ళు ఎలా బాగు చేయించాలి?'

ఈ సంసారాన్ని ఏ ఉద్యోగం లేకుండా ఎలా నెట్టుకురావాలి? అన్నీ ప్రశ్నలే అంతా అంధకారమే. అన్నీ భయాలతోనే ఇన్నాళ్ళూ ఎలాగో నెట్టుకొచ్చాను.

కాని ..

రేపు" నా ఆశాకిరణం

నా జీవిత ధ్యేయాలు రెండే రెండు. అవి-

అమ్మ కళ్ళు బాగు చేయించటం

చెల్లాయి పెళ్ళి చేయటం

వాటిని నెరవేర్చే రోజు 'రేపే'

ఒక్కసారి నా పెరిగిన గడ్డం నిమురుకున్నాను. బాధగా వారం రోజులనుండి పేపరు కూడా చూడటం లేదు ఉద్యోగాల వేటలో విసిగిపోయి-

వారం రోజులక్రితం

ఏదో చిన్న కంపెనీలో ఇంటర్వ్యూకై విజయవాడ వెళ్ళాను. మామూలుగానే ఏ ఉత్తరం, దక్షిణం లేని నాకు రాలేదు ఆ ఉద్యోగం కూడను. ఎలా వస్తుంది? రాజకీయాలకోసం పోటీలుపడి ప్రతి చిన్న సమస్యకూ బంద్‌లు, హర్తాళ్ళు చేయించే ఈ అధికార, ప్రతిపక్షాలు నిరుద్యోగ నిర్మూలనకు ఒక చిన్న పథకం కూడా వేయనంతకాలం ఏ చదువుకున్నవాడికి ఉద్యోగం వస్తుందనే గ్యారంటీ లేదు.

కాళ్ళీడ్చుకుంటూ బస్టాండు వైపు బయలు దేరాను వెనుకనుంచి ఎవరో పిలిచినట్టయింది నా పరధ్యానలో ఇక్కడ నన్ను పిలిచేవారు ఎవరులే అనుకొన్నాను కాని భుజంమీద చేయి పడగానే ఉలిక్కిపడి వెనుకకు తిరిగాను గుర్తు పట్టడం కొంచెం కష్టమయింది

"ఒరేయ్ ఇంకా నన్ను గుర్తుపట్టలేదా?" ఆశ్చర్యంగా అన్నాడు శేఖర్, నా చిన్ననాటి స్నేహితుడు

"ఎలా గుర్తుపట్టగలనురా? అప్పటికి, ఇప్పటికి ఎంతో మారిపోయావు ఇంతకీ ఏంచేస్తున్నావు?" అన్నాను దర్జాగా, ఠీవిగా ఉన్న అతనికేసి చూస్తూ

"ఇక్కడే ప్రాక్టీస పెట్టాను డాక్టర్‌గా, బాగానేఉంది నీ సంగతేమిటి?" అడిగాడు నిర్భాగ్య స్థితిలో ఉన్న నా దుస్తులకేసి చూస్తూ

నా పరిస్థితి వివరించటానికి నేను మొహమాట పడలేదు వాడి దగ్గర నాకా చనువుంది

'డోంట్‌వర్రీ బ్రదర్ నాకు తెలిసిన ఒక 'ఐ స్పెషలిస్ట్ అమెరికన్ డాక్టర్ వారం రోజుల తర్వాత విజయవాడ వస్తున్నాడు అన్నీ నేను సిద్ధంచేసి ఉంచుతాను అయితే అతడు ఒక్కరోజు మాత్రమే విజయవాడలో ఉంటాడు ఆ రోజుకు అమ్మను తీసుకుని వచ్చేయి ఆపరేషన్ చేయిద్దాం" చెప్పాడు శేఖర్

"నాకు ఈ సహాయం చేయరా, నీ మేలు ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేను" అన్నాను కృతజ్ఞత, ఆనందంతో చెమ్మగిల్లిన కళ్ళు తుడుచుకొని వీ డ్కోలు తీసుకుంటూ

అప్పటినుండి మా యింటిలో నిస్తబ్దత, నీరసం ఎగిరిపోయాయి మళ్ళీ మంచి రోజులు వచ్చినయి అనుకున్నాను విజయవాడ ప్రయాణం 'రేపే' అంటే మరి నా కెంత ఆనందం తల్లి రుణం తీర్చుకునే అవకాశం వస్తుందంటే ఏ కొడుక్కి మాత్రం ఆనందంగా ఉండదు

నా ఉత్సాహాన్ని చూసి అప్పుడప్పుడు "పిచ్చన్నయ్యా' అంటుంది నా చెల్లాయి

చెల్లాయి అంటే గుర్తొచ్చింది జీవితంలో రెండో ధ్యేయం నెరవేర్చేరోజు కూడా రేపే పది రోజులక్రితం చూసి వెళ్ళిన విజయవాడ పెళ్ళి కొడుకు తల్లిదండ్రులు కూడా రేపే రమ్మన్నారు ముహూర్తాలు పెట్టుకోవటానికి ఎన్నో సంబంధాలు చూసి వెళ్ళిపోయినా, పెళ్ళీడు వయస్సు దాటిపోతున్నా బాధ పడని నా చెల్లాయి కళ్ళల్లో ఎంతో ఆనందం చూశాను ఆ రోజు

ఎంత ఖర్చయినా, కష్టపడయినా ఈ సంబంధం ఖాయం చేయదల్చుకున్నాను వీళ్ళు అడిగిన పదివేల రూపాయల కోసం ఇల్లు తాకట్టు పెట్టాను పెళ్ళి సమయానికి యిస్తానన్నాడు శేఠ్‌గారు రేపు వెళ్ళి ముహూర్తాలు పెట్టుకోవాలి పెళ్ళివారు పెట్టిన ఆఖరి రోజు గడువు కూడా రేపే. లేకపోతే వేరే సంబంధం చూసుకుంటామని కబురు చేసారు

వారం రోజులనుండి అన్ని పనులతో తిరిగిన నాకు అలసటతో కళ్ళు మూతలు పడుతున్నాయి కాని వాటిస్థానే నా గుండెల్లో పెల్లుబికే ఉద్వేగం, ఎప్పుడు తెల్లవారుతుందా అనే ఆత్రుత నిద్ర కళ్ళను డామినేట్ చేస్తున్నాయి

మా ఊరు విజయవాడకు దాదాపు 40 కిలో మీటర్ల దూరంలో ఉన్న చిన్న కుగ్రామం ఉదయం 8 గంటలకు ఒకే ఒక బస్సుంది విజయవాడకు మళ్ళీ వేరే రవాణా సౌకర్యం లేదు విజయవాడ వెళ్ళాలంటే అందుకే అన్నీ సిద్ధం చేసుకున్నాము ఈ రాత్రికే

ఆలోచిస్తూ ఎప్పుడో నిద్రలోనికి జారుకున్నాను రేపు" మారబోయే నా భవిష్యత్తును తల్చుకుంటూ

రణగొణధ్వనులు, ఉదయం సుప్రభాతాలతో పక్కింటివాళ్ళ రేడియో చేస్తున్న మేలుకొలుపుతో ఉలిక్కిపడి లేచాను, అప్పుడే తెల్లారిందా అనే ఆదుర్దాతో

ప్రాంతీయ వార్తలు ప్రారంభమైనాయి యధాలాపంగా విన్నాను హడావిడిగా లేస్తూ-

అధిక ధరలకు నిరసనగా మొన్న ప్రతిపక్షాలవారు చేసిన బంద్‌కు ప్రతిగా ఈరోజు అధికారపార్టీవారు రాష్ట్రమంతటా "బంద్ తలపెట్టారు ముందు జాగ్రత్త చర్యగా రాష్ట్ర రోడ్ రవాణా సంస్థవారు బస్సు సర్వీసులన్నింటినీ రాష్ట్రవ్యాప్తంగా రద్దు చేసారు '

కోటి ఆశలతో, మరెన్నో కోర్కెలతో లేచిన నేను నా (దేశ) నిర్భాగ్యస్థితిని తల్లికి, చెల్లికి చూపించలేక కుప్పకూలిపోయాను కళ్ళ వెంబడి ధారాపాతంగా నీళ్ళు కారే విషయం నాకు తెలియదు □

ఇటీవల కొత్త ఢిల్లీలో రాష్ట్రపతి జైల్‌సింగ్ డా. కరుణశ్రీని ఢిల్లీ ఆంధ్ర సంఘం స్వర్ణోత్సవాల సందర్భంగా సత్కరిస్తున్న దృశ్యం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును కూడా చిత్రంలో చూడవచ్చు



హైదరాబాద్ నోట్‌బుక్

మూడు వాఙ్మయ శిఖరాలు ఆవిష్కరణ :

గత శతాబ్ది చివరి నుంచి ఈ శతాబ్ది ఉత్తరార్థంలో కొన్ని దశకాల వరకు తెలుగు సంస్కృత సాహిత్య సరస్వతులను కొసేసిన వారు మానవల్లి రామకృష్ణ కవి, వేటూరి ప్రభాకరశాస్త్రి, నిడుదవోలు వెంకటరావు గార్లు వీరు ముగ్గురూ అవతరించకపోతే అపూర్వమైన గ్రంథాలు లభించేవా? వివిధ ప్రక్రియలలో నూతన వైఖరులు వెలువడేవా? సంప్రదాయ విశేషాలు తెలిసేవా? – అనిపిస్తుంది ఈ ముగ్గురూ కూడా దాదాపు ఒక కోవకు చెందిన విద్వద్వరేణ్యులు రామకృష్ణ కవి గారు 1866 లో చెన్నపురిలోని నుంగంబాకంలో జన్మించారు పట్టభద్రులైన పిదప అప్పటి నిజాం ప్రాంతంలోని వనపర్తి సంస్థానంలో విద్యాశాఖాధికారిగా చేశారు తెలుగులో నన్నెచోడుని కుమార సంభవం, క్రీడాభిరామం, ప్రబంధ మణిభూషణం మున్నగు అపూర్వ గ్రంథాలు సంస్కృతంలో భరత నాట్య శాస్త్రం, కుందమాల, చతురాణీ, అవంతి సుందరీ కథా మున్నగు వాటిని సంస్కరించి ప్రచురించారు తమ నాట్యశాస్త్ర పరిశోధనానుభవంతో భరత కోశమనే గొప్ప నాట్యశాస్త్ర నిఘంటువును సిద్ధపరచారు ఈ నిఘంటువు నిర్మాణంతో వాది మత్త గజాంకుశం, వీణారహస్యం, కుండలీ మణి దర్పణం, నాట్య దర్పణం మున్నగు సంస్కృత గ్రంథాలను ఆంధ్ర ద్రవిడ కర్ణాటక కేరళ వాఙ్మయాలలోని నాట్యశాస్త్ర గ్రంథాలను పరిశీలించి 'నామ్నా భరత కోశోయం, విద్యా వ్యసనినాం ముదే" రచించానని చెప్పుకొన్నారు సంస్కృత గ్రంథాలు కవి గారికి విశ్వవిఖ్యాతి కలిగించాయి కథా సరిత్సాగరంలోని మృగావతి కథను స్వతంత్ర తెలుగు కావ్యంగా తీర్చారు వసంత విలాసమనే మరొక మహా కావ్యం రచించారు అవి పూర్తిగా ప్రాచీన ప్రబంధాలకు దీటుగా వుంటాయి నన్నెచోడుని కుమార సంభవం కర్తృత్వం పైన కాలం పైన, అస్తిత్వం పైన తెలుగు నాట భయంకరమైన విమర్శ ఝంఝా మారుతం చెలరేగింది కాని, కవిగారు పెదవి కదపలేదు ఇంతటి వారు చివరకు చాల దీనావస్థలో 91 ఏట, 1957 సెప్టెంబర్ 21 న పరమపదించారు 90 వ ఏట-ఒక మారు ఆయనను దర్శించినప్పుడు "సెంచరీ కొట్టాలని వుందయ్యా' – అన్నారు కాని కొట్టలేకపోయారు ఇక వేటూరి ప్రభాకరశాస్త్రి గారు తెలుగు భాషా పరిశోధన రంగంలో ప్రాగ్రేసరులై తొలిసారిగా శాస్త్రీయ పద్ధతిలో స్వతంత్ర దృక్పథంతో వ్యవహరించి, జానపద దేశి సాహిత్యాలను వెలుగుకు తెచ్చి, భాషా శాస్త్రాన్ని సమీక్షించి, అపూర్వ సంకలనాలను ప్రచురించి, ప్రాచీన గ్రంథ పరిష్కరణలో కొత్త బాటలు వేసి, చరిత్ర శాసన పరిశోధనలో విశిష్ట మార్గం తొక్కిన మహనీయులు. ఏ రంగంలో ప్రవేశించినా, మౌలికంగా ముందుకు పోయిన మహాపరిశోధకులు ఈయన బసవ పురాణం, క్రీడాభిరామం, సుగ్రీవ విజయం, అన్నమాచార్య చరిత్ర మున్నగు వాటికి వ్రాసిన విపులాతి విపుల పీఠికలు విలువ కట్టలేనివి. ఈయన వ్రాసినదంతా మౌలికమూ, కలకాలం నిలిచేది ఈయన పీఠికలే గొప్ప గ్రంథాలవుతాయి కొన్ని వందల వ్యాసాలు దాదాపు ఇరవై మూడు సంపుటాలవుతాయి శాసన పరిశోధనలో పెక్కు అపూర్వ విషయాలు తెలిపిన వారీయన సాహిత్యానికి తోడు, పతంజలి వలె యోగంతోను, చికిత్సతోను, భాషా సంస్కరణతోను వెలుగొందినట్టి వారీయన జీవితంలో అను పదం, అనుక్షణం సత్య గవేషణమే ఆయన సాగించిన యోగం, అదే ఆయన భోగం నేటి ఎగుడు దిగుడు సమాజంలో కష్టజీవుల కరుణ గాథలకు జలజల కన్నీరు కార్చడం ఆ కన్నీటి వెలుగులో సహానుభూతి సహకారాలు వెలార్చడం, ఆయన హృదయం, అదే ఆయన సాధించిన అభ్యుదయం సజాతీయ విజాతీయ భాషా సాహిత్యాల అంచులు చూచి, లోతులు తీసి, సాదృశ్య వైదృశ్యాలను సమ్యక్ దృష్టితో పరిశీలించి, మథించి మీదు కట్టిన మేలి మీగడలతో తెలుగు తేటలను మార్చి తేర్చి తెలుగు జాతికి అందివ్వడం ఆయన ఉపజ్ఞ, అట్టి సమన్వయమే రసప్రలుబ్ధులకు, పరిశోధన పరాయణులకు రసాయనమని ఆయన ఆజ్ఞ నిడుదవోలు వెంకటరావు గారు శైవ వాఙ్మయ స్వరూపం, జంగమ గ్రంథాలయం, చిన్ననాటి నుంచే తండ్రి గారయిన సుందరం పంతులు గారి నుంచి సంక్రమించిన వాఙ్మయపు వారసత్వాన్ని పదిలంగా కాపాడి, పెంచి ఆంధ్రావళికి అందించి వెళ్ళారు పట్టభద్రులైన పిదప రిజర్వు బ్యాంకులో ఉద్యోగంలో చేరారు అక్కడి అంకెల గజిబిజి గిట్టక పిఠాపురం రాజా శ్రీ సూర్యారావు బహద్దరు వారి పోషకత్వాన వెలువడే సూర్యారాయాంధ్ర నిఘంటువు కార్యంలో పండితులుగా చేరారు పిదప మద్రాసు విశ్వవిద్యాలయం పరిశోధన శాఖలో చేరి రీడరయ్యారు అప్పుడే, పెక్కు గ్రంథాలను పరిష్కరించారు ఉదాహరణ వాఙ్మయ చరిత్ర, దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయము, తెలుగు కవుల చరిత్ర మున్నగు స్వతంత్ర గ్రంథాలు రచించారు

శబ్ద రత్నాకరాన్ని సంస్కరించి అదనంగా కొన్ని వేల పదాలు చేర్చారు ద్రవిడియన్ కాగ్నేట్స్ అనే ద్రావిడ భాషా నిఘంటువు ప్రచురించారు కొన్ని వందలు వేలు పరిశోధన వ్యాసాలు వ్రాశారు సరళ స్వభావులు, ప్రేమమయులు– ఈ ముగ్గురూ మూడు వాఙ్మయ శిఖరాలు ఈ శిఖరాలను సన్నిహితంగా తలెత్తి చూస్తూ ఉండేవాడిని ఆ సాన్నిహిత్యంలో వ్రాసిన మూడు వ్యాసాల సంకలనం ఈ "మూడు వాఙ్మయ శిఖరాలు ఈ పుస్తకానికి రెండు మాటలు మున్నుడిలో వ్రాసినట్లు ఈ ముగ్గురూ వాఙ్మయ సూర్యులు ఈ గ్రంథం నా (తిరుమల రామచంద్ర) కుమారుడు చిరంజీవి శేషశాయికి, రాయచూరు వాస్తవ్యులు శ్రీ పెరుమాళ్ళ రంగాచార్యుల చతుర్థ పుత్రిక చి సౌ అనూరాధకు మే 17వ తేదీన ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో జరిగిన వివాహ సందర్భంలో సాయంకాలం వివాహోపాయనంగా ఆవిష్కరింపబడింది ఆవిష్కరణ సభకు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆచార్య డాక్టర్ యశోదారెడ్డి అధ్యక్షత వహించారు ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృతశాఖ ఆచార్యులు డాక్టర్ ఎం గోపాలరెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరిస్తూ సంస్కృతంలో ప్రసంగించి పుస్తకాన్ని నూతన వధూవరులకు అంద జేశారు ముఖ్య అతిథిగా విచ్చేసిన మహాకవి శ్రీ కాళోజీ నారాయణ రావు మూడు వాఙ్మయ శిఖరాలను గురించి ప్రసంగించారు ప్రారంభంలో తిరుమల రామచంద్ర స్వాగత వచనాల తర్వాత శ్రీమతి గాలి ప్రబావతి నగరే నగరే గ్రామే గ్రామే విలసతు సంస్కృత వాణీ– అనే ప్రార్థన గీతం మధురంగా ఆలపించారు పిదప సుప్రసిద్ధ

(70వ పేజీ చూడండి)

ఆచార్య డాక్టర్ ఎం గోపాలరెడ్డి గారు 'మూడు వాఙ్మయ శిఖరాలు' గ్రంథం ఆవిష్కరించి నవ దంపతులు శ్రీ తిరుమల శేషశాయికి, చి సౌ అనూరాధకు తొలి ప్రతిని అందజేస్తున్న దృశ్యం



ప్రజలలో క్రికెట్ వ్యామోహం

ఫొటో ఫీచర్

–ముకరమ్



భారత క్రికెట్ జట్టు సారథ్యము అంటే 'కిరీటం' కాదు. కొబ్బరికాయ అనవచ్చు. నీరు ఉంటే మెచ్చుకొనుట, లేకపోతే తిట్టటంలాంటిది. విజయం సాధిస్తే అందరి మెప్పు. ఓటమి పొందితే ఘోరమైన విమర్శలు వినిపిస్తాయి. అభిమానులు అభిప్రాయములు వ్యక్తపరుచుట పలు రకాలు



ప్రేక్షకులలో అభిమానము ఎక్కువైతే కూడా ప్రమాదం




రికార్డుల చక్రవర్తి గవాస్కర్ అంటే గిరిజనులకు సహితము అభిమానము

సినీ తారల అభిమానము (షార్జాలో కమెడియన్ మెహమూద్)



అడదానికి అభిమానము ఎక్కువ అయిన ప్రమాదమే





'కెప్టెన్సీ' యివ్వకపోతె 'బూట్లు' వేలాడ దీస్తాము అని కూడా అంటారు!



క్రికెట్ అభిమానము హద్దుమీరితే



అభిమానులు అలిగితే!

సామాన్యుని నుండి దేశ పాలకులకు సహితము అభిమానించబడినది. అందుకేనేమో పాకిస్తాన్ నియంత క్రికెట్ పోటీ తిలకించుటకు మనదేశం ప్రత్యేకముగా వచ్చాడు. పాకిస్తాన్‌లో నేడు నెం1,2 ఎవరు? జనరల్ జియా లేక ఇమ్రాన్



అబ్బ 'సిక్సర్' - ఆనందం





దూరదర్శనం

లత

ఏప్రెల్ 27న – అనివార్య కారణాల వల్ల చక్రవర్తి ప్రసారం చేయలేక పోయారట ప్రత్యామ్నాయంగా మోహినీ విజయం నృత్య నాటిక చూపించారు – చాలా బాగుంది ఈ మధ్య హైదరాబాద్ బాగుపడుతున్నట్లు అనుమానం అదీగాక చక్రవర్తి ఆగిన ఆనందంలో ఈ మోహినీ విజయం మనోమోహనంగా ఉంది

స్వయం సిద్ధ

రచన విజయతెందూల్కర్. మరో స్త్రీని భర్త వదిలి పెడితే నారీ కల్యాణ సమితి లాటి స్త్రీల గుంపు కాలేజీలో అధ్యాపకుడైన ఆమె భర్తని భార్య కాళ్ళ మీద పడేట్లు చేస్తుంది. ఈ సీను బాగుంది. కాని మన స్వయంసిద్ధ తన భర్తని కూడా స్త్రీలు



"స్వయంసిద్ధ"లో ప్రియా తెండూల్కర్

ఘోరావ్ చేస్తున్నట్లు ఊహించుకుని పరమ బిక్క మొహంతో వైవై అంటుంది. దీనికి స్వయంసిద్ధ అని పేరు. ఏమిటో గోల!

* * * *

కన్నడ బసవేశ్వరుడు మహాకవి మహామంత్రీ అయిన వ్యక్తి. గూడల సంగమం అనే చోట ఆయన సమాధి ఉంది బ్రాహ్మణుడై కూడా అనాడే కులతత్వాలు వద్దని బోధించాడు ఈయన శివభక్తుడు. సరిగ్గా తెలుగులో పల్నాటి బ్రహ్మయ్య లాటి వాడు. బ్రహ్మయ్య పెద్ద కవికాడు గాని మహామంత్రీ కులతత్వాన్ని వలదని చాప కూటితత్వాన్ని ప్రవేశ పెట్టిన ఆంధ్రుడు. ఈ దేశంలో కులతత్వం వద్దని అధికారికంగా చెప్పిన బ్రహ్మయ్యకీ బసవయ్యకీ చాలా పోలికలున్నాయి. ఈ రోజు టి. వి వారు బసవయ్య గురించి చిన్న స్కెచ్ ఇచ్చారు త్వరలో బ్రహ్మయ్య గురించి కూడా ఇస్తారని ఆశిద్దాం

అయిసే భీహో తేహై

ఉర్దూ నాటిక. భార్యాభర్తల తగాదాలు కథా వస్తువులైనా మంచి హాస్యం ఉన్నది ఈ నాటికలో – అవును అయిసే భీహో తేహై

కష్మకష్

అమ్రానీ పేరు తప్ప మరొకరి పేరు కనీసం రచయిత్రి పేరైనా చదవ లేనంత వేగంగా తీస్తున్నారు టైటిల్సు అని ఇదివరకే మనవి చేశాను – ఒక రచయిత్రి ఒక స్త్రీ ఖైదీని ఇంటర్వ్యూ చేస్తుంది. చమేలీ ఒక అమాయకురాలు. ఒక సైనికుడిని ప్రేమించి పెళ్ళాడుతుంది. దురదృష్టవశాత్తూ అతను యుద్ధంలో పోయాడని వార్త వచ్చింది కాదు అతను బ్రతికే ఉన్నాడు నేను సుమంగళిని అంటుంది. అందరూ వెక్కిరిస్తారు. చేతిలో ఉన్న గడ్డి మోపుని విసిరేస్తుంది. ఒక స్త్రీ చనిపోతుంది గడ్డి మోపు వల్ల చస్తారా? అని ఆలోచించకుండా ఆమెను జైల్లో పెడతారు ఆ భర్త వచ్చి పోతాడు "జీజీ రెండో పెళ్ళి చేసుకుంటే ఏం? నా భర్త జీవించే ఉన్నాడు నేను సుమంగళిని" అంటుంది కథ బాగుంది

నవతరం

పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు దుశ్చర్యలు ఇందులో కథ చివరలో మారిపోయాడు

సుశీల గారి మధుర గానం విన్నాం ఆనందంగా

ఆంటోనీ క్లియో పాత్రా

క్లియో పాత్రా జగదేక సుందరీ కాదు, ఆంటోనీ అందగాడూ మహావీరుడూ అసలే కాదు షేక్స్‌పియర్ వ్రాసిన దానికీ టి వి. తెర మీద చూస్తున్న దానికీ డైలాగులూ భాషా తప్ప కవి హృదయం అర్థం కానట్లుంది – క్లియో పాత్రా ఏమిటోగా తెలుగు సినిమాలో ముసలి హీరోయిన్ లాగా ఉంది. గడ్డం మీసాలూ నెరిసిన ఆంటోనీ అరుపులు అదో రకంగా అనిపిస్తున్నాయి షేక్స్‌పియర్ క్లియో పాత్రాని రాయల్ పెరల్ అన్నాడు. ఇంధులో నటి నత్త గుల్ల లాగా ఉంది □

హైదరాబాద్ నోట్ బుక్

(67 వ పేజీ తరువాయి)

ఇంద్రజాలికుడు డాక్టర్ బి ఎ పట్టాభిరాం ఇంద్రజాల ప్రదర్శనం చేసి ప్రేక్షకులను సమ్మోహ పరచారు. తర్వాత శ్రీమతి ద్వారం మంగతాయారు గారి వయొలిన్ కచ్చేరీ జరిగింది సుప్రసిద్ధ మార్దంగికులు డాక్టర్ ఎల్లా వేంకటేశ్వరరావు మృదంగం వాయించారు అనంతరం సుప్రసిద్ధ నర్తకి కుమారి జొన్నలగడ్డ అనూరాధ తమ కూచిపూడి నృత్యంతో ప్రేక్షకులను ముగ్ధులను చేశారు ఆమె అధ్యాత్మ రామాయణ కీర్తన అభినయం అత్యద్భుతమని విద్వాంసులు ప్రశంసించారు చివరకు తిరుమల రామచంద్ర ఆవిష్కరణ సభను నిర్వహించిన వారిని, సంగీత కచ్చేరీ జరిపిన వారిని, నర్తకిని కాశ్మీర శాలువలతో సత్కరించారు ఈ వేదిక మీదే తిరుమల రామచంద్ర రచించిన నుడి– నానుడి తృతీయ ముద్రణ, నాగలాపురం దాని పరిసరాలు అనే మరి రెండు గ్రంథాలు ఆవిష్కరింపబడ్డాయి ఈ ఆవిష్కరణ సభకు, ఉదయం వివాహానికి ఉస్మానియా, హైదరాబాద్, తెలుగు విశ్వ విద్యాలయాల ఆచార్యులు, అధికారులు, తెలుగు అకాడెమి విద్వాంసులు, వివిధ సాహిత్య సాంస్కృతిక సంస్థల ప్రముఖులు, శ్రీ ఆర్ ఎస్ సుదర్శనం మున్నగు విద్యాశాఖాధికారులు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ రొద్దం ప్రభాకరరావు మున్నగు పోలీసు అధికారులు, డాక్టర్ దేవులపల్లి రామానుజరావు మున్నగు విద్యావేత్తలు, కోదాటి నారాయణరావు మున్నగు స్వాతంత్ర్యయోధులు, డాక్టర్ దాశరథి, డాక్టర్ బోయి భీమన్న మున్నగు కవులు, డాక్టర్ పి టి రెడ్డి, పి ఆర్ రాజు, కొండపల్లి శేషగిరి రావు మున్నగు కళాకారులు, శ్రీ పొత్తూరి వేంకటేశ్వర రావు, శ్రీ సి ఐ రాజగోపాలరావు, శ్రీ వాకాటి పాండురంగరావు మున్నగు పత్రికా సంపాదకులు, ఆచార్య డాక్టర్ భీమ్‌సేన్ నిర్మల్, డాక్టర్ దయావంతి, శ్రీ రామచంద్రకౌశిక్ మున్నగు హిందీ విద్వాంసులు మధుర నేషనల్ కాలేజీ ఆచార్యులు డాక్టర్ ఆచార్య శ్రీనివాసన్, ఆచార్య రామనాథన్ మున్నగు వారు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు మూడు వాఙ్మయ శిఖరాలు ముద్రణకు కాశీనాథుని నాగేశ్వరరావు శివలెంక శంభుప్రసాద్ ధర్మనిధి ఆర్థిక సహాయం చేసింది

ఉపశ్రుతి :–

జంటనగరాలలో పడిన రెండు జల్లులకే కరెంటు అడపాదడపా కట్ కావడం మొదలయింది లైట్లు ఆరుతూ వెలుగుతూ వుంటే, నా మిత్రుని కుమారుడు నాలుగేండ్ల వాడు రాహుల్ లైట్లు కళ్ళార్పుతున్నాయి నాన్నా – అన్నాడు తండ్రితో ఇంకా ఏమిటి చూశావు బాబూ? రాజకీయ నాయకులు కళ్ళార్పడం ముందు ముందు చూస్తావులే! – అన్నారు పక్కన వున్న ఒకరు

–తిరుమల రామచంద్ర



"మువ్వగోపాలుడు"లో బాలకృష్ణ, విజయశాంతి

జూన్ 12న "మువ్వ గోపాలుడు"

భార్గవ్ ఆర్ట్స్ చిత్ర మంటే ప్రేక్షకులు ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తుంటారు. బాలకృష్ణ సరసన విజయశాంతి, శోభన నటించిన "మువ్వ గోపాలుడు" జూన్ 12న విడుదల చేస్తున్నట్టు నిర్మాత ఎస్. గోపాలరెడ్డి తెలిపారు. జయచిత్ర, రావుగోపాలరావు, గొల్లపూడి, వై. విజయ, చిలకరాధ తదితరులు పాత్రధారులు. గణేష్ పాత్రో సంభాషణల కర్త. సి. నారాయణరెడ్డి గీతాలకు కె. వి. మహదేవన్ స్వరకర్త. కె. ఎస్. హరి ఛాయ, కె. పెద రామలింగేశ్వరరావు శిల్పం, సాహుల్ సాహసాలు, రావుశ్రీ సంయుక్త దర్శకత్వం, రంగారెడ్డి- సి. వెంకటేశ్వరరావు ప్రొడక్షన్, కె. సత్యం కూర్పుతో కోడి రామకృష్ణ స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహించారు.

వెంకటేశ్, కోడి రామకృష్ణ కాంబినేషన్‌లో యువచిత్ర కె. మురారి చిత్రం

"మే 9 నుంచి 15 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది. జూన్, జూలైలో 1-15 తేదీల మధ్య తదుపరి షెడ్యూల్స్." అన్నారు కె. మురారి. ఈయన నిర్మించే యువచిత్ర వారి ఆరవ చిత్రంలో వెంకటేశ్,

సినిమా

(39 వ పేజీ తరువాయి)

భానుప్రియ, మోహన్‌బాబు, గొల్లపూడి మారుతీరావు, శ్రీధర్, వేలు, రమాప్రభ, అనితతో పాటు ఓ నవ నటి పాల్గొంటున్నారు. సత్యమూర్తి కథ.


"అల్లరి పాండవులు"లో అశ్విని



సంభాషణలు రాశారు. ఆత్రేయ, వేటూరి, సీతారామశాస్త్రి గీతాలకు కె. వి. మహదేవన్ బాణీలు కూర్చారు. నందమూరి మోహనకృష్ణ ఛాయ, రావుశ్రీ సంయుక్త దర్శకత్వం, శివ సుబ్రహ్మణ్యం నృత్యాలు, జార్జ్ ప్రసాద్ ప్రొడక్షన్, తాతా సురేష్ కూర్పుతో కె. నరసింహంనాయుడు సమర్పణ.

డాక్టర్ దాసరి రచన, దర్శకత్వంలో జయసుధ చిత్రం "కాంచన సీత"

"ఏప్రిల్ 5 నుంచి 25 వరకు హైదరాబాద్‌లో షూటింగ్ జరిగింది. మలి షెడ్యూల్ మే 8 నుంచి 20 వరకు," అన్నారు డాక్టర్ దాసరి నారాయణరావు ఈయన స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో నితిన్‌కపూర్ నిర్మిస్తున్న జి. ఎస్. కె. కంబైన్స్ ద్వితీయ చిత్రం "కాంచన సీత"లో జయసుధ, శరత్‌బాబు, రఘువరన్, గుమ్మడి, రావికొండలరావు, ప్రసాద్‌బాబు, వేలు, అల్లు రామలింగయ్య, భాస్కరబాబు, వరలక్ష్మి, నిర్మల పాత్రధారులు. సత్యమూర్తి కథ, సత్యం సంగీతం, పి. ఎల్. రాయ్ ఛాయ, బి. చలం శిల్పం, ఏ.ఎస్.ఏ. నరసింహారావు నిర్వహణ, రవికుమార్ సంయుక్త దర్శకత్వం, అరవింద్ ప్రొడక్షన్, కృష్ణంరాజు కూర్పుతో జయసుధ సమర్పణ.



జయకృష్ణ సమర్పించు
వసంత ఆర్ట్ ప్రొడక్షన్స్
చిరంజీవి నటించిన
చక్రవర్తి
రవిరాజా పినిశెట్టి
డా॥ కె. వెంకటేశ్వరరావు



బి.హెచ్. వరహాలరాజు సమర్పించు
సర్దార్ కృష్ణమనాయుడు
దర్శకత్వం ఎ.కోదండరామిరెడ్డి నిర్మాత బి.హెచ్. అజయ్‌కుమార్ పరుచూరి బ్రదర్స్ చక్రవర్తి సుధాకరరెడ్డి

"మన్మథలీల – కామరాజు గోల"లో సందేహాల్‌రావు

ముసుగు బిగదన్ని మూడంకెలా పడుకొని ఉన్న సందేహాల్‌రావు (వేలు) దగ్గరికి పరమశివం (వీరభద్రరావు) వచ్చి," ముసుగు వీరుడా! భళ్ళు భళ్ళున తెల్లవారి పోయింది లే" అన్నాడు

"ఓం ప్రథమంలో ' అంటూ, సందేహాల్‌రావు ఏదో చెప్పబోయాడు

"అబ్బా! ప్రొద్దున్నే తిట్టించుకున్నట్లుంటుంది ఆ మాటనకు "

అనకుండా ఉండలేను ఓం ప్రథమంలో నాకే మెలకువ వచ్చిందయ్యా అయితే, ఇంకా తెల్లారిందో లేదో సందేహం వచ్చి తెగవలేదు నాకు నిద్ర లేవగానే టీ తాగటం అలవాటు కాస్త టీ తెప్పించండి '

"ఏమిటీ! నువ్వు నాకు వేడి వేడి టీ ఇవ్వాల్సింది పోయి, నేను నీకు టీ తెప్పించాలా? సందేహాల్రావ్, సరిహద్దులు దాటుతున్నావ్!"

ఇంతలో కల్పన వచ్చి, సందేహాల్రావ్! ఏమిటి ఇంకా పేపర్ తేలేదు?" అడిగింది

సందేహాల్రావ్ నిద్రమత్తు పటాపంచలైంది "ఏం పేపరమ్మా? ఇంగ్లీషా, తెలుగా?"

'ఇంగ్లీష్," అంది కల్పన

హిందూనా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్సా?



విసనకర్ర తీసుకుని సినిమాకెళ్లాను! అంతేగానీ, వన్నెల విసన కర్రతో సినిమా కెళ్లాననటం అబద్ధం! నువ్వు పొరపాటుగా విని వుంటావు!

హిందూ

"హైదరాబాద్ నుండి వచ్చేదా, మద్రాస్ నుండి వచ్చేదా?

'హైదరాబాద్ ఎడిషనే

పొద్దునొచ్చేదా, సాయంత్రం వచ్చేదా?'

'అబ్బా! నీ సందేహాలు తీర్చేసరికి అక్కడ పేపర్లు అయిపోతాయ్

'ఎక్కడమ్మా? షాపులోనా, ప్రెస్‌లోనా? ఓం ప్రథమంలో సందేహం తీర్చుకుంటే తర్వాత తిట్లు తినే బాధ ఉండదు కదా – అందుకని

'అబ్బా! వెళ్ళు ముందు

సందేహాల్రావ్ నిలుచున్న పళంగా పరుగుతీశాడు

రేలంగి నరసింహారావు దర్శకత్వంలో వై రామచంద్రరావు సమర్పించే రామ్‌గోపాల్ ఆర్ట్ మూవీస్ వారి మన్మథలీల – కామరాజు గోల' చిత్రానికి ఎం సత్యనారాయణ ప్రసాద్, వై రామకోటీశ్వరరావు నిర్మాతలు

నవభారత్ ఆర్ట్ మూవీస్‌లో కోడి రామకృష్ణ, కల్యాణ చక్రవర్తి

జూన్‌లో పాటల రికార్డింగ్ జూలై నుంచి షూటింగ్, అన్నారు కోడి రామకృష్ణ, ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో డి ప్రతాపరాజు నిర్మించే నవభారత్ ఆర్ట్ మూవీస్ చిత్రంలో కల్యాణ చక్రవర్తి, జీవిత, గొల్లపూడి మారుతీరావు, జయవిజయ ఆదిగాగల వారు పాల్గొంటారు ఎం వి ఎస్ హరనాధరావు మాటలు రాస్తున్నారు



"ఇదా ప్రపంచం"లో జీవిత

డాక్టర్ భానుమతీ రామకృష్ణతో "అన్నపూర్ణమ్మగారి అల్లుడు"

"అత్త, అల్లుళ్ళ మధ్య సంఘర్షణతో వినోదాత్మకంగా సాగే కథ. మే 11 నుంచి 25 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది. జూన్ 20 నుండి నెలాఖరు వరకు, జూలై నెలాఖరు నుండి ఆగస్టు మూడో వారం వరకు తదుపరి షెడ్యూల్స్." అన్నారు

సినిమా

రోసిరాజు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎన్. ఆర్. భారతి సమర్పించే జయభారతీ ఆర్ట్ ఫిలిమ్స్ వారి పై చిత్రంలో డాక్టర్ భానుమతీ రామకృష్ణ, డాక్టర్ రాజశేఖర్, సీత, వేలు, బేబీ సుజిత, సుధాకర్, రాజ్‌వర్మ, కిరణ్, భక్తవత్సలం, టెలిఫోన్ సత్యనారాయణ, శ్రీలక్ష్మి, డబ్బింగ్ జానకితో పాటు ఒక సర్పం, ఏనుగు, గ్రద్ద పాల్గొంటాయి. పి. ఎల్. నారాయణ సంభాషణలకర్త. సత్యం స్వర కల్పనలో వేటూరి, దుత్తులూరి రామారావు గీతాలు రాశారు. ఎన్. ఆర్. కె. మూర్తి ఛాయ, కె. పెద రామలింగేశ్వరరావు శిల్పం, సలీం నృత్యాలు, జగన్నాధరావు సంయుక్త దర్శకత్వం, వేణుగోపాల్ కూర్పు, ఎన్. వి. రాజకుమార్ నిర్వహణతో సి. కృష్ణమూర్తి, గంజి మునుస్వామి నిర్మాతలు. □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667